

'అవినీతి, అసత్య వార్తలు క్యాన్సర్ కన్నా ప్రమాదకరం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 5.50

సంపుటి: 15
సంచిక: 306

శుక్రవారం 27-1-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

ఖజానా జ్యువలరీ



జెమ్ స్టోన్ జ్యువలరీ మేళా

జెమ్ స్టోన్ జ్యువలరీని ప్రదర్శించే సరికొత్త అద్భుతమైన కలక్షన్ ప్రారంభిస్తున్నాం. స్వచ్ఛమైన బంగారంలో పొదిగిన ప్రెషస్ స్టోన్స్ తో విలక్షణంగా తయారు చేయబడ్డాయి. ప్రతి డిజైన్ శాశ్వతమైన సొగసుదనంతో ప్రకాశిస్తుంది. ఇంకా ఏమిటి, మీరు ఉత్తేజభరితమైన ఆఫర్స్ కూడా పొందుతారు. దగ్గరలో ఉన్న మా షోరూంని సందర్శించండి మరియు అందంతో మెరిసిపోండి.

ప్రత్యేకమైన ఆఫర్

ప్రతి గ్రాముకు ₹250* వరకు తగ్గింపు

జెమ్ స్టోన్ జ్యువలరీ

పరిమిత కాల ఆఫర్

ఖజానా జ్యువలరీ

KHAZANA JEWELLERY

www.khazanajewellery.com

*షరతులు వర్తిస్తాయి.

ఎం.జి. రోడ్, లబ్బీపేట (రమేష్ హాస్పిటల్ దగ్గర) విజయవాడ ✆ 6643900 | మావుళ్ళమ్మ గుడి వీధి, భీమవరం ✆ 239901
ఆచారీ స్ట్రీట్ (అభిరాం హోటల్ దగ్గర), నెల్లూరు ✆ 2354900 | 4/6, 4వ లేన్, బ్రాడిపేట, గుంటూరు ✆ 6633900
కర్నూలు రోడ్ (తులసీరామ్ థియేటర్ దగ్గర), ఒంగోలు ✆ 227001. (అన్ని రోజులు షాపు తెరచి ఉండును. కార్ పార్కింగ్ కలదు.)

సాక్షి బిజినెస్
శుక్రవారం
27-1-2023

స్టాక్‌ మార్కెట్లు

దేశీ సూచీలు (బుధవారం ముగింపు)

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
774	226
60,205	17,892

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

నాస్‌డాక్	11,415	△	106
డోజోన్స్	33,801	△	58
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,761	△	16
డాక్స్	15,133	△	51
షాంఘై (శుక్రవారం ముగింపు)	3,265	△	25
నికాయ్	27,363	▽	32


•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్‌ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్		80.85	82.52
£	బ్రిటన్ పౌండ్		87.51	90.58
€	యూరో		99.03	102.34
¥	జపాన్ ఎన్ (100)		61.61	63.63
AU$	ఆస్ట్రేలియా డాలర్		56.87	59.30
S$	సింగపూర్ డాలర్		60.99	63.00
SAR	సౌదీ రియాల్		20.76	22.43
UAE D	యూఏఈ దిర్హామ్		21.32	23.11
¥	చైనా యువాన్		10.90	12.98

ఎఫ్‌అండ్‌వోలో రిటైలర్లకు నష్టాలే

- 89 శాతం ట్రేడర్లకు షాక్
- 2021–22పై సెబీ నివేదిక



న్యూఢిల్లీ: గత ఆర్థిక సంవత్సరం(2021–22) రిటైల్ ఇన్వెస్టర్లు చేపట్టిన ఈక్విటీ డెరివేటివ్(ఎఫ్ అండ్‌వో) లావాదేవీలలో 89 శాతం మందికి నష్టాలే మిగిలినట్లు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ నివేదిక తాజాగా వెల్లడించింది. ప్రతీ 10 మంది రిటైల్ ఇన్వెస్టర్లలో 9 మంది ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ లావాదేవీలలో నష్టపోయినట్లు పేర్కొంది. దీంతో అటు స్టాక్ ఎక్స్ఛేంజీలు, ఇటు బ్రోకర్లు అదనపు రిస్కులపై సమాచారాన్ని అందించేలా త్వరలో మార్గదర్శకాలు జారీ చేయనున్నట్లు తెలియజేసింది. 2019–22 మధ్య కాలంలో టాప్–10 స్టాక్ బ్రోకర్ల వద్ద నమోదైన రిటైల్ ఇన్వెస్టర్ల గతేడాది ఎఫ్‌అండ్‌వో టర్నోవర్ ఆధారంగా అధ్యయనం చేపట్టింది. మొత్తం రిటైల్ క్లయింట్ల టర్నోవర్‌లో ఇది 67% వాటాకాగా.. 89 శాతం మందికి నష్టాలే మిగిలినట్లు వెల్లడించింది. అంటే ప్రతీ 10 మందిలో 9 మంది ఎఫ్‌అండ్‌వో లావాదేవీల ద్వారా సగటున రూ. 1.1 లక్షలు నష్టపోయినట్లు తెలియజేసింది. 90% యాక్టివ్ ట్రేడర్లను పరిగణిస్తే ఈ నష్టం రూ. 1.25 లక్షలుగా నమోదైనట్లు వెల్లడించింది. వెరసి డెరివేటివ్ విభాగంలో 11% మంది రిటైలర్లు మాత్రమే లాభాలు ఆర్జించారు. సగటున రూ. 1.5 లక్షల లాభం నమోదైంది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

27-1-2023	
విశాఖ	500–00
చిత్తూరు	513–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	590–00
విజయవాడ	590–00
రిటైల్ ధర (డజను)	72.00
26-1-2023 ఫామ్ ధర...	
హైదరాబాద్	490–00
వరంగల్	492–00
రిటైల్ ధర	5.50

ఆతిథ్య రంగానికి ఇన్‌ఫ్రా హోదా ఇవ్వాలి

- దీనివల్ల నిధుల లభ్యత పెరుగుతుంది
- హోటల్స్ యాజమాన్యాల డిమాండ్



న్యూఢిల్లీ: ఆతిథ్య రంగం (హోటల్స్) తమకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (మౌలిక రంగం) హోదా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. దీనివల్ల ఆర్‌బీఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లెండింగ్ నిబంధనల కింద దీర్ఘకాలానికి నిధులను పొందే వెసులుబాటు లభిస్తుందని పేర్కొంది. పర్యాటకం, హాస్పిటాలిటీకి (ఆతిథ్యం) పరిశ్రమ హోదాను పలు రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించినప్పటికీ.. కావాల్సిన ప్రోత్సాహకాలు, అధికారాలు ఈ రంగానికి రావడం లేదని ఫెడరేషన్ ఆఫ్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌హెచ్‌ఆర్‌ఏఐ) ఆవేదన వ్యక్తం చేసింది. ఆర్‌బీఐ నిబంధనల కింద దీర్ఘకాలిక రుణాలు పొందేందుకు పరిశ్రమకు భారత ప్రభుత్వం ద్వారా మౌలిక రంగం హోదా కావాలని ఎఫ్‌హెచ్‌ఆర్‌ఏఐ సెక్రటరీ జనరల్ జైసన్ చాకో పేర్కొన్నారు. దీనివల్ల నాణ్యమైన వసతి సదుపాయాల సరఫరా పెరుగుతుందని, దేశీ, అంతర్జాతీయ పర్యాటకుల డిమాండ్‌ను పెంచుతుందని చాకో అభిప్రాయపడ్డారు. పర్యాటకాన్ని జాతీయ ఏజెండాగా మార్చేందుకు రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలో ఆతిథ్యాన్ని చేర్చాలని పరిశ్రమ కోరింది. దేశంలో ఆతిథ్య పరిశ్రమ సమగ్రాభివృద్ధికి వీలుగా ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు, అమలుకు గాను కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మెరుగైన సమన్వయం అవసరమని అభిప్రాయపడింది. వచ్చే బడ్జెట్‌లో కనీస ప్రత్యామ్నాయ పన్ను విషయంలో 2023 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు వెసులుబాటు కల్పించాలని పశ్చిమ భారత్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రదీప్ షెట్టీ డిమాండ్ చేశారు. దీనివల్ల పన్నుల భారం తగ్గి, హోటల్ పరిశ్రమకు కొంత ఉపశమనం లభిస్తుందన్నారు.

జ్యోతి ల్యాబ్స్ లాభం హైజంప్

క్యూ3లో రూ. 674 కోట్లు



న్యూఢిల్లీ: ఎఫ్‌ఎంసీజీ కంపెనీ జ్యోతీ ల్యాబ్స్ ఈ ఆర్థిక సంవత్సరం (2022–23) మూడో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన అక్టోబర్–డిసెంబర్ (క్యూ3)లో నికర లాభం 77% పైగా జంప్‌చేసి రూ. 674 కోట్లను తాకింది. గతేడాది ఇదే కాలంలో రూ. 380 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 5,390 కోట్ల నుంచి రూ. 6,127 కోట్లకు ఎగసింది. అధిక కమోడిటీ ధరలు వినియోగాన్ని దెబ్బతీసినప్పటికీ పటిష్ట బిజినెస్‌ను సాధించగలిగినట్లు కంపెనీ పేర్కొంది. నూతన ప్రొడక్టులు, మెరుగైన పంపిణీ, కొత్త ప్రాంతాలకు విస్తరించడం వంటి వ్యూహాలను అమలు చేయడం ద్వారా మార్కెట్ వాటాను పెంచుకునే ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు కంపెనీ ఎండీ ఎంఆర్ జ్యోతి పేర్కొన్నారు.

హిండెన్‌బర్గ్ కుట్రను చట్టపరంగా ఎదుర్కొంటాం

అదానీ గ్రూప్ స్పష్టీకరణ



న్యూఢిల్లీ: ఖాతాల్లో, షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందంటూ తమ గ్రూప్ సంస్థలపై అమెరికన్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోపణలపై అదానీ గ్రూప్ తీవ్రంగా స్పందించింది. తమ సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేందుకు హిండెన్‌బర్గ్ కుట్ర చేసిందని ఆరోపించింది. తాము తలపెట్టిన షేర్ల విక్రయాన్ని దెబ్బతీసేందుకే 'నిర్లక్ష్యపూరితంగా' వ్యవహరించినందుకు గాను హిండెన్‌బర్గ్‌ను చట్టపరంగా ఎదుర్కోనున్నట్లు వ్యాఖ్యానించింది. 'ఎటువంటి పరిశోధన లేకుండా హిండెన్‌బర్గ్ రూపొందించిన దురుద్దేశపూరితమైన నివేదిక .. అదానీ గ్రూప్, మా షేర్‌హోల్డర్లు, ఇన్వెస్టర్లపై ప్రతికూల ప్రభావం చూపింది. నివేదిక వల్ల భారతీయ స్టాక్ మార్కెట్లలో తలెత్తిన ఒడిదుడుకులు ఆందోళన కలిగించాయి' అని గ్రూప్ లీడ్ హెడ్ జతిన్ జలుంధ్‌వాలా ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్వెస్టర్లను, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు, అదానీ గ్రూప్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు, ఫాలో ఆన్ ఇష్యూ (ఎఫ్‌పీవో)ను నాశనం చేసేందుకు ఒక విదేశీ సంస్థ నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించిన తీరు తీవ్రంగా కలవరపర్చిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భారత్, అమెరికా చట్టాల ప్రకారం హిండెన్‌బర్గ్‌పై తగు చర్యలు తీసుకునే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. అదానీ గ్రూప్ ఖాతాల్లో అవకతవకలు జరుగుతున్నాయంటూ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదికతో గ్రూప్ కంపెనీల షేర్లు బుధవారం భారీగా పతనమైన సంగతి తెలిసిందే. అదానీ గ్రూప్ రూ. 20,000 కోట్ల ఎఫ్‌పీవోకు వస్తున్న తరుణంలో నివేదిక విడుదల కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

'హల్వా' రుచులతో బడ్జెట్ షురూ!

- నార్త్‌బ్లాక్‌లో సంప్రదాయ వేడుక
- 2022లో 'కరోనా' బ్రేక్ తర్వాత తిరిగి ప్రారంభం



'హల్వా' వేడుక కార్యక్రమంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రులు భగవత్ కిషన్‌రావ్ కరాడ్, పంకజ్ చౌదరి తదితర సీనియర్ అధికారులతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ: ఆర్థికశాఖ నార్త్‌బ్లాక్ బేస్‌మెంట్‌లో సంప్రదాయ 'హల్వా రుచుల' ఆస్వాదనతో 2023–24 వార్షిక బడ్జెట్ ముద్రణ పక్రియ గురువారం ప్రారంభమైంది. ఫిబ్రవరి 1వ తేదీన లోక్‌సభలో తన ఐదవ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఈ కార్యక్రమంలో పాల్గొని లాంఛనంగా 'కడాయి'ని కదిలించారు. అనంతరం సీతారామన్‌సహా ఆర్థికశాఖలోని సీనియర్ అధికారులు, సిబ్బంది హల్వా రుచులను ఆస్వాదించారు. కేంద్ర బడ్జెట్‌లో తుది దశ అయిన ముద్రణ కార్యక్రమం ఈ సాంప్రదాయక వేడుకతో ప్రారంభమవుతుంది. అయితే 2022లో కరోనా కారణంగా ఈ కార్యక్రమం జరగలేదు. అధికారులు కేవలం స్వీట్స్ పంచుకోవడం ద్వారా గత ఏడాది బడ్జెట్ ముద్రణ ప్రక్రియను ప్రారంభించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలూ కలిసివచ్చేట్లు గురువారం ఈ వేడుక జరగడం గమనార్హం. 'హల్వా' వేడుకలో, ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రెస్‌లో కూడా పర్యటించారు. సంబంధిత అధికారులకు ఆమె శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు ముద్రణ సన్నాహాలను సమీక్షించారు.

యాప్, వెబ్‌సైట్స్‌లో బడ్జెట్...

నార్త్ బ్లాక్ బేస్‌మెంట్‌లో బడ్జెట్ పత్రాలను ముద్రించడానికి సాంప్రదాయకంగా ఉపయోగించే ప్రింటింగ్ ప్రెస్ ఉంది. 1980 నుండి 2020 వరకు 40 సంవత్సరాల పాటు భారీ స్థాయిలో ఈ ముద్రణా కార్యక్రమం జరిగింది. అయితే అటు తర్వాత బడ్జెట్ డిజిటల్‌గా మారింది. గత రెండేళ్లలో కనీస అవసర పత్రాల ముద్రణ మాత్రమే జరుగుతోంది. బడ్జెట్ మొబైల్ యాప్ లేదా వెబ్‌సైట్‌లో పంపిణీ జరుగుతోంది. ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం పూర్తయిన తర్వాత బడ్జెట్ పత్రాలు యాప్‌లో అందుబాటులో ఉంటాయని ఆర్థికశాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. యాప్ ద్విభాషా (ఇంగ్లీష్, హిందీ) అలాగే ఆండ్రాయిడ్, ఐఓఎస్ ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులో ఉంటుంది. కేంద్ర బడ్జెట్ వెబ్ పోర్టల్ www.indiabudget.gov.in నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆర్థికశాఖ పేర్కొంది.

హల్వా కార్యక్రమం ప్రత్యేకత ఇది..

కీలక హల్వా కార్యక్రమం అనంతరం బడ్జెట్ ముద్రణ ప్రక్రియతో సంబంధమున్న ముఖ్య అధికారులు అందరికీ... 'ఆర్థికమంత్రి పార్లమెంటులో బడ్జెట్‌ను సమర్పించేంతవరకూ' బాహ్య ప్రపంచంతో సంబంధాలు పూర్తిగా తెగిపోతాయి. ఈ కార్యక్రమం అనంతరం మంత్రులు, అతికొద్ది మంది ఉన్నత స్థాయి ఆర్థిక శాఖ అధికారులకు మాత్రమే ఇళ్లకు వెళ్లడానికి అనుమతి ఉంటుంది. మిగిలినవారికి కనీసం వారి ఆప్తులతో సైతం ఫోనులోగానీ, ఈ–మెయిల్‌తోగానీ మరే రకంగానూ మాట్లాడ్డానికి వీలుండదు. ఎంతో పకడ్బందీగా తయారయ్యే ఈ బడ్జెట్ గనక ముందే బయటకు తెలిసిపోతే... బడ్జెట్‌ను కొన్ని వర్గాలు ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి... బడ్జెట్ తయారీని అత్యంత గోప్యంగా ఉంచుతారు. డిజిటల్‌గా మారడం వల్ల ఉద్యోగుల 'లాక్–ఇన్ వ్యవధి' మునుపటి రెండు వారాల నుంచి ప్రస్తుతం కేవలం ఐదు రోజులకు తగ్గింది.

సినిమా



● శైలేష్ కొలను, నవాజుద్దీన్, వెంకటేశ్, వెంకట్ బోయనపల్లి

సైంధవ్ షురూ

వెంకటేశ్ హీరోగా నటిస్తున్న 75వ చిత్రం 'సైంధవ్'. శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని బుధవారం ప్రకటించి, గ్లింప్స్ విడుదల చేశారు. కాగా గురువారం ఈ సినిమా ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో జరిగింది. తొలి సన్నివేశానికి నిర్మాత 'దిల్' రాజు కెమెరా స్విచ్చాన్ చేయగా, డైరెక్టర్ కె. రాఘవేంద్రరావు క్లాప్ ఇచ్చారు. డైరెక్టర్ అనిల్ రావిపూడి గౌరవ దర్శకత్వం వహించగా, హీరోలు నాగచైతన్య, రానా, నిర్మాత సురేష్‌బాబు స్క్రిప్టును మేకర్స్‌కి అందించారు. బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈ చిత్రంలో కీలక పాత్ర చేస్తున్నారు. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.

కొత్త జీవితానికి శ్రీకారం

జీవితంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు శర్వానంద్. మైనేని రత్నగిరి వరప్రసాద్ రావు, వసుంధరా దేవి కుమారుడైన శర్వానంద్‌కు, హైకోర్టు లాయర్ పసునూరు మధుసూధన్ రెడ్డి, సుధారెడ్డిల కుమార్తె రక్షితా రెడ్డికి నిశ్చితార్థం జరిగింది. త్వరలోనే శర్వా, రక్షితల వివాహ తేదీని ప్రకటించనున్నారు. ''ఈ అందమైన అమ్మాయితో (రక్షితను ఉద్దేశించి) జీవితంలో ఓ పెద్ద అడుగు వేస్తున్నాను. మీ అందరి ఆశీర్వాదాలు కావాలి'' అన్నారు శర్వానంద్. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా చేస్తున్నారు రక్షిత. హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో జరిగిన ఈ నిశ్చితార్థ వేడుకకు చిరంజీవి–సురేఖ, నాగార్జున– అమల, రామ్‌చరణ్–ఉపాసన, అఖిల్, రానా, సిద్ధార్థ్, నితిన్, శ్రీకాంత్, నవీన్, రవిశంకర్, నాగవంశీ, సుప్రియ, స్వప్నా దత్, వంశీ, విక్రమ్, క్రిష్, దేవ కట్టా, చందూ మొండేటి తదితర ప్రముఖులు హాజరై, శుభాకాంక్షలు తెలియజేశారు.



● శర్వానంద్, రక్షిత

యాక్షన్ రావణాసుర



● రవితేజ

రవితేజ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ 'రావణాసుర'. ఈ చిత్రంలో అనూ ఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్షా నగార్కర్, పూజిత పొన్నాడ హీరోయిన్లుగా నటిస్తున్నారు. సుధీర్ వర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సుశాంత్ ఓ కీలక పాత్రధారి. ఆర్‌టీ టీమ్ వర్క్స్, అభిషేక్ పిక్చర్స్ పతాకాలపై రవితేజ, అభిషేక్ నామా నిర్మిస్తున్న సినిమా ఇది. జనవరి 26 (గురువారం) రవితేజ బర్త్ డే. ఈ సందర్భంగా 'రావణాసుర' సినిమా నుంచి కొత్త వీడియోను రిలీజ్ చేశారు. రెండు షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌లో రవితేజ నటిస్తుండటం, అమ్మాయిలు హత్యకు గురికావడం వంటి అంశాలు విడుదలైన వీడియోలో ఉన్నాయి. రావు రమేష్, మురళీ శర్మ, సంపత్ రాజ్ కీలక పాత్రలు చేస్తున్న ఈ సినిమా ఏప్రిల్ 7న విడుదల కానుంది. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్.

సోదర సోదరీమణులారా...



● కమల్, అపర్ణ

కమల్ కామరాజు, అపర్ణాదేవి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సోదర సోదరీమణులారా...'. 'సిస్టర్స్ అండ్ బ్రదర్స్' అన్నది ట్యాగ్ లైన్. రఘుపతి రెడ్డిని దర్శకునిగా పరిచయం చేస్తూ, 9ఈఎం ఎంటర్‌టైన్మెంట్స్, ఐఆర్ మూవీస్ పతాకాలపై విజయ్ కుమార్ పైండ్ల నిర్మించారు. గురువారం ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ''హార్ట్ టచింగ్ ఫ్యామిలీ డ్రామాగా రూపొందిన చిత్రమిది. మదీన్ ఎస్‌కే చక్కని సంగీతం అందించారు.. ఈ చిత్రంలోని మూడు పాటలు సందర్భానుసారంగా వస్తాయి. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. వేసవిలో ఈ చిత్రాన్ని విడుదల చేయాలనుకుంటున్నాం'' అని చిత్రబృందం పేర్కొంది. 'బాహుబలి' ప్రభాకర్, పృథ్వీరాజ్ ఇతర పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి కెమెరా: మోహన్ చారి.

క్రైమ్ జీబ్రా

సత్యదేవ్, డాలీ ధనుంజయ హీరోలుగా నటిస్తున్న యాక్షన్ క్రైమ్ ఎంటర్‌టైనర్‌కు 'జీబ్రా' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. 'లక్ ఫేవర్స్ ది బ్రేవ్' అనేది ఉపశీర్షిక. ఈ చిత్రంలో ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిచినెటో కథానాయికలుగా నటిస్తున్నారు. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో ఎస్ఎన్ రెడ్డి, బాలసుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్న చిత్రం ఇది. గురువారం ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించారు. ''తొలి షెడ్యూల్‌ను 50 రోజులపాటు జరిపాం. బ్యాలెన్స్ షూటింగ్‌ను హైదరాబాద్, కోల్‌కతా, ముంబై లొకేషన్స్‌లో ప్లాన్ చేశాం. 'కేజీఎఫ్' ఫేమ్ రవిబస్రూర్ సంగీతం ఈ సినిమాను మరో స్థాయికి తీసుకుని వెళుతుంది'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈ చిత్రానికి కెమెరా– సహనిర్మాత: సుమన్ ప్రసార బాగే.



● సత్యదేవ్


హీరోగా సునీత తనయుడు



● సునీత, గంగనమోని శేఖర్, రాఘవేంద్రరావు, రామ్

ప్రముఖ గాయని సునీత తనయుడు ఆకాష్ హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'సర్కారు నౌకరి'. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ద్వారా భావనా వళపండల్ హీరోయిన్‌గా పరిచయమవుతున్నారు. ఆర్‌కే టెలీ షో బ్యానర్‌పై దర్శకుడు కె. రాఘవేంద్రరావు నిర్మిస్తున్న ఈ చిత్రం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. దేవుని పటాలపై తీసిన ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత ప్రసాద్ నిమ్మకాయల కెమెరా స్విచ్చాన్ చేయగా, కె. రాఘవేంద్ర రావు క్లాప్ ఇచ్చారు. మ్యాంగో మీడియా అధినేత, సునీత భర్త రామ్ వీరపనేని గౌరవ దర్శకత్వం వహించారు. అనంతరం హీరోహీరోయిన్లపై తీసిన సీన్‌కి గాయని సునీత కెమెరా స్విచ్చాన్ చేయగా, రాఘవేంద్రరావు క్లాప్ ఇవ్వడంతో పాటు దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 6న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఆరంభిస్తాం. ఈ చిత్రానికి సంగీతం: శాండిల్య, నిర్మాణం: ఆర్‌కే టెలీషో ప్రైవేట్ లిమిటెడ్, కెమెరా, రచన, దర్శకత్వం: గంగనమోని శేఖర్.

ట్రైలర్ ఆసక్తిగా ఉంది - ఎన్. శంకర్



● ప్రజ్జన్, ప్రసన్నకుమార్, ఎన్. శంకర్

''కాలా బార్ బేరియన్' ట్రైలర్ ఆసక్తిగా ఉంది. ప్రజ్జన్ బాగా నటించాడని తెలుస్తోంది. ఈ సినిమా తెలుగులోనూ మంచి సక్సెస్ కావాలి'' అని దర్శకుడు ఎన్. శంకర్ అన్నారు. ప్రజ్జన్, వరుణ్ సింగ్ రాజ్‌పుత్, స్తుతి చయనిక ముఖ్య పాత్రల్లో నటించిన చిత్రం 'కాలా బార్ బేరియన్'(చాప్టర్ 1). జింటో చాకో శామ్యూల్ దర్శకత్వంలో పూణే ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన కొందరు విద్యార్థులు హిందీ, తెలుగులో ఈ చిత్రాన్ని నిర్మించారు. పరుపాటి శ్రీనివాస రెడ్డి ఈ మూవీని తెలుగులో విడుదల చేయనున్నారు. ఈ సినిమా ట్రైలర్‌ను ఎన్. శంకర్ రిలీజ్ చేశారు ''ఈ సినిమాలో ఒక సైకో, మల్టీ పర్సనాలిటీ... ఇలా చాలా వేరియషన్స్ ఉన్న పాత్రలు చేశాను'' అన్నారు ప్రజ్జన్.


నీ ఆలోచనలే నీ శత్రువులు

'పలాస 1978' ఫేమ్ అట్లూరి రక్షిత్ హీరోగా నటించిన తాజా చిత్రానికి 'ఆపరేషన్ రావణ్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'నీ ఆలోచనలే నీ శత్రువులు' అనేది ఉపశీర్షిక. వెంకట సత్య దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌లో సంకీర్తన విపిన్ హీరోయిన్‌గా నటించారు. ధ్యాన్ అట్లూరి నిర్మించిన ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేగా – ఒమేగా విద్యా సంస్థల వైస్ చైర్‌పర్సన్ మాలతి విడుదల చేశారు. రాధికా శరత్‌కుమార్, చరణ్‌రాజ్, విద్యా సాగర్ నటించిన ఈ చిత్రానికి సంగీతం: శరవణ వాసుదేవన్, కెమెరా: నాని చమిడిశెట్టి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శ్రీపాల్ చొల్లేటి.



● రక్షిత్

ఫైట్ మాస్టర్ జూడో రత్నం మృతి



సీనియర్ ఫైట్‌మాస్టర్ జూడో కేకే రత్నం (92) వృద్ధాప్యం కారణంగా గురువారం తుది శ్వాస విడిచారు. 1930 ఆగస్టు 8న జన్మించిన జూడో రత్నం 1959లో తమిళ చిత్రం 'తామరై కుళం' ద్వారా నటుడిగా ప్రయాణం ప్రారంభించారు. 1966లో 'వల్లవన్ ఒరువన్' చిత్రంతో ఫైట్ మాస్టర్‌గా మారారు. ఎంజీఆర్, శివాజీగణేశన్, జయశంకర్, రజనీకాంత్, కమల్‌హాసన్, విజయకాంత్ వంటి ప్రముఖ హీరోలకు ఫైట్‌మాస్టర్‌గా చేశారు. తమిళ, తెలుగు, హిందీ భాషల్లో దాదాపు 1500 చిత్రాలకుపైగా ఆయన ఫైట్ మాస్టర్‌గా చేశారు. సుందర్ సి. హీరోగా నటించిన 'తలైనగరం'(2006) జూడో రత్నం నటించిన చివరి చిత్రం. ఆ తర్వాత సినిమాలకు స్వస్తి చెప్పి స్వగ్రామం గుడియాత్తంలో స్థిరపడ్డారాయన. ప్రస్తుతం ప్రముఖ ఫైట్ మాస్టర్‌లుగా కొనసాగుతున్న జాగ్వార్ తంగం, సూపర్ సుబ్బరాయన్ వంటివారు జూడో రత్నం వద్ద పనిచేశారు.

ఆ విషయంలో అనుమానమే లేదు - సుహాస్

''రైటర్ పద్మభూషణ్' ఎగ్జయిటింగ్‌గా ఉంటుంది. క్లైమాక్స్‌కి అందరూ కనెక్ట్ అవుతారు. మా సినిమా చూసిన ప్రేక్షకులు మంచి సినిమా చేశారని అభినందిస్తారు. ఆ విషయంలో అనుమానమే లేదు'' అని హీరో సుహాస్ అన్నారు. షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వంలో సుహాస్, టీనా శిల్పరాజ్ జంటగా తెరకెక్కిన చిత్రం 'రైటర్ పద్మభూషణ్'. జి. మనోహర్ సమర్పణలో అనురాగ్ రెడ్డి, శరత్ చంద్ర, చంద్రు మనోహర్ నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 3న రిలీజవుతోంది. సుహాస్ మాట్లాడుతూ– ''ఈ సినిమాలోని ట్విస్టులను ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారు. ప్రస్తుతం గీతా ఆర్ట్స్ 2లో నేను నటిస్తున్న సినిమా పూర్తయింది. అలాగే 'ఆనందరావు అడ్వంచర్స్' అనే మరో సినిమా చేస్తున్నాను'' అన్నారు.




సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 5.50 సంపుటి: 15 సంచిక: 306

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'జల ప్రాజెక్టులపై జనం ఎన్నెన్నో ఆశలు పెట్టుకున్నారు. వాళ్ల నమ్మకం వమ్ము కాకుండా పనిచేయాలి'



ఇన్నాళ్లకు కాసింత వెలుతురు

ప్రముఖ గాయని సుమన్ కళ్యాణ్‌పూర్‌కు పద్మభూషణం - 11లో



టి20ల్లో అమీతుమీకి 'సై'!

రాంచీలో నేడు భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య తొలి మ్యాచ్ - 13లో



అప్పట్లో రోజుకు 19 గంటలే..

అనేక ఏళ్ల కిందట భూ భ్రమణానికి.. అంటే తన చుట్టూ తాను ఒకసారి తిరిగేందుకు 19 గంటలే పట్టేదని చైనా శాస్త్రవేత్తలు చెప్పారు.

వివరాలు 6లో ▸



నాసికా టీకా విడుదల

కోవిడ్ నియంత్రణ కోసం భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన నాసికా టీకా 'ఇన్‌కొవాక్'ను కేంద్ర మంత్రులు విడుదల చేశారు.

వివరాలు 6లో ▸



ట్రంప్ ఖాతా పునరుద్ధరిస్తాం

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను పునరుద్ధరించనున్నట్లు మెటా సంస్థ ప్రకటించింది.

వివరాలు 6లో ▸



పొదుపు చర్యలే శరణ్యం

ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాక్.. ఎంపీల వేతనాల్లో కోత విధించడంతో పాటు విదేశీ పర్యటనలను నిషేధించింది.

వివరాలు 6లో ▸

న్యూస్‌రీల్

విశాఖ డెయిరీ చైర్మన్‌గా ఆడారి ఆనంద్‌కుమార్



విశాఖ డెయిరీ చైర్మన్‌గా ఆడారి ఆనంద్‌కుమార్‌ను పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మేలైన పశుజాతిని, పశు దాణాను, పశు వైద్యాన్ని అందించి పాడి రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు.

వివరాలు 14 ▸

ఇక స్మార్ట్ హైవేలు!



జాతీయ రహదారులు త్వరలో స్మార్ట్ హైవేలుగా రూపాంతరం చెందనున్నాయి. దేశంలోని హైవేల వెంబడి ఆప్టికల్ ఫైబర్ కేబుళ్ల లైన్లు వేయాలని కేంద్ర జాతీయ రహదారుల శాఖ నిర్ణయించింది. రూ.6 వేల కోట్లతో 25 వేల కి.మీ. మేర ఓఎఫ్‌సీ లైన్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

వివరాలు 14 ▸

పేరు మార్చి.. జనాన్ని ఏమార్చి!



ఊరికో పేరు మార్చుకుంటూ.. అమాయకులను మోసం చేస్తున్న ఘరానా మోసగాడి బండారం బయటపడింది. అనంతపురం జిల్లా కొప్పలకొండకు చెందిన బెస్త చిన్న ఓబులేసు అధిక వడ్డీ ఆశ చూపి పలు చోట్ల జనాలను నిలువునా మోసం చేసిన ఘటనలు వెలుగు చూశాయి. ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల్లో సుమారు రూ.10 కోట్ల వరకు మోసానికి పాల్పడ్డట్టు తేలింది.

వివరాలు 14 ▸

నేడు బంగాళాఖాతంలో అల్పపీడనం



బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో శుక్రవారం అల్పపీడనం ఏర్పడనుంది. ఈ నెల 29, 30 తేదీల్లో దక్షిణ కోస్తాంధ్రలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెప్పారు.

వివరాలు 14 ▸





ఢిల్లీ కర్తవ్యపథ్‌లో జరిగిన పరేడ్‌లో ఏపీకి చెందిన కోనసీమ ప్రభల తీర్థ శకటం



విజయవాడలో జరిగిన గణతంత్ర వేడుకల్లో మొదటి బహుమతి పొందిన గృహ నిర్మాణ శకటం



ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అభివాదం చేస్తున్న ప్రధాని మోదీ

మన ఘన శక్తి

ఢిల్లీలో ఘనంగా 74వ గణతంత్ర వేడుకలు

- ఆత్మ నిర్భరత చాటిన ఆయుధ పాటవం
- దేశీ శతఘ్నులతో 21 గన్ సెల్యూట్
- తొలిసారిగా మహిళల నేతృత్వంలో వివిధ దళాల పరేడ్
- జాతీయ పతాకం ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- హాజరైన ప్రముఖులు, అధికారులు, ప్రజలు
- ముఖ్య అతిథిగా ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతా అల్–సీసీ
- మొట్టమొదటిసారిగా ఈజిప్ట్ సైనిక దళాలకు అవకాశం

6లో

ఏపీ ప్రగతి దేశానికి ఆదర్శం



విజయవాడలో జాతీయజెండాకు సెల్యూట్ చేస్తున్న గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్

గణతంత్ర దినోత్సవ ప్రసంగంలో గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్

- 43 నెలల్లోనే నిజమైన గ్రామ స్వరాజ్యాన్ని సాధించాం
- వ్యవసాయం, విద్య, వైద్యంతో పాటు అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు
- పారదర్శకంగా పథకాలు.. నేరుగా నగదు బదిలీతో ప్రజల ఖాతాల్లోకి రూ.1.82 లక్షల కోట్లు
- విజయవాడలో వేడుకలకు హాజరైన సీఎం వైఎస్ జగన్, మంత్రులు
- రాష్ట్ర అభివృద్ధికి అద్దంపట్టిన శకటాల ప్రదర్శన.. గృహ నిర్మాణ శాఖ శకటానికి ప్రథమ బహుమతి
- పాఠశాల విద్య, సచివాలయాలకు ద్వితీయ, తృతీయ బహుమతులు

2లో

రాజ్‌భవన్‌లో సందడిగా 'ఎట్ హోమ్'


- పాల్గొన్న గవర్నర్, సీఎం, హైకోర్టు సీజే దంపతులు
- పలు రంగాలకు చెందిన ప్రముఖులు హాజరు

2లో

ఎక్కడికక్కడ గొడవలకు దిగండి

ఎలాగైనా సరే లోకేశ్ పాదయాత్రకు హైప్ తేవాలి

- వైసీపీ నేతలు, పోలీసులు, ట్రాఫిక్ ఆంక్షలు.. ఏదో కారణం చూపండి
- 'సాక్షి' విలేకరులను కొట్టినా పరవాలేదు..
- మనకు కావాల్సింది మీడియా ఫోకస్.. సాదాసీదాగా సాగితే ఇతరులెవ్వరూ పట్టించుకోరు
- టీడీపీ శ్రేణులకు చంద్రబాబు సూచన



సాక్షి నెట్‌వర్క్: 'లోకేశ్ బాబు పాదయాత్రకు పెద్దఎత్తున హైప్ తీసుకు రావాలి. సాదాసీదాగా సాగిపోతే మన మీడియా తప్ప ఇతర ఎలక్ట్రానిక్ మీడియా కవరేజి ఉండదు. వాళ్లు టీఆర్‌పీ రేటింగ్స్ చూసుకుంటారు. అందువల్ల ప్రతిచోటా ఇష్యూ చేయాలి. వైసీపీ వాళ్లు అడ్డుకుంటున్నారనో.. పోలీసులు జనాన్ని రాకుండా నియంత్రిస్తున్నారనో.. ట్రాఫిక్ క్రమబద్ధీకరించలేదనో.. సరైన రక్షణ కల్పించలేదనో.. ఏది వీలైతే దానిమీద గొడవలకు దిగండి.. మనకు కావాల్సింది మీడియా ఫోకస్..' అంటూ

మిగతా 14వ పేజీలో ▶

పవన్.. సన్నాసి మాటలొద్దు

- జనసేన అధినేతకు సబ్జెక్ట్ లేదు.. పార్టీ విధానమూ లేదు
- మూడు ప్రాంతాలూ అభివృద్ధి జరగాలన్నది మా లక్ష్యం
- పవన్ వ్యాఖ్యలపై మంత్రి బొత్స సత్యనారాయణ మండిపాటు

3లో

ఎస్సీల సంక్షేమానికి రెట్టింపు నిధులు

- నాడు ఐదేళ్లలో రూ.33 వేల కోట్లు.. నేడు మూడున్నరేళ్లలో రూ.78 వేల కోట్లు: సజ్జల
- 87% ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుటుంబాలకు సంక్షేమ పథకాలతో లబ్ధి
- ఎస్సీ సబ్ ప్లాన్ నిధులకు కోత విధిస్తున్నట్లు ఎల్లో మీడియా దుష్ప్రచారం
- బాబు కుట్రలో భాగంగానే పవన్ విమర్శలు

3లో

ఇదండీ సంగతి



మనం అధికారంలోకి రావడానికి మద్దతిచ్చే పార్టీల్లో ఒక పార్టీ చేయిచ్చింది సార్!!

మానవ సహిత గగన్‌యాన్

- మరో 30 సార్లు భూస్థిర పరీక్షలు
- 2023లో 11 ప్రయోగాలు లక్ష్యంగా పనులు ప్రారంభం
- ఈ ఏడాది కూడా స్పేస్ రీఫార్మ్స్ ఇయర్‌గా చెప్పుకోవచ్చు
- స్టార్టప్ కంపెనీలు వస్తే ప్రయోగాలు చేయడానికి సిద్ధం
- గణతంత్ర వేడుకల్లో షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్



2లో



క్లుప్తంగా...

దేశ అభ్యున్నతికి కృషి చేద్దాం: సీఎం జగన్

సాక్షి, అమరావతి: రిపబ్లిక్ డే సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్వతంత్ర భారతదేశాన్ని గణతంత్ర రాజ్యంగా మార్చిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 73 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా ఈ గణతంత్ర దినోత్సవం నాడు మన రాజ్యాంగకర్తలను స్మరించుకుంటూ వారి బాటలో నడిచి దేశ అభ్యున్నతికి కృషి చేద్దాం అని సీఎం జగన్ పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు ట్వీట్ చేశారు.

విశాఖ జైల్ హెడ్ వార్డర్‌కు రాష్ట్రపతి అవార్డు



విశాఖ హెడ్ వార్డర్ సత్యనారాయణకు అవార్డు అందజేస్తున్న జైళ్ల శాఖ డీజీ హసన్

ఆరిలోవ: విశాఖ కేంద్ర కారాగారంలో పనిచేస్తున్న హెడ్ వార్డర్ వసంతరావు సత్యనారాయణకు రాష్ట్రపతి అవార్డు లభించింది. విధి నిర్వహణలో ఆయన అందించిన సేవలకు గానూ 2020 సంవత్సరానికి రాష్ట్రపతి అవార్డుకు ఎంపికయ్యారు. మంగళగిరిలో గురువారం జరిగిన 74వ రిపబ్లిక్ డే వేడుకల్లో ఆయనకు జైళ్ల శాఖ డీజీ మహ్మద్ హసన్ రెజా అవార్డు అందజేసి అభినందించారు.

పుట్టెడు దుఃఖంలోనూ..

- తండ్రి మరణం ఓ వైపు.. విధి నిర్వహణ మరోవైపు..



మార్చ్‌ఫాస్ట్‌లో బ్యాండు మేళానికి నాయకత్వం వహించి అధికారులకు సెల్యూట్ చేస్తున్న ఎలుమలై

సాక్షి,రాయచోటి: ఆయన అన్నమయ్య జిల్లాలో ఏఆర్ ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్నారు. పేరు బి.ఎలుమలై. ఏఎస్ఐగా పనిచేస్తూ బ్యాండు బృందానికి నాయకత్వం వహిస్తున్నారు. గణతంత్ర దినోత్సవానికి 10 రోజులుగా బ్యాండు బృందంతో కలిసి ఎలుమలై ప్రాక్టీస్ చేస్తున్నారు. అయితే అనుకోకుండా విధి వక్రీకరించింది. అనారోగ్యంతో ఉన్న తండ్రి బి.బాలయ్య (78) బుధవారం సాయంత్రం తుదిశ్వాస వదిలారు. చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం చిన్న కలికిరికి చెందిన ఎలుమలై ఒక పక్క లోలోన బాధపడుతూనే మరోపక్క అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు.

సీతమ్మ కొండపై మువ్వన్నెల రెపరెపలు




హుకుంపేట(అల్లూరి సీతారామరాజు జిల్లా): తూర్పు కనుమల్లో అత్యంత ఎత్తయిన శిఖరంగా గుర్తింపు పొందిన సీతమ్మ కొండపై జాతీయ జెండా రెపరెపలాడింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యుడు ఎం.విశ్వేశ్వరరావు, సర్పంచ్ పాంగి బేసు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కొర్రా నాగరాజు ఆధ్వర్యంలో తీగలవలస పంచాయతీ గిరిజనులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మానవ సహిత గగన్‌యాన్

2024 ఆఖరికల్లా ప్రయోగం.. గణతంత్ర వేడుకల్లో షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్



సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా): భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి 2024 ఆఖరు నాటికి గగన్‌యాన్ ప్రయోగంలో భాగంగా మానవ సహిత ప్రయోగాన్ని నిర్వహించనున్నట్లు షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ వెల్లడించారు. శ్రీహరికోట రాకెట్ కేంద్రంలోని స్పేస్ సెంట్రల్ స్కూల్ మైదానంలో గురువారం గణతంత్ర వేడుకల అనంతరం భాస్కర్ అతిథి భవనంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గగన్‌యాన్‌కు సంబంధించి ఇప్పటికే పలు రకాలుగా భూస్థిర పరీక్షలు నిర్వహించామని చెప్పారు. దీనికి సంబంధించి 2022లో తొమ్మిది రకాల సాలిడ్ మోటార్ స్టాటిక్ టెస్టులు నిర్వహించామన్నారు. మరో 30 రకాల భూస్థిర పరీక్షలు నిర్వహించిన అనంతరం ఈ ఏడాది ఆఖరు నాటికి క్రూ మాడ్యూల్‌తో ప్రయోగాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ముందు రెండుసార్లుగా మానవ రహిత ప్రయోగాలను నిర్వహించాక 2024 ఆఖరు నాటికి ఎల్‌వీఎం–3 భారీ రాకెట్ ద్వారా వ్యోమగాములను అంతరిక్షంలోకి తీసుకెళ్లే మానవ సహిత ప్రయోగాన్ని నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఇందుకు ఇస్రోలో అన్ని సెంటర్లు దీనిపై దృష్టిసారించి పనిచేస్తున్నాయన్నారు. వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపడమే లక్ష్యంగా పెట్టుకుని దీనికోసం ఇస్రోలో



ప్రతిఒక్కరు కృషిచేస్తున్నారని రాజరాజన్ చెప్పారు. అన్నీ సవ్యంగా జరిగితే 2024లో గగన్‌యాన్ ప్రయోగంలో మానవ సహిత ప్రయోగాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

2023లో 11 ప్రయోగాలు లక్ష్యం

ఇక ఈ ఏడాది 11 ప్రయోగాలు లక్ష్యంగా ఇప్పటినుంచే పనిచేస్తున్నామని రాజరాజన్ తెలిపారు. ఇందులో ఈ ఏడాది పీఎస్ఎల్‌వీ సిరీస్‌లో ఐదు రాకెట్లు, ఎల్‌వీఎం–3లో రెండు, జీఎస్ఎల్‌వీ సిరీస్‌లో రెండు, ఎస్ఎస్ఎల్‌వీ సిరీస్‌లో రెండు ప్రయోగాలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలియజేశారు. ఇందులో ఫిబ్రవరి మూడో వారంలో ఎస్ఎస్ఎల్‌వీ (స్మాల్ శాటిలైట్ లాంచింగ్ వెహికిల్) డీ2 ప్రయోగాన్ని నిర్వహించిన అనంతరం ఐదు పీఎస్ఎల్‌వీ రాకెట్ల ద్వారా వాణిజ్యపరంగా విదేశీ ఉపగ్రహాలతో పాటు సూర్యుడిపై పరిశోధనకు ఆదిత్య–ఎల్1 ఉపగ్రహాన్ని కూడా ప్రయోగించనున్నామన్నారు. ఎల్‌వీఎం–3 రాకెట్ల ద్వారా వన్‌వెబ్ కంపెనీకి చెందిన 36 ఉపగ్రహాలను, చంద్రయాన్–3 ప్రయోగాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని రాజరాజన్ చెప్పారు. అలాగే, జీఎస్ఎల్‌వీ రాకెట్ల ద్వారా నావిగేషన్, కమ్యూనికేషన్ ఉపగ్రహాలను ప్రయోగించనున్నామని కూడా తెలిపారు. మరోవైపు.. షార్ కేంద్రంలోని మొదటి ప్రయోగ వేదికకు అనుసంధానంగా పీఎస్ఎల్‌వీ ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ (పీఐఎఫ్) భవనం నిర్మాణం పూర్తిచేసి విజయవంతంగా ట్రయల్ రన్‌ను నిర్వహించామని.. రెండో ప్రయోగ వేదికకు సంబంధించి సెకండ్ వెహికల్ అసెంబ్లింగ్ బిల్డింగ్‌ను కూడా అందుబాటులోకి తెస్తున్నామని ఆయన తెలిపారు. పీఎస్ఎల్‌వీ సీ55 ఇంటిగ్రేషన్‌తో సెకండ్ అసెంబ్లింగ్ బిల్డింగ్‌ను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. మొత్తం మీద షార్‌లోని అన్ని సదుపాయాలను ఉపయోగించి ఈ ఏడాది 11 ప్రయోగాలను చేసేందుకు సిద్ధమవుతున్నామన్నారు. తద్వారా ఈ ఏడాది కూడా స్పేస్ రీఫార్మ్ ఇయర్‌గా చెప్పుకోవచ్చునని ఆయన తెలిపారు. చివరగా.. ప్రైవేట్ ప్రయోగాల విషయంలో ఎవరైనా స్టార్టప్ కంపెనీలతో వస్తే ప్రయోగాలు చేయడానికి సిద్ధంగానే ఉన్నామని తెలిపారు.

మన ప్రగతి.. దేశానికి ఆదర్శం

గణతంత్ర దినోత్సవ ప్రసంగంలో గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్





విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ప్రసంగిస్తున్న గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ • పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న గవర్నర్

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రజలకు 73 ఏళ్ల రాజ్యాంగ సారాన్ని మూడున్నరేళ్లలో ప్రభుత్వం అందించిందని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ తెలిపారు. వ్యవసాయం, విద్య, వైద్యంతో పాటు అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యం ఇచ్చి అభివృద్ధి పథంలో నిలిపిందని, మనం అనుసరిస్తున్న విధానాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. మన ప్రభుత్వం చేతల ప్రభుత్వమని నిరూపిస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా నిజమైన గ్రామ స్వరాజ్యాన్ని 43 నెలల్లోనే సాకారం చేశామన్నారు. సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ అందుకు దోహదం చేసిందన్నారు. ఇప్పటివరకు రూ.1.82 లక్షల కోట్లు అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులకు చేరాయన్నారు. గురువారం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఘనంగా నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో గవర్నర్ జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ప్రసంగించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు మంత్రులు, అధికారులు ఇందులో పాల్గొన్నారు. గవర్నర్ ప్రసంగంలో ముఖ్యాంశాలు ఇవీ..

వ్యవసాయంలో ముందడుగు

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న వ్యవసాయ రంగానికి, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. ఇప్పటి వరకు ఆర్బీకేల ద్వారా 29.77 లక్షల మంది రైతుల నుంచి 2.88 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.54,140 కోట్లు చెల్లించింది. వైఎస్సార్ రైతు భరోసా – పీఎం కిసాన్ కింద కౌలు రైతులకు కూడా మేలు చేస్తోంది. మూడున్నరేళ్లలో 52.38 లక్షల మంది రైతులకు రూ.25,971 కోట్లు అందచేసింది. దేశంలో సార్వత్రిక పంటల బీమాను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం కింద గుర్తించిన అన్ని పంటలకు రైతుల తరఫున ప్రీమియం వాటాను ప్రభుత్వమే చెల్లించింది. ఇప్పటివరకు రూ.6,684 కోట్ల విలువైన క్లెయిమ్‌లను పరిష్కరించింది. వైఎస్సార్ సున్నా వడ్డీ పంటరుణాల ద్వారా రూ.1,442.66 కోట్ల వడ్డీ రాయితీని నేరుగా 73.87 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేసింది.

గ్రామీణ పేదరిక నిర్మూలన

రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రత పింఛన్ల మొత్తాన్ని పెంచి నెలకు రూ.2,750 చొప్పున చెల్లిస్తోంది. ప్రతినెలా రూ.1,765 కోట్లను 64.06 లక్షల మంది లబ్ధిదారులకు ఒకటో తేదీన ఇంటివద్దే అందజేస్తోంది. మూడున్నరేళ్లలో పింఛన్ల కోసం రూ.63,303 కోట్లు ఖర్చు చేసింది. చిరు వ్యాపారులు, చేతివృత్తుల వారి కోసం జగనన్న తోడు పథకాన్ని ప్రవేశపెట్టింది. స్వయం సహాయక సంఘాలకు రూ.25,517 కోట్లను చెల్లించేందుకు వైఎస్సార్ ఆసరా పథకాన్ని ప్రారంభించింది. వైఎస్సార్ చేయూత కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేద మహిళల జీవనోపాధి కోసం రూ.18,750 కోట్లు వెచ్చించింది. వైఎస్సార్ కాపు నేస్తం కింద కాపు, బలిజ, తెలగ, ఒంటరి వర్గాలకు చెందిన 3,56,143 మంది మహిళలకు రూ.1,518 కోట్లను అందించింది. వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా 3,93,537 మందికి రూ.590 కోట్ల మొత్తాన్ని నేరుగా పంపిణీ చేసింది. రూ.40 కోట్ల వ్యయంతో 17.44 లక్షల ఎస్సీ కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోంది. రాజ్యాంగ నిర్మాతకు నివాళిగా విజయవాడలోని స్వరాజ్ మైదాన్‌లో రూ.268 కోట్ల అంచనా వ్యయంతో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తోంది. గ్రామ స్వరాజ్యం, పారదర్శక సేవలు లక్ష్యంగా ప్రవేశపెట్టిన సచివాలయాల వ్యవస్థతో 2.65 లక్షల మంది వలంటీర్లు ప్రజలకు నేరుగా సేవలు అందిస్తున్నారు.

నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు ద్వారా ఇప్పటివరకు రూ.33,544 కోట్లతో 18.63 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టగా 2.3 లక్షల గృహాలు పూర్తయ్యాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. సుమారు రూ.34 వేల కోట్లతో వైఎస్సార్ జగనన్న లేఅవుట్లను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. పథకాలపై విస్తృత అవగాహన కల్పించేందుకు ఎమ్మెల్యేలు తమ పరిధిలోని అన్ని ఇళ్లను సందర్శించేలా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టింది.

పరిశ్రమలు – వాణిజ్యం

రాష్ట్రంలో 2019 జూన్ నుంచి 2022 డిసెంబర్ 31 వరకు పెట్టుబడుల ప్రవాహం బలంగా ఉంది. రూ.54,236 కోట్ల పెట్టుబడితో 109 పెద్ద పరిశ్రమలను స్థాపించారు. ఎంఎస్ఎంఈ రంగంలో రూ.72,608 కోట్లతో 1,45,496 యూనిట్లు వచ్చాయి. వీటిద్వారా 11,19,944 మందికి ఉపాధి లభిస్తోంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ 'టాప్ అచీవర్'గా ఎంపికైంది. జూన్ 2022లో ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన రాష్ట్ర వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్ నంబర్ 1 స్థానంలో ఉంది. తలసరి ఆదాయం రూ.1,70,215కి పెరిగింది. మత్స్యకారుల కోసం ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో 9 ఫిషింగ్ హార్బర్లు, మూడు ఓడరేవులను అభివృద్ధి చేస్తోంది.

ఉపాధిలో మిన్న..

ఉపాధిహామీలో భాగంగా 1,871 లక్షల పనిదినాలను కల్పించి ఆంధ్రప్రదేశ్ దేశంలో 5వ స్థానంలో ఉంది. రోడ్లు భవనాల శాఖ 5,181 కి.మీ పొడవైన వివిధ రహదారుల అభివృద్ధి పనులను రూ.2173 కోట్లతో చేపడుతోంది. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద ఏడాది కాలంలో 992 కి.మీ. బీటీ రోడ్లు వేశారు.

జీవనాడికి ప్రాధాన్యం..

ఏపీకి జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టుకు ప్రాధాన్యతనిస్తూ పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. మేకపాటి గౌతమ్‌రెడ్డి సంగం బ్యారేజీ, నెల్లూరు బ్యారేజీ, పెన్నార్ డెల్టా సిస్టం, కావలి కెనాల్, కనుపూరు కాలువల ఆయకట్టు స్థిరీకరణ పనులు పూర్తయ్యాయి. రూ.15,448 కోట్లతో బాబు జగ్జీవన్‌రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును చేపట్టింది.

పటిష్టంగా శాంతి భద్రతలు..

రాష్ట్ర పోలీసుల సమర్థతతో 2022లో నేరాలు గణనీయంగా తగ్గాయి. వినూత్న పోలీసింగ్ చర్యల ద్వారా ఇది సాధ్యమైంది. ఆపదలో ఉన్న మహిళలను తక్షణమే ఆదుకునేలా ప్రభుత్వం దిశ యాప్‌ను ప్రారంభించింది. ఇప్పటి వరకు 1.11 కోట్ల మంది యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. శాంతి భద్రతలను సమర్థంగా పరిరక్షించేందుకు 14 కొత్త పోలీసు సబ్ డివిజన్లు, 19 కొత్త సర్కిళ్లు, రెండు పోలీస్ స్టేషన్ల ఏర్పాటుతో పాటు 21 స్టేషన్లను అప్‌గ్రేడ్ చేసింది. వికేంద్రీకరణతో మొత్తం జిల్లాల సంఖ్య 26కి చేరింది. కొత్తగా ఏర్పాటైన వాటితో రెవెన్యూ డివిజన్లు 76కి పెరిగాయి.

వందేళ్ల తరువాత భూముల సర్వే

దేశంలో 100 ఏళ్ల తర్వాత సమగ్ర భూ సర్వే చేపట్టిన తొలి రాష్ట్రం మనదే. 2.26 కోట్ల ఎకరాల వ్యవసాయ భూములు, 85 లక్షల ఎకరాల ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్లో విస్తరించిన 17,584 గ్రామాల్లో రీసర్వే ప్రాజెక్టు కొనసాగనుంది.

కనువిందుగా కవాతు

గణతంత్ర వేడుకల్లో నిర్వహించిన కవాతు ఆకట్టుకుంది. బెస్ట్ ఆర్మ్డ్ కంటింజెంట్‌గా ఇండియన్ ఆర్మీ నిలవగా, ఏపీఎస్పీ కర్నూలు బెటాలియన్ రెండో స్థానంలో నిలిచింది. నాన్ ఆర్మ్డ్ కంటింజెంట్ విభాగంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాయ్స్) తొలి రెండు స్థానాలు సాధించాయి. ఈ ఏడాది నుంచి కొత్త ఒరవడికి శ్రీకారం చుడుతూ పరేడ్‌లో పాల్గొన్న ఒడిశా స్టేట్ పోలీస్ విభాగానికి ప్రత్యేక ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి, స్పీకర్ తమ్మినేని సీతారామ్, శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, మంత్రులు బొత్స సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శకటాలు



గ్రామ, వార్డు సచివాలయాల శాఖ శకటం

గణతంత్ర వేడుకల్లో ప్రదర్శించిన 13 శకటాలు రాష్ట్ర ప్రగతి, సంక్షేమానికి నిదర్శనంగా నిలిచాయి. గృహ నిర్మాణ శాఖ శకటం ప్రథమ బహుమతిని కైవశం చేసుకోగా పాఠశాల విద్యాశాఖ (డిజిటల్ విద్యాబోధన) శకటం రెండో స్థానంలో నిలిచింది. ఊరూరా అభివృద్ధి– ఇంటింటా సమృద్ధి నేపథ్యంతో రూపుదిద్దుకున్న గ్రామ, వార్డు సచివాలయాల శాఖ శకటం మూడో స్థానం దక్కించుకుంది. మొదటి, మూడో ఉత్తమ శకటాలకు గృహ నిర్మాణ శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్ వై.శ్రీలక్ష్మి గవర్నర్ చేతుల మీదుగా బహుమతులను అందుకోగా రెండో ఉత్తమ శకటానికి పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ విద్యార్థులతో కలసి స్వీకరించారు.

చదువులకు చేయూత

పేదరికం కారణంగా చదువులు ఆగిపోరాదని అమ్మ ఒడితో ప్రభుత్వం ఏటా రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందజేస్తోంది. ఇప్పటి దాకా రూ.19,617 కోట్లను నేరుగా 44.49 లక్షల మంది తల్లుల ఖాతాల్లో జమ చేసింది. 84 లక్షల మంది పిల్లలకు లబ్ధి చేకూరుతోంది. మన బడి – నాడు నేడు ద్వారా 45,484 ప్రభుత్వ పాఠశాలలు, 471 జూనియర్ కళాశాలలు, 151 డిగ్రీ కళాశాలలు, 3,287 హాస్టళ్లు, 55,607 అంగన్‌వాడీల్లో రూ.17,835 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాలను కల్పించింది. జగనన్న గోరుముద్ద కోసం ఇప్పటిదాకా రూ.3,239 కోట్లు ఖర్చు చేసింది. జగనన్న విద్యా కానుక ద్వారా 47 లక్షల మంది పిల్లలకు లబ్ధి చేకూర్చేందుకు రూ.2,368 కోట్లు వెచ్చించింది.

జగనన్న విద్యా దీవెన కింద మొత్తం ఫీజులను రీయింబర్స్ చేస్తూ ఇప్పటివరకు 24,74,544 మంది విద్యార్థులకు రూ.9,051 కోట్లు చెల్లించింది. డిజిటల్ లెర్నింగ్ ఆవశ్యకతను గుర్తించి 4,59,564 మంది 8వ తరగతి విద్యార్థులకు రూ.778 కోట్ల విలువైన ప్రీలోడెడ్ బైజూస్ కంటెంట్‌తో పాటు రూ.688 కోట్ల విలువైన 5,18,740 ట్యాబ్‌లను పంపిణీ చేసింది.



విద్యార్థులతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ఆరోగ్యం - కుటుంబ సంక్షేమం

రాష్ట్రంలో 10,032 వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, 1,142 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 177 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 53 ఏరియా ఆసుపత్రులు, 12 జిల్లా ఆసుపత్రులు, 11 టీచింగ్, ఇతర స్పెషాలిటీ ఆసుపత్రుల ద్వారా సేవలందిస్తోంది. ప్రతి మండలంలో రెండు పీహెచ్‌సీలు ఉండేలా కొత్తగా 88 ఆస్పత్రులను మంజూరు చేసింది. నాడు – నేడుతోపాటు కొత్త వైద్య కాలేజీల కోసం రూ.16,823 కోట్లు వ్యయం చేస్తోంది. వచ్చే రెండేళ్లల్లో ప్రభుత్వ వైద్య కళాశాలల సంఖ్య 28కి పెరగనుంది. 16 హెల్త్ హబ్స్ ఏర్పాటు ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించనుంది. వైద్య శాఖలో ఖాళీలు లేకుండా 48,639 పోస్టులను భర్తీ చేసింది. చికిత్స వ్యయం రూ.వెయ్యి దాటిన అన్ని సేవలను డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం పరిధిలోకి తెచ్చింది. రాష్ట్ర జనాభాలో దాదాపు 95 శాతం మంది పథకం పరిధిలో ఉన్నారు. 104, 108 సేవలను పునరుద్ధరించి 1,444 వాహనాలను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. డాక్టర్ వైఎస్సార్ తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలతోపాటు ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టింది.



గవర్నర్‌తో ఆప్యాయంగా సీఎం వైఎస్ జగన్



కర్నూలు బెటాలియన్ తరఫున గవర్నర్ నుంచి అవార్డు స్వీకరిస్తున్న పోలీస్ అధికారి

కర్తవ్యపథ్‌లో అబ్బురపరిచిన కోనసీమ 'ప్రభ'



సాక్షి , అమలాపురం: రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో జరిగిన పరేడ్‌లో ఏపీలోని కోనసీమ ప్రాంతంలోని ప్రభల తీర్థం శకటాన్ని ప్రదర్శించారు. కనుమ పండుగ రోజు జగ్గన్న తోటలో జరిగే ప్రభల తీర్థంను శకటంగా రూపొందించారు. వేడుకల్లో మొత్తం 17 రాష్ట్రాలకు చెందిన శకటాలను ప్రదర్శించగా..అందులో ఏపీ నుంచి ప్రభలతీర్థం ఒకటి కావడం విశేషం. ఈ పరేడ్‌లో పాల్గొన్న వారు 'సాక్షి'తో తమ భావాలను ఇలా పంచుకున్నారు.

ఈ సారి ప్రత్యేకం



గతంలో నాలుగు సార్లు రిపబ్లిక్ డే కవాతులో పాల్గొన్నాను. కాని ఈసారి ప్రత్యేకం. మన ప్రాంతానికి చెందిన ప్రభ శకటం కూడా వెళ్లడం చాలా సంబరంగా అనిపించింది. మన ప్రభను అందరూ ప్రత్యేకంగా తిలకించారు. కొంతమంది భక్తితో నమస్కరించారు. ఇది మన ప్రాంతానికి దక్కిన గుర్తింపు.

– చింతా వీరాంజనేయులు

జన్మ ధన్యమైంది



నాద బృందంలో ఇప్పటివరకు మా నాన్న పసులేటి నాగబాబు 15 సార్లు రిపబ్లిక్ డే కవాతులో పాల్గొన్నారు. నేను పాల్గొనడం ఇదే తొలిసారి. ఈ అవకాశం ఎప్పుడు దక్కుతుందా అని చాలా ఏళ్లుగా ఎదురు చూస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు. గతంలో రాష్ట్రపతి అబ్దుల్ కలామ్, ప్రతిభాపాటిల్, ప్రధాని నరేంద్ర మోదీ వద్ద మేము ప్రదర్శనలు చేసినా కవాతులో పాల్గొనడం ఇదే తొలిసారి. ఏకాదశ రుద్రులతో ఉన్న ఏపీ శకటాన్ని ప్రతీ ఒక్కరూ ఆసక్తిగా తిలకించారు. విదేశీ ప్రముఖులు పక్కవారిని వివరాలు అడుగుతూ కనిపించారు. 10.51కి శకటం ప్రయాణం ప్రారంభం కాగా, కవాతు ముగిసి ఎర్రకోటకు చేరే సరికి 01.15 అయ్యింది.

– పసుపులేటి కుమార్, ముక్కామల, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా



రాజ్‌భవన్‌లో నిర్వహించిన 'ఎట్ హోమ్' కార్యక్రమంలో గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, ఆయన సతీమణి సుప్రవ హరిచందన్, సీఎం వైఎస్ జగన్, ఆయన సతీమణి వైఎస్ భారతి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, ఆయన సతీమణి సుచేత మిశ్రా

రాజ్‌భవన్‌లో సందడిగా 'ఎట్ హోమ్'

- పాల్గొన్న గవర్నర్, సీఎం, హైకోర్టు సీజే దంపతులు
- పలు రంగాలకు చెందిన ప్రముఖుల హాజరు

సాక్షి, అమరావతి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయవాడలోని రాజ్‌భవన్‌లో 'ఎట్ హోమ్' కార్యక్రమం గురువారం సందడిగా జరిగింది. ఏటా గణతంత్ర దినోత్సవం రోజున ప్రముఖులకు గవర్నర్ తేనీటి విందు ఇవ్వడం సంప్రదాయంగా వస్తోంది. దీన్ని అనుసరించి గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ రాజ్‌భవన్‌లో గురువారం 'ఎట్ హోమ్' కార్యక్రమం నిర్వహించారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. గవర్నర్ దంపతులు, సీఎం వైఎస్ జగన్, ఆయన సతీమణి వైఎస్ భారతి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, ఆయన సతీమణి సుచేత మిశ్రా ఒకే చోట ఆసీనులై రాజ్‌భవన్ ఆతిథ్యాన్ని స్వీకరించారు. పలు అంశాలపై వారు సరదాగా మాట్లాడుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథుల వద్దకు గవర్నర్ స్వయంగా వెళ్లి పలకరించారు. 'ఎట్ హోమ్' కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, మంత్రి జోగి రమేశ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి, ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతం సవాంగ్, ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాసరావు, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధూ, కేంద్ర ప్రభుత్వం తాజాగా పద్మశ్రీ అవార్డు ప్రకటించిన సంకురాత్రి చంద్రశేఖర్, ఉన్నతాధికారులు, పలు రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. కాగా, ప్రతిపక్ష నేత చంద్రబాబుతో సహా టీడీపీ, బీజేపీ, జనసేన, వామపక్ష పార్టీల ప్రతినిధులు 'ఎట్ హోమ్' కార్యక్రమానికి గైర్హాజరయ్యారు.

హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక దృష్టి

- డెలివరీ డేట్‌కు వారం ముందే పెద్దాస్పత్రికి తరలింపు
- గత నెల 15 నుంచి ప్రారంభించిన వైద్య శాఖ

సాక్షి, అమరావతి : హైరిస్క్ ప్రెగ్నెన్సీ అనేది మాతృ మరణాలకు ప్రధాన కారణం. రక్తహీనత, చిన్న వయసులో గర్భం దాల్చడం, 2 లేక 3 అబార్షన్‌ల అనంతరం గర్భం దాల్చడం, ఎక్కువ కాన్పులు, అధిక బీపీ, గుండె, కిడ్నీ జబ్బులు, ఇతర సమస్యలతో గర్భం దాల్చిన మహిళలను హైరిస్క్‌గా పరిగణిస్తారు. వీరికి ప్రసవం సమయంలో ఇతర ఆరోగ్య పరమైన ఇబ్బందులు తలెత్తుతుంటాయి. ఈ క్రమంలో ప్రసవానికి ముందే వీరిని పెద్దాస్పత్రులకు తరలించడం ద్వారా ఇబ్బందులు ఎదురవ్వకుండా ఉండేందుకు వైద్య శాఖ కృషి చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని హైరిస్క్ గర్భిణిలను డెలివరీ డేట్‌కు సుమారు వారం రోజుల ముందే సీహెచ్‌సీ, ఏరియా, జిల్లా, బోధనాస్పత్రులకు తరలించే కార్యక్రమాన్ని గత నెలలో ప్రారంభించారు. ఇందుకు అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరిస్తోంది. గత నెల 15వ తేదీ నుంచి ఇప్పటి వరకు 5,398 మందిని తరలించగా.. 4,678 మంది సురక్షితంగా ప్రసవించారు. వీరిలో 332 మంది సీహెచ్‌సీల్లో, 447 మంది ఏరియా, 535 మంది జిల్లా ఆస్పత్రుల్లో, 916 మంది బోధనాస్పత్రుల్లో, 147 మంది ఎంసీహెచ్ సెంటర్‌లలో, మిగిలిన వారు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ప్రసవం నిర్వహించారు.

పక్కా ప్రణాళికతో తరలింపు

ప్రసవానికి సిద్ధంగా ఉన్న హైరిస్క్ గర్భిణుల వివరాలను ఏఎన్‌ఎం యాప్ ద్వారా ఏఎన్‌ఎంలకు పంపుతున్నారు. ఈ క్రమంలో వారు స్థానిక పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌తో కలిసి తమ పరిధిలోని హైరిస్క్ గర్భిణులను ఏ ఆస్పత్రికి తరలించాలనే దానిపై ప్రణాళిక సిద్ధం చేసుకుంటారు. ఆ మేరకు ప్రసవానికి ముందే గర్భిణిని ఆస్పత్రికి తరలిస్తారు. ఈ ప్రక్రియపై రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన మెటర్నల్ మానిటరింగ్ సెల్ నుంచి పర్యవేక్షణ ఉంటుంది. ఈ క్రమంలో వచ్చే నెల 21వ తేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 8,384 మంది హైరిస్క్ గర్భిణులు ప్రసవానికి సిద్ధంగా ఉన్నారు. వీరి వివరాలను ఇప్పటికే ఏఎన్‌ఎం యాప్‌లో పొందుపరిచారు. తద్వారా వీరిలో ఇప్పటికే 592 మంది గర్భిణులను పెద్దాస్పత్రులకు తరలించారు. మరో 7,792 మందిని ఆస్పత్రులకు తరలించాల్సి ఉంది. ఇదిలా ఉండగా రాష్ట్రంలో ఏటా 8 లక్షల మందికిపైగా గర్భిణులు ఆర్సీహెచ్ పోర్టల్‌లో రిజిస్టర్ అవుతుంటారు. వీరిలో 10 శాతం మంది హైరిస్క్‌లో ఉంటున్నారు. ఈ లెక్కన నెలకు 5 వేల వరకు హైరిస్క్ గర్భిణుల ప్రసవాలు జరుగుతుంటాయి.

క్లుప్తంగా...

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న పవన్ కళ్యాణ్

ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి



సాక్షి,అమరావతి/గంగాధరనెల్లూరు: ప్రజాస్వామ్యమంటే ఏంటో తెలియని పవన్‌కళ్యాణ్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని.. బూతులు మాట్లాడి ప్రజల్ని రెచ్చగొడుతున్నారని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మండిపడ్డారు. చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరులో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు డైరెక్షన్‌లో పవన్‌కళ్యాణ్ పనిచేస్తున్నారన్నారు. 14ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబును కాపుల కోసం ఏమి చేశారని పవన్ ఏనాడైనా అడిగారా అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ తెచ్చింది దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అని గుర్తుచేశారు. దాని గడువు ముగిసిన వెంటనే జగన్ మరో 20ఏళ్లు పొడిగించారని దీనిపై పవన్ ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారో అర్థం కావడంలేదన్నారు.

ఆ అర్హత పవన్‌కు లేదు: హనుమంత్ నాయక్
ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలుపై సదస్సు పెట్టే అర్హత పవన్ కళ్యాణ్‌కు లేదని వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్ అన్నారు. తాడేపల్లిలో గురువారం ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సబ్ ప్లాన్ చట్టం ప్రకారం బడ్జెట్ లో ఎస్టీల అభివృద్ధికి 2020–23లో రూ.6,822.65 కోట్లను కేటాయించిందని చెప్పారు. గిరిజనుల నిధులను దారి మళ్లించి గిరిజనుల అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించిన నాటి టీడీపీ ప్రభుత్వాన్ని పవన్ కళ్యాణ్ ఆనాడు ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు.

పొత్తుపై పవన్‌నే ప్రశ్నించండి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు



ఒంగోలు: పొత్తుపై జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌నే ప్రశ్నించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. గురువారం ఆయన ఒంగోలులో మీడియాతో మాట్లాడారు. 'బీజేపీతోనే ఉన్నానని పవన్ చెప్పారు. మేమూ అదే చెబుతున్నాం. టీడీపీతో జనసేన పొత్తు గురించి నన్ను అడగడం సరికాదు. అదేదో పవన్‌నే అడగండి' అని సోము వీర్రాజు అన్నారు. తమ పొత్తు జనసేనతోనే కొనసాగుతోందన్నారు. చంద్రబాబు అటూ ఇటూ తిరగడం వల్ల ఆరేడు ప్రాణాలు పోవడం తప్ప ఏమీ ఉపయోగముండదన్నారు. బీజేపీ నేతలు కన్నా లక్ష్మీనారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి వంటి వారు మాట్లాడే అంశాలపై తాను స్పందించనని చెప్పారు. సమావేశంలో బీజేపీ నాయకులు సూర్యనారాయణరాజు, పీవీ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్పు మంచిదే..

మాంసం ముట్టకూడదు.. మద్యం సేవించకూడదన్నది ఆ ఊరివాళ్ల ఆచారం. అలాంటి ఆచారాన్ని పాటించే వారితోనే పెళ్లి సంబంధాలు కుదుర్చుకోవాలని పూర్వమే నిర్ణయించారు. దానినే ఆచారంగా.. కట్టుబాటుగా నిన్నమొన్నటి వరకు పాటిస్తూ వచ్చారు. తమ కులం వారు తగినంత మంది లేకపోవడం.. దూర ప్రాంతాల్లో అదే కులానికి చెందిన వ్యక్తులు ఉన్నప్పటికీ వారు మాంసం, మద్యం ముట్టుకుని ఉంటారేమోననే భయం వారిని మేనరిక వివాహాల చట్రంలోకి నెట్టేసింది. ఫలితంగా ఉన్న ఊళ్లోనే దశాబ్దాలుగా మేనరికం వివాహాలు చేసుకుంటున్నారు. ఇదే భావితరాలకు శాపంగా పరిణమించింది. ఇప్పుడా గ్రామంలోని యువతరం మారుతోంది.. తమ కులస్తుల బతుకులను మార్చేందుకు కృషి చేస్తోంది.



మదూరు గ్రామం వ్యూ

మదూరు గ్రామంలో గతమంతా మేనరికం వివాహాలే

- బుద్ధి మాంద్యం, అంధత్వం, వైకల్యం బాధితులే ఆ కుటుంబాల్లో అధికం
- కొన్ని తరాలపాటు అంధకారంగా మారిన భవిష్యత్
- ఇప్పుడిప్పుడే మారుతున్న యువత

సాక్షి ప్రతినిధి, కడప: ఆ ఊరి పేరు మదూరు. వైఎస్సార్ జిల్లా పులివెందుల నియోజకవర్గ పరిధిలోని తొండూరు మండలంలో ఉంది. గ్రామంలో 200 గడపలు ఉండగా.. 1,200 మందికి పైగా జనాభా ఉంది. అంతా సాతాని (బీసీ–డీ) కుటుంబాల వారే. అక్కడ ఒక్కరు కూడా మాంసం ముట్టరు. మద్యం సేవించరు. అది పూర్వం నుంచీ వస్తున్న ఆచారం. కట్టుబాటు తప్పితే కుటుంబం అభివృద్ధి చెందదనేది వారి భయం. ఇప్పటికీ గ్రామంలోకి మాంసాన్ని అనుమతించరు. మద్యాన్ని కూడా సేవించరు. మాంసం తినే ఇతర సామాజిక వర్గాల వారు గ్రామంలోకి వచ్చినా.. వారిని ఇంట్లోకి రానివ్వరు. మంచాలపై కూర్చోనివ్వరు. బయట నుంచే మాట్లాడి పంపేస్తారు. తమ జీవిత భాగస్వాములుగా వచ్చేవారు.. వారి కుటుంబాలు కూడా మద్యం, మాంసాన్ని ముట్టకూడదన్నది వారి నియమం. సాతాని కులస్తులు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా తగినంత మంది లేకపోవడం.. ఒకవేళ ఉన్నా బయటి ప్రాంతాల వారైతే మాంసం ముట్టుకుని ఉంటారేమోనన్న భయం వారిని వెంటాడుతోంది. దీంతో ఉన్న ఊళ్లోనే దశాబ్దాల తరబడి మేనరికం వివాహాలు చేసుకుంటున్నారు. ఇదే భావితరాలకు శాపంగా మారింది. మేనరికాల వల్ల బిడ్డలు బుద్ధి మాంద్యం, అంధత్వం, ఇతర వైకల్యాలతో పుడుతున్నారు. గ్రామంలో ప్రతి ఇంట్లో ఒకరు లేదా ఇద్దరు ఏదో ఒక వైకల్యంతో బాధపడుతున్నవారే.

ఎవరెన్ని చెప్పినా..

మేనరికం వల్లే బిడ్డలు వైకల్యం బారినపడుతున్నారని వైద్య, ఆరోగ్య సిబ్బంది ఎన్నిసార్లు చెప్పినా గ్రామస్తులెవరూ వినిపించుకోలేదు. ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినా పెడచెవిన పెడుతూ వచ్చారు. దీంతో ఆ కుటుంబాల్లో పుట్టిన బిడ్డల జీవితాలు బుగ్గిపాలయ్యాయి. కొందరు మంచానికే పరిమితం కాగా.. మరికొందరు ఏ పనీ చేయలేక జీవచ్ఛవాలుగా మారారు. చూపు కోల్పోయినవారు కొందరైతే.. మాట్లాడలేని.. మాటలు వినలేని వారు ఇంకొందరు. పులివెందుల, కడప, కర్నూలు, అనంతపురం, హైదరాబాద్, చెన్నై ప్రాంతాల్లోని ఎన్ని ఆస్పత్రులు తిరిగినా.. ఎంత సొమ్ము వెచ్చించినా వారి సమస్యలు నయం కాలేదు. ఓ ఇంట్లోఇద్దరు సోదరులు చనిపోగా.. మరో ఇంట్లో 22 ఏళ్ల వయసులో నిర్జీవంగా పడివున్న ప్రశాంత్.. ఇంకో కుటుంబంలో పుట్టుకతోనే చూపు కోల్పోయిన స్వర్ణలత.. వరలక్ష్మి, వెంకటశేషయ్య, మూగవారిగా బతుకీడుస్తున్న సంతోష్, కల్యాణి, వైకల్యంతో అవస్థలు పడుతూ బీటెక్ చదువుతున్న అరుణ్, పుట్టుకతోనే బుద్ధిమాంద్యంతో బతుకీడుస్తున్న ఐదేళ్ల ఐశ్వర్య, 26 ఏళ్ల వయసొచ్చినా చిన్నపిల్లాడిగానే కనిపించే సాయిరామ్ వంటి వారెందరో గ్రామంలో ఉన్నారు. వారిలో ఏ ఒక్కరిని చూసినా మనసు చెదిరిపోతుంది. గుండె తరుక్కుపోతుంది.

ఇప్పుడిప్పుడే మార్పొస్తోంది

నాలుగైదు సంవత్సరాలుగా మదూరు యువతలో మార్పు కనిపిస్తోంది. కొందరు చదువుకున్న యువకులు బయట ప్రాంతాల వారిని వివాహం చేసుకుంటున్నారు. మరికొందరు కులాంతర వివాహాల వైపు మొగ్గు చూపుతున్నారు. గ్రామానికి చెందిన వెంకట నారాయణ, పల్లె ఎద్దులకొండయ్య, పల్లె సూర్యనారాయణ, జి.రామానాయుడు, ఎ.రమేష్, పల్లె నవీన్, పల్లె శ్రేష్ఠ, ఎం.నాగలక్ష్మి తదితరులు ఉన్నత చదువులు చదివారు. వీరిలో కొందరు బయటి ప్రాంతాల వారిని వివాహం చేసుకున్నారు. తమ గ్రామానికి చెందిన కొందరు కులాంతర వివాహాలు సైతం చేసుకుంటున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ప్రస్తుతం ఎవరిపైనా ఆంక్షలు పెట్టడం లేదని బయటి ప్రాంతాల్లోని సాతాని కులస్తులను వివాహం చేసుకున్నా.. చివరకు కులాంతర వివాహాలు చేసుకున్నా అనుమతిస్తున్నామని మాజీ సర్పంచ్ ప్రకాశరావు చెప్పారు.

నెల్లూరు నుంచి వచ్చా



మాది నెల్లూరు జిల్లా వెంకటగిరి మండలం మిట్టపాలెం గ్రామం. తొండూరు మండలం మదూరు గ్రామానికి చెందిన శివగణేష్ నన్ను వివాహం చేసుకున్నారు. నేను దూర ప్రాంతం నుంచి వచ్చినా.. చాలా బాగా చూసుకుంటున్నారు. గతంలో మదూరు గ్రామంలోనే వివాహాలు చేసుకునే వారు. పుట్టిన పిల్లలు వైకల్యం బారిన పడుతుండటంతో బయటి ప్రాంతాల వారిని వివాహాలు చేసుకుంటున్నారు.
– ఎస్.పవిత్ర, యువతి, మదూరు

కలిసికట్టుగా ఉంటాం



మేమంతా ఒకే కులస్తులం. అందరం కలిసికట్టుగా ఉంటాం. గతంలో అందరూ ఇక్కడి వారినే వివాహాలు చేసుకునేవారం. ఏదైనా సమస్య వచ్చినా ఓర్పుతో కలిసికట్టుగా కూర్చుని చర్చించుకుని పరిష్కరించుకుంటాం. గతంలో మేనరిక వివాహాలు చేసుకోవడం వల్ల గ్రామంలో దాదాపు 50శాతం వైకల్యం ఉండేది. ఇప్పుడు దూర ప్రాంతాలైన నెల్లూరు, చిత్తూరు, అనంతపురం, కర్నూలు తదితర ప్రాంతాల వారిని వివాహాలు చేసుకోవడం వల్ల వైకల్యం తగ్గింది. – గోపాల్, సర్పంచ్, మదూరు

పవన్.. సన్నాసి మాటలొద్దు

పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలపై మంత్రి బొత్స సత్యనారాయణ ఫైర్



సాక్షి, అమరావతి: జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు సబ్జెక్ట్‌తో పాటు పార్టీ విధానం కూడా లేదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. రాజకీయాలంటే రెచ్చగొట్టడం కాదనే విషయం పవన్ తెలుసుకుంటే మంచిదన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 'వారాహి వాహనం తిప్పుకుంటానంటే ఎవరు అడ్డుపడ్డారు. అయినా.. నిన్ను ఎవరు అడ్డుకుంటాడు. సన్నాసి మాటలెందుకు. రాజ్యాంగం, చట్టం అంటే పవన్‌కు తెలియవు. రాజ్యాంగం, విలువలు తెలిస్తే అలాంటి సన్నాసి మాటలు అతని నోటి వెంటరావు' అని మండిపడ్డారు. కేఏ పాల్‌కు పవన్‌కు తేడా కనిపించడం లేదని బొత్స ఎద్దేవా చేశారు.

ఎస్సీ సబ్ ప్లాన్ అంటే తెలుసా!
ఎస్సీలకు సీఎం వైఎస్ జగన్ హయాంలో ఎంతమేర లబ్ధి చేకూరిందో పవన్ తెలుసుకోవాలని మంత్రి బొత్స హితవు పలికారు. ఎస్సీ సబ్‌ప్లాన్ అంటే తెలియని అజ్ఞాని పవన్ అన్నారు. ప్లానింగ్ కమిషన్ 2014లోనే రద్దయిన సంగతి అతనికి తెలియదని, ఇప్పుడు ఉన్నదాన్ని ఎస్సీ కాంపొనెంట్ అంటారని పేర్కొన్నారు. ప్రత్యక్ష నగదు బదిలీ పథకం (డీబీటీ) ద్వారా పేదలకు నిధులను అందిస్తున్నామని, అవేమీ తెలుసుకోకుండా వాళ్లని కొడతా, వీళ్లని కొడతా అంటే సరిపోతుందా... అని నిలదీశారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి భాష మంచిది కాదని, 'వాళ్లను కొడతా.. వీళ్లను కొడతా' అంటే చట్టం తన పని తాను చేసుకుపోతుందని హెచ్చరించారు. పవన్‌కళ్యాణ్ ఏదో ఒక అంశాన్ని తీసుకుని క్లారిటీగా మాట్లాడాలని, అన్ని అంశాలను కలిపేసి తీవ్రవాది అయిపోతే ఎలాగని ప్రశ్నించారు. కేఏ పాల్ కారు దిగిపోయి ఏవేవో మాట్లాడుకుంటూ వెళ్లిపోతుంటారని, పవన్ కూడా కాస్త డబ్బులు ఎక్కువ ఉన్నాయి కాబట్టి ఎక్కువగా హంగామా చేస్తుండవచ్చని బొత్స వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

వికేంద్రీకరణపై బాబుది, పవన్‌ది ఒకే మాట
మూడు ప్రాంతాలూ అభివృద్ధి జరగాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి బొత్స చెప్పారు. మూడు రాజధానులు.. 26 జిల్లాలు.. ఐదుకోట్ల మంది ప్రజల అభివృద్ధి తమ విధానమన్నారు. ఇదే విషయం అప్పుడు చెప్పామని, ఇప్పుడూ చెబుతున్నామన్నారు. వికేంద్రీకరణ విషయంలో చంద్రబాబు, పవన్‌ది ఒకే మాట అని, దోపిడీయే వారి విధానమని మండిపడ్డారు. ప్రధానిని పవన్ కలిస్తే.. చంద్రబాబు హయాంలో ధ్వంసం చేసిన 40 ఆలయాలను తమ ప్రభుత్వమే కట్టిందని చెప్పమనండి అని అన్నారు. లోకేశ్ మార్నింగ్ వాక్, ఈవెనింగ్ వాక్ చేసినా శారీరకంగా తగ్గుతారేమో గానీ ఊడబొడిచేదేమీ లేదన్నారు. 'వీళ్లంతా పాలోమని యాత్రలు చేస్తే ఇక్కడ భయపడటానికి ఎవరుంటారు? ఎందుకుంటారు? వాళ్లు తిరిగిన ప్రతిచోటా ప్రభుత్వమే అనేక పథకాలు ఇస్తోందనే విషయాన్ని ప్రజలంతా చెబుతారు' బొత్స అన్నారు. పరిపాలన రాజధానిని ఉగాది నాటికి విశాఖ తరలించాలని సీఎం జగన్‌పై తాము ఒత్తిడి చేస్తున్నామని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై తమకన్నా ఎక్కువ చిత్తశుద్ధి ఎవరికీ లేదన్నారు.

ఎస్సీల సంక్షేమానికి రెట్టింపు నిధులు

సజ్జల రామకృష్ణారెడ్డి



సాక్షి, అమరావతి: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు కుట్రలో పావులా మారిపోయి పవన్ కళ్యాణ్ తనపై విమర్శలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు(ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. చంద్రబాబు రిమోట్ నొక్కితే పవన్ రాష్ట్రానికి వచ్చి సీఎం జగన్‌పై నోరు పారేసుకుంటారనే విషయం అందరికీ తెలుసన్నారు. ఆయన గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎస్సీల సంక్షేమానికి టీడీపీ సర్కారు ఐదేళ్లలో రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తే, మూడున్నరేళ్లలోనే సీఎం జగన్ రూ.78 వేల కోట్లు వ్యయం చేశారని వివరించారు. గత సర్కారు ఎస్సీల సంక్షేమం పేరుతో అన్న క్యాంటీన్లు, చంద్రన్న కానుక, పెన్షన్లు లాంటి వాటికి నిధులు మళ్లించిందన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులకు కోత పెడుతున్నారంటూ ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తోందన్నారు. వాటిని అందుకుని చంద్రబాబు, లోకేశ్ ట్వీట్లు చేస్తుంటే గెస్ట్ ఆర్టిస్ట్ పవన్ కళ్యాణ్, సీపీఐ రామకృష్ణ కూడా అదే రీతిలో విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక సంక్షేమ పథకాల ద్వారా 87 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే లబ్ధి పొందుతున్నారని, గ్రామ, వార్డు సచివాలయాల్లో 87 శాతం ఉద్యోగాలు ఆ వర్గాలకే దక్కాయన్నారు.

ముందు అభ్యర్థిని తేల్చుకోండి
'వచ్చే ఎన్నికల్లో మీ సీఎం అభ్యర్థి ఎవరో ముందు తేల్చుకోండి. చంద్రబాబా? పవన్ కళ్యాణా? లోకేశా? ముందు తేల్చుకోండి. ఎవరైనా సరే మాకు అభ్యంతరం లేదు. చంద్రబాబుని సీఎం చేయడానికి తాను పనిచేస్తానని పవన్ ప్రకటిస్తే సరిపోయేది. చంద్రబాబు కుమారుడిగా మినహా లోకేశ్‌కు ఇంకేం అర్హతలు ఉన్నాయి? ఆయన పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్నారనే విమర్శలు అర్థరహితం. ప్రచార పిచ్చితో కందుకూరు, గుంటూరు సభల్లో 11 మందిని చంద్రబాబు పొట్టన పెట్టుకున్నారు. ఆ దుర్ఘటనల తర్వాత ప్రజలకు భద్రత కల్పించడానికే కొన్ని నిబంధనలు పెట్టాం. నాడు జగన్ పాదయాత్రకు టీడీపీ సర్కార్ పెట్టిన షరతులతోనే లోకేశ్ పాదయాత్రకు అనుమతి ఇచ్చాం. పబ్లిసిటీ కోసమే టీడీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. సీబీఐ విచారణకు ఎంపీ అవినాష్‌రెడ్డి పూర్తిగా సహకరిస్తారు.' అని సజ్జల పేర్కొన్నారు.

కులంపై ఉన్న పిచ్చి ఏపీ ప్రజలకు జాతిపై లేదు

- వేర్పాటువాద ధోరణితో మాట్లాడితే నాలోని తీవ్రవాది బయటకొస్తాడు
- రాజకీయ పదవుల కోసం ప్రత్యేక రాష్ట్రాలు కోరితే తోలు తీస్తాం
- జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్



సాక్షి, అమరావతి: ఆంధ్రా ప్రజలకు కులంపై ఉన్న పిచ్చి.. జాతిపై లేదని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. వేర్పాటువాద ధోరణితో నాయకులు మాట్లాడితే తనలోని తీవ్రవాది బయటకు వస్తాడని వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ యువత మాదిరిగా కులాలకు అతీతంగా రాష్ట్ర యువత బయటకు వచ్చి ప్రభుత్వ కుతంత్రాలను పసిగట్టాలన్నారు. కోనసీమలో నాలుగు కులాల మధ్య చిచ్చుపెట్టి చలి కాచుకుందామనుకుని.. మంత్రి ఇంటిని తగులబెట్టించారన్నారు. వైఎస్సార్‌సీపీ నేతకు అణగారిన కులాలపై ఆధిపత్యం, అహంకారం మాత్రమే ఉందన్నారు.

ప్రత్యేక రాష్ట్రాలు అడిగితే తోలు తీస్తాం
'ధర్మాన ప్రసాదరావు ఉత్తరాంధ్రకు ప్రత్యేక రాష్ట్రం కావాలని అడుగుతుంటే.. బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేక రాయలసీమ కోరుతున్నారు. రాయలసీమ నుంచి ఇంతమంది ముఖ్యమంత్రులు వచ్చినా సీమకు చేసిందేమీ లేదు. మీకు పదవులు లేనప్పుడు, సొంత ప్రయోజనాల కోసం ప్రత్యేక రాష్ట్ర డిమాండ్లు పెడితే తోలు తీసి కూర్చోబెడతాం. ఇటీవల కొందరు వ్యక్తులు వారాహి ఎలా తిరుగుతుందో చూస్తామంటూ పేట్రేగిపోయారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా నాతో గొడవ పెట్టుకోండి. నేనేంటో చూపిస్తా' అంటూ పవన్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. కొందరు హేతువాదం పేరుతో హిందువుల మనోభావాలను దెబ్బతీయడం సరికాదన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు యువతకు ఎన్నో మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని.. ఆ తరువాత నిలువునా మోసం చేశారని అన్నారు. నెలకు రూ.5 వేలు వచ్చే ఉద్యోగాలిచ్చి గొప్పగా చెప్పుకుంటున్నారన్నారు. తండ్రి శవం ఇంట్లో ఉండగానే సీఎం కుర్చీ కోసం ఆరాటపడి.. రాచరిక పద్ధతిలో దాన్ని సొంతం చేసుకోవాలని ఆలోచించిన వ్యక్తి నుంచి యువతకు ఇంకేం భరోసా లభిస్తుందన్నారు. కాగా, పద్మ పురస్కారాల గ్రహీతలకు అభినందనలు తెలిపారు. మరోవైపు పవన్ కళ్యాణ్ చెప్పులు వేసుకుని జాతీయ జెండాను ఆవిష్కరించడంపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పవన్‌కళ్యాణ్.. నోరు అదుపులో పెట్టుకో..

బీజేపీ రాయలసీమ అభివృద్ధి కమిటీ కన్వీనర్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

కర్నూలు కల్చరల్: 'పవన్‌కళ్యాణ్.. నోరు అదుపులో పెట్టుకో.. రాయలసీమ గురించి, రాయలసీమ ఉద్యమకారుల గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఈ ప్రాంతంలో తిరగలేవ్..' అని బీజేపీ రాయలసీమ అభివృద్ధి కమిటీ కన్వీనర్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి హెచ్చరించారు. ప్రత్యేక రాష్ట్రమంటే తోలుతీస్తామన్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలపై గురువారం కర్నూలులో ఆయన స్పందించారు. సీమ సెంటిమెంట్ పవన్‌కు ఏం తెలుసని ప్రశ్నించారు. తెలంగాణ విడిపోయినప్పుడు రాయలసీమను రెండుగా చేయాలని చూస్తే నోరెత్తలేదు.. సినిమాలు తీస్తుంటివా అని నిలదీశారు. రాయలసీమ అంటే తొక్కిపారేస్తాం, తోలుతీస్తాం అంటావా.. ఏమనుకుంటున్నావ్? పిల్లచేష్టలు అనుకుంటున్నావా? అని ప్రశ్నించారు. రాయలసీమ నీ జాగీరనుకుంటున్నావా అన్నారు. రా.. సీమ గురించి చర్చిద్దాం అని పేర్కొన్నారు. ఉన్మాదిలా మాట్లాడితే సరిపోదని, రాజకీయాల్లో చాలా నేర్చుకోవాలని సూచించారు. ఒకసారి దెబ్బతిన్నావు.. సెంటిమెంట్ మీదికి రావడం అంటే దెబ్బతినడమే అని హెచ్చరించారు. సీమలో సినిమా డైలాగులు పనికిరావన్నారు. ఈ ప్రాంతాన్ని సినిమావాళ్లు పాడుచేశారన్నారు. కొండారెడ్డి బురుజు దగ్గర షూటింగ్‌లు చేసి డబ్బులు సంపాదించుకున్నారని విమర్శించారు. రాయలసీమ నాశనం కావడానికి సినిమాలు, సినిమా హీరోలే మొదటి ముద్దాయిలన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగళరెడ్డి, జిడ్డు కృష్ణమూర్తి, యోగి వేమన వంటి మహనీయులు ఇక్కడి వారేనని చెప్పారు. విగ్గులు పెట్టుకుని నటించడం కాదని హితవు పలికారు. మీ సినిమా డైలాగులు విని సీమ వాసులు విసిగిపోయారన్నారు. 'తొక్కేస్తా, తోలుతీస్తా అంటావా.. రా కొండారెడ్డి బురుజు దగ్గరికి.. లంగోటా కట్టుకుని కుస్తీ పడదాం. ఈ ప్రాంతం వాసులు బానిసలనుకుంటున్నావా? మా జోలికివస్తే వాతలు పెడతాం' అని ఆయన హెచ్చరించారు.

శివరామకృష్ణన్ కమిటీ నివేదిక అమలు చేయాలి

సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు

సాక్షి, న్యూఢిల్లీ: రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని శివరామకృష్ణన్ కమిటీ ఇచ్చిన నివేదికను అమలుచేయాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఏపీలో రాజధాని ఎలాంటి ప్రాంతంలో ఏర్పాటుచేయాలన్న అంశంపై కమిటీ తగిన నివేదిక ఇచ్చిందంటూ గుంటూరు జిల్లాకు చెందిన మస్తాన్ వలి తరఫు న్యాయవాది శ్రీధర్‌రెడ్డి గురువారం సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ దాఖలు చేశారు. కమిటీ నివేదికకు విరుద్ధంగా ఒకే ప్రాంతంలో అభివృద్ధిచేయాలని 2014లో ఏర్పడిన ప్రభుత్వం చూసిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటుచేసినప్పటికీ ఇటీవల ఏపీ హైకోర్టు అమరావతిని రాజధానిగా అభివృద్ధిచేయాలని ఆదేశించిందని తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలని కమిటీ నివేదిక ఇచ్చిందని.. ఒకే ప్రాంతంతో అభివృద్ధిచేయాలని చెప్పడం సరికాదన్నారు. రాజధానికి సంబంధించి కమిటీ పలు ప్రాంతాలు సూచించినప్పటికీ నాటి ప్రభుత్వం వాటిని విస్మరించిందని పిటిషన్‌లో పేర్కొన్నారు.

ప్రభుత్వంపై బురద చల్లుతున్న చంద్రబాబు

- అధికారంలో ఉన్నప్పుడు పేదలకు వైద్యం గురించి ఆలోచించని చంద్రబాబు
- తెనాలిలో వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవంలో మంత్రి విడదల రజిని



తెనాలిలో వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి విడదల రజని. చిత్రంలో ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కనీసం ఆలోచించలేదని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి విడదల రజిని విమర్శించారు. గుంటూరు జిల్లా తెనాలిలోని సుల్తానాబాద్‌లో రూ.1.10 కోట్లతో నిర్మించిన వైఎస్సార్ పట్టణ ఆరోగ్యకేంద్రాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి ప్రసంగించారు. చంద్రబాబు అధికారం పోయాక.. ప్రజలకు మంచిచేస్తున్న ప్రభుత్వంపై బురద చల్లడమే ధ్యేయంగా పెట్టుకున్నారని విమర్శించారు. లోకేశ్ యాత్ర ఎందుకు చేస్తున్నారో ఆయనకే తెలియదన్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు ఎలా మోసం చేశారో ప్రజలకు తెలుసన్నారు. జగనన్న ప్రభుత్వంలో చాలా సంతోషంగా ఉన్న ప్రజలు.. బాబు, లోకేశ్ మాటలు నమ్మేందుకు సిద్ధంగా లేరని చెప్పారు. రాష్ట్రంలోని జిల్లా ఆస్పత్రులు, ఏరియా వైద్యశాలలు, కమ్యూనిటీ సెంటర్లను ఆధునీకరిస్తూ, గ్రామాల్లో విలేజ్ క్లినిక్స్, పట్టణాల్లో అర్బన్ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. వీటితోపాటు ప్రభుత్వం కిడ్నీ, క్యాన్సర్ కేర్ సెంటర్లను నడుపుతోందని, అన్నీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులేనని చెప్పారు. అన్నింటినీ ఆధునీకరించడం, నూతన భవనాలతోపాటు వైద్యరంగ చరిత్రలో 47 వేల పోస్టులను భర్తీచేసిన తొలి ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమన్నారు. డాక్టర్లకు కార్పొరేట్ ఆస్పత్రుల స్థాయిలో వేతనాలిస్తున్నారని తెలిపారు. ఇవన్నీ ఎలా చేయగలుగుతున్నారని ఇతర రాష్ట్రాలు విస్మయం చెందుతున్నాయని మంత్రి పేర్కొన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

ADITYA : A Resourceful Educational Establishment
WANTED
SUBJECT EXPERTS (HOD) ◆ PRINCIPALS ◆ VICE-PRINCIPALS
for the Academic year 2023-24
Applicants with...
Visionary leadership qualities ❖ Excellent Communication skills
Rich experience in Academics and profound subjective knowledge.
Experience in CBSE schools will be an added advantage.
Interested candidates may send their resume to schoolscareer@aditya.ac.in
Visit www.aditya.ac.in/school/ to know the culture and work dynamics of our organisation.
ATTRACTIVE SALARY FOR THE DESERVING CANDIDATES
ADITYA SCHOOLS
KAKINADA ◆ AMALAPURAM ◆ PITHAPURAM ◆ S.MANDAPETA ◆ PEDDAPURAM ◆ PALAKOL ◆ TADEPALLIGUDEM ◆ NARASAPURAM
Contact : 91335 76664

PRESIDENCY UNIVERSITY
WALK IN INTERVIEW
on January 28th and 29th, 2023, from 9:00am - 5:30pm, at
PARK HYATT HOTEL AND RESIDENCES
Road No 2, Banjara Hills, Hyderabad, Telangana, India, 500034
Professor, Associate Professor & Assistant Professor
Computer Science & Engineering (CSE) and Information Science (IS)
Qualified Candidates, as per AICTE/UGC Norms, are invited with their updated Resume, Original Documents pertaining to Qualification (10th to Highest Degree), Employment/Experience Certificates, Aadhar Card, Pan card, 4 passport size photographs, Salary slip and Bank statement for the last 6 months and Self-Attested Photocopies. Selected candidates will be reimbursed for to & fro bus/train expenses at the time of joining. Please feel free to contact us on
talentwalk-in@presidencyuniversity.in | Phone: +91-88675-77172, +91-88673-27172
Rajanakunte, Yelahanka, Bengaluru - 560064

SRI VASAVI ENGINEERING COLLEGE
(An Autonomous Institute permanently affiliated to JNTUK, Kakinada)
Pedatadepalli, TADEPALLIGUDEM - 534 101. W.G.Dist. (A.P.)
Ph: 08818-284355, 94400 72234 Email: hr@srivasaviengg.ac.in
REQUIRES FACULTY
Applications are invited for the posts of Asst. Professor / Associated Professor in the following Departments.
Electronics & Communication Engineering (ECE)
Computer Science & Engineering (CSE)
Civil Engineering (Civil)
Qualification & Pay Scales: As per AICTE Norms. Preference will be given for the candidates who have First Class in both UG & PG with teaching experience in Engg. Colleges. Ph.D. with relevant experience is must for Associate Professor position.
Eligible and interested candidates can send their applications along with updated resume, proof of academic qualifications and experience to our email hr@srivasaviengg.ac.in at an early date.
Ch.V.V. Subba Rao, B.Sc., Secretary & Correspondent

APPOINTMENTS
ప్రతి సోమవారం, శుక్రవారాలలో ప్రత్యేక ఫలితం సాక్షిలో ఉద్యోగ ప్రకటనలు
SAKSHI



మనం మన సంబంధాన్ని అల్లాహ్‌తో బాగుచేసుకుంటే,
మిగతా అన్ని విషయాలనూ అల్లాహ్ మన కోసం బాగుచేస్తాడు.
– ఇస్లాం ధర్మం

సాక్షి

శుక్రవారం, జనవరి, 27

పరిగణించదగ్గ ‘పశ్చాత్తాపం’

గతానికీ, వర్తమానానికీ జరిగే అనంతమైన సంభాషణే చరిత్ర అంటాడు చరిత్రకారుడు ఇ.హెచ్ కార్. చరిత్రలో జరిగిన తప్పిదాలను మార్చలేం. ఆనాటి ఘటనలకు కొత్త రంగు పులమలేం. కానీ తప్పిదాలకు కారకులైన వ్యక్తులైనా, దేశాలైనా, సంస్థలైనా పశ్చాత్తాపపడి క్షమాపణ కోరటం నాగరిక లక్షణం. అమెరికాకు చెందిన జన్యు శాస్త్రవేత్తల బృందం రెండురోజుల క్రితం ఈ పనే చేసింది. తమ వల్లా, తమ మౌనం వల్లా చరిత్రలో జరిగిపోయిన ఘోర తప్పిదాలకు పశ్చాత్తాపపడింది. క్షమాపణ చెప్పింది. అమెరికన్ సొసైటీ ఆఫ్ హ్యూమన్ జెనెటిక్స్(ఏఎస్‌హెచ్‌జీ) జన్యు శాస్త్రవేత్తలకు సంబంధించి ప్రపంచంలోనే అతి పెద్ద సంస్థ. 8,000 మంది సభ్యులుండే ఈ సంస్థ విడుదల చేసిన 27 పేజీల నివేదిక చూస్తే దిగ్భ్రాంతి కలుగుతుంది. సంస్థ నియమించిన నిపుణుల కమిటీ ఈ నివేదికను రూపొందించింది. పాత రికార్డులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, వివిధ సందర్భాల్లో సభ్యులు చేసిన ప్రకటనలనూ, కళ్ల ముందు ఘోరాలు జరుగుతున్నా తమ శాస్త్రవేత్తలు ఉదాసీనంగా ఉండిపోయిన వైనాన్నీ ఈ నివేదిక బయటపెట్టింది.

జంతువుల్లోనూ, ధాన్యాల్లోనూ మేలు జాతి రకాలున్నట్టే మనుషుల్లో కూడా వేర్వేరు తరగతుల వారుంటారని, జన్యుపరమైన ఎంపికల ద్వారా ‘అధమ’ రకం వారిని ‘నిరోధిస్తే’ ‘శ్రేష్ఠ మానవజాతి’ రూపొందుతుందని కొందరు ప్రబుద్ధులు 19వ శతాబ్దంలో ప్రతిపాదించారు. ప్రకృతిలో జరిగే పరిణామక్రమానికి ‘సహజ ఎంపిక’ అనే పద్ధతి ఉంటుందని, అన్ని రకాల పరిస్థితులనూ తట్టుకుని నిలబడగలిగే శక్తిమంతమైన జీవులు మాత్రమే మనుగడలో ఉంటాయని డార్విన్ చేసిన ప్రతిపాదన అలాంటివారికి ఆయుధమైంది. దీన్నుంచే శ్రేష్ఠ మానవాభివృద్ధి శాస్త్రం(యుజెనిక్స్) పుట్టుకొచ్చింది. బ్రిటన్‌లో బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరున్న ఫ్రాన్సిస్ గాల్టన్ 1883లో ఈ యుజెనిక్స్‌కు ఊపిరిపోశాడు. యూరోపియన్లలో ఆనాడు ప్రబలంగా ఉన్న ఆధిపత్య భావజాలంలో నుంచి, సాంస్కృతిక భయాందోళనల నుంచి ఈ సిద్ధాంతం పుట్టి ఆ రెండింటినీ మరిన్ని రెట్లు పెంచింది. వేరే జాతుల సంపర్కం తమ జాతి ఉన్నతిని దెబ్బతీస్తుందని శ్వేతజాతీయులు వణికిపోయారు. జన్యు శాస్త్రంలో వెల్లడవుతున్న అంశాల్లో తమకు అనుకూలమైనవి మాత్రమే వెల్లడిస్తూ, ప్రతికూల అంశాలను బయటకు రానీయకపోవడం ద్వారా శాస్త్రవేత్తలు సైతం దీనికి దోహదపడ్డారు.

అమెరికాలో నల్లజాతీయులను అధములుగా చిత్రించి, వారిని బానిసలుగా వినియోగించుకోవటానికీ, వారిపై దుర్మార్గాలను కొనసాగించటానికీ యుజెనిక్స్ దోహదపడింది. నాజీ జర్మనీలో దీన్ని అడ్డం పెట్టుకుని యూదులపై సాగించిన దౌష్ట్యం అంతా ఇంతా కాదు. అక్కడ వేలాదిమందికి సంతాన నిరోధ శస్త్రచికిత్సలు చేయించటం, లక్షలమంది ప్రాణాలు బలిగొనడం ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. నిజానికి అంతకు చాలా ముందు నుంచే అమెరికాలోనూ ఈ మాదిరి ఉన్మాదమే ఉంది. వివిధ రాష్ట్రాల్లో వేలాదిమంది శ్వేతేతర జాతివారికి, మానసిక రోగులకూ, నేరస్థులకూ ‘చట్టబద్ధం’గా బలవంతపు శస్త్రచికిత్సలు చేశారు. 1926లో ఆవిర్భవించిన ఏఎస్‌హెచ్‌జీ దీన్నంతటినీ సరిదిద్ది జన్యుశాస్త్రానికి విశ్వసనీయత కలిగించాల్సివుండగా అది గుడ్లప్పగించి చూస్తూ ఉండిపోయింది. కొన్నిసార్లు కళ్లముందు జరిగే దుర్మార్గాలను ప్రోత్సహించేలా మాట్లాడింది. జన్యు శాస్త్రంతో సంబంధంలేని సైకాలజిస్టు ఆర్థర్ జెన్సన్, భౌతిక శాస్త్రవేత్త విలియం షాక్‌లీ వంటివారు నల్లజాతీయులు తమ జన్యువుల వల్ల మేధాపరంగా అధములని చెప్పినా సంస్థ నోరెత్తలేదు. పరిశోధనల పేరుతో అనైతిక నిర్ధారణలు చేస్తున్నా మౌనంగా ఉండిపోయింది. తమ నిర్వాకం, నిర్వ్యాపకత్వం పెను తప్పిదమని ఏఎస్‌హెచ్‌జీ ఇప్పుడు అంగీకరించటం విశేషం. అంతేకాదు...శ్రేష్ఠ జాతి సిద్ధాంతం చాటున సంతాన నిరోధ శస్త్ర చికిత్సలు దండిగా ప్రోత్సహించిన విలియం అలన్ పేరిట ఉన్న అత్యున్నత పురస్కారం పేరును మార్చబోతున్నట్టు ప్రకటించింది. జన్యు శాస్త్రంలో విశేష కృషి చేసినవారికి ఏటా ఈ పురస్కారం ఇస్తున్నారు.

రెండు దశాబ్దాలనాడు మానవ జన్యు ప్రాజెక్టు ప్రపంచ జనాభాలో 99.9 శాతం మంది ఒకే రకమైన జన్యు పదార్థం కలిగివున్నారని తేల్చిచెప్పింది. అయినప్పటికీ జాతిపరమైన ఆధిపత్య భావజాలం ప్రపంచంలో ఇప్పటికీ ప్రబలంగానే ఉంది. మన దేశంలో కుల మతాల్లో అది వ్యక్తమవుతుండగా అమెరికా, యూరప్‌లలో రంగు ప్రాధాన్యం పొందుతోంది. ‘మా బ్రీడ్ వేరు...మా బ్లడ్ వేరు’ అంటూ విర్రవిగేవారికీ, మా మతం అత్యున్నతమైనదని భుజాలు చరుచుకునేవారికీ మన దగ్గర కొదవలేదు. తమది అగ్రవర్ణమని, ఇతరులు అధములనుకునే అజ్ఞానులు ఈనాటికీ దండిగా తారసపడుతుంటారు. ఆ సంగతలా ఉంచి శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించాల్సిన ఏఎస్‌హెచ్‌జీ వంటివి ఎందుకు విఫలమయ్యాయి? సంస్థాగత నిర్మాణాల్లో వైవిధ్యానికి చోటీయకపోవటమే ఈ దుర్గతికి కారణం. ఉదాహరణకు ఏఎస్‌హెచ్‌జీ డైరెక్టర్ల బోర్డులో మైనారిటీ జాతులవారు 2017 నాటికి కేవలం 5 శాతం మంది మాత్రమే. అనంతరకాలంలో ఆత్మవిమర్శ చేసుకున్నాక 2021నాటికి అది 40 శాతానికి పెరిగింది. ఆ తర్వాతే మైనారిటీ జాతుల శాస్త్రవేత్తలకు శిక్షణ కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించటం మొదలైంది. మన దేశంలో ఉన్నతాధికారగణంలో, మీడియాలో ఇప్పటికీ ఆధిపత్య కులాలకే ప్రాధాన్యం ఉంటున్నదని ఇటీవల ఒక సర్వేలో వెల్లడైంది. ఇలాంటివి సరిదిద్దనంతకాలం వికృత పోకడలు కొనసాగుతూనే ఉంటాయి. అందుకే ఏఎస్‌హెచ్‌జీ పశ్చాత్తాప ప్రకటన అన్ని దేశాల్లోనివారికీ కనువిప్పు కావాలి.

ఆ పొత్తు చైనాకు తప్పదా?

విశ్లేషణ



యోగేశ్ గుప్తా

చైనా కమ్యూనిస్టు పార్టీ 20వ కాంగ్రెస్‌లో తిరుగులేని అధికారాన్ని చేజిక్కించుకున్నప్పటి నుంచి ఆ దేశాధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఇంటా బయటా సమస్యలనూ, విమర్శలనూ ఎదుర్కొంటున్నారు. అమెరికా నేతృత్వంలో చైనాపై ఆంక్షలు మరింత పెరగడం, ఆసియాలో తన బలమైన పోటీదారైన భారత్‌కు పాశ్చాత్య పెట్టుబడులు తరలిపోతుండటం జిన్‌పింగ్‌కి కొత్త తలనొప్పిని తెచ్చిపెట్టాయి. నూరు చైనా కంపెనీలకు మైక్రోచిప్‌ల ఎగుమతిపై అమెరికా, దాని మిత్రదేశాలు కొనసాగిస్తున్న ఆంక్షలు జిన్‌పింగ్‌ను కలతపెడుతున్నాయి. దీంతో పాలనా విధానాలు, సంస్కరణలపై తన వైఖరిని ఆయన సడలించుకుంటున్నారు. అమెరికాతో సంబంధాలను మెరుగుపర్చుకునే దిశగా అనేక చర్యలు తీసుకున్నారు.

జీరో–కోవిడ్ పాలసీకి వ్యతిరేకంగా నవంబర్‌లో చైనావ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తడంతో గత మూడు నెలలుగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ పేరు ప్రతిష్ఠలు దెబ్బతిన్నాయి. ప్రజానిరసనల తర్వాత జిన్‌పింగ్ తన పాలసీని వదిలేయవలసి వచ్చింది. దీంతో చైనాలో కోవిడ్–19 ఇన్ఫెక్షన్ల వేవ్స్ ఉద్ధృతంగా వ్యాపించాయి. నూతన సంవత్సర వేళ తాను చేసిన ప్రసంగంలో, తన జీరో–కోవిడ్ పాలసీపై వెల్లువెత్తిన ప్రజా వ్యతిరేకత గురించి జిన్‌పింగ్ తప్పకుండా ప్రస్తావించాల్సి వచ్చింది. ‘‘ఒక పెద్ద దేశంలో ఒకే సమస్యపై వివిధ రకాల ప్రజలు వివిధ రకాల అభిప్రాయాలను కలిగి ఉండటం సహజం’’ అని పేర్కొన్నారు.

కోవిడ్ వల్ల జనాభాలో అత్యధిక శాతం మందికి ఇన్ఫెక్షన్లు సోకాయి. వృద్ధులు, ఇతర వ్యక్తులు పెద్ద సంఖ్యలో మరణించారు. అనేక ప్రాపర్టీ కంపెనీలు దివాలా తీయడంతో మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. అనేక కంపెనీలు మూసివేతకు గురవడంతో చాలామంది ఉద్యోగాలు కోల్పోయారు. దీంతో జిన్‌పింగ్ పాలనకు వ్యతిరేకంగా అసమ్మతి గణనీయంగా పెరిగిపోయింది. దేశీయ శాంతి, సుస్థిరత, పాలనా నిర్వహణ జిన్‌పింగ్‌కే కాకుండా చైనా కమ్యూనిస్టు పార్టీ పాలనకు కూడా అత్యంత ప్రాధాన్యం కలిగిన విషయం. దీంతో తన పాలసీలపై విమర్శను అడ్డుకోవడానికి జిన్‌పింగ్ అతి చురుకుగా పనిచేయాల్సి వచ్చింది.

ఆయన తన నూతన సంవత్సర ప్రసంగంలో అమెరికా, తదితర దేశాలకు చేరువ కావడం కోసం చైనా మాతృభూమితో తైవాన్ పునరేకీకరణ అనే ఊతపదాన్ని వదిలేసుకున్నారు. తైవాన్ జలసంధికి ఇరువైపులా ఉన్న ప్రజలు ఒకే కుటుంబ సభ్యులు అని చెప్పారు. శరవేగంగా చైనా జాతి శ్రేయస్సు సాధించడానికి తమ రెండు దేశాలూ కలిసి పనిచేస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. స్వదేశంలోని విభిన్న గ్రూపులతో మాట్లాడుతున్న సమయంలో తన జీరో–కోవిడ్ పాలసీని జిన్‌పింగ్ సమర్థించుకున్నారు. ఇది దేశంలో కేసుల నిష్పత్తిని తగ్గించిందనీ, మరణాల రేటును అత్యంత తక్కువ శాతానికి తగ్గించివేసిందనీ చెప్పారు.

అయితే జిన్‌పింగ్‌ను దుర్వార్తలు వెంటాడుతున్నాయి. 2022లో చైనా జనాభా 8.5 లక్షల మేర పడిపోయిందని చైనా నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ జనవరి 17న ప్రకటించింది. వరదలు, కరవుల కారణంగా, మావో అమలుపర్చిన గొప్ప ముందంజ పారిశ్రామిక విధానం 1961లో కుప్పకూలిన తర్వాత చైనాలో జనాభా తగ్గిపోవడం ఇదే మొదటిసారి. దారిద్ర్యాన్ని వేగంగా అధిగమించడానికి ఒకే సంతానం పాలసీని దాని దీర్ఘకాలిక పర్యవసానాలపై అధ్యయనం చేయకుండానే అమలు చేయాలని 1979లో చైనా పాలకులు నిర్ణయించడంతో చైనా జనాభా తగ్గుతూ వస్తోంది.



అమెరికాకు చెందిన పరిశోధకుడు ప్రొఫెసర్ యి ఫుక్సియన్ ప్రకారం, చైనాలో సంతాన సాఫల్య రేటు 1.3 శాతానికి పడిపోయింది. (జనాభా భర్తీ రేటు 2.1 శాతం). దేశం తన సంతాన సాఫల్య రేటును 1.2 శాతం వద్ద స్థిరపర్చగలిగితే చైనా జనాభా 2050 నాటికి 1.07 బిలియన్లకు, 2100 నాటికి 48 కోట్లకు పడిపోతుంది. జనాభా తగ్గిపోవడం అంటే... ఉద్యోగుల సంఖ్య తగ్గిపోవటం, వృద్ధుల ఆరోగ్య సమస్యలపై ఖర్చు పెరగడం, సామాజిక సంక్షేమ అవసరాలు కుంచించుకుపోవడం, పొదుపు మొత్తాలు తగ్గిపోవడం, వీటికి మించి వస్తూత్పత్తి, ఎగుమతులు, ప్రభుత్వ ఆదాయాలు పడిపోవడం, ప్రజల కొనుగోలు శక్తి సన్నగిల్లిపోవడం, ఆర్థిక వృద్ధి పతనమవడం అని అర్థం.

పైగా దేశ వస్తూత్పత్తి రంగం, వ్యవసాయం, శ్రమశక్తి, సామగ్రి సరఫరా, ఆరోగ్య సంరక్షణ, విద్యుత్ తదితర రంగాల్లో మరింతగా రోబోలను దింపాలని చైనా పథకరచన చేసింది. అయితే ఇప్పటికే ప్రతి 10 వేలమంది ప్రజలకు 322 రోబోలను అందుబాటులో ఉంచిన చైనాపై తాజా పథకం చూపే ప్రభావం పెద్దగా ఉండదు. ప్రపంచ రోబోటిక్స్ రిపోర్ట్–2022 ప్రకారం రోబోల వినియోగంలో అమెరికాను చైనా అధిగమించడమే కాక, ప్రపంచంలో రోబోల వినియోగంలో అయిదో స్థానంలో నిలిచింది.

నూరు చైనా కంపెనీలకు మైక్రోచిప్‌ల ఎగుమతిపై అమెరికా, దాని మిత్రదేశాలు కొనసాగిస్తున్న ఆంక్షలకు సంబంధించిన వార్తలు కూడా జిన్‌పింగ్‌ను కలతపెడుతున్నాయి. దీనికి తోడు చైనాను ‘కనీవినీ ఎరుగని వ్యూహాత్మక సవాలు’గా అభివర్ణించిన జపాన్ 2027 నాటికి జీడీపీలో రక్షణ బడ్జెట్ 2 శాతం పెంచాలని నిర్ణయించుకుంది. అంతేకాక చైనాకు, ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా జపాన్ కొత్త క్షిపణులు, మానవ రహిత వ్యవస్థలకు చెందిన టెక్నాలజీలు, సైబర్ స్పేస్, అంతరిక్షం, ఎలక్ట్రో మాగ్నెటిక్ స్పెక్ట్రమ్, కృత్రిమ మేధ వంటి ఎదురుదాడి సామర్థ్యాలను మిక్కుటంగా సేకరించనుంది.

2046 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ 26 లక్షల డాలర్లకు చేరుకుంటుందనీ, 2025 నాటికి చైనా నుంచి 25 శాతం అమెరికన్ సెల్‌ఫోన్ల ఉత్పత్తిని భారత్‌కు తరలించాలనీ అమెరికా సెల్‌ఫోన్ మాన్యుఫ్యాక్చరింగ్ సంస్థ యాపిల్ తీసుకున్న నిర్ణయానికి సంబంధించి ఎర్నెస్ట్ అండ్ యంగ్ ప్రకటించిన అంచనాలు జిన్‌పింగ్‌కి సంతోషం కలిగించవు. ఆసియా ప్రాంతంలో భారత్ పురోగతిని అడ్డుకుని తన ఆధిక్యాన్ని చాటుకోవాలని చైనా ఇప్పటికే లక్ష్యం పెట్టుకుంది. ఈ నేపథ్యంలో చైనా ఆర్థిక శక్తిని బలహీనపర్చడానికి భారత్ – అమెరికా పొత్తు పెట్టుకోవడం మరో ఉదాహరణగా జిన్‌పింగ్ అభిప్రాయపడవచ్చు.

ఈ అన్ని పరిణామాల వెలుగులో అమెరికాతో సంబంధాలను మెరుగుపర్చుకునే దిశగా జిన్‌పింగ్ అనేక చర్యలు తీసుకున్నారు. మొదటి చర్యగా అమెరికా ప్రభుత్వంపై వాడే తీవ్ర పదజాలాన్ని చైనా ప్రభుత్వం తగ్గించుకుంది. విదేశీ వ్యవహారాలు, జాతీయ భద్రత, ద్రవ్యవ్యవస్థ, పర్యావరణ మార్పు తదితర మంత్రిత్వ శాఖలతో భేటీకి చైనా అధ్యక్షుడు సమ్మతి తెలియజేశారు. చైనాకు వ్యతిరేకంగా అమెరికా తదితర దేశాలు చేసే చిన్న విమర్శలను కూడా తీవ్ర పదజాలంతో తిప్పికొట్టే ధోరణిని జిన్‌పింగ్ మంత్రులు ఇప్పుడు పక్కన పెట్టేశారు. తమ పట్ల అమెరికాకు మించి మరింత స్వతంత్ర వైఖరితో వ్యవహరిస్తున్న జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ దేశాలతో బలమైన సంబంధాలు ఏర్పరచుకోవడానికి కూడా చైనా తహతహలాడుతోంది.

గ్లోబల్ పెట్టుబడికీ, మార్కెట్ సంస్కరణలకూ తలుపులు తెరిచి మార్పునకు తాము సిద్ధమేనంటూ సంకేతాలు వెలువరించడంలో భాగంగా దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సమాఖ్య వార్షిక సదస్సుకు చైనా ప్రతినిధిగా చైనా ఉప ప్రధాని, తన పూర్వ ఆర్థిక సలహాదారు అయిన లియూ హేని చైనా అధ్యక్షుడు పంపించారు. పాశ్చాత్య బడా కంపెనీలకు లియూ హే సుపరిచితుడు కావడం విశేషం. అయితే 2022 అక్టోబర్‌లో జరిగిన చైనా కమ్యూనిస్టు పార్టీ 20వ కాంగ్రెస్ సందర్భంగా లియూ హేని పొలిట్ బ్యూరో పదవి నుంచి జిన్‌పింగ్ తొలగించడం విశేషం.

అయితే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అవలంబించిన లోపభూయిష్ఠ విధానాల కారణంగా అమెరికా, పలు యూరోపియన్, ఆసియా దేశాల, కంపెనీల విశ్వాసం దారుణంగా దెబ్బతింది. ప్రస్తుతం ఇబ్బందుల్లో ఉన్న ఆర్థిక వాతావరణం నుంచి బయటపడే ఎత్తుగడలో భాగంగా మాత్రమే జిన్‌పింగ్ విధానాల్లో వెనుకడుగు వేస్తున్నారనీ, తన వైఖరిని మార్చుకుంటున్నారనీ విదేశీ కంపెనీలు భావిస్తున్నాయి. చైనా ఆర్థిక ప్రగతిని బలహీనపరచడానికి ఆ దేశంపై తమ ఒత్తిడిని ఇవి కొనసాగించనున్నాయి. జిన్‌పింగ్ దూకుడునూ, ఆధిపత్యాన్నీ ప్రతిఘటించడానికి చైనా సాంకేతిక పురోగతిని దెబ్బతీయాలని కూడా ఇవి గతంలోనే నిర్ణయించుకున్నాయన్నది గమనార్హం.

వ్యాసకర్త మాజీ రాయబారి
(‘ది ట్రిబ్యూన్’ సౌజన్యంతో)

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల ‘మనసులోని మాట’లు తాజాగా ఇలా...!

నా ఇల్లు ఇండియా



పాకిస్తాన్ ఒకప్పుడు నా ఇల్లు. అమెరికా ఇప్పుడు నా తాత్కాలిక విడిది. కానీ ఇండియా ఇప్పటికీ నా ఇల్లే. ఇల్లు ఇల్లే కదా! గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. సారీ అమెరికా... సారే జహా సే అచ్ఛా హిందూస్తాన్ హమారా!

– షాయన్ అలీ, స్వేచ్ఛావాది

గొప్ప రచయితకు గౌరవం



భారతదేశపు అతిగొప్ప నవలాకారుల్లో ఒకరైన ఎస్.ఎల్.భైరప్పను దశాబ్దాలుగా పక్కనపెట్టారు. కన్నడ సాహిత్యంలో ఆయనకు అందాల్సిన గుర్తింపు ఇప్పుడు వచ్చింది. ఆయనకు ‘పద్మభూషణ్’ వచ్చేలా చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు చెప్పే కోట్లాది గర్వపూరిత కన్నడిగులతో నేనూ చేతులు కలుపుతున్నాను.

– తేజస్వీ సూర్య, బీజేపీ ఎంపీ

భారత స్ఫూర్తి



ఫలవంతమైన భారత రాజ్యాంగం ఇతర దేశాలకు స్ఫూర్తి. భారత ప్రజాస్వామ్యం మనుగడ సాగించడమే కాదు, వర్ధిల్లుతోంది. ప్రభుత్వానికీ, భారత ప్రజలకూ 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మా హృదయ పూర్వక సత్కారాలు. భారత్‌కు శాంతి, పురోగతి, సంపద కలగాలని కోరుకుంటున్నాం.

– అబ్దుల్లా షాహిద్, మాల్దీవుల విదేశాంగ మంత్రి

ఏముందని చూస్తున్నారు?



‘పఠాన్’ సినిమాకు వస్తున్న స్పందన చూసిన తర్వాత, ఇండియాలోని మూర్ఖుల సంఖ్య మీద నా అంచనా 90 శాతం నుండి 95 శాతానికి పెరిగింది.

– మార్కండేయ ఖట్జూ, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి

అన్నీ ఉన్నాయి



‘పఠాన్’లో అన్నీ ఉన్నాయి. స్టార్ పవర్, స్టైల్, హంగు, ఆత్మ, విషయం, ఆశ్చర్యాలు, ఇంకా అన్నింటికంటే ముఖ్యంగా ప్రతీకారేచ్ఛతో వచ్చిన షారుక్ ఖాన్. 2023లో ఇదే మొదటి బ్లాక్ బస్టర్!

– తరణ్ ఆదర్శ్, సినీ విమర్శకుడు

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com

విశ్వసనీయతే అధికారానికి సోపానం

అభిప్రాయం



రఘురామ్ పురిఘళ్ళ

విశ్వసనీయత గల నాయకులకు అధికారం దగ్గరగా ఉంటుంది. అనేక మంది నాయకులు అనేక దశాబ్దాలుగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పరిపాలన సాగించారు. విశ్వసనీయత కోల్పోయినప్పుడు ప్రజలు వారిని గద్దె దించారు. ఉదాహరణకు ఏ సామాజిక మాధ్యమాలూ లేనటువంటి కాలంలోనే ఇందిరాగాంధీ తప్పు చేస్తే ప్రజలు ఓడించి, అధికారానికి దూరం చేశారు. అందుకే విశ్వసనీయత రాజకీయాల్లో చాలా అవసరం.

విశ్వసనీయతతో జ్యోతిబసు మూడు దశాబ్దాలు పరిపాలించారు. లాలూ 15 సంవత్సరాలు, ఒకప్పుడు బిజూ పట్నాయక్, ఇప్పుడు నవీన్ పట్నాయక్, కరుణానిధి, జయలలిత, వైఎస్, మమతా బెనర్జీ, ఎన్టీఆర్... ఇలా అనేక మందిని మనం చెప్పుకోవచ్చు. ఈ మధ్యకాలంలో కొత్తగా కేజ్రీవాల్ ఢిల్లీలోనూ విశ్వసనీయతతో గెలుస్తూ వస్తున్నారు.



నా విశ్లేషణ ప్రకారం భారతదేశ రాజకీయాల్లో అటల్ బిహారీ వాజ్‌పేయి తర్వాత అత్యంత విశ్వసనీయత కలిగిన నాయకుల్లో నరేంద్ర మోదీ మొదటి వరుసలో ఉంటారంటే అతిశయోక్తి లేదు. గుజరాత్‌లో మూడుసార్లు హ్యాట్రిక్ విజయం సాధించి, మరో మూడుసార్లు గుజరాత్‌ను బయట ఉండి గెలిపించిన నాయకుడిగా ఖ్యాతి చెందారు. అదే విధంగా 2014, 2019 పార్లమెంటు ఎన్నికల్లో దేశ ప్రధాని అభ్యర్థిగా ప్రజలు నరేంద్ర మోదీని నమ్మి భాజపాను గెలిపించారు. ఇప్పుడు హ్యాట్రిక్ దిశగా 2024 పార్లమెంటు ఎన్నికలకు సిద్ధమవుతున్నారు.

బెంగాల్‌లో కమ్యూనిస్టుల తర్వాత మమతా బెనర్జీ వరుసగా మూడుసార్లు ప్రజల అచంచల విశ్వాసంతో అధికారాన్ని చేపట్టారు. ఒరిస్సాలో నవీన్ పట్నాయక్ ప్రజల విశ్వాసాన్ని చూరగొని ఐదో సారి అధికారాన్ని నిలబెట్టుకుంటున్నారు. తమిళనాడు రాజకీ యాల్లో కరుణానిధి, జయలలిత తమ ప్రభావాన్ని ప్రజల్లో నిలబెట్టుకున్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్.టి.రామారావు ప్రజల్లో విశ్వసనీయ నేతగా మన్ననలు పొందారు. ఒంటిచేత్తో అధికారాన్ని చేజిక్కించుకున్నారు. పేదప్రజల మనిషిగా సుస్థిర స్థానాన్ని పొందారు. అదేవిధంగా పార్టీలకు అతీతంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల మన్నన, విశ్వాసాలు పొందారు.

అదే చంద్రబాబు నాయుడు విషయానికి వస్తే 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పరిపాలించినప్పటికీ, మరో 13 సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా ఉన్నప్పటికీ ప్రతి ఎన్నికల్లోనూ ఎవరో ఒకరితో పొత్తుతోనే గెలుపొందారు. ఒంటరిగా ఎప్పుడు కూడా గెలవలేకపోయారు. 1999 ఎన్నికల్లో భాజపాతో జట్టుకట్టి గెలుపొందారు. 2004 ఎన్నికల్లో తిరిగి భాజపాతో జట్టుకట్టారు. 2009 ఎన్నికల్లో టీఆర్ఎస్, కమ్యూనిస్టులతో కలిసి ఎన్నికలకు వెళ్ళి ఓటమి పాలయ్యారు. 2014లో మళ్ళీ భాజపా, జనసేనతో జట్టుకట్టి విజయం సాధించారు. 2019లో తెలుగుదేశానికీ, ఎన్టీఆర్‌కూ బద్ధ శత్రువైన కాంగ్రెస్ పార్టీతో పొత్తుపెట్టుకొని పరువు పోగొట్టుకున్నారు. ఒకసారి అటల్ బిహారీ వాజ్‌పేయి చరిష్మాతో పొత్తులో విజయం సాధించారు. మరోసారి నరేంద్ర మోదీ హవాలో గెలుపొందారు. కానీ ఎన్నడూ ఒంటరిగా ఎన్నికలను ఎదుర్కోలేదు.

2024 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అన్ని పార్టీలూ ఎన్నికలకు సిద్ధమౌతున్న నేపథ్యంలో చంద్రబాబు మాత్రం పొత్తుల కోసం తహతహలాడుతున్నారు. జనసేనతో కలవాలనీ, భాజపాతో కూడా కలిసి పనిచెయ్యాలనీ ఉవ్విళ్ళూరుతున్నారు. 2014 పొత్తులను మళ్ళీ పునరావృతం చెయ్యాలనే గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మాత్రం ఒంటరి పోరుతోనే బరిలోకి దిగాలని నిశ్చయించారు. ఏది ఏమైనా రాబోయే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా ఉండనున్నాయి.

వ్యాసకర్త బీజేపీ సీనియర్ నాయకులు, న్యూఢిల్లీ

చెయ్యి తోని చెయ్యి ఎప్పుడు గల్వుతరు?

అట్లుంటది



తెలిదేవర భానుమూర్తి

పొద్దు మీకింది. ఎప్పటి తీర్గనే చౌరస్తల ఉన్న పాన్ డబ్బ కాడ్కి బోయిన. పాన్ డబ్బ మా అడ్డ. దినాం పొద్దు మీకంగనే మా దోస్తులందరు గాడ జమైతరు. నాత్రి తొమ్మిది గొట్టె దాంక ముచ్చట బెడ్తం. నేను బోకముందు మా దోస్తులు ఏం మాట్లాడుకుండ్రో నా కెర్క లేదు. గని నేను బోయినంక గీ తీర్గ ముచ్చట బెట్టింద్రు.

‘‘మొన్న ఓటర్ల దినాన మా వాడ కట్టు ఓటర్లు మీటింగ్ బెట్టింద్రు’’ అని యాద్గిరి అన్నడు.

‘‘మీటింగ్ బెట్టి ఏం జేసింద్రు’’ అని సత్నారి అడిగిండు.

‘‘తీర్మానాలు జేసింద్రు’’

‘‘గయేంటియో జర జెప్పు’’

‘‘గ్యాస్ బండ దర బెంచింద్రు. బస్ చార్జిలు బెంచింద్రు. కరెంటు చార్జిలు గుడ్క బెంచింద్రు. మనం గుడ్క ఓటు దర బెంచాలె. ఓటును అగ్వ దరకు అమ్మే సవాల్ లేదు. ఉద్దెర నడ్వదు. అంత నగతే. గిట్ల నగతిస్తె గట్ల ఓటేస్త మనాలె. గుండు గుత్త ఓట్ల కోసం కుల పెద్దకు రూపాయలిచ్చినమని లీడర్లు జెప్తె నమ్మొద్దు. ఓటరు అంటె ఎవడు. దేవునసుంటోడు. దేవునికి ఏ తీర్గ పూజలు జేస్తరో గదే తీర్గ లీడర్లు ఓటర్కు పూజలు జెయ్యాలె’’ అని యాద్గిరి ఇంకేమొ జెప్పబోతుంటె ఇస్తారి అడ్డం దల్గి –

‘‘నోటుకు ఓటు గాకుంట ఇంకేమన్న తీర్మానాలు జేసింద్రా?’’ అని అడిగిండు.

‘‘చేసింద్రు. ఓటు ఏసెతందుక్కు బోయెటోల్లని మోటర్ల దీస్క బోవాలె. లైన్ల శానసేపు నిలబడే పనిబడ్తె కాల్లు నొవ్వకుంట తలా ఒక కుర్సి ఏసి కూసుండ బెట్టాలె. ఎండ దాకకుంట షామియానాలు ఎయ్యాలె. షామియాన ఏసేటి మోక లేకుంటె తలకొక ఛత్రి బట్టే సొలత్ బెట్టాలె. ఎండ కాలంల ఓట్లేసే పని బడ్తె సల్లటి సోడలు తాపియ్యాలె. గదే సలికాలమైతె ఛాయ్, కాఫీ ఇయ్యాలె’’ అని యాద్గిరి జెప్పిండు.

‘‘కూట్లె రాయి దీయనోడు ఏట్లె రాయెట్ల దీస్తడు అని బీఆర్ఎస్ లీడర్లు అంటుంటరు. గని గాల్లే గురువింద ఇత్తు అసుంటోల్లన్న సంగతిని యాది మరుస్తున్నరు’’ అని ఇస్తారి అన్నడు.

‘‘గా సంగతేందో జెర జెప్పు’’ అని సత్నారి అన్నడు.

‘‘హుజూరాబాద్ బై ఎలచ్చన్ల ముంగట దలిత బందు పద్కం బెట్టింద్రు. ఎట్లన్న జేసి గెల్వాలని గా నియోజకవర్గంల అమలు జేసింద్రు. వాసాల మర్రిల 75 మంది దళితులకు గీ పద్కం కింద తలా పది లచ్చల రూపాయలిచ్చింద్రు. ఆటెంకల నియోజక వర్గంకు 500 మందికి దలిత బందు పద్కం కింద తలా పది లచ్చలు ఇస్తమన్నరు. మల్ల గిప్పుడు 200 మందికే ఇస్తమంటున్నరు. బడ్జెట్ బెట్టి యాడాదైంది. గని పోయిన పది నెలలల్ల ఒక్కడంటె ఒక్కనికి గుడ్క ఈ పద్కం కింద రూపాయలియ్య లేదు. బీఆర్ఎస్ సర్కారొస్తె దేసమంత దలిత బందు పద్కం బెడ్తమని కేసీఆర్ అన్నడు. రాష్ట్రంలనే అమలు జెయ్యనోడు దేసంల అమలెట్ల జేస్తడు’’ అని ఇస్తారి అన్నడు.



‘‘హాత్ సే హాత్ యాత్ర సంగతేంది?’’

‘‘వొచ్చె నెల ఆరో తారీకు కెల్లి రాష్ట్రంల హాత్ సే హాత్ జోడో యాత్ర జేస్తమని కాంగ్రెస్ లీడర్లు అంటున్నరు. ముందుగాల చబ్బీస్ జన్వరి కెల్లి గీ పాదయాత్ర జేద్దామనుకున్నరు. రాహుల్ గాంది బారత్ జోడో పాదయాత్ర కశ్మీర్లకు బోయింది. గని జమ్ముల చబ్బీస్ జన్వరి దినాన గాకుంట ముప్పై తారీకు రాహుల్ జెండ ఎగిరేస్తడట. బారత్ జోడో కతమైన చబ్బీస్ జన్వరి దినాన్నే హాత్ సే హాత్ జోడో పాదయాత్ర షురువు జేద్దామని కాంగ్రెస్ లీడర్లు అనుకున్నరు. గని జమ్ముల రాహుల్ పబ్లిక్ మీటింగ్ వాయిద బడ బట్కె తెలంగానల పాదయాత్ర గుడ్క వాయిద బడ్డది. యథా లీడర్ తథా క్యాడర్.’’

‘‘హాత్ సే హాత్ జోడో అంటె చెయ్యితోని చెయ్యి గల్పుడు. చెయ్యి తోని చెయ్యి ఎప్పుడు గల్వుతరు. కుస్తి పట్టేటి ముంగట గల్వుతరు. చెయ్యి తోని చెయ్యి గల్పుడు అంటె చెయ్యిచ్చుడు. గీ రొండిట్ల ఏం జేస్తమని కాంగ్రెస్ జెప్తున్నది’’ అని సత్నారి అడిగిండు.

‘‘కోడి గుడ్డు మీద బూరు బీక్తున్నవు. పస్కలొచ్చినోనికి దునియంత పచ్చగనే కండ్ల బడ్తదట’’ అని ఇస్తారి అన్నడు.

‘‘గాంది బవన్కు వొచ్చేటి సవాల్ లేదన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి గీనడ్మ గాంది బవన్కు వొచ్చిండు. రేవంత్ రెడ్డిని గల్సిండు. ఇద్దరం గల్సి హాత్ సే హాత్ జోడో పాదయాత్ర జేద్దామన్నడు. మునుగోడు బై ఎలచ్చన్లప్పుడు కాంగ్రెస్ కిలాఫ్ మాట్లాడిన వెంకట్ రెడ్డి మీద డిసిప్లినరీ యాక్షన్ దీస్కోవాలెనని కొండా సురేక అంటున్నది. ముందుగాల్ల లీడర్ సే లీడర్ జోడో అయినంకనే హాత్ సే హాత్ జోడో అంటె బాగుంటది’’ అని సత్నారి అన్నడు.

‘‘ఆది శంకరాచార్య అందరి కన్న ఫస్టు కన్యాకుమారి కెల్లి కశ్మీర్ దాంక పాదయాత్ర జేసింద్రు. మల్ల గిప్పుడు శంకరాచార్య తీర్గనే రాహుల్ గాంది గుడ్క కన్యాకుమారి కెల్లి కశ్మీర్ దాంక పాదయాత్ర జేసిండని కశ్మీర్ మాజి ముక్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా ఒక్క తీర్గ తారీఫ్ జేసిండు. గాయిన శంకరాచార్య అనంగనే రాహుల్‌కు ముగ్గురు దేవులల్ల ఒక్కడైన శంకరుడు యాది కొచ్చిండు. యాదికి రాంగనే గాయిన చెయ్యి సూబెట్టిండు. బారత్ జోడో యాత్ర అనేటి తపస్సు జేసిన. చేసినంకనే మీకు అరచెయ్యి అంటె అభయ ముద్ర సూబెడ్తున్న అని రాహుల్ గాంది అన్నడు’’ అని యాద్గిరి జెప్పిండు. నాత్రి తొమ్మిది గొట్టినంక ఎవలింటికి గాల్లు బోయినం.

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్ । 99591 50491

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, మాఘ మాసం,, తిథి: శు.షష్ఠి ప.3.26 వరకు, తదుపరి సప్తమి, నక్షత్రం: రేవతి రా.12.40 వరకు, తదుపరి అశ్వని, వర్జ్యం: ప.12.54 నుండి 2.30 వరకు, దుర్ముహూర్తం: ఉ.8.53 నుండి 9.35 వరకు, తదుపరి ప.12.34 నుండి 1.21 వరకు, అమృతఘడియలు: రా.10.28 నుండి 11.32 వరకు ; రాహుకాలం: ఉ.10.30 నుండి 12.00 వరకు, యమగండం: ప.3.00 నుండి 4.30 వరకు, సూర్యోదయం: 6.38, సూర్యాస్తమయం: 5.48

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899

నేటి నుంచి విశాఖ శ్రీశారదా పీఠం వార్షికోత్సవాలు

- రేపు సీఎం వైఎస్ జగన్ రాక


పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర

సింహాచలం: విశాఖ శ్రీశారదాపీఠం వార్షికోత్సవాలు ఈ నెల 27 నుంచి ప్రారంభమై 31 వరకు జరగనున్నాయి. 5 రోజుల పాటు జరిగే వార్షికోత్సవ వేడుకలకు శుక్రవారం ఉదయం పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి చేతుల మీదగా అంకురార్పణ జరగనుంది. తెలుగు రాష్ట్రాలు సస్యశ్యామలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ చతుర్వేద హవనం, లక్షమూ ల మంత్రాలతో సహస్ర రాజశ్యామల యాగాన్ని నిర్వహించనున్నారు. వార్షికోత్సవాల్లో భాగంగా లక్ష్మీగణపతి హోమం, మేధా దక్షిణామూర్తి హోమం, మన్యు సూక్త హోమం, రుద్రహోమం, సుబ్రహ్మణ్యా హోమం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. సచ్చిదానంద విద్వత్ సభ పేరుతో పలువురు పండితులకు స్వర్ణకంకణధారణ చేస్తారు. వార్షికోత్సవాలను పురస్కరించుకుని శనివారం సీఎం వైఎస్ జగన్ శారదాపీఠానికి వచ్చి రాజశ్యామల యాగంలో పాల్గొననున్నారు. సీఎం హోదాలో శారదా పీఠానికి వైఎస్ జగన్ రావడం ఇది నాలుగోసారి. పంజాబ్ గవర్నర్ బన్వర్‌లాల్ పురోహిత్, తమిళనాడు గవర్నర్ రవీంద్ర నారాయణలు 28న, హరియాణా గవర్నర్ దత్తాత్రేయ, తెలుగు రాష్ట్రాల గవర్నర్‌లు విశ్వభూషణ్ హరిచందన్, తమిళిసై 30న హాజరుకానున్నారు.

కాలుదువ్విన కోడెగిత్తలు

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని రామిరెడ్డిపల్లిలో గురువారం పశువుల పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన జల్లికట్టులో కోడెగిత్తలతో పాటు ఆవులు, ఎద్దులను గుంపులుగుంపులుగా పరుగులెత్తించారు. దూసుకువచ్చే కోడెగిత్తలను నిలువరించి.. వాటికి కట్టిన చెక్కపలకలను సొంతం చేసుకునేందుకు యువకులు పెద్ద ఎత్తున పోటీపడ్డారు. జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన ప్రజలు కోడెగిత్తల విన్యాసాలు చూసి మురిసిపోయారు. – చంద్రగిరి(తిరుపతి జిల్లా)


కోడెగిత్తలను పట్టుకునేందుకు పోటీపడుతున్న యువకులు

కళ్యాణమస్తు దరఖాస్తుకు 31 వరకు అవకాశం

నగదు చెల్లింపునకు షెడ్యూల్ విడుదల
- ఏడాదిలో నాలుగు త్రైమాసికాల్లో దరఖాస్తులు, నగదు బదిలీ
- గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పేదింటి ఆడబిడ్డల కళ్యాణానికి ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాలకు అందిన దరఖాస్తులకు నగదు బదిలీకి ప్రభుత్వం షెడ్యూల్ ఖరారు చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులు, భవననిర్మాణ కార్మికులు(బీవోసీడబ్ల్యూడబ్ల్యూబీ) కుటుంబాలకు చెందిన ఆడపిల్లల పెళ్లికి ఆర్థికసాయం అందించేందుకు గతేడాది అక్టోబర్ 1న ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. అర్హులు ఈ పథకానికి గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏడాదిలో నాలుగు త్రైమాసికాల్లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇచ్చారు. తరువాత 15 రోజుల్లో సచివాలయం, మండల, జిల్లాస్థాయిల్లో పరిశీలించి నగదు బదిలీ చేయనున్నారు. గతేడాది అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్య జరిగిన వివాహాలకు ఈ నెల 31 వరకు నవశకం లబ్ధిదారుల మేనేజ్‌మెంట్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నారు. వీటికి ఫిబ్రవరిలో నగదు బదిలీ చేయనున్నారు.

ఈ మార్గదర్శకాలు తప్పనిసరి

విద్యను ప్రోత్సహించడం, పాఠశాలల్లో డ్రాపౌట్లను తగ్గించడం, బాల్యవివాహాలను అరికట్టడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం ఈ పథకానికి కొన్ని నిబంధనలు విధించింది. వధూవరులు పదోతరగతి ఉత్తీర్ణులై ఉండడంతోపాటు వివాహతేదీ నాటికి వధువుకి 18 సంవత్సరాలు, వరుడికి 21 సంవత్సరాల వయసు ఉండాలని నిర్దేశించింది. వివాహం జరిగిన 60 రోజుల్లోగా నవశకం పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ప్రస్తుతం గత ఏడాది అక్టోబర్ 1 తర్వాత వివాహాలు చేసుకున్న వారికి మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అందిన దరఖాస్తులను సచివాలయం, మండల, జిల్లాస్థాయిల్లో 15 రోజుల్లో ఆడిట్ చేస్తారు. ఇలా ఏడాది కాలంలో జరిగిన వివాహాలకు నాలుగు విడతలుగా (ఫిబ్రవరి, మే, ఆగస్టు, నవంబర్ త్రైమాసికాల్లో) ఆర్థికసాయం విడుదల చేయనున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది.

దరఖాస్తు నుంచి నగదు విడుదల షెడ్యూల్ ఇలా..

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్	నగదు విడుదల
అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు	ఫిబ్రవరి
జనవరి 1 నుంచి మార్చి 31 వరకు	మే
ఏప్రిల్ 1 నుంచి జూన్ 30 వరకు	ఆగస్టు
జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు	నవంబర్

వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా లబ్ధిదారులకు చెల్లింపు ఇలా..

ఎవరికి	ఎంత
ఎస్సీ	రూ.లక్ష
ఎస్సీ కులాంతర వివాహం	రూ.1.20 లక్షలు
ఎస్టీ	రూ.లక్ష
ఎస్టీ కులాంతర వివాహం	రూ.1.20 లక్షలు
బీసీ	రూ.50 వేలు
బీసీ కులాంతర వివాహం	రూ.75 వేలు
మైనారిటీ	రూ.లక్ష
దివ్యాంగులు	రూ.1.50 లక్షలు
భవననిర్మాణ కార్మికులు	రూ.40 వేలు

శ్రీవారి దర్శనానికి 15 గంటలు


ఆలయం వెలుపల అనంత్ అంబానీ

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూ కాంప్లెక్స్‌లో 3 కంపార్ట్‌మెంట్‌లు నిండాయి. బుధవారం అర్ధరాత్రి వరకు 67,493 మంది శ్రీవారిని దర్శించుకున్నారు. హుండీలో రూ.4.82 కోట్లు సమర్పించారు. టైం స్లాట్ దర్శన టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలో, దర్శన టికెట్లు లేని వారికి 15 గంటల్లో, ఎస్ఈడీ టికెట్లు ఉన్నవారికి రెండు గంటల్లో దర్శనం అవుతోంది.

స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు

శ్రీవారిని గురువారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వీరి లో ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, ఎమ్మెల్సీ నారా లోకేశ్, మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ తదితరులున్నారు. వీరికి ఆలయాధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంత్ అంబానీ తిరుమలలోని గోశాలను కూడా సందర్శించారు.

అసమానతలు లేని రాజ్య స్థాపనే లక్ష్యం

- 851వ రోజు రిలే నిరాహార దీక్షలో బహుజన నాయకులు

తాడికొండ : అసమానతలు లేని రాజ్యస్థాపనే లక్ష్యంగా బహుజన పరిరక్షణ సమితి ఉద్యమం కొనసాగుతుందని బహుజన పరిరక్షణ సమితి నాయకులు అన్నారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 851వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో గురువారం పలువురు మాట్లాడారు. ఏ రాష్ట్రంలో జరగని సామాజిక న్యాయం ఏపీలో జరుగుతుందన్నారు. సంక్షేమ ఫలాలు పేదలకు అందడం ఇష్టంలేని కొంతమంది చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మరని తెలుసుకుంటే మంచిదన్నారు. వికేంద్రీకరణ ద్వారానే అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందుతాయని గ్రహించిన సీఎం వైఎస్ జగన్ ఆ దిశగా అడుగులు వేస్తుంటే బాబు తప్పుడు కేసులతో అడ్డుకోవాలని చూడటం దుర్మార్గం కాదా అని ప్రశ్నించారు. గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బహుజన పరిరక్షణ సమితి దీక్షా శిబిరంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

Telugu and Sanskrit Akademi
Tummalagunta, Tirupati, Andhra Pradesh-517502,
Tender ID No.588604
e-Procurement Tender Notice
Tender No: 07/APTA/2023, Dt. 27.01.2023
Online tenders are invited for developing E-Commerce portal/App for sale of Akademi publications from interested Bidders. The details can be viewed and downloaded online directly through **www.tender.apeprocurement.gov.in** from 27-01-2023 onwards. Last date for submission of Online Tenders is: 10-02-2023 till 5:30 PM.
Sd/- V. Ramakrishna, IRS,
Director, Telugu and Sanskrit Akademi
DIPR RO No.1516PP/CL/Advt/1/1/2021-22, Dt. 25.01.2023

ANDHRA PRADESH STATE FILM TELEVISION AND THEATRE DEVELOPMENT CORPORATION LIMITED
(A STATE GOVERNMENT UNDERTAKING) PH. No. 0866-2573130
టెండరు ప్రకటన
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవి, నాటకరంగ అభివృద్ధి సంస్థచే గుర్తించబడిన ప్రోగ్రాముల కొరకు అవసరమైనప్పుడు, అవసరమైన వేదికల నుండి వివిఐపి మరియు విఐపిలు హాజరైన ప్రోగ్రాములను ఫిల్మ్ కెమెరాతో చిత్రీకరించుటకు ప్రతిపాదనల కోసం అభ్యర్థన (RFP) కోరుతుంది. టెండర్ షెడ్యూల్ ధర: రూ. 5000/- (వాపసు రానిది) మరియు EMD: రూ. 50,000/-. టెండరు షెడ్యూలు ధరను మరియు EMDని "Managing Director, APSFTVTDC, Payable at Vijayawada" పేరిట జాతీయ బ్యాంకు నుండి తీసిన DD రూపంలో చెల్లించవలెను. ఆసక్తి గల బిడ్డర్లు టెండరు షెడ్యూలుని కార్యాలయం, మేనేజింగ్ డైరెక్టర్, రాష్ట్ర చలనచిత్ర, టీవి, నాటకరంగ అభివృద్ధి సంస్థ, 4వ ఫ్లోర్, డా.NTR అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, పండిత్ నెహ్రూ బస్ స్టేషన్, విజయవాడ నుండి 27.01.2023 నుండి 17.02.2023 వరకు కార్యాలయ పనివేళల్లో వ్రాతపూర్వక అభ్యర్థనపై పొందవచ్చును. సీల్డ్ టెండర్లు 17.02.2023న సా.5.00 గంటలకు లేదా ఆలోగా మా కార్యాలయములో అందించవలెను. RFP No.APSFTVTDC/Films/RFP/CVIM/2023
సం/- టి. విజయ్ కుమార్ రెడ్డి, ఐ.ఐ.ఎస్, మేనేజింగ్ డైరెక్టర్
DIPR RO No.7654/CL/Advt/1/1/2021-22, Dt. 25.01.2023

ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి

- త్రిదండి చినజీయర్ స్వామి


ప్రసంగిస్తున్న చినజీయర్ స్వామి

ఓర్వకల్లు: ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని త్రిదండి శ్రీరామన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి కోరారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం తిప్పాయపల్లె గ్రామంలో సుమారు రూ.10 కోట్లతో నిర్మిస్తున్న శ్రీభూనీళా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి సంకల్పించడం అభినందనీయమన్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. దైవం ముందు అందరూ సమానులని.. కుల, మత, వర్గ, జాతి విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ భగవంతుడిని దర్శించుకునే అవకా శం కల్పించాలని చెప్పారు. అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణంలో తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు. వేదపండితులు హోమం నిర్వహించి మహా మంగళహారతి పూజలు చేశారు. గ్రామానికి చెందిన శ్రీలత, రామమోహన్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శంకుస్థాపన కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ మురళీధర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడు, సర్పంచి కృష్ణవేణమ్మ, చినజీయర్ స్వామి ఆశ్రమ ప్రధానార్చకులు రఘుదత్తుస్వామి, భక్తులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక ప్రచారాలు కొనసాగాలి

- కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి


సనాతన ధర్మానికి సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విజయేంద్ర సరస్వతి

భీమునిపట్నం: సమాజంలో ఆధ్యాత్మిక ప్రచారాలు, ధార్మిక కార్యక్రమాలు కొనసాగాలని కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి అన్నారు. విశాఖ జిల్లా భీమిలి సమీపంలోని సద్గురు శివానందమూర్తికి చెంది న ఆనందవనంలోని మహాలక్ష్మి ఆలయం వద్ద గురువారం జరిగిన మహాకుంభ యాగం, కుంభాభిషేకం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఇందులో టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. విజయేంద్ర సరస్వతి భక్తులకు అనుగ్రహ భాషణం అందిరచారు. సనాతన ధర్మానికి సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఇందులో ఎంపీ జీవీఎల్ నరసింహారావు, మాజీ ఐఏఎస్ అధికారులు ఎల్వీ ప్రసాద్, జేఎస్వీ ప్రసాద్, వైవీ.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

20 మంది చిన్నారులకు పునర్జన్మ

- ఆరోగ్యశ్రీ, మహేశ్‌బాబు, వసుధ, మదర్ అండ్ చైల్డ్ ఫౌండేషన్ల సహకారంతో గుండె ఆపరేషన్లు
- ఆంధ్ర హాస్పిటల్‌లో విజయవంతంగా పూర్తి



గుండె ఆపరేషన్‌లు చేసిన చిన్నారులతో వైద్యుల బృందం

లబ్బీపేట(విజయవాడ తూర్పు): గుండె జబ్బులతో బాధపడుతున్న 20 మంది చిన్నారులకు పునర్జన్మ లభించింది. ఆంధ్ర హాస్పిటల్‌లో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, మహేశ్‌బాబు, వసుధ, మదర్ అండ్ చైల్డ్ ఫౌండేషన్ల సహకారంలో బ్రిటన్‌కు చెందిన వైద్యుల బృందం ఉచితంగా వారికి శస్త్రచికిత్సలు నిర్వహించింది. దీనికి సంబంధించిన వివరాలను ఆంధ్ర హాస్పిటల్ చిల్డ్రన్స్ సర్వీసెస్ చీఫ్ డాక్టర్ పాతూరి వెంకట రామారావు గురువారం విజయవాడలో మీడియాకు వెల్లడించారు. బ్రిటన్ వైద్యులు డాక్టర్ మహ్మద్ నిస్సార్, డాక్టర్ రమేశ్‌కుమార్, బ్రోచు, చెల్సీ, రాచెల్, ఆయలీష్‌తో పాటు ఆంధ్రా హాస్పిటల్ వైద్యులు దిలీప్, కె.విక్రమ్‌లు.. ఐదు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో 20 మంది చిన్నారులకు శస్త్రచికిత్సలు చేశారని చెప్పారు. ఇప్పటివరకు తమ హాస్పిటల్‌లో 3 వేల మంది చిన్నారులకు గుండె శస్త్రచికిత్సలు చేసినట్లు చెప్పారు. బ్రిటన్‌కు చెందిన హీలింగ్ లిటిల్‌హార్ట్స్, యూకే చారిటీస్ సౌజన్యంతో ఇప్పటివరకు 25 సార్లు శిబిరాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో బ్రిటన్ వైద్యుల బృందం, ఆంధ్ర హాస్పిటల్ వైద్యులు జె.శ్రీమన్నారాయణ, డాక్టర్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే
ఇ-టెండరు నం. B/Engg/GS/1 to 7/2022-23, తేది: 23.01.2023
కోరుతూ టెండరు ప్రకటన
(ireps.gov.in ద్వారా)
PUB/0083
దిగువ తెలిపిన పనుల కోసం భారత రాష్ట్రపతి తరఫున డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ గతిశక్తి, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారు ఓపెన్ టెండర్/సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.
క్ర.సం. 1. టెండరు నం.: B/Engg/GS/1/2022-23 తేది : 23.01.2023 పని వివరణ : విజయవాడ డివిజన్ – అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద డివిజన్‌లోని బాపట్ల, చీరాల మరియు తెనాలి స్టేషన్ల పునరాభివృద్ధి కోసం ఫేజ్-I లో ప్రణాళిక చేసిన పని కోసం BOQ టెండరు షెడ్యూల్ (TS)తోపాటు సాధ్యాసాధ్యాల అధ్యయనం, మాస్టర్ ప్లానింగ్, అర్బన్ డిజైనింగ్, ఇంజినీరింగ్ మరియు ఫీజిబులిటీ రిపోర్ట్ తయారీ(TFR), వివరమైన అంచనా (DE) కొరకు ఆర్కిటెక్చరల్ టెక్నికల్ కన్సల్టెన్సీ ఏర్పాటు చేయుట కోసం టెక్నికల్ కన్సల్టెంట్. అనుబంధం A & B లో పేర్కొన్న సంస్థల జాబితాలు మాత్రమే అర్హమౌతాయి. టెండరు విలువ (రూ.) : 38,23,231/- బయానా (రూ.) : 76,500/-. పూర్తిచేయవలసిన కాలం: 365 రోజులు. టెండరు ఫారం ధర (రూ.) : లేదు. ముగింపు తేది మరియు సమయం: 06.02.2023న 15.00 గంటలు.
క్ర.సం. 2. టెండరు నం. : B/Engg/GS/2/2022-23 తేది : 23.01.2023 పని వివరణ : విజయవాడ డివిజన్ – అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద డివిజన్‌లోని ఒంగోలు మరియు సింగరాయకొండ స్టేషన్ల పునరాభివృద్ధి కోసం ఫేజ్-I లో ప్రణాళిక చేసిన పని కోసం BOQ టెండరు షెడ్యూల్ (TS)తోపాటు సాధ్యాసాధ్యాల అధ్యయనం, మాస్టర్ ప్లానింగ్, అర్బన్ డిజైనింగ్, ఇంజినీరింగ్ మరియు ఫీజిబులిటీ రిపోర్ట్ తయారీ(TFR), వివరమైన అంచనా (DE) కొరకు ఆర్కిటెక్చరల్ టెక్నికల్ కన్సల్టెన్సీ ఏర్పాటు చేయుట కోసం టెక్నికల్ కన్సల్టెంట్. అనుబంధం A & B లో పేర్కొన్న సంస్థల జాబితాలు మాత్రమే అర్హమౌతాయి. టెండరు విలువ (రూ.) : 24,60,434/- బయానా (రూ.) : 49,200/-. పూర్తిచేయవలసిన కాలం: 365 రోజులు. టెండరు ఫారం ధర (రూ.) : లేదు. ముగింపు తేది మరియు సమయం : 06.02.2023న 15.00 గంటలు.
క్ర.సం. 3. టెండరు నం. : B/Engg/GS/3/2022-23 తేది : 23.01.2023 పని వివరణ : విజయవాడ డివిజన్ – అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద డివిజన్‌లోని ఏలూరు, తాడేపల్లిగూడెం మరియు నిడదవోలు స్టేషన్ల పునరాభివృద్ధి కోసం ఫేజ్-I లో ప్రణాళిక చేసిన పని కోసం BOQ టెండరు షెడ్యూల్ (TS) తోపాటు సాధ్యాసాధ్యాల అధ్యయనం, మాస్టర్ ప్లానింగ్, అర్బన్ డిజైనింగ్, ఇంజినీరింగ్ మరియు ఫీజిబులిటీ రిపోర్ట్ తయారీ(TFR), వివరమైన అంచనా (DE) కొరకు ఆర్కిటెక్చరల్ టెక్నికల్ కన్సల్టెన్సీ ఏర్పాటు చేయుట కోసం టెక్నికల్ కన్సల్టెంట్. అనుబంధం A & B లో పేర్కొన్న సంస్థల జాబితాలు మాత్రమే అర్హమౌతాయి. టెండరు విలువ (రూ.) : 44,39,881/- బయానా (రూ.) : 88,800/-. పూర్తిచేయవలసిన కాలం: 365 రోజులు. టెండరు ఫారం ధర (రూ.) : లేదు. ముగింపు తేది మరియు సమయం : 06.02.2023న 15.00 గంటలు.
క్ర.సం. 4. టెండరు నం. : B/Engg/GS/4/2022-23 తేది : 23.01.2023 పని వివరణ : విజయవాడ డివిజన్ – అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద డివిజన్‌లోని సామర్లకోట, అనపర్తి మరియు కాకినాడ టౌన్ స్టేషన్ల పునరాభివృద్ధి కోసం ఫేజ్-I లో ప్రణాళిక చేసిన పని కోసం BOQ టెండరు షెడ్యూల్ (TS) తోపాటు సాధ్యాసాధ్యాల అధ్యయనం, మాస్టర్ ప్లానింగ్, అర్బన్ డిజైనింగ్, ఇంజినీరింగ్ మరియు ఫీజిబులిటీ రిపోర్ట్ తయారీ(TFR), వివరమైన అంచనా (DE) కొరకు ఆర్కిటెక్చరల్ టెక్నికల్ కన్సల్టెన్సీ ఏర్పాటు చేయుట కోసం టెక్నికల్ కన్సల్టెంట్. అనుబంధం A & B లో పేర్కొన్న సంస్థల జాబితాలు మాత్రమే అర్హమౌతాయి. టెండరు విలువ (రూ.) : 41,74,721/- బయానా (రూ.) : 83,500/-. పూర్తిచేయవలసిన కాలం: 365 రోజులు. టెండరు ఫారం ధర (రూ.) : లేదు. ముగింపు తేది మరియు సమయం : 06.02.2023న 15.00 గంటలు.
క్ర.సం. 5. టెండరు నం. : B/Engg/GS/5/2022-23 తేది : 23.01.2023 పని వివరణ : విజయవాడ డివిజన్ – అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద డివిజన్‌లోని తుని, అనకాపల్లి మరియు యలమంచిలి స్టేషన్ల పునరాభివృద్ధి కోసం ఫేజ్-I లో ప్రణాళిక చేసిన పని కోసం BOQ టెండరు షెడ్యూల్ (TS) తోపాటు సాధ్యాసాధ్యాల అధ్యయనం, మాస్టర్ ప్లానింగ్, అర్బన్ డిజైనింగ్, ఇంజినీరింగ్ మరియు ఫీజిబులిటీ రిపోర్ట్ తయారీ(TFR), వివరమైన అంచనా (DE) కొరకు ఆర్కిటెక్చరల్ టెక్నికల్ కన్సల్టెన్సీ ఏర్పాటు చేయుట కోసం టెక్నికల్ కన్సల్టెంట్. అనుబంధం A & B లో పేర్కొన్న సంస్థల జాబితాలు మాత్రమే అర్హమౌతాయి. టెండరు విలువ (రూ.) : 34,71,741/- బయానా(రూ.) : 69,400/-. పూర్తిచేయవలసిన కాలం: 365 రోజులు. టెండరు ఫారం ధర (రూ.) : లేదు. ముగింపు తేది మరియు సమయం : 06.02.2023న 15.00 గంటలు.
క్ర.సం. 6. టెండరు నం. : B/Engg/GS/6/2022-23 తేది : 23.01.2023 పని వివరణ : విజయవాడ డివిజన్ – అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద డివిజన్‌లోని భీమవరం టౌన్, పాలకొల్లు మరియు నర్సాపూర్ స్టేషన్ల పునరాభివృద్ధి కోసం ఫేజ్-I లో ప్రణాళిక చేసిన పని కోసం BOQ టెండరు షెడ్యూల్ (TS) తోపాటు సాధ్యాసాధ్యాల అధ్యయనం, మాస్టర్ ప్లానింగ్, అర్బన్ డిజైనింగ్, ఇంజినీరింగ్ మరియు ఫీజిబులిటీ రిపోర్ట్ తయారీ(TFR), వివరమైన అంచనా (DE) కొరకు ఆర్కిటెక్చరల్ టెక్నికల్ కన్సల్టెన్సీ ఏర్పాటు చేయుట కోసం టెక్నికల్ కన్సల్టెంట్. అనుబంధం A & B లో పేర్కొన్న సంస్థల జాబితాలు మాత్రమే అర్హమౌతాయి. టెండరు విలువ (రూ.) : 38,23,321/- బయానా(రూ.) : 76,500/-. పూర్తి చేయవలసిన కాలం: 365 రోజులు. టెండరు ఫారం ధర (రూ.) : లేదు. ముగింపు తేది మరియు సమయం : 06.02.2023న 15.00 గంటలు.
క్ర.సం. 7. టెండరు నం. : B/Engg/GS/7/2022-23 తేది : 23.01.2023 పని వివరణ : విజయవాడ డివిజన్ – అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద డివిజన్‌లోని గుడివాడ, [illegible] మరియు [illegible] స్టేషన్ల పునరాభివృద్ధి కోసం ఫేజ్-I లో ప్రణాళిక చేసిన పని కోసం BOQ టెండరు షెడ్యూల్ (TS) తోపాటు సాధ్యాసాధ్యాల అధ్యయనం, మాస్టర్ ప్లానింగ్, అర్బన్ డిజైనింగ్, ఇంజినీరింగ్ మరియు ఫీజిబులిటీ రిపోర్ట్ తయారీ(TFR), వివరమైన అంచనా (DE) కొరకు ఆర్కిటెక్చరల్ టెక్నికల్ కన్సల్టెన్సీ ఏర్పాటు చేయుట కోసం టెక్నికల్ కన్సల్టెంట్. అనుబంధం A & B లో పేర్కొన్న సంస్థల జాబితాలు మాత్రమే అర్హమౌతాయి. టెండరు విలువ (రూ.) : 22,36,441/- బయానా (రూ.) : 44,800/-. పూర్తి చేయవలసిన కాలం: 365 రోజులు. టెండరు ఫారం ధర (రూ.) : లేదు. ముగింపు తేది మరియు సమయం : 06.02.2023న 15.00 గంటలు.
1. [illegible] https://ireps.gov.in [illegible]
2. [illegible] IREPS [illegible]
3. [illegible]
4. [illegible]
డిప్యూటీ చీఫ్ ఇంజినీర్, గతిశక్తి, విజయవాడ

ఓపెన్ ఇ-టెండరు నోటీసు నం. B/E.29 -TRD-TNDR-17-22-23, తేది: 20.01.2023
PUB/0084
దిగువ తెలిపిన పనుల కోసం దిగువ సంతకందారుచే IREPS లో టెండర్లు కోరబడుతున్నవి.
క్ర.సం. 01 టెండరు నం: B/E.29-TRD-TNDR-17-22-23 పని వివరణ : విజయవాడ డివిజన్ : [illegible]
పూర్తి చేయవలసిన కాలం: 12 నెలలు సుమారు విలువ (రూ.) : 1,17,72,511/- బిడ్ సెక్యూరిటీ (బయానా) (రూ.) : 2,08,900/-
క్ర.సం 01 టెండరు ఫారం ధర : (రూ.) లేదు. ముగింపు తేది : 22.02.2023న 15.00 గంటలు
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, TRD, విజయవాడ.

టెండరు నోటీసు నం. G/E.29/ Tr./Tender Notice/16/2022-23, తేది: 23.01.2023
PUB/0085
దిగువ తెలిపిన పనుల కోసం భారత రాష్ట్రపతి తరఫున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ట్రాక్షన్/గుంతకల్ వారు ఇ-టెండర్లు కోరుతున్నారు.
టెండరు నం. : GTL-TRD-29-eTN-29-2022-23 పని పేరు : గుంతకల్ డివిజన్ – [illegible] సుమారు విలువ : రూ. 1,03,90,672/- బయానా: రూ. 20,22,000/-
ముగింపు తేది మరియు సమయం : 17.02.2023న 11.30 గంటలకు
గమనిక : 1. టెండరు డాక్యుమెంట్లను టెండరుదారు ఆన్‌లైన్‌లో www.ireps.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.
టెండరు పబ్లిక్ సమయం [illegible] కోసం http://www.ireps.gov.in కు లాగిన్ కావలెను.
సవరణ ఏదైనా ఉంటే ఇది ఆన్‌లైన్‌లో మాత్రమే [illegible]
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్, గుంతకల్

అడ్వర్టైజ్‌మెంట్ టెండరు నోటిఫికేషన్ నం. 01/2023 (హోర్డింగ్స్) తేది: 25.01.2023
PUB/0086
[illegible] విజయవాడ డివిజన్‌లోని "[illegible] మరియు కొత్త పంచివల్లపల్లి" [illegible] 18 సంవత్సరాల [illegible] సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్, విజయవాడ వారు సీల్డ్ దరఖాస్తులు కోరుతున్నారు. నియమ నిబంధనలు మరియు అర్హతా ప్రమాణాలు దరఖాస్తు ఫారంలో లభిస్తాయి.

క్ర.సం.	హోల్ట్ స్టేషన్ పేరు
1	[illegible]
2.	కొత్త పంచివల్లపల్లి

ప్రకటన నోటీస్ మరియు దరఖాస్తు ఫారం దక్షిణ మధ్య రైల్వే వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో లభించును.
పూర్తి చేసిన దరఖాస్తు ఫారములను ఈ కార్యాలయంలో 13.02.2023న 10.00 గంటల నుండి స్వీకరించబడును.
దరఖాస్తుల దాఖలు కొరకు ఆఖరి తేది: 27.02.2023 (సోమవారం) 17.30 గంటల వరకు
దరఖాస్తులు దాఖలు చేయు ప్రదేశం: సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కార్యాలయం, నార్త్ బ్లాక్, డివిజనల్ రైల్వే మేనేజర్ ఆఫీస్ కాంపౌండ్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ-1
గమనిక: దరఖాస్తుఫారాలను పైన తెలిపిన వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.
సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ
A0124
తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in



విదేశాల్లోనూ గణతంత్రం



గూగుల్ గణతంత్ర దినోత్సవ డూడుల్

బీజింగ్/లండన్: భారత 74వ గణతంత్ర దినోత్సవాలు గురువారం ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఘనంగా జరిగాయి. వేడుకల్లో ప్రవాస భారతీయులు, అక్కడి భారత దౌత్యవేత్తలు, రాయబార కార్యాలయాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. రష్యా, ఇజ్రాయెల్, ఆస్ట్రేలియా, భూటాన్ తదితర దేశాల అధినేతలు శుభాకాంక్షలు తెలిపారు. చైనా, రష్యా, బ్రిటన్, ఇజ్రాయెల్, ఆస్ట్రేలియా, పాకిస్తాన్, నేపాల్, శ్రీలంక, యూఏఈ, మాల్దీవులు, న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌ల్లో వేడుకలు జరిగాయి.



ఢిల్లీ పరేడ్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచిన ఆకాశ్ క్షిపణులు



మంగళూరు సమీపంలోని మూడబిద్రిలో ఒక విద్యా సంస్థలో 'ఇండియా'గా నిలుచున్న విద్యార్థులు



వైమానిక దళానికి సారథ్యం వహిస్తున్న స్క్వాడ్రన్ లీడర్ సింధూ రెడ్డి

మన ఘన శక్తి

ఘనంగా 74వ గణతంత్ర వేడుకలు

న్యూఢిల్లీ: ఆత్మనిర్భరత స్ఫూర్తితో పరిపుష్టమైన సైనిక శక్తిని ప్రదర్శిస్తూ.. నారీశక్తిని చాటుతూ.. వైవిధ్యమైన, సుసంపన్నమైన దేశ సాంస్కృతిక వారసత్వాన్ని కళ్లకు కడుతూ 74వ గణతంత్ర వేడుకలు మువ్వన్నెల జెండాల రెపరెపలతో ఘనంగా జరిగాయి. రాజధాని ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ నిర్వహించిన వేడుకల్లో దేశ విదేశీ ప్రముఖులు, కేంద్ర మంత్రులు, త్రివిధ దళాల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతా అల్–సీసీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలుత జాతీయ యుద్ధ స్మారకం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అమర జవాన్లకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సంప్రదాయం ప్రకారం కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ గీతాలాపన తర్వాత సైనికులు లాంఛనంగా 21 గన్ సెల్యూట్ సమర్పించారు. రక్షణ రంగంలో స్వావలంబనకు సూచికగా పాతకాలపు విదేశీ 25–పౌండర్‌గన్స్ స్థానంలో ఈసారి స్వదేశీ 105–ఎంఎం ఇండియన్ ఫీల్డ్ గన్స్ పేల్చడం విశేషం.

అబ్బురపర్చిన విన్యాసాలు

కర్తవ్యపథ్‌లో రిపబ్లిక్ డే పరేడ్ కన్నుల పండువగా సాగింది. వివిధ రాష్ట్రాలు, కేంద్ర శాఖల శకటాలు ఆకట్టుకున్నాయి. సైనికుల విన్యాసాలు అబ్బురపర్చాయి. మన ఆయుధ పాటవాన్ని, సైనిక శక్తిని తిలకించిన ఆహూతుల హృదయాలు గర్వంతో ఉప్పొంగాయి. మెకనైజ్డ్ ఇన్‌ఫాంట్రీ, డోగ్రా రెజిమెంట్, పంజాబ్ రెజిమెంట్, మరఠా లైట్ ఇన్‌ఫాంట్రీ, బిహార్ రెజిమెంట్, గూర్ఖా బ్రిగేడ్ తదితర సేనలు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించాయి. దేశీయంగా తయారు చేసిన ఆయుధాలు, రక్షణ సామగ్రిని పరేడ్‌లో ప్రదర్శించారు. అర్జున్, నాగ్ మిస్సైల్ సిస్టమ్, కె–9 వజ్ర యుద్ధ ట్యాంకులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నావికాదళం నుంచి 9 మంది అగ్నివీరులు తొలిసారిగా పరేడ్‌లో పాల్గొన్నారు. వీరిలో ముగ్గురు యువతులున్నారు. వైమానిక విన్యాసాల్లో ఆధునిక మిగ్–29, ఎస్‌యూ–30 ఎంకేఐ, రఫేల్ ఫైటర్లు, సి–130 సూపర్ హెర్క్యులస్ యుద్ధ విమానాలతో పాటు సి–17 గ్లోబ్ గ్లోబ్‌మాస్టర్ రవాణా విమానాలు పాల్గొన్నాయి. నావికా దళానికి చెందిన ఐఎల్–38 యుద్ధ విమానం సైతం తొలిసారిగా పాలుపంచుకుంది. దట్టమైన పొగమంచు వల్ల యుద్ధ విమానాల విన్యాసాలను ప్రజలు పూర్తిస్థాయిలో ఆస్వాదించలేకపోయారు. 800 మీటర్ల ఎత్తులో ఎగురుతున్న విమానాలను కూడా కళ్లు చిట్లించుకొని చూడాల్సి వచ్చింది. వాటిని ఫోన్లలో చిత్రీకరించేందుకు ప్రయాస పడ్డారు.



సైనిక వందనం స్వీకరిస్తున్న రాజ్‌నాథ్, మోదీ, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్, ముర్ము, ధన్‌ఖడ్ దంపతులు



నావికాదళ బృందానికి సారథ్యం వహిస్తున్న లెఫ్టినెంట్ కమాండర్ దిశా అమృత్



25-పౌండర్ శతఘ్నులకు సెలవు

రిపబ్లిక్ డే వేడుకల్లో 21 గన్ సెల్యూట్‌లో భాగంగా 25–పౌండర్ గన్స్ పేల్చడం దశాబ్దాలుగా సంప్రదాయంగా కొనసాగుతోంది. ఇకపై వీటికి శాశ్వతంగా సెలవు ఇచ్చేసినట్టే. ఈసారి దేశీయంగా తయారు చేసిన 105–ఎంఎం ఇండియన్ ఫీల్డ్ గన్స్ పేల్చారు. ఈ వందనంలో మొత్తం ఏడు శతఘ్నులు పాల్గొన్నాయి. ఒక్కొక్కటి మూడుసార్లు పేల్చారు. రిపబ్లిక్ డే వేడుకల్లో స్వదేశీ శతఘ్నులతో వందనం సమర్పించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. 2281 ఫీల్డ్ రెజిమెంట్‌కు చెందిన 25–పౌండర్ గన్స్ 1940 దశకం నాటివి. ఇవి యునైటెడ్ కింగ్‌డమ్‌లో తయారయ్యాయి. రెండో ప్రపంచ యుద్ధంలోనూ పాల్గొన్నాయి. 21 గన్ సెల్యూట్‌కు పట్టే సమయం 52 సెకండ్లు.

మహిళా యోధులే సారథులు

నారీశక్తిని ప్రతిబింబిస్తూ 'ఆకాశ్' ఆయుధ వ్యవస్థను లెఫ్టినెంట్ చేతన్ శర్మ నాయకత్వంలో ప్రదర్శించారు. 144 మంది జవాన్లు, నలుగురు అధికారులతో కూడిన భారత వైమానిక దళం(ఐఏఎఫ్) బృందానికి స్క్వాడ్రన్ లీడర్ సింధూరెడ్డి నేతృత్వం వహించారు. సెంట్రల్ రిజర్వ్ పోలీసు దళం(సీఆర్‌పీఎఫ్) నుంచి పూర్తిగా మహిళా సైనికులతో కూడిన బృందం పరేడ్‌లో పాల్గొంది. ఈ బృందానికి అసిస్టెంట్ కమాండెంట్‌పూనమ్ గుప్తా సారథ్యం వహించారు. ప్రపంచంలోనే మొట్టమొదటి మహిళా ఆర్మ్‌డ్ పోలీసు బెటాలియన్‌గా ఈ బృందానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. అలాగే ఢిల్లీ మహిళా పోలీసుల పైప్ బ్యాండ్ కూడా మొదటిసారిగా గణతంత్ర పరేడ్‌లో భాగస్వామిగా మారింది. 'ఢిల్లీ పోలీసు సాంగ్'ను వారు ఆలపించారు.

పరేడ్ సైడ్‌లైట్స్

- రాజ్‌పథ్ పేరును కర్తవ్యపథ్‌గా మార్చిన తర్వాత ఇవే తొలి గణతంత్ర వేడుకలు.
- ఈసారి 'నారీశక్తి' థీమ్‌తో వేడుకలు జరిగాయి.
- ఈజిప్ట్ సైనిక దళాలు, బ్యాండ్ తొలిసారిగా రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొన్నాయి.
- ప్రధాని మోదీ ధరించిన రంగుల తలపాగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
- ముగ్గురు పరమవీర చక్ర గ్రహీతలు, ముగ్గురు అశోక చక్ర అవార్డు గ్రహీతలు పరేడ్‌లో పాల్గొన్నారు.
- బీఎస్ఎఫ్‌కు చెందిన ఒంటెల దళాన్ని తొలిసారిగా మహిళా సైనికులు నడిపించారు.
- మొత్తం 23 శకటాలను ప్రదర్శించారు. 17 రాష్ట్రాలవి కాగా 6 కేంద్ర శాఖలవి.
- ఢిల్లీ సెంట్రల్ విస్టా, కర్తవ్యపథ్, నూతన పార్లమెంట్ భవన నిర్మాణంలో పాల్గొన్న 'శ్రమయోగీల'తోపాటు పాలు, కూరగాయలు విక్రయించుకొనేవారిని, చిరు వ్యాపారులను గణతంత్ర వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించడం విశేషం.
- 2023ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారత వ్యవసాయ పరిశోధన మండలి(ఐసీఏఆర్) శకటంపై చిరుధాన్యాలను ప్రదర్శించారు. కనువిందుగా అలంకరించిన ఈ శకటం అందరి దృష్టిని ఆకర్షించింది.



కే-9 వజ్ర ట్యాంకుల పరేడ్

క్లుప్తంగా

కరోనా నాసికా టీకా 'ఇన్‌కొవాక్' విడుదల

ప్రపంచంలోనే తొలి నాసల్ వ్యాక్సిన్

న్యూఢిల్లీ: కరోనా నియంత్రణకు హైదరాబాద్‌కు చెందిన భారత్ బయోటెక్ సంస్థ అభివృద్ధి చేసిన నాసికా (నాసల్) టీకా ఇన్‌కొవాక్‌ను కేంద్ర మంత్రులు మన్‌సుఖ్ మాండవీయా, జితేంద్ర సింగ్ గురువారం విడుదల చేశారు. కరోనాకు ప్రపంచంలో తొలి నాసికా టీకా ఇదే. సూది అవసరం లేకుండా ముక్కు ద్వారా తీసుకోవడం దీని ప్రత్యేకత. కొన్ని షరతులతో దీని అత్యవసర వాడకానికి డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డీసీజీఐ) గత నవంబర్‌లో అనుమతి లభించింది. 18 ఏళ్లు నిండినవారికి బూస్టర్ డోసుగా ఇవ్వొచ్చని సూచించింది. దీని ధర ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ.800. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.325కు సరఫరా చేస్తామని సంస్థ గతంలో వెల్లడించింది.

'ఈడీ దర్యాప్తు పరిధి... మనీ లాండరింగ్ వరకే'

న్యూఢిల్లీ: ''ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి కేవలం నగదు అక్రమ ప్రవాహ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) సెక్షన్ 3లో పేర్కొన్న నిర్వచనం పరిధిలోకి వచ్చే మనీ లాండరింగ్ నేరాలపై విచారణ, దర్యాప్తు చేసే అధికారాలు మాత్రమే ఉన్నాయి. అంతే తప్ప సదరు నేరానికి సంబంధించిన ఇతర అభియోగాలు, అక్రమాలపై విచారణ జరిపే పరిధి ఈడీకి లేదు'' అని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. అలాంటి వాటిపై విచారణ జరపడం ఇతర అధీకృత సంస్థల బాధ్యత అని స్పష్టం చేసింది. తన విచారణలో భాగంగా అలాంటి ఇతర నేరాలకు సంబంధించి సాక్ష్యాధారాలు లభిస్తే దర్యాప్తు నిమిత్తం వాటిని సంబంధిత సంస్థలకు అందజేయాలని న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ తన తీర్పులో పేర్కొన్నారు.

భూమిని ముద్దాడనున్న గ్రహశకలం!

కేప్ కెనావెరల్ (అమెరికా): బుల్లి గ్రహశకలమొకటి భూమికేసి అత్యంత వేగంగా దూసుకొస్తోంది. ఆ క్రమంలో మనకు అత్యంత సమీపానికి రానుందట. ఎంత దగ్గరికంటే, దక్షిణ అమెరికా దక్షిణాగ్రానికి ఏకంగా 3,600 కిలోమీటర్ల సమీపానికి! అంటే అంతరిక్షంలో తిరుగుతున్న మన సమాచార ఉపగ్రహాల కంటే కూడా భూమికి పదింతలు సమీపానికి వచ్చి పడుతుందన్నమాట!! ఇది జరిగేదెప్పుడో తెలుసా? శుక్రవారం ఉదయం 5 గంటలకు 57 నిమిషాలకు! అయితే ఈ గ్రహశకలం భూమిని ఢీకొట్టే ప్రమాదం దాదాపుగా లేనట్టేనని నాసా చెబుతోంది. ''ఎందుకంటే భూమి గురుత్వాకర్షణ శక్తి వల్ల దాని మార్గం బాగా మారిపోతుంది. ఒకవేళ అది భూ వాతావరణంలోకి ప్రవేశించినా దాదాపుగా గాల్లోనే మండిపోతుంది'' అంటూ భరోసా ఇస్తోంది. మహా అయితే దాని తాలూకు పెద్ద ముక్కలు ప్రమాదరహితంగా భూమిపై పడితే పడొచ్చట. కాకపోతే ఓ గ్రహశకలం భూమికి ఇంత సమీపానికి రావడం మనకు తెలిసి ఇదే తొలిసారని నాసా చెబుతోంది. దాదాపుగా ఓ డెలివరీ ట్రక్కంత పొడవున్న (11 అడుగులు), 28 అడుగల వెడల్పున్న ఈ గ్రహశకలాన్ని 2023బీయూ గా పిలుస్తున్నారు. దీని ఉనికిని గత శనివారం గుర్తించారు.



అక్కాచెల్లెళ్లలో ఒకరి ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తుంది: యోగి

లఖ్‌నవూ: ఉత్తరప్రదేశ్‌లో ప్రైవేట్ స్కూళ్లలో చదివే అక్కాచెల్లెళ్లలో ఒకరి ఫీజును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఒకటి నుంచి పదో తరగతి దాకా చదివే విద్యార్థినుల్లో ఎంతోమందికి దీనితో ప్రయోజనం కలగనుంది. వచ్చే ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో ఇందుకు నిధులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. సదరు స్కూలు యాజమాన్యాలే ఒక విద్యార్థిని ఫీజును మాఫీ చేయాలని గతంలో ఆయన సూచించారు. అలా కుదరని పక్షంలో ఆ భారాన్ని మోసేందుకు ప్రభుత్వమే ముందుకొస్తుందని చెప్పారు.

45 ఏళ్ల వయసులో 18 ఏళ్ల లుక్కు కోసం...

ఏటా రూ.16 కోట్ల ఖర్చు!

అమెరికాలో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తాపత్రయం

కాలిఫోర్నియా: వయస్సు పెరిగే కొద్దీ తమ శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవడానికి, ఆరోగ్యాన్ని కాపాడుకోవటానికి రకరకాల జాగ్రత్తలు తీసుకుంటూంటారు. ఫిట్‌నెస్ తరగతులకు వెళ్లడం, ఆహార నియమాలను పాటించడం వంటివి చేస్తూంటారు. యవ్వనంగా కనిపించేందుకు కొందరు కాస్మెటిక్స్‌ను సైతం ఆశ్రయిస్తుంటారు. అమెరికాకు చెందిన 45 ఏళ్ల ఓ సంపన్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ బ్రియాన్ జాన్సన్ మాత్రం మరో అడుగు ముందుకు వేశారు. ఎల్లప్పుడూ నవ యవ్వనంతో ఉండేందుకు, వృద్ధాప్య ఛాయలు దరిచేరనీయరాదని వినూత్నమైన, ఖరీదైన దారిని ఎంచుకున్నారు. 45 ఏళ్ల వయస్సులో 18 ఏళ్ల యువకుడిలా కనిపించేందుకు ఏడాదికి రూ.16.30 కోట్లు ఖర్చు పెట్టేందుకు ఈయన సిద్ధమయ్యారని బ్లూమ్‌బర్గ్ కథనం తెలిపింది. 18 ఏళ్ల వయస్కుడికి ఉండే మెదడు, గుండె, ఊపిరితిత్తులు, లివర్, మూత్రపిండాలు, కండరాలు, దంతాలు, చర్మం, వెంట్రుకలు, బ్లాడర్, పురుషాంగం, పురీషనాళం వంటి కీలక అవయవాలు తనకు ఉండాలని కోరుకున్నారు. ఇందుకోసం పేరున్న ఆలివర్ జొల్మాన్(29) అనే రీజనరేటివ్ మెడిసిన్ ఫిజీషియన్‌ను సంప్రదించారు. ఇద్దరూ కలిసి వయస్సును తగ్గించి, ఆయుర్థాయాన్ని పెంచే అత్యాధునిక వైద్య విధానాలను అధ్యయనం చేశారు. చివరికి జొల్మాన్ నేతృత్వంలో 30 మంది వైద్యులు, నిపుణుల బృందాన్ని సిద్ధం చేశారు. వీరంతా కలిసి 18 ఏళ్ల యువకుడి మాదిరి శారీరక దృఢత్వం, ఊపిరితిత్తుల సామర్థ్యం, 37 ఏళ్ల వ్యక్తి గుండె, 28 ఏళ్ల యువకుడి ఆరోగ్యవంతమైన చర్మాన్ని బ్రియాన్ సొంతమయ్యేందుకు పాటించాల్సిన రోజువారీ ఆహార నియమాలను రూపొందించారు. బ్రియాన్‌పై వీటిని ప్రయోగించి, ఫలితాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంటారు. అతడి శరీరంలోని అన్ని అవయవాలు వయస్సు ప్రభావానికి లోనుకాకుండా, యవ్వనంతో ఉండేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. ఇందులో భాగంగా బ్రియాన్ కోసం ఖరీదైన మెడికల్ సూట్‌ను కూడా రూపొందించారు. బ్రియాన్‌కు ఈ మేరకు వైద్య చికిత్సలు ప్రారంభం అయినట్లు బ్లూమ్‌బర్గ్ పేర్కొంది.



ఎంపీల పర్యటనలు, లగ్జరీ కార్ల కొనుగోళ్లు బంద్...

పొదుపు చర్యలే శరణమంటున్న పాక్

ఇస్లామాబాద్: తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్తాన్ పొదుపు చర్యలపై దృష్టి పెట్టింది. ఎంపీల వేతనాల్లో 15 శాతం కోత పెట్టింది. వారి విదేశీ పర్యటనలు, లగ్జరీ వాహనాల కొనుగోలుపై నిషేధం విధించింది. గ్యాస్, విద్యుత్ ధరలు పెంచాలని నిర్ణయించినట్లు సమాచారం. నిఘా సంస్థలకు విచ్చలవిడిగా నిధులు విడుదల చేయరాదని తీర్మానించింది. చమురు దిగుమతులు గుదిబండగా మారిన నేపథ్యంలో అన్ని స్థాయిల్లో పెట్రోల్ వాడకాన్ని 30 శాతం తగ్గించుకోవాలని నిర్ణయానికొచ్చింది.

ట్రంప్ ఫేస్‌బుక్ ఖాతా పునరుద్ధరణ

ఇన్‌స్టా ఖాతా కూడా.. ప్రకటించిన మెటా

వాషింగ్టన్: అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (76) ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం ఖాతాలను పునరుద్ధరించనున్నట్లు మెటా ప్రకటించింది. 2021 జనవరిలో క్యాపిటల్ హిల్‌పై ట్రంప్ మద్దతుదారులు దాడికి పాల్పడిన ఆరోపణల నేపథ్యంలో ట్రంప్ ఖాతాలను రద్దు చేయడం తెలిసిందే. అప్పటికి ట్రంప్‌కు ఫేస్‌బుక్‌లో 3.4 కోట్లు, ఇన్‌స్టాలో 2.3 కోట్ల ఫాలోవర్లున్నారు. నేతలు ఏం చెబుతున్నారో ప్రజలు వినగలిగినప్పుడే తమకిష్టమైన వాటిని ఎంపిక చేసుకోగలరని మెటా గ్లోబల్ ఎఫైర్స్ ప్రెసిడెంట్ నిక్ క్లెగ్ బుధవారం ప్రకటించారు. 2024 అధ్యక్ష ఎన్నికల బరిలో ఉంటానని ట్రంప్ ఇప్పటికే ప్రకటించడం తెలిసిందే. ప్రపంచంలోనే అతి పెద్ద సామాజిక మాధ్యమ వేదికైన ఫేస్‌బుక్ ట్రంప్ రాజకీయ ప్రచార నిధుల సేకరణకు కీలక వనరుగా ఉంది. ఈ నేపథ్యంలో, ''నన్ను ఫేస్‌బుక్, ఇన్‌స్టాల నుంచి తొలగించినందుకు మెటా లక్షలాది డాలర్ల ఆదాయం పోగొట్టుకుంది. అందుకే నా ఖాతాను పునరుద్ధరిస్తోంది'' అని ట్రంప్ తన సొంత సోషల్ సైట్ 'ట్రూత్ సోషల్'లో స్పందించారు.

ఢిల్లీ మేయర్ ఎన్నికపై సుప్రీంకోర్టుకు ఆప్

న్యూఢిల్లీ: ఢిల్లీ మేయర్ ఎన్నికను నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా ఆదేశాలివ్వాలంటూ గురువారం ఆమ్ ఆద్మీ పార్టీ మేయర్ అభ్యర్థిని షెల్లీ ఒబెరాయ్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మేయర్ ఎన్నిక కోసం రెండోసారి మంగళవారం జరిగిన సమావేశం కూడా గందరగోళం కారణంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. బీజేపీ సభ్యుల దౌర్జన్యం వల్లే మేయర్ ఎన్నిక ప్రక్రియ వాయిదా పడిందని ఆప్ ప్రతినిధి సౌరభ్ భరద్వాజ్ మీడియాతో అన్నారు. తమ పార్టీ నేతలు ముకేశ్ గోయెల్, షెల్లీ ఒబెరాయ్ సుప్రీంకోర్టులో వేసిన కేసు శుక్రవారం విచారణకు రానుందన్నారు. మేయర్ ఎన్నికలో నామినేట్ అయినసభ్యులు ఓటింగ్‌లో పాల్గొనకుండా అడ్డుకోవాలని కోరారని చెప్పారు. జనవరి 6వ తేదీన తొలి సమావేశంలో లెఫ్టినెంట్ గవర్నర్ నామినేట్ చేసిన సభ్యులకు ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం కల్పించడంపై ఆప్ కౌన్సిలర్లు నిరసనకు దిగారు.

అప్పట్లో రోజుకు 19 గంటలే!

భూ భ్రమణ సమయం పెరుగుతోంది! ● ఇన్నర్ కోర్ వేగంలో మార్పులే కారణం ● పెకింగ్ యూనివర్సిటీ అధ్యయనం

ఎంతకూ రోజు గడవడం లేదని ఎప్పుడైనా అనిపించిందా?
ఒంటరిగా ఉన్నప్పుడో.. చేసేందుకు పనేమీ లేకపోయినప్పుడో...
24 గంటలు గడిచేదెప్పుడబ్బా అని ఒక్కసారైనా అనిపించి ఉంటుంది!
మరి రోజులో కేవలం 19 గంటలే ఉంటే?
అదెలా అంటారా? అయితే కచ్చితంగా ఇది చదవాల్సిందే...

భూమ్మీద రోజు నిడివి ఎన్నడూ స్థిరంగా లేదట. కోటానుకోట్ల ఏళ్ల కింద ఇప్పటి కంటే కనీసం ఆరు గంటలు తక్కువగా ఉండేదట! అంటే అప్పట్లో భూ భ్రమణానికి, అంటే తన చుట్టు తాను ఒకసారి తిరిగేందుకు 19 గంటలు మాత్రమే పట్టేదని చైనాలోని పెకింగ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు అధ్యయనపూర్వకంగా చెబుతున్నారు. మరిప్పుడు రోజుకు 24 గంటలు ఎందుకైనట్టు? భూమి నిర్మాణం గురించి కొంచెం తెలుసుకుంటే దీనికి సమాధానమూ తెలుస్తుంది.

భూమి ఉల్లిపాయ మాదిరిగా పొరలుగా ఉంటుందని, ఈ పొరల సంఖ్య నాలుగని అని చిన్నప్పుడే చదువుకున్నాం. మనముండేది క్రస్ట్ అని పిలిచే పై పొరలో. దీనికింద మాంటిల్, ఔటర్ కోర్, చివరగా భూమి మధ్య భాగంలో ఇన్నర్ కోర్ ఉంటాయి. ఇన్నర్ కోర్ సుమారు 1,220 కిలోమీటర్ల పొడవుంటుంది. ఇది దాదాపుగా ఘనస్థితిలో ఉన్న ఇనుప ముద్ద. ఇది తిరిగే వేగం, పద్ధతుల్లో వచ్చే తేడాలను బట్టి రోజు తాలూకు నిడివిలోనూ హెచ్చుతగ్గులు ఏర్పడతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇన్నర్ కోర్‌పైన ద్రవ స్థితిలో ఉండే ఔటర్ కోర్ ఉంటుంది. ఇది సృష్టించే అయస్కాంత క్షేత్రాన్ని బట్టి ఇన్నర్ కోర్ వేగం, దిశ ఆధారపడి ఉంటాయి. ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే కోట్ల ఏళ్లుగా ఇన్నర్ కోర్ దిశ, వేగం తగ్గుతూ వస్తున్నాయి. దీని ప్రభావం వల్ల రోజు నిడివీ పెరుగుతూ వస్తోంది. ఆ లెక్కన 140 కోట్ల ఏళ్ల క్రితం భూ భ్రమణానికి 19 గంటలే పట్టేదని అంచనా.



అధ్యయనం చేసిందిలా...

భూమి లోపలి పొరలన్నీ వేటికవే వేర్వేరు దిశ, వేగాల్లో తిరుగుతూంటాయి. కొన్ని కదలికలు అయస్కాంత క్షేత్రాన్ని ఏర్పరిస్తే ఇంకొన్ని పొరల గురుత్వాకర్షణ శక్తి ఆ క్షేత్ర ప్రభావాన్ని తగ్గిస్తూంటుంది. కచ్చితంగా ఎలా జరుగుతుందో తెలుసుకోవడం కష్టం కాబట్టి శాస్త్రవేత్తలు పరోక్ష పద్ధతుల ద్వారా భూమి లోపలి పొరల్లో ఏం జరుగుతోందో పరిశీలిస్తూంటారు. భూకంప తరంగాలు అన్ని పొరల ద్వారా ప్రయాణించగలవు. పొర మారినప్పుడల్లా వాటి వేగంలో మార్పులు వస్తూంటాయి. వాటి ఆధారంగానే ఆ ప్రాంతంలో ఏ రకమైన ఖనిజాలున్నాయి, ఉష్ణోగ్రత, సాంద్రత ఎంత వంటి వివరాలు తెలుస్తూంటాయి. అలాగే భూమి ఇన్నర్ కోర్ వేగం, దిశల్లో వచ్చిన మార్పులు కూడా! పెకింగ్ వర్సిటీ శాస్త్రవేత్తలు కొన్ని వేల భూకంపాల వివరాలను సేకరించి పరిశీలించారు. 1960ల నుంచి ఇప్పటిదాకా భూమి ఇన్నర్ కోర్‌ను దాటుకుంటూ వెళ్లిన భూకంప తరంగాల తీరును విశ్లేషించినప్పుడు ఆసక్తికరమైన అంశం బయటపడింది. 2009కి ముందు ఈ తరంగాలు ఇన్నర్ కోర్ గుండా వెళ్లేందుకు పట్టిన సమయంతో పాటు ఆ తరంగాల రూపురేఖల్లోనూ గణనీయమైన మార్పులొచ్చాయి. ఇక 2009లో భూకంప తరంగాల ప్రభావం ఇన్నర్ కోర్‌పై దాదాపు లేకుండా పోయింది. అంటే 2009లో ఇన్నర్ కోర్ కూడా భూమితో సమాన వేగంతో తిరుగుతున్నట్లు అంచనా కట్టారు. 2009 తర్వాత భూమి కంటే తక్కువ వేగంతో తిరుగుతున్నట్టు భూకంపాల తరంగాల పరిశీలనలో వెల్లడైంది.

70 ఏళ్లకోసారి రివర్స్

ఈ అధ్యయనం ప్రకారం ఇన్నర్ కోర్ తిరిగే దిశ 70 ఏళ్లకోసారి మారుతూంటుంది. అలా చివరిసారి 1970 ప్రాంతంలో మారిందట. రోజు నిడివి, భూ అయస్కాంత క్షేత్రాల ద్వారా ఇది నిర్ధారణైంది కూడా. ఇలా ఇన్నర్ కోర్ తిరిగే దిశ, వేగంలో మార్పుల వల్ల భూ భ్రమణానికి పట్టే సమయంలోనూ తేడాలొచ్చినట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇన్నర్ కోర్ వేగం తగ్గినప్పుడు మాంటెల్ తాలూకూ గురుత్వాకర్షణ శక్తి పెరుగుతుందని, ఫలితంగా భూ భ్రమణ వేగం తగ్గుతుందని తెలిపారు. దీనివల్ల రోజు నిడివి పెరుగుతుందన్నమాట. ఎంతో తెలుసా? ఏడాదికి సెకనులో 74,000వ వంతు! అలా 140 కోట్ల ఏళ్ల క్రితం 19 గంటలుండే రోజు నిడివి ఇప్పుడు 24 గంటలకు పెరిగిందని వివరించారు. అన్నట్టూ, భూమి ఇన్నర్ కోర్ ఆరేళ్ల సమయంలో ఒక మైలు దూరం అటు ఇటూ లోలకం మాదిరిగా ఊగుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.



- సాక్షి, నేషనల్ డెస్క్



గురువారం కోల్‌కతాలో వసంత పంచమి వేడుకల్లో గవర్నర్ ఆనంద్ బోస్‌కు అక్షరాభ్యాసం చేయిస్తున్న చిన్నారి! బెంగాలీ వర్ణమాలలోని మొదటి అక్షరాన్ని పలకపై రాసి చూపించింది. కేరళకు చెందిన గవర్నర్ ఆనంద్ బోస్ మాతృభాష మలయాళం. బెంగాలీ నేర్చుకుంటానని ఆయన ఇటీవలే ప్రకటించడం తెలిసిందే.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
శుక్రవారం । 27 । జనవరి । 2023



ప్రగతి పతాక

మచిలీపట్నంలోని పరేడ్ గ్రౌండ్స్ లో కృష్ణా జిల్లా స్థాయి గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ రంజిత్ బాషా జాతీయ జెండా ఆవిష్కరించి, భద్రతా దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. శకటాలు అబ్బురపరిచాయి. సాంస్కృతిక ప్రదర్శన చేస్తున్న మచిలీపట్నం బాలాజీ స్కూల్ విద్యార్థులను చిత్రంలో చూడొచ్చు.

- చిలకలపూడి(మచిలీపట్నం)

న్యూస్‌రీల్

బాలికల హాస్టల్ సందర్శన



భవానీపురం(విజయవాడపశ్చిమ): విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్‌ను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున గురువారం రాత్రి ఆకస్మికంగా సందర్శించారు. హాస్టల్‌లో ఉంటున్న బాలికలతో మాట్లాడి ఎవరెవరు ఎక్కడెక్కడ చదువుకుంటున్నారో తెలుసుకున్నారు. హాస్టల్‌లో భోజనం, వసతి సౌకర్యాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. అనంతరం హాస్టల్ స్టోర్ రూమ్, కిచెన్‌ను పరిశీలించారు. విద్యార్థినుల కోసం ఉడకబెట్టిన గుడ్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం విద్యార్థినులకు పెట్టాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీలో నాణ్యతా ప్రమాణాలను పాటించి పిల్లలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా భోజనం పెట్టాలని ఆదేశించారు. తమకు ఇక్కడ అంతా బాగానే ఉందని పిల్లలు చెప్పడంతో మంత్రి మేరుగ నాగార్జున సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ వార్డెన్ పి.సుజాత పాల్గొన్నారు.

ట్యూషన్ ఫీజు గడువు పెంపు

సాక్షి, అమరావతి: అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ట్యూషన్ ఫీజు బకాయిలు చెల్లింపు గడువును పొడిగిస్తున్నట్లు వర్సిటీ అభ్యాసక సహాయ సేవా విభాగం ఇన్‌చార్జి డైరెక్టర్ ఎల్.విజయ కృష్ణారెడ్డి గురువారం తెలిపారు. 2022–23 విద్యా సంవత్సరంతో పాటు 2021–22, అంతకంటే ముందు డిగ్రీ, పీజీ కోర్సుల్లో అడ్మిషన్ పొంది ఫీజులు చెల్లించని విద్యార్థులు ఫిబ్రవరి 6లోగా ఆన్‌లైన్‌లో బకాయిలు క్లియర్ చేసుకోవాలన్నారు. తమ బకాయిలను చెల్లించేందుకు వీలు కల్పించాలని విద్యార్థులు కోరిన నేపథ్యంలో వర్సిటీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఫీజు మొత్తంతో పాటు ఆలస్య రుసుం కింద రూ.500 కలిపి చెల్లించాలన్నారు. అనంతరం పరీక్ష ఫీజు కూడా చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు www.braou.ac.in, www.braouonline.in వెబ్‌సైట్లను సందర్శించాలన్నారు. దీనితో పాటు విద్యార్థులు వర్సిటీ సమాచారం కోసం తరచూ తమ ఈ–మెయిల్స్ చూసుకోవాలన్నారు.

29న ఉర్దూ జాతీయ సదస్సు, కవి సమ్మేళనం

లబ్బీపేట(విజయవాడతూర్పు): రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూను రెండో అధికారభాషగా ప్రకటించిన నేపథ్యంలో ఈ నెల 29న మొగల్రాజపురంలోని మోడ్రన్ పబ్లిక్ స్కూల్‌లో ఉర్దూ జాతీయ సదస్సు, కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అల్ మునీర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు షేక్ మునీర్ అహ్మద్ తెలిపారు. ఈ సదస్సులో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనారిటీ శాఖ మంత్రి అంజద్‌బాషా, మైనారిటీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఏఎండీ ఇంతియాజ్, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్‌లతో పాటు, దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన ఉర్దూ కవులు, రచయితలు, ప్రొఫెసర్లు, మేధావులు పాల్గొంటారన్నారు.

జన గణ మన

అంబరాన్నంటిన గణతంత్ర సంబరం

- మువ్వన్నెల రెపరెపలతో మురిసిన బెజవాడ
- ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జెండా ఆవిష్కరించిన గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్
- హాజరైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- ఆకట్టుకున్న పోలీసుల కవాతు, శకటాల ప్రదర్శన



భద్రతాదళాల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్



శకటాల ప్రదర్శనను వీక్షిస్తున్న సీఎం వైఎస్ జగన్, చిత్రంలో బందరు ఎంపీ బాలశౌరి



విజయవాడ నగర వీధుల్లో ప్రదర్శనగా వెళ్తున్న వివిధ శాఖలకు సంబంధించిన శకటాలు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: బెజవాడ ఇందిరాగాంధీ స్టేడియం మువ్వన్నెల రెపరెపలతో మురిసింది. సాయుధ దళాల కవాతుల శబ్దాలతో దద్దరిల్లింది. భారత్‌మాతాకీ జై నినాదాలతో హోరెత్తింది. ఆకర్షణీయంగా రూపొందిన శకటాలు ప్రభుత్వ పనితీరుకు అద్దం పట్టింది. వెరసి గణతంత్ర సంబరం అంబరాన్నంటింది. గురువారం 74వ భారత గణతంత్ర దినోత్సవాన్ని బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, స్పీకర్, మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు వేడుకలకు హాజరయ్యారు. గవర్నర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పుష్పాలంకృతమైన ప్రత్యేక వాహనంలో పరేడ్‌ను పరిశీలించారు. పోలీసుల కవాతుల, శకటాల ప్రదర్శన ఆకట్టుకొంది. ఆద్యంతం చిరునవ్వుతో అభివాదం చేస్తూ.. అందరినీ అప్యాయంగా పలకరిస్తూ సీఎం జగన్ గణతంత్ర వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

అలరించిన శకటాలు..

రాష్ట్ర ప్రభుత్వం గత మూడున్నరేళ్లలో ప్రవేశ పెట్టి, అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన అలంకృత శకటాలు అందరినీ ఆకట్టుకున్నాయి. రాష్ట్ర ప్రగతి, అభివృద్ధి ప్రజా సంక్షేమానికి అద్దం పట్టే శకటాలను తీర్చిదిద్దారు. నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు నేపథ్యంతో రూపొందించిన గృహ నిర్మాణ శాఖ శకటం ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, పలకల దశ నుంచి ట్యాబ్ ల దిశగా నేపథ్యంతో రూపొందించిన పాఠశాల విద్యాశాఖ (డిజిటల్ విద్యాబోధన) శకటం రెండో స్థానంలోను, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ శకటం మూడో స్థానంలో నిలిచాయి.



నగరంలోనూ శకటాల ప్రదర్శన..

వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచిన 16 శకటాలను నగర వీధుల్లోనూ ప్రదర్శించారు. స్టేడియం నుంచి ప్రారంభమైన శకటాల ప్రదర్శన బందరు రోడ్డు, బెంజిసర్కిల్ మీదుగా రామవరప్పాడు రింగ్, ఏలూరు రోడ్డు మీదుగా కంట్రోల్ రూం చేరుకొని తిరిగి స్టేడియానికి చేరాయి.

ఘన స్వాగతం..

గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలకు అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి, డీజీపీ కె.వి. రాజేంద్రనాథ్ రెడ్డి, మంత్రి జోగి రమేష్, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయ కర్త ఎమ్మెల్సీ తలశిల రఘురాం, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్‌కుమార్, ప్రొటోకాల్ డైరెక్టర్ ఎం. బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టి.కె.రాణా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డీసీపీ విశాల్‌గున్ని, వైఎస్సార్ సీపీ విజయవాడ తూర్పు నియోజక వర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ పలువురు ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.

వేడుకల్లో అతిథులు..

శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, శాసనమండలి చైర్మన్ కొయ్యేమోషన్‌రాజు, రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు, అంబటి రాంబాబు, పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఎమ్మెల్సీలు మొండితోక అరుణ్‌కుమార్, రుహూల్లా ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, కె.రక్షణనిధి, నగర డెప్యూటీ మేయర్‌లు అవుతు శైలజారెడ్డి, బెల్లం దుర్గ, సబ్ కలెక్టర్ అతిథిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషి.. ప్రగతి దీప్తి

రిపబ్లిక్ డే వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

విజయవాడ స్పోర్ట్స్: జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేద్దామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు పిలుపునిచ్చారు. 74వ గణతంత్ర వేడుకలు విజయవాడలోని సిటీ ఆర్మ్‌డ్‌రిజర్వ్ గ్రౌండ్‌లో జరిగాయి. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ నవరత్నాల పథకాలైన పేదలందరికీ ఇళ్లు, జగనన్న గృహనిర్మాణ పథకం, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, ఆసరా పింఛన్లు తదితర పథకాలను అర్హులైన పేదలందరికీ అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు మరింత సేవలందించేందుకు సమష్టిగా కృషి చేద్దామని అధికారులకు సూచించారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లాను మోడల్‌గా తీర్చిదిద్దుదామన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన 448 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేశారు. వీరిలో 25 మంది జిల్లా ఉన్నతాధికారులు, 20 మంది ఎన్జీవోలు, 64 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, 28 మంది కలెక్టరేట్ సిబ్బంది, 20 మంది రెవెన్యూ అధికారులు, నలుగురు వ్యవసాయ శాఖ అధికారులు, ఏడుగురు విజయవాడ ప్రభుత్వాస్పత్రి వైద్యులున్నారు. కార్యక్రమంలో జేసీ ఎస్.నుపూర్ అజయ్, డీసీపీలు విశాల్‌గున్ని, మేరీ ప్రశాంతి, సబ్ కలెక్టర్ అతిథిసింగ్ పాల్గొన్నారు.



విజయవాడలోని సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో జెండా ఎగురవేస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు



జిల్లా స్థాయి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఢిల్లీరావు, జేసీ శ్రీవాస్ నుపూర్, ఇతర అధికారులు



బందరు పరేడ్ గ్రౌండ్‌లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ తరఫున ప్రదర్శన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు



విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో విద్యార్థుల ఉత్సాహం

క్రికెట్ హోరు.. కుర్రకారు హుషారు

ఉత్సాహంగా సాక్షి ప్రీమియర్ లీగ్

సాక్షి ప్రీమియర్ లీగ్(ఎస్పీఎల్) జిల్లా స్థాయి పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. కానూరులోని వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో రెండో రోజు గురువారం జరిగిన నాలుగు మ్యాచ్‌లలో ఎనిమిది జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లను సాక్షి అడ్మిన్ డీజీఎం కె.ఎస్. అప్పన్న, బీఎం యశోదరాజు పర్యవేక్షించారు.

- విజయవాడ స్పోర్ట్స్



ఎస్ఆర్ జూనియర్ కళాశాల-2, ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల-1 జట్ల మధ్య మ్యాచ్

SAKSHI
SAKSHI DIGITAL
MEDIA GROUP
SPL
SAKSHI PREMIER LEAGUE
Regional sponsor
APMDC
APMDC FOUNDATION
District sponsor
Skill AP
APSSDC

నేటి మ్యాచ్‌లు

- ఎస్ఆర్ జూనియర్ కాలేజీ టీమ్–2 Vs ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ (జూనియర్స్)
- స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ టీం–2 Vs శారదా డిగ్రీ కాలేజీ (సీనియర్స్)
- శ్రీ వాణి ఎడ్యుకేషన్ సొసైటీ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ Vs సిద్ధార్థ ఫార్మసి కాలేజీ(సీనియర్స్)
- వీకేఆర్అండ్‌వీఎన్‌బీఅండ్‌ఏజీకే ఇంజనీరింగ్ కాలేజీ Vs శ్రీ కృష్ణవేణి డిగ్రీ కాలేజీ(సీనియర్స్)

ఎస్ఆర్ సూపర్ షో



గెలుపొందిన ఎస్ఆర్ కళాశాల క్రీడాకారులు



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ జస్వంత్

తొలి మ్యాచ్‌లో డీజేఆర్ డిప్లొమా కాలేజీపై ఎస్ఆర్ జూనియర్ కాలేజీ టీమ్–2 జట్టు 43 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన డీజేఆర్ జట్టు బౌలింగ్ ఎంచుకోవడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఎస్ఆర్ కాలేజీ జట్టు నిర్ణీత 10 ఓవర్లకు ఏడు వికెట్లు నష్టపోయి 89 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో డీజేఆర్ బౌలర్ల వైఫల్యం స్పష్టంగా కనిపించింది. ఎస్ఆర్ కాలేజీ జట్టు బ్యాట్స్‌మెన్ 39 పరుగులు మాత్రమే సాధించారు. అయితే డీజేఆర్ బౌలర్లు 50 పరుగులు ఎగ్స్ట్రాల రూపంలో ఇవ్వడంతో ఎస్ఆర్ జట్టు స్కోర్ పెరిగింది. రెండో ఇన్నింగ్స్‌లో డీజేఆర్ జట్టు బ్యాట్స్‌మెన్‌ను ఎస్ఆర్ జట్టు బౌలర్లు 46 పరుగులకే కట్టడి చేశారు. 21 రన్స్ చేసి, ఒక వికెట్ తీసిన డీజేఆర్ జట్టు ఆల్‌రౌండర్ జశ్వంత్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కు ఎంపికయ్యాడు.

ఎన్ఆర్ఐ దూకుడు..



విజయం సాధించిన ఎన్ఆర్ఐ-1 కళాశాల క్రీడాకారులు



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సింగ్

ఎన్ఆర్ఐ జూనియర్ కాలేజీ టీం–1 జట్టు దూకుడు ప్రదర్శించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుని ప్రత్యర్థి ఎస్ఆర్ జూనియర్ కాలేజీ టీం–1 జట్టుపై విరుచుకుపడింది. ఓపెనర్లు ఇక్తాన్‌సింగ్ 26 బంతులకు ఏడు ఫోర్లతో 45 పరుగులు, సాయి 14 పరుగులు సాధించడంతో నిర్ణీత పది ఓవర్లకు ఐదు వికెట్లు నష్టపోయి జట్టు అత్యధిక స్కోరు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఎస్ఆర్ కాలేజీ టీం–1 జట్టును ఎన్ఆర్ఐ జట్టు బౌలర్లు 57 పరుగులకే కట్టడి చేశారు. దీంతో ఎన్ఆర్ఐ జట్టు 50 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇక్తాన్ సింగ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కు ఎంపికయ్యాడు.

ఆంధ్రా లయోల అదరహో



విజేతగా నిలిచిన ఆంధ్ర లయోల కళాశాల క్రీడాకారులు



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ హరి

ఆంధ్రా లయోల జూనియర్ కాలేజీ జట్టు తన ప్రత్యర్థి కేబీఎన్ జూనియర్ కాలేజీ జట్టుపై 42 పరుగుల తేడాతో గెలిచింది. టాస్ గెలిచిన కేబీఎన్ జట్టు బౌలింగ్ ఎంచుకోవడంతో తొలి ఇన్నింగ్స్‌లో లయోల జట్టు నిర్ణీత 10 ఓవర్లకు మూడు వికెట్లు నష్టపోయి 80 పరుగులు చేసింది. బ్యాట్స్‌మెన్ హరి 21, జాసిమ్ 16, శ్రీకాంత్ 11 పరుగులతో రాణించారు. రెండో ఇన్నింగ్స్‌లో కేబీఎన్ బ్యాట్స్‌మెన్‌ను లయోల బౌలర్లు కట్టడి చేశారు. ఫలితంగా 8.6వ ఓవర్ వద్ద 39 పరుగులకే ఆలౌట్ అయ్యారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా హరి ఎంపికయ్యాడు.

తిరుగులేని పీబీ సిద్ధార్థ



గెలుపొందిన పీబీ సిద్ధార్థ కళాశాల క్రీడాకారులు



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సాయితేజ

పీబీ సిద్ధార్థ జూనియర్ కాలేజీ జట్టు తన ప్రత్యర్థి ఎన్ఆర్ఐ జూనియర్ కాలేజీ టీం–2 జట్టుపై 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఎన్ఆర్ఐ జట్టు నిర్ణీత 10 ఓవర్లకు నాలుగు వికెట్లు నష్టపోయి 70 పరుగులు చేసింది. బ్యాట్స్‌మెన్ అఖిల్ 31, రోహిత్ 13 పరుగులతో రాణించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఎన్ఆర్ఐ టీం–2 జట్టు తన 71 పరుగుల లక్ష్యాన్ని 7.1 ఓవర్లలో రెండు వికెట్లు నష్టానికి ఛేదించి విజయం సాధించింది. 32 పరుగులు చేసిన తేజ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయం ప్రారంభం



విజయవాడ స్పోర్ట్స్: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆధునికీకరించిన భవనంలో ఏర్పాటు చేసిన ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ టి.కె.రాణా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో డీసీపీ విశాల్‌గున్ని సతీసమేతంగా పాల్గొన్నారు. డీసీపీలు మేరీప్రశాంతి, ఉదయరాణి, కె.శ్రీనివాసరావు, ఎం.సత్తిబాబు హాజరయ్యారు.

కొండలమ్మకు బంగారు తాడు



గుడ్లవల్లేరు: శ్రీ కొండలమ్మకు పెడనకు చెందిన చందన నారాయణరావు, అనురాధ దంపతులు బంగారు తాడును గురువారం సమర్పించారు. 29 గ్రాముల బరువున్న ఈ తాడుకు మంగళ సూత్రాలు కూడా ఉన్నాయని ఈఓ సురేష్ తెలిపారు. దాతలకు ఆలయ మర్యాదల చొప్పున వేద పండితులు వారి పేరిట అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. అమ్మవారి చిత్రపటంతో పాటు లడ్డూ ప్రసాదాలను అందించారు. పెడన మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డు వేణుగోపాల్ ఉన్నారు.

ఘనతంత్ర అవార్డులు

విజయవాడలోని సిటీ ఆర్మ్‌డ్‌రిజర్వ్ గ్రౌండ్‌లో 74వ గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన 448 మంది అధికారులు, సిబ్బందికి అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నుపూర్ అజయ్‌కుమార్, డీసీపీలు విశాల్ గున్ని, మేరీ ప్రశాంతి, విజయవాడ సబ్ కలెక్టర్ అదితి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

– విజయవాడ స్పోర్ట్స్



కలెక్టర్ ఢిల్లీరావు నుంచి అవార్డు అందుకుంటున్న డీఆర్వో మోహన్‌కుమార్. చిత్రంలో జేసీ శ్రీవాస్ నుపూర్, డీసీపీ విశాల్‌గున్ని



శోభారాణి, ఆర్ఎంఓ, ప్రభుత్వాస్పత్రి | జయలక్ష్మి, ఏడీ జీజీహెచ్ | సుమన్, ఆరోగ్య శ్రీ డీసీ | అనిల్‌కుమార్, ఈఈ, ఏపీ ఈడబ్ల్యూఐడీసీ | ఇంతియాజ్ పాషా, ఏఓ, కలెక్టరేట్

డాక్టర్ విద్యాసాగర్, జిల్లా పశువైద్యాధికారి | సీహెచ్ శైలజ, డీసీఓ | సి.వి. రేణుక, డీఈఓ | సురేంద్రనాథ్, డీపీఆర్ఓ | డాక్టర్ సుహాసిని, డీఎంహెచ్ఓ



డాక్టర్ సమరం, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ | అనురాధ, గ్రామ సచివాలయ ఆఫీసర్ | శ్రీనివాసరావు, పీడీ, డీఆర్డీఏ | పురేంద్ర, డీటీసీ | భ్రమరాంబ, ఈఓ, దుర్గగుడి | సునీత, పంచాయతీ అధికారి | డాక్టర్ సౌభాగ్యలక్ష్మి, జీజీహెచ్ సూపరింటెండెంట్ | శ్రీనివాస్, సీఈఓ, స్పోర్ట్స్ అథారిటీ | శ్రీదేవి, జిల్లా హౌసింగ్ అధికారి | ఉమాదేవి, ఐసీడీఎస్ పీడీ | సూర్యారావు, జిల్లా సర్వే అధికారి | నాగమల్లిక, మార్క్‌ఫెడ్ ఆఫీసర్ | శివరామ్మూర్తి, ఏపీ సీపీడీసీఎల్ | మిరియాల వెంకటేశ్వరరావు, పోస్టల్ డిపార్ట్‌మెంట్ | ప్రసాదరావు, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ | శ్యామల, అడిషనల్ కమిషనర్, వీఎంసీ



స్వరూప్, డిజిటల్ అసిస్టెంట్ నందిగామ | బాలాజీ, ఉద్యానశాఖ అధికారి | హేమకుమారి, తహసీల్దార్, కలెక్టరేట్ | డాక్టర్ పద్మ, ఎంపీడీఓ | సుబ్రహ్మణేశ్వరరావు, మైనింగ్ డీడీ | సతీష్, సీసీ, కలెక్టర్ | నాగభూషణం, సీసీ, జాయింట్ కలెక్టర్ | సత్యనారాయణ, ఎస్ఐ, భవానీపురం | రమేష్, ఎస్ఐ, మైలరం | నాగదుర్గ, పీఈటీ, కొండపల్లి | గంగాభవాని, సీఐ, విజిలెన్స్ | సెహెరా బేగం, సీఐ, విజిలెన్స్ | శకుంతల, ప్రాజెక్ట్సు, వీఎంసీ | జుబెన్‌రాయ్, వీఎంసీ, డీసీపీ | రవీంద్ర, ఆర్డీఓ, నందిగామ | శ్రీనివాసశాస్త్రి, దుర్గగుడి ప్రధాన అర్చకుడు



ఆశయ్య, తహసీల్దార్, కలెక్టరేట్ | శేషగిరిరావు, ఎస్ఐ, ఎక్సైజ్ | రామారావు, ఆఫీస్ సబార్డినేట్, కలెక్టరేట్ | వెంకటేశ్వరరావు, వీఎంసీ | సుజాత, సచివాలయం | సతీష్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్, దుర్గగుడి | సాయిరాం, డీపీఆర్ఓ ఫొటోగ్రాఫర్ | డాక్టర్ ప్రభుదాస్, న్యూరోఫిజిషియన్ | ఎం.వెంకటేశ్వరరావు, వృద్ధుల సంఘం, విజయవాడ | నోయల్ హార్పర్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ | ఇక్బాల్ హుస్సేన్, ఏఈ, వీఎంసీ | ఏయూబీ శర్మ, వీఎంసీ | వెంకట బసివిరెడ్డి, ఏఈ, వీఎంసీ



కలెక్టర్ ఢిల్లీరావు, డీసీపీ విశాల్‌గున్ని నుంచి అవార్డు అందుకుంటున్న చైల్డ్ లైన్ వెల్ఫేర్ టీం

విజయకీలాద్రిపై గణతంత్ర దినోత్సవం



తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రి పర్వతంపై గురువారం గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. అహోబిల రామానుజ జీయర్‌స్వామి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆశ్రమంలోని వేద విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు, రాఘవాచార్యులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలను సక్రమంగా అమలుచేయాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఈడీ గిడుగు వెంకటేశ్వరరావు

ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు

బస్టాండ్(విజయవాడ పశ్చిమ): ఆర్టీసీలో పని చేస్తున్న అధికారులు, ఉద్యోగులు చట్టాలను అవగాహన చేసుకుని వాటిని సక్రమంగా అమలు చేయాలని జోన్–2 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు సూచించారు. 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజారవాణా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు గురువారం పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈడీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. అధికారులు, ఉద్యోగులు తమ బాధ్యతలను క్రమశిక్షణ, నిబద్ధతతో నిర్వహించినప్పుడే సంస్థ అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. బస్ డ్రైవర్లు, కండక్టర్లు, బస్‌స్టేషన్ కంట్రోలర్లు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ప్రమాదాలను నివారించాలని సూచించారు. జిల్లా ప్రజారవాణా అధికారి ఏసుదానం మాట్లాడుతూ.. ప్రస్తుతం ఆర్టీసీ సంస్థ అభివృద్ధి పథంలో ప్రయణిస్తోందన్నారు. దీనికి ఉద్యోగుల కృషే కారణమన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో సంస్థ అభివృద్ధికి కృషి చేసిన పలువురు ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. డెప్యూటీ సీటీఎం బషీర్ అహ్మద్, డెప్యూటీ సీఎంఈ నీలిమ, పర్సనల్ ఆఫీసర్ అలివేలు మంగ, అకౌంట్స్ ఆఫీసర్ పీటర్ సుధాకర్, వివిధ డిపోల మేనేజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక

చిలకలపూడి(మచిలీపట్నం): ఎంతో మంది మహనీయులు పోరాడి స్వాతంత్య్రాన్ని సాధించారని, వారి స్ఫూర్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో గణతంత్ర దిన వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవవందనం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. ప్రపంచలోకల్లా అతి పెద్దదైన భారత రాజ్యాంగం ద్వారా ప్రజలు స్వేచ్ఛగా జీవించేందుకు హక్కులు వచ్చాయన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.

జిల్లా పరిషత్‌లో...

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో సంక్షేమాభివృద్ధిలో కృష్ణాజిల్లా ప్రగతిపథాన సాగుతోందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. జిల్లా పరిషత్ ఆవరణలో గురువారం ఉదయం జాతీయ జెండాను సీఈఓ జి. శ్రీనివాసరావు ఎగురవేసి గౌరవవందనం చేశారు. అనంతరం మహాత్మాగాంధీ, బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ.. దేశానికి వెన్నెముకైన రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. నవరత్నాలు పథకంలో పేదల సొంత ఇంటి కలను సాకారం చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఉప్పాల రాము, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో జాతీయజెండాకు గౌరవవందనం చేస్తున్న జేసీ అపరాజితసింగ్ తదితరులు



జిల్లా పరిషత్‌లో సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తున్న చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

కలెక్టరేట్‌లో...

కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్ జాతీయజెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు. మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం ద్వారా జిల్లాలో రీ–సర్వే పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏఓ జి.వి.ప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు ఎస్.రాధిక, ఎం.హరినాథ్, ఎం.వి.శ్యామ్‌నాథ్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీవాస డిఫెన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

DISTANCE EDUCATION

■ Prabhas College, VJA : Andhra / ANU Centre : MBA, MCA, MA, M.Com, M.Sc., BA, B.Com, B.Sc, B/M.Lis, B.Ed(R)L.D. 31.1.23 ✆ 0866-2532525 / 1306, 94418 02525

REAL ESTATE

PLOT FOR SALE

■ VJA కంచికచర్ల, గన్నవరం, బందరు రోడ్డు, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 11,000/- సంప్ర: 96031 45395

■ విజయవాడకి అతి చేరువలో హరివిల్లు వారి మరో ప్రతిష్టాత్మకమైన గేటెడ్ కమ్యూనిటీ లో క్లబ్ హౌస్ CC రోడ్స్ సౌకర్యాలతో విల్లాస్ & విల్లా ప్లాట్స్ etc ✆ 95422 00033

■ సొంత ఇల్లు - నిన్నటి కల - నేటి ఆశ - రేపటి అవసరం, బ్యాంక్ లోన్‌తో. పాయకాపురం బైపాస్ దగ్గర సెంటు 2.5ల. గుడ్లవల్లేరు కాలేజీవద్ద సెంటు 2.5 ల. పెనమలూరులో సెంటు 5ల., తాడిగడప మున్సిపాలిటీ లో సెంటు 7.5 ల. నుండి. ✆ 82474 16189

SERVICES

BUSINESS OFFER

■ ఒక సరైన రోజువారీ ఆదాయ అవకాశం. కేవలం అతి తక్కువ పెట్టుబడితో ఒక మంచి ప్రయత్నం ఇప్పుడే ప్రారంభించండి. Dont Miss. సంప్ర. 7793987988

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888

■ సంప్ర. సెల్: 79977 89771, బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. (100% జెన్యూన్)

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521

ఆయుర్వేదం

■ బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర: 96030 55647, 79953 92747

WANTED

■ Wanted Male B.Tech EEE for Supervisor to work in Shift Call : ✆ 99128 82768

■ కేసరపల్లిలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. స్పాట్ జాయినింగ్ Day & night shifts కలవు. 12 hours duty. Salary - 14,000. Age 45 below. ✆ 97034 65118

■ ప్రముఖ MNC కంపెనీకి రిటైర్డ్, VRS ప్రైవేట్, గవర్నమెంట్ ఎంప్లాయిస్, లెక్చరర్స్, టీచర్స్, మార్కెటింగ్, గృహిణులు కావలెను. వ: 35-65 yrs ✆ 91210 11579

■ శ్రీరామ్ చిట్స్ / లైఫ్ ఇన్స్యూరెన్స్,గుడివాడ, మచిలీపట్నం, నూజివీడు, ఉయ్యూరు మరియు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు మేనేజ్‌మెంట్ ట్రైనీస్ & బ్రాంచ్ ఇన్‌చార్జెస్ కావలెను. Q : ఏదేని డిగ్రీ. Age : 32 సం॥లోపు. జీ : 20 వేలు +ఇన్సెంటివ్స్. ఇంటర్వ్యూ తేది : 28-1-23. ఉ॥ 10 గం॥ల నుండి. ఇంటర్వ్యూ స్థలం : Opp. రైతు బజార్, శ్రీరామ్ చిట్స్ ప్రై.లి. గుడివాడ. ✆ 98668 92383, 76740 69904

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 95736 33520, 90596 33520

■ VJA భవానిపురం, పైపులరోడ్డు, YSR కాలనీ తాడేపల్లి మణిపాల్ ఆసుపత్రి దగ్గర ప్రాంతములో పని చేయుటకు Exp సె॥గార్డ్స్, Qul: 10th వ: 45, హా॥టీ॥ లేడీస్ కావలెను.. 9951387899

■ విజయవాడలోని ప్రముఖ కామర్స్ విద్యా సంస్థ శ్రీమేధా కాలేజ్ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన మాథ్స్-01 & ఇంగ్లీష్-01 జూనియర్ లెక్చరర్స్, వార్డెన్స్-02, టెలికాలర్స్ F-10, మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M-4 కావలెను. ఫోన్: 88860 62691, 91542 10069

■ Wanted Counsellor, Asst Counsellors, Vice Principals, Class Incharges, Marketing Team Leaders, Marketing Executives. Salary: 10,000/- to 18,000/- Qualification: Any Degree, Job Location: Vijayawada. Contact: 8978480388, 8978180832

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15 వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586

■ Wanted Experience B.Com, Tally Known for our Manufacturing Unit, Location @ Jaggayyapet, NTR Dist. AP. Email resumes to: hrworkspt@gmail.com

గమనిక

[illegible]

వైభవంగా జైనగురు ప్రతిష్టా మహోత్సవం



ఊరేగింపులో పాల్గొన్న జైన గురువు డాక్టర్ వైభవ్‌రత్న విజయజీ, జైనులు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): నగరంలోని శ్రీ రాజేంద్ర సురీశ్వరజీ జైన్ గురుమందిర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గవర్నర్‌పేటలోని జైనమందిరంలో ఏర్పాటు చేయనున్న పూజ్య గురు రాజేంద్ర సురీశ్వరజీ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా గురువారం పలు ప్రత్యేక వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రముఖ జైనగురువు డాక్టర్ వైభవ్‌రత్న విజయజీ ఆధ్వర్యంలో ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో జైనులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నరుపేటలో జైనులు భారీ ప్రదర్శన నిర్వహించారు. గవర్నరుపేటలోని రాజగోపాలాచారి వీధి నుంచి ప్రారంభమైన ఊరేగింపు వివిధ ప్రాంతాల మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. అనంతరం జైన గురువు వైభవర్‌రత్న విజయజీ మాట్లాడుతూ.. ప్రపంచానికి అహింసను అందిస్తున్న జైన జీవనం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. జైన ఆలయంలో పూజ్య గురువు విగ్రహ ప్రతిష్ట చేయటం ఆనందంగా ఉందన్నారు. ట్రస్ట్ అధ్యక్షుడు భవర్‌లాల్‌జైన్ మాట్లాడుతూ.. గవర్నరుపేట జైనమందిరంలో జైన గురువు రాజేంద్రసురీ విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకొని ఈ నెల 29వ తేదీ వరకు విశేష పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ట్రస్ట్ ప్రముఖులు చంపాలాల్ జైన్, దినేష్ కుమార్ జైన్, మనోహర్‌మాల్ జైన్, దినేష్ జైన్, కిషోర్‌కుమార్ జైన్, గిషాలాల్ జైన్, తేజరాజ్ సోలంకి, పర్వమాల్ జైన్, పుఖరాజ్ జైన్, సూరజ్‌మాల్ జైన్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో జైన గురు రాజేంద్ర సురీశ్వరజీ ప్రతిమకు పూజలు

యువకుడి ప్రాణం తీసిన వివాహేతర బంధం



వాన రమణ (ఫైల్)

రామవరప్పాడు(గన్నవరం): వివాహేతర సంబంధం నేపథ్యంలో ఓ యువకుడు హత్యకు గురయ్యాడు. ఈ ఘటన విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడులో జరిగింది. రామవరప్పాడు కాలువగట్టు ప్రాంతం తోటల్లో వాన రమణ (30) తన కుటుంబంతో నివసిస్తున్నాడు. అతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రమణ తాపీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఇదే ప్రాంతం పక్క వీధిలో మీసాల లక్ష్మి తన భర్త, ఇద్దరు కుమారులతో నివసిస్తోంది. రమణ, లక్ష్మి మధ్య ఆరేళ్లుగా వివాహేతర సంబంధం కొనసాగుతోంది. పిల్లలు పెద్దవారవుతున్నందున వివాహేతర సంబంధం కుదరదని రమణను లక్ష్మి దూరం పెట్టింది. ఈ నేపథ్యంలో వారి మధ్య పలుమార్లు గొడవలు జరిగాయి. రమణపై పటమట పోలీస్ స్టేషన్‌లో లక్ష్మి రెండు సార్లు ఫిర్యాదు కూడా చేసింది. అయితే లక్ష్మి మరో వ్యక్తితో సన్నిహితంగా ఉంటోందని భావించిన రమణ బుధవారం మధ్యాహ్నం లక్ష్మి ఇంటికెళ్లి తనను ఎందుకు దూరం పెడుతున్నావంటూ ఘర్షణకు దిగాడు. సహనం కోల్పోయిన లక్ష్మి కూరగాయలు కోసే కత్తితో రమణ పొట్టలో పొడిచింది. తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం తెల్లవారుజామున రమణ మృతి చెందాడు. లక్ష్మిని పటమట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్లుప్తంగా

రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదాతను అభినందిస్తున్న అడపా శేషు

కృష్ణలంక(విజయవాడతూర్పు): రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఒకరు రక్తదానం చేయడం వలన ముగ్గురి ప్రాణాల్ని కాపాడ వచ్చని కాపు కార్పొరేషన్ చైర్మన్, 20వ డివిజన్ కార్పొరేటర్ అడపా శేషు అన్నారు. కృష్ణలంక, 20వ డివిజన్‌లోని నల్లగేటు డౌన్‌లో గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సూపర్‌స్టార్ కృష్ణ, మహేష్ అభిమాన సంఘం నాయకుడు లొల్లా కృష్ణమోహన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా అడపా శేషు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. కృష్ణమోహన్ మాట్లాడుతూ ఇప్పటి వరకు నాలుగు రక్తదాన శిబిరాలు నిర్వహించామని, ఇది ఐదో రక్తదాన శిబిరమన్నారు. ఎం.కరుణాకర్, ఎం.నాగేశ్వరరావు, వాసా పల్లపురాజు, పచ్చిపులుసు ప్రసాద్, శేఖర్, సురేష్ వర్మ పాల్గొన్నారు.

904 మందికి వైద్య పరీక్షలు



రోగులకు మందులు అందజేస్తున్న పాస్టర్ రత్నకుమార్

ఆటోనగర్(విజయవాడతూర్పు): జవహర్ ఆటోనగర్ 100 అడుగుల రోడ్డు మెస్సీయ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంపునకు విశేష స్పందన లభించింది. 904 మందికి పైగా రోగులను పరీక్షించి.. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సీనియర్ వైద్యులు బీపీ, సుగరు, దంత, రొమ్ముగడ్డలు... అవసరమైన గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా మెస్సీయ ఫెలోషిప్ చర్చి నిర్వాహకుడు సజ్జా రత్నకుమార్ మాట్లాడుతూ.. 2018 నుంచి ఏడాదికి రెండు సార్లు మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. అనాథలకు దుస్తులు, ప్రతి నెలా జీవనభృతి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మందులను అందజేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సజ్జా జ్యోతి, పి.ప్రదీప్, పి.రవికిషోర్, ఎ.రవితేజ, రాజ్‌కుమార్, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్ పంపిణీ

ఆటోనగర్(విజయవాడతూర్పు): విజయవాడ ఇండస్ట్రియల్ ఎస్టేట్ మ్యాన్యు ఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 35 మంది పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు ఒక్కొక్కరికి రూ.2వేలు చొప్పున రూ.70 వేలు నగదును నిత్యాగ్ని హోత్రి, శ్రౌత భాస్కర స్మార్త విద్యానిధి గుంటూరు శ్రీరామచంద్రమూర్తి సోమయాజులు పంపిణీ చేశారు. అంతకు ముందు జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు బీవీఎస్‌టీ సాయి, అసోసియేషన్ చైర్మన్ బాయన వెంకటరావు, ఐలా మాజీ చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్, కోశాధికారి జెఎస్ఆర్‌కే ప్రసాద్, త్రినాథ్ పాల్గొన్నారు.

రాజరాజేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు



పటమట(విజయవాడతూర్పు): పటమట దర్శిపేటలో వేంచేసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి లలితా పరమేశ్వరి అమ్మవార్ల దేవస్థానంలో 22వ కల్యాణ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు సాగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు గురువారం 108 మంది మహిళలు కృష్ణాజలంతో గణపతి పూజ, రక్షబంధనం, పుణ్యవచనం నిర్వహించారు. అనంతరం కలశాలతో గ్రామోత్సవం చేపట్టారు. సాయంత్ర శాంతి కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు ఆవుల నారసయ్య, ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి నాగేశ్వరరావు, కోశాధికారి యమా శివన్నారాయణ, తాండవ రంగలక్ష్మీ, యర్రంశెట్టి వెంకట సుబ్బయ్య, ఆకుల వీరయ్య, కోలారి భాస్కర్, జగన్ మండలనేని శ్రీను పాల్గొన్నారు

నృత్య పోటీలు ప్రారంభం

విజయవాడ కల్చరల్: శ్రీ నృత్యకళానితయం ఆధ్వర్యంలో రెండురోజులపాటు నిర్వహించే జాతీయ స్థాయి కూచిపూడి, జానపద నృత్యపోటీలు గాంధీనగర్‌లోని హనుమంతరాయా గ్రంథాలయంలోనూ కొత్తా పూర్ణానందం కళావేదికమీద గురువారం ప్రారంభమయ్యాయి. సబ్ జూనియర్, జూనియర్ విభాగంలో 225 చిన్నారులు పాల్గొన్నారు. పోటీల అనంతరం నిర్వాహకులు చిన్నారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. నాట్యాచారిణి శైలశ్రీ, కార్యక్రమ సమన్వయకర్త ఎండీ అక్బర్ పాషా నిర్వహించారు. అతిథుల చేతులమీదుగా ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందజేశారు.

త్రివర్ణ పతాక రెపరెపలు

వాడవాడలా గణతంత్ర వేడుకలు

కృష్ణలంక(విజయవాడతూర్పు): నియోజకవర్గ వ్యాప్తంగా గణతంత్ర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. రాణిగారితోట, 17వ డివిజన్‌లోని వార్డు సచివాలయాల వద్ద స్థానిక కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి సచివాలయ సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. 18వ డివిజన్ కార్పొరేటర్ వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో సిమెంట్ గోడౌన్స్‌లోని నగర పాలక సంస్థ పాఠశాలలో, వార్డు సచివాలయాల వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఆర్పీలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. 22వ డివిజన్‌లోని ఎస్‌వీఆర్ నగర పాలక సంస్థ పాఠశాలలో, మలేరియా హాస్పిటల్ వద్ద ఉర్దూ పాఠశాలలో, వార్డు సచివాలయాల్లో, పోలీస్ స్టేషన్ సమీపంలోని కృష్ణలంక రైతుబజార్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా 22వ డివిజన్ కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి పాల్గొన్నారు. మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి అందరికీ పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతుబజార్ ఈఓ జాన్ విక్టర్, రైతుబజార్ సిబ్బంది, దుకాణాదారులు, ప్రధానోపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. 21వ డివిజన్‌లోని ఏపీఎస్ఆర్ఎంసీ హైస్కూల్‌లో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ పుప్పాల కుమారి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. 20వ డివిజన్‌లోని వార్డు సచివాలయాల వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు పాల్గొని గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వీఎంసీలో వేడుకలు

పటమట(విజయవాడతూర్పు): భారతదేశ గణతంత్ర దినోత్సవాన్ని విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, నగరపాలక సంస్థ జెండాను నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆవిష్కరించారు. ముందుగా పలువురు కార్పొరేటర్లు, అధికారులతో కలిసి గాంధీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. వీఎంసీలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 98 మంది సిబ్బంది, అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, ఆవుతు శ్రీ శైలజ, ఫ్లోర్‌లీడర్ అరవ వెంకట సత్యనారాయణ, కార్పొరేటర్లు బోయి సత్యబాబు, బాపతి కోటిరెడ్డి, షేక్ రహమతున్నీసా, అదనపు కమిషనర్లు శ్యామల, సత్యవతి, చీఫ్ ఇంజినీర్ ప్రభాకర్, సిటీ ప్లానర్ ప్రసాద్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, కార్మికులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గణతంత్ర వేడుకల్లో మాట్లాడుతున్న వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, పక్కన మేయర్ భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు, అధికారులు

జాతీయ సమగ్రత యువత బాధ్యత

లబ్బీపేట(విజయవాడతూర్పు): జాతీయ సమగ్రతను కాపాడటంతో యువ వైద్యులు క్రియాశీలకంగా వ్యవహరించాలని ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎస్ విఠల్‌రావు అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య కళాశాలలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వైద్య విద్యార్థులు, వైద్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని గుర్తెరిగి తదనుగుణంగా పయనం సాగించాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సూర్యశ్రీ, ఆర్థో విభాగాధిపతి డాక్టర్ ఎస్ఎస్ విఠల్‌రావు, అసిస్టెంట్ డైరెక్టర్(అడ్మిన్) సుమైల, విద్యార్థులు పాల్గొన్నారు.

సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందిపుచ్చుకుని విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ సి.నాగరాణి చెప్పారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో వేడుకలు నిర్వహించారు. నాగరాణి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. సాంకేతిక విద్యా బోర్డు జాయింట్ సెక్రటరీ డాక్టర్ బి.జానకీరామ్, డెప్యూటీ డైరెక్టర్ బి.కళ్యాణ్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ విజయసారథి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధ్యతలపై అవగాహన ఉండాలి

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటుగా బాధ్యతలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ కన్వీనర్ సూరెడ్డి విష్ణు చెప్పారు. గణతంత్ర వేడుకలను స్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం సీతారామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. క్రాఫ్ట్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించి విద్యార్థులను అభినందించారు.

ఎన్‌సీసీ ఐక్యత, క్రమశిక్షణకు ప్రతీక

లబ్బీపేట(విజయవాడతూర్పు): దేశంలోని యువతకు ఎన్‌సీసీ ఐక్యత, క్రమశిక్షణకు ప్రతీకగా ఉందని విజయవాడ పోక్సో కోర్టు స్పెషల్ జడ్జి డాక్టర్ సత్తారు రజని అన్నారు. బెంజిసర్కిల్ సమీపంలోని నలంద విద్యానికేతన్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. రాజ్యాంగ రూపకల్పనకు కృషి చేసిన ఎందరో మహనీయులను ప్రతి పౌరుడు గుర్తు చేసుకోవాలని సూచించారు. ఎన్‌సీసీ కేడెట్‌లను అభినందించారు. స్కూల్ ప్రిన్సిపాల్ మాదల పద్మజ మాట్లాడుతూ దేశ ప్రగతిలో విద్యార్థుల పాత్ర ముఖ్యమైనదని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు.



రైతుబజార్‌లో జెండా వందనం చేస్తున్న కార్పొరేటర్ కొండారెడ్డి, ఈఓ విక్టర్

గుణదలలో..

గుణదల(విజయవాడతూర్పు): గుణదల గాంధీబొమ్మ సెంటర్‌లో రిపబ్లిక్ డే వేడుకలు జరిగాయి. 3వ డివిజన్ కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవల్లిక గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. డివిజన్ నాయకులు భీమిశెట్టి గణేష్, బండి వినోద్, చలపతిరావు పాల్గొన్నారు. 4వ డివిజన్‌లోని శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీలో డివిజన్ అధ్యక్షుడు గల్లా రవికుమార్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు జరిగాయి. జాతీయ జెండాను ఎగురవేశారు. కోనేరు జగదీష్, కృష్ణారావు, పరమేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు. క్రీస్తురాజపురంలోని 22వ సచివాలయం ఆవరణలో గణతంత్ర వేడుకలు జరిగాయి. 5వ డివిజన్ అధ్యక్షుడు మట్టా ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యకరమంలో సచివాలయ సిబ్బంది, నాయకులతో కలిసి జెండాను ఎగురవేశారు. లామ్ కిరణ్, చిత్రం లోకేష్, పి.రమేష్, ప్రసన్న పాల్గొన్నారు.

పటమటలో వేడుకలు..

పటమట(విజయవాడతూర్పు): పటమటలో రిపబ్లిక్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. స్టెల్లా కళాశాలలో కరస్పాండెంట్‌లు స్లీవా, లీనా క్వాడ్రస్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లీనాక్వాడ్రస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగం అందించిన హక్కులు తెలుసుకోవాలన్నారు. ఎన్‌సీసీ కేడెట్లు చేసిన పరేడ్ ఆహుతులను అలరించింది. అనంతరం విద్యార్థులు దేశ భక్తిని పెంపొందించే విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కళాశాల పర్యాటక, చరిత్ర విభాగం అధినేత డాక్టర్ బ్యూల, కళాశాల ఆర్మీ వింగ్ ఆఫీసర్ లైటునంట్ శైలజ, నేవీ వింగ్ ఆఫీసర్ స్వప్న, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నాగరాణి



జాతీయ నేతల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వెంకట సత్యనారాయణ

సర్వోత్తమ గ్రంథాలయంలో..

గణతంత్ర దినోత్సవ వేడుకలు పాతూరి గ్రంథాలయం శిక్షణాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సీనియర్ సిటిజన్ దుక్కిపాటి బాబూ రాజేంద్ర ప్రసాద్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాతూరి నాగభూషణం గ్రంథాలయ శిక్షణాలయం ప్రిన్సిపాల్ డాక్టర్ రావి శారద, సర్వోత్తమ గ్రంథాలయం కోశాధికారి డాక్టర్ డి.ప్రసాద్, సుంకర కృపాకరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



పోటీల్లో విజేతను అభినందిస్తున్న పోక్సో కోర్టు జడ్జి డాక్టర్ రజని, ప్రిన్సిపాల్ పద్మజ



స్టెల్లాలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



సిద్ధార్థ వైద్య కళాశాలలో మాట్లాడుతున్న డాక్టర్ విఠల్‌రావు



నలంద విద్యార్థుల ప్రదర్శనలు

ఇండో బ్రిటీష్‌లో రమేష్ హాస్పిటల్ సేవలు ప్రారంభం

లబ్బీపేట(విజయవాడతూర్పు): నగరంలోని ఇండో బ్రిటీష్ హాస్పిటల్‌లో రమేష్ హాస్పిటల్ కార్డియాలజీ సేవలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. రమేష్ హాస్పిటల్ చైర్మన్ మద్దిపాటి సీతా రామ్మోహనరావు సేవలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యాధునిక వైద్య సౌకర్యాలు, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించనున్నట్లు తెలిపారు. రమేష్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్‌బాబు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు, ఆర్థికంగా వెనుకబడిన వారి కోసం ప్రత్యేకమైన రాయితీలతో ఇక్కడ సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పీవీఎస్ఎస్ శ్రీనివాసప్రసాద్, వైద్యులు భాస్కరనాయుడు, కృష్ణమోహన్ పాల్గొన్నారు.



హాస్పిటల్ సేవలు ప్రారంభిస్తున్న సీతా రామ్మోహన్‌రావు, డాక్టర్ రమేష్‌బాబు తదితరులు

హెల్పింగ్ హ్యాండ్స్ వితరణ

భవానీపురం(విజయవాడపశ్చిమ): భారతదేశ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గొల్లపూడి పంచాయతీ పరిధిలోని ఎస్‌కేసీవీ చిల్డ్రన్స్ ట్రస్ట్‌లో అనాథ పిల్లలకు హెల్పింగ్ హ్యాండ్స్ బృందం పిల్లలకు భోజనం తయారుచేసేందుకు అవసరమైన వంట పాత్రలను వితరణ చేసింది. అదే విధంగా పిల్లలకు దుప్పట్లను అందజేసింది. రూ.13 వేలు విలువ చేసే సామగ్రిని బృందం సభ్యులు సురేష్, జి.కృష్ణ ప్రకాష్, పి.రాము, పీవీ ప్రసాద్, రూప్‌కుమార్, కో ఆర్డినేటర్ ఎల్ విజయ జానకిలు ట్రస్ట్ ప్రతినిధి జాన్ వెస్లీకి అందజేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ బృంద సభ్యులు మాట్లాడుతూ.. తాము సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. అనాథ పిల్లలను అక్కున చేర్చుకుని ఆహారం, దుస్తులతో పాటు విద్యాబుద్ధులను నేర్పుతున్న ట్రస్ట్ నిర్వాహకులు అభినందనీయులని కొనియాడారు.

756 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం

కృష్ణలంక(విజయవాడతూర్పు): బస్టాండ్ సమీపంలోని శ్రీ కాళీమాత అమ్మవారి దేవస్థానం(త్రిశక్తి పీఠం) ఆవరణలో గురువారం శ్రీ పంచమిని పురస్కరించుకుని అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, లక్ష్మీగణపతి హోమం, సరస్వతీ హోమం నిర్వహించారు. అనంతరం 756 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులకు పెన్నులు, పుస్తకాలు, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జి.పుల్లయ్య, కె.జగదీష్‌కుమార్, ఆలయ సూపరింటెండెంట్ ఎ.మధుసూదనరావు, ఆధ్యాత్మిక సలహాదారుడు విజయకిరణ్, కమిటీ సభ్యులు జి.సత్యనారాయణ, ఎం.రాజా, మల్లేశ్వరరావు, రంగారావు, సుబ్బారావు, వంశీ పాల్గొన్నారు.



త్రిశక్తి పీఠంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు

లిటిల్ బ్రెయిన్స్ స్కూల్‌లో వేడుకలు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): స్థానిక సిద్ధార్థ నగర్‌లోని లిటిల్ బ్రెయిన్స్ స్కూల్‌లో గురువారం వసంత పంచమి వేడుకలు వైభవంగా జరిగాయి. స్కూల్ డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుధా ప్రవీణ విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. విద్యార్థులతో పాటుగా వారి తల్లిదండ్రులు, స్కూల్ ఉపాధ్యాయులు సరస్వతి పూజలో పాల్గొన్నారు.

ముస్లింలు ఐక్యంగా ముందుకు సాగాలి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ముస్లిం మైనార్టీలందరూ ఐక్యంగా ముందుకు సాగితేనే భవిష్యత్ ఉంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో పాతబస్తీలోని షాజహూర్ ముసాఫిర్ ఖానా ప్రాంగణంలో ఆదివారం రాత్రి ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముస్లింల ఆత్మీయ సమావేశం జరిగింది. వివిధ జిల్లాలకు చెందిన ముస్లింలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాలకు సంబంధించిన కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రహీంఖాన్ మాట్లాడుతూ రాజకీయాలకు పార్టీలకు అతీతంగా ముస్లిం ఐక్యవేదిక ఏర్పాటు చేశామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముస్లింల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. ముస్లింల సంక్షేమానికి ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేయడంతో పాటు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కోరారు. అన్యాక్రాంతమైన వక్ఫ్ భూములను సంరక్షించడంతో పాటు ఆస్తుల పరిరక్షణకు మరిన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఉర్దూ స్కూల్లో కాలేజీలో ఏర్పాటు చేయాలని, హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు తగిన సౌకర్యాలు కల్పించాలని కోరారు. సమావేశంలో ముస్లిం ఐక్యవేదిక నాయకులు అహ్మద్ బాయ్, 13 జిల్లాలకు చెందిన ముస్లిం ఐక్యవేదిక ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రహీంఖాన్

ఒత్తిడిని జయించే ఆయుధం కార్టూన్లు

విజయవాడ కల్చరల్: ఒత్తిడిని జయించే ఆయుధం కార్టూన్లు అని సీనియర్ న్యాయవాది రవిప్రసాద్ అన్నారు. హాస్యానందం మాసపత్రిక ఆధ్వర్యంలో బాలోత్సవ్ భవన్‌లో గురువారం యనమండ్ర సుబ్రహ్మణ్యశాస్త్రి, వెంకటలక్ష్మి స్మారక పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఒకే ఒక చిత్రం ద్వారా అనంతమైన భావాన్ని చిత్రీకరించే ఆయుధం కార్టూన్ కళ అని చెప్పారు. ప్రముఖ కార్టూనిస్ట్ బాచి మాట్లాడుతూ యువతను కార్టూన్ల రంగంవైపు నడిపించడానికి పాఠశాలలోనూ, కళాశాలలోనూ వర్క్ షాపలను నిర్వహిస్తామన్నారు. హాస్యానందం మాసపత్రిక సంపాదకుడు రాము మాట్లాడుతూ యువ కార్టూనిస్ట్‌లను ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం ప్రముఖ కార్టూనిస్ట్ గోపాలకృష్ణను యనమండ్ర సుబ్రహ్మణ్యశాస్త్రి సార్మక పురస్కారంతో సత్కరించారు. కార్టూన్ పోటీ విజేతలకు తెలుగు సంస్కృత అకాడమీ సభ్యుడు డాక్టర్ కప్పగంతు రామకృష్ణ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.




ఇంద్రకీలాద్రిపై శ్రీ పంచమి వేడుకలు

ఇంద్రకీలాద్రిపై శ్రీ పంచమి వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. దేవస్థాన యాగశాలలో సరస్వతి హోమం నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్‌తో పాటు లక్ష్మీ గణపతి విగ్రహం వద్ద ఉత్సవ మూర్తిని సరస్వతీదేవిగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు అమ్మ వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా అర్చకులు చిన్నారులచే సామూహిక అక్షరాభ్యాసాలు చేయించారు.

- సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ







సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
విజయవాడ ఈస్ట్ :
99122 20539, 90101 31135
Office mail : sakshiads@gmail.com


అనంతపురం జిల్లా రామ్‌నగర్‌లో పథకాల అమలు తీరు తెలుసుకుంటున్న మంత్రి కేవీ ఉషశ్రీ చరణ్


పశ్చిమగోదావరి జిల్లా పోడూరులో దివ్యాంగునికి పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే చెరుకువాడ

గడప గడపకు మన ప్రభుత్వం


విజయనగరం జిల్లా రంగరాయపురంలో ప్రభుత్వ సంక్షేమ పాలనను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి

వాడవాడలా జాతీయ పతాక రెపరెపలు



రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా గణతంత్ర వేడుకలు

- శాసనమండలి, శాసనసభ ప్రాంగణాల్లో రిపబ్లిక్ డే ఉత్సవాలు
- ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండా ఆవిష్కరణ

సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా గురువారం గణతంత్రదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ పతాకం రెపరెపలాడింది. ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జాతిపిత మహాత్మాగాంధీ, బి.ఆర్.అంబేడ్కర్, ఇతర స్వాతంత్ర్య పోరాట యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి సేవల్ని గుర్తుచేసుకున్నారు. రాష్ట్రంలో ప్రగతి గురించి వివరించారు. ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. శాసనమండలి వద్ద జరిగిన వేడుకల్లో మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అసెంబ్లీ భవనం ముందు శాసనసభాపతి తమ్మినేని సీతారాం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అసెంబ్లీ కార్యదర్శి పి.బాలకృష్ణమాచార్యులు, ఉప కార్యదర్శులు రాజకుమార్, జయరాజు, జగన్మోహన్‌రావు, చీఫ్ మార్షల్ పాల్గొన్నారు.

సీఎం క్యాంపు కార్యాలయంలో..

తాడేపల్లిలోని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి స్పెషల్ సీఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీఎం సెక్రటరీ కె.ధనుంజయరెడ్డి, అదనపు సెక్రటరీ డాక్టర్ నారాయణభరత్ గుప్తా, ఇతర సీఎంవో అధికారులు పాల్గొన్నారు. మంగళగిరిలోని ఆక్టోపస్ విభాగం ప్రధాన కార్యాలయంలో ఆక్టోపస్ ఎస్పీ బల్లి రవిచంద్ర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆక్టోపస్ అదనపు ఎస్పీ కె.రామచంద్రమూర్తి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బస్ భవన్‌లో..

విజయవాడలోని ఆర్టీసీ ప్రధాన కార్యాలయం బస్ భవన్‌లో సంస్థ ఎండీ సీహెచ్.ద్వారకా తిరుమలరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతోపాటు కార్గో సేవలను మరింతగా విస్తరించాలన్నారు. ఆర్టీసీ ఈడీలు కోటేశ్వరరావు, కె.ఎస్.బ్రహ్మానందరెడ్డి, పి.కృష్ణమోహన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. విజయవాడలోని ఏపీ గృహనిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయంలో సంస్థ ఎండీ జి.లక్ష్మీషా జాతీయ జెండాను ఆవిష్కరించారు. 26 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. జేఎండీ ఎం.శివప్రసాద్, గ్రామ, వార్డు సచివాలయాల జేఎండీలు వికాస్, భావన పాల్గొన్నారు. విజయవాడలోని టిడ్కో కార్యాలయంలో సంస్థ చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సంస్థ ఎండీ శ్రీధర్, సీఈ గోపాలకృష్ణారెడ్డి, డైరెక్టర్లు రాఘవరావు, నాగేశ్వరమ్మ పాల్గొన్నారు. 57 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందించారు. విజయవాడలోని సీఆర్‌డీఏ కార్యాలయంలో సంస్థ కమిషనర్ వివేక్‌యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సంస్థ అదనపు కమిషనర్ షేక్ అలీ బాషా, జాయింట్ డైరెక్టర్ (ఓఎం) టి.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.


సీఎం క్యాంపు కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించిన పూనం మాలకొండయ్య

ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేయాలి : సీఎస్

సాక్షి, అమరావతి: అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలని, అవి ప్రజలందరికీ అందేలా ప్రభుత్వ ఉద్యోగులు కృషిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) డాక్టర్ జవహర్‌రెడ్డి చెప్పారు. ఇందుకుగాను ప్రతి ఉద్యోగి మరింత చిత్తశుద్ధి, అకింతభావంతో పనిచేయాలని కోరారు. రాష్ట్ర సచివాలయం వద్ద జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయ చీఫ్ సెక్యూరిటీ అధికారి కె.కృష్ణమూర్తి, సాధారణ పరిపాలనశాఖ ఉప కార్యదర్శులు రామసుబ్బయ్య, శ్రీనివాస్, రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.వెంట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న సజ్జల

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో..

భారతదేశానికి ఆత్మలాంటి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజున గణతంత్ర దినోత్సవం జరుపుకొంటున్నామని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కార్యాలయ పర్యవేక్షకుడు, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, గుంటూరు నగర డిప్యూటీ మేయర్ సజీల, వైఎస్సార్‌సీపీ న్యాయవిభాగం అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి, పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పానుగంటి చైతన్య, దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు కిరణ్, పార్టీ నేతలు మేరాజోత్ హనుమంత్‌నాయక్, పడమట సురేష్‌బాబు, ఎ.నారాయణమూర్తి, పోచంరెడ్డి సుదర్శన్‌రెడ్డి, మందపాటి శేషగిరిరావు, కె.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పులను తెలుగులోకి అనువదిస్తాం

- గణంతంత్ర వేడుకల్లో హైకోర్టు సీజే జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా

సాక్షి, అమరావతి: భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ చంద్రచూడ్ చేపడుతున్న సంస్కరణలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర హైకోర్టు ఇచ్చే తీర్పులను తెలుగులోకి అనువదించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా చెప్పారు. న్యాయవ్యవస్థ ఆధునికీకరణకు చర్యలు చేపడుతున్నామని, అందులో భాగంగా అత్యంత కీలకమైన రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. కేసులను వర్గీకరించడం, ఒకే తరహా కేసులను గుర్తించడం, తాజాగా దాఖలైన వ్యాజ్యాల వంటివి గతంలో దాఖలై ఉంటే అందులో కోర్టు ఇచ్చిన తీర్పులను గుర్తించడం వంటి వాటికోసం ఏఐను వాడుకుంటామని చెప్పారు. దీనివల్ల విచారణ ప్రక్రియ వేగవంతంగా పూర్తవుతుందని, కక్షిదారులకు సత్వర న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తరువాత అందరి భాగస్వామ్యంతో ఏపీ హైకోర్టును మరింత బలోపేతం చేసేదిశగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. హైకోర్టులో గురువారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ మిశ్రా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల హక్కులను పరిరక్షించడంలో భారత న్యాయవ్యవస్థ ముందువరుసలో ఉందన్నారు. సత్వర న్యాయాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ఎన్నో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ అసెంబ్లీ సభ్యులైన తన తాతకు సహాయకుడిగా సమరయోధులతో జరిగే ఇష్టాగోష్ఠులకు వెళ్లే అవకాశం తనకు దక్కిందని తెలిపారు. అప్పుడే రాజ్యాంగం గొప్పతనం అర్థమైందన్నారు. హైకోర్టు, దిగువ కోర్టుల్లో ఖాళీలు భర్తీచేసేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టామన్నారు. రాబోయే మూడునెలల్లో హైకోర్టులో 14 కోర్టు హాళ్లు అందుబాటులోకి రానున్నాయని, కొత్తగా నిర్మిస్తున్న భవనంలో పెద్ద గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తామని, లక్ష పుస్తకాలతో పాటు విదేశీ జర్నల్స్ కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. అంతకుముందు రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎస్.శ్రీరామ్, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.జానకిరామిరెడ్డి, బార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు తదితరులు ప్రసంగించారు. రాజ్యాంగ విలువల పరిరక్షణ బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, వారి సతీమణులు, విశ్రాంత న్యాయమూర్తులు, న్యాయవాదులు, రిజిస్ట్రార్లు, హైకోర్టు సిబ్బంది పాల్గొన్నారు.


హైకోర్టు ప్రాంగణంలో జెండాను ఆవిష్కరించిన జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా

స్వాతంత్ర్య ఫలాలు పేదలకు అందాలి
హెచ్‌ఆర్సీ చైర్మన్

కర్నూలు(సెంట్రల్): స్వాతంత్ర్య ఫలాలు పేదలకు అందినప్పుడే నిజమైన సంతృప్తి అని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్సీ) చైర్మన్ జస్టిస్ మంధాత సీతారామమూర్తి చెప్పారు. కర్నూలులోని హెచ్‌ఆర్సీ కార్యాలయంలో గురువారం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికి దిక్సూచిగా, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వాలకు నిలయంగా మారుతోందని చెప్పారు. స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన వారందరిని స్మరించుకోవడం పౌరుల బాధ్యత అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో అన్ని వ్యవస్థలు సమన్వయంతో వ్యవహరించినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అంతకుముందు ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. హెచ్‌ఆర్సీ జ్యుడిషియల్ సభ్యుడు దండే సుబ్రమణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

అసమానతలు బాధాకరం
లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణ్‌రెడ్డి

దేశంలో నేటికీ ధనిక, పేదవర్గాలు, కులమతాలు, ప్రాంతీయ వ్యత్యాసాలు ఉండటం బాధాకరమని లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణ్‌రెడ్డి చెప్పారు. కర్నూలులోని లోకాయుక్త కార్యాలయం ఆవరణలో గురువారం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యఫలాలు పౌరులందరికీ సమానంగా అందించేందుకు పాలకులు, అధికారులు కృషి చేయాలని కోరారు. చెస్, క్యారమ్స్, ముగ్గులు, క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. లోకాయుక్త ఇన్‌స్పెక్టర జనరల్ నరసింహారెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.


గాంధీ చిత్ర పటానికి నివాళి అర్పిస్తున్న జస్టిస్ పి.లక్ష్మణ్‌రెడ్డి


జెండాను ఆవిష్కరిస్తున్న జస్టిస్ మంధాత సీతారామమూర్తి

స్థానిక వార్తలు

రైతు వ్యతిరేక నిర్ణయాలను కేంద్రం వెనక్కు తీసుకోవాలి

రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): జేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నిర్ణయాలతో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ పరం చేస్తోందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు కోరారు. రైతు ఉద్యమం ముగిసి ఏడాది గడుస్తున్నా నేటికీ ఇచ్చిన హామీలు నెరవేరలేదన్నారు. ఈ నేపథ్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సమన్వయ కమిటీ పిలుపు మేరకు గురువారం విజయవాడ బీఆర్టీఎస్ రోడ్డు మీసాల రాజేశ్వరరావు వంతెన వద్ద నుంచి పడవుల రేవు కూడలి వరకు ట్రాక్టర్లు, మోటార్ సైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నిర్ణయాలను వెనక్కు తీసుకోవాలి కోరారు. రైతు ఉద్యమ విరమణ సందర్భంగా ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. రైతుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ అధ్యక్షుడు రావుల వెంకయ్య మాట్లాడుతూ.. అన్ని పంటలకు సమగ్ర ఉచిత పంటల బీమా పథకాన్ని తక్షణమే తీసుకురావాలని, 50 ఏళ్లు పైబడిన రైతులకు నెలకు రూ.10 వేల పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమన్వయ సమితి రాష్ట్ర నాయకులు పి.జమలయ్య, వై.కేశవరావు, కె.ప్రభాకర్‌రెడ్డి, ఎం.వెంకట్ రెడ్డి, హరనాథ్, మాగంటి హరిబాబు, పి.వి.ఆంజనేయులు, యల్లమందరావు తదితరులు పాల్గొన్నారు.


బీఆర్టీఎస్ రోడ్డులో ట్రాక్టర్‌పై ర్యాలీ నిర్వహిస్తున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

పోలీస్ కమిషనరేట్‌లో గణతంత్ర వేడుకలు

విజయవాడ స్పోర్ట్స్: గణతంత్ర దిన వేడుకలు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో గురువారం ఘనంగా జరిగాయి. కమిషనర్ టి.కె.రాణా జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు విశాల్‌గున్ని, మేరీప్రశాంతి, ఉదయరాణి, కె.శ్రీనివాసరావు, ఎం.సత్తిబాబు పాల్గొన్నారు.


జెండా వందనం చేస్తున్న సీపీ రాణా

మహనీయుల పోరాటమే దండి మార్చ్

రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

పెదకాకాని: జాతిపిత మహాత్మాగాంధీ అహింసా మార్గంలో చేసిన పోరాటమే దండి మార్చ్ అని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. గుంటూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 70 లక్షల రూపాయల వ్యయంతో పెదకాకాని వై జంక్షన్‌లో దండి మార్చ్‌కి ప్రతీకగా శిల్ప సముదాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ దండి మార్చ్ శిల్ప సముదాయాన్ని గురువారం సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర పురపాలకశాఖామంత్రి ఆదిమూలపు సురేష్ ప్రారంభించారు. నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్‌నాయుడు అధ్యక్షత వహించారు. సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తి, పోరాట పటిమను భావి తరాలకు తెలియజేసేందుకు ఈ తరహా శిల్పసముదాయాలు దోహదపడతాయన్నారు. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నగర ప్రాంతాలను స్వచ్ఛ సర్వేక్షణ్, పరిశుభ్రత, పచ్చదనంతో ఉండేలా సుందరీకరిస్తాని అన్నారు. దండి మార్చ్ విగ్రహాలను ఆవిష్కరించి బెలూన్‌లు ఎగురవేశారు. ఎమ్మెల్యేలు మహమ్మద్ ముస్తఫా, కిలారి రోశయ్య, మద్దాళి గిరి ఎమ్మెల్సీలు డొక్కా మాణిక్యవరప్రసాద్(ప్రభుత్వ విప్), లేళ్ళ అప్పిరెడ్డి, కేయస్ లక్ష్మణరావు, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాలరెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డి. చిత్రంలో మంత్రి ఆదిమూలపు సురేష్ తదితరులు

నిబంధనలు పాటించాల్సిందే

- ఉల్లంఘించే ప్రైవేటు ఆస్పత్రులపై కఠిన చర్యలు
- పడకలు ఉంటే ఫైర్ ఎన్‌ఓసీ తప్పనిసరి
- మెడికల్, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ పాటించాల్సిందే
- ఏపీ పీసీబీ అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలి

లబ్బీపేట(విజయవాడతూర్పు): అనుమతులు లేకుండా ఆస్పత్రులు, క్లినిక్‌లను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా ఫిర్యాదులు వచ్చిన ఆస్పత్రుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ (ఏపీఎంఈసీ)యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టంచేస్తున్నారు. ప్రైవేటు ఆస్పత్రులు, నర్సింగ్ హోమ్‌లు ఫైర్ డిపార్ట్‌మెంట్ నుంచి తప్పనిసరిగా అనుమతులు పొందాలని, క్లినిక్‌లు, డయాగ్నోస్టిక్ సెంటర్లు ఏపీఎంఈసీ యాక్ట్ పరిధికి లోబడి నమోదు చేసుకోవాలని సూచించారు.

రెన్యువల్స్ తప్పనిసరి

పలు ఆస్పత్రులు, క్లినిక్‌ల రిజిస్ట్రేషన్ కాలపరిమితి ముగిసినప్పటికీ రెన్యువల్ చేయించుకోకుండా నిర్వహిస్తున్నారు. అలాంటి వాటిపై కొరడా ఝుళిపించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ రంగం సిద్ధం చేస్తోంది. కలెక్టర్ ఆదేశాల మేరకు అలాంటి ఆస్పత్రుల్లో అధికారులు తనిఖీలు నిర్వహించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటారు. ఆస్పత్రులకు రిజిస్ట్రేషన్, రెన్యువల్స్ ఉన్నప్పటికీ, నిబంధనలు పాటించడం లేదని ఫిర్యాదులొస్తే చర్యలు తప్పవని వైద్య శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. రెన్యువల్స్ కోసం గడువు ముగియడానికి రెండు నెలల ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు.


విజయవాడలోని ఓ ఆస్పత్రిలో తనిఖీలు నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు (ఫైల్)

ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు

- ప్రైవేటు ఆస్పత్రులు, క్లినిక్‌ల రిజిస్ట్రేషన్ కోసం ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుతో పాటు పలు డాక్యుమెంట్లను జత చేయాలి.
- ఆస్పత్రి, క్లినిక్ ఏర్పాటు చేసిన స్థలానికి సంబంధించిన పత్రాలు, లీజు అయితే ఒప్పందం పత్రాలు, బ్లూప్రింట్‌తో కూడిన దస్తావేజు స్కాన్ కాపీలను పీడీఎఫ్ రూపంలో అప్‌లోడ్ చేయాలి.
- మునిసిపాలిటీ నుంచి ట్రేడ్ లైసెన్స్, బిల్డింగ్ యుటిలైజేషన్ సర్టిఫికెట్ సమర్పించారు.
- ఆస్పత్రి, క్లినిక్ ఏర్పాటు చేసిన ఫంక్షనల్ ప్రాంతం, ఓపెన్ ఏరియా ఫొటోలను అప్‌లోడ్ చేయాలి.
- రిజిస్ట్రేషన్ నంబర్లతో వైద్యుల పేర్లు, కౌన్సిల్ రిజిస్ట్రేషన్ పత్రాలను పొందుపరచాలి.
- రిజిస్ట్రేషన్ నంబర్లతో నర్సింగ్ స్టాఫ్ పేర్లు, వారి సర్టిఫికెట్లను సమర్పించాలి.
- రిజిస్ట్రేషన్ నంబర్లతో పారామెడికల్ సిబ్బంది పేర్లు, అర్హత పత్రాలను జతచేయాలి.
- సహాయ సిబ్బంది సంఖ్య, అందుబాటులో ఉన్న ప్రత్యేకతలు, పరికరాల వివరాలను వెల్లడించాలి.
- ఆస్పత్రి, ఇనిస్టిట్యూట్ ఆర్థిక స్థితి(ఆడిట్ రిపోర్టు)ను పొందుపరచాలి.
- నిర్దేశిత నిబంధనలను పాటిస్తానని స్టాంప్ పేపర్‌పై అఫిడవిట్ ఇవ్వాలి.
- ఫైర్ సేఫ్టీ అఫిడవిట్, ఫైర్ ఎన్‌ఓసీ, కాలుష్య నిబంత్రణబోర్డు నుంచి ఎన్‌ఓసీ తప్పనిసరి.
- ప్రతి ఆస్పత్రి, క్లినిక్ ఈ పత్రాలన్నీ కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తే తనిఖీల తర్వాత రిజిస్ట్రేషన్ చేస్తారు.

ధరలు ప్రకటించాలి

- ప్రతి ఆస్పత్రి, డయాగ్నోస్టిక్ సెంటర్‌లో ఏ పరీక్షకు ఎంత ఫీజు వసూలు చేస్తున్నారో ధరలు ప్రకటించాల్సి ఉంది.
- స్కానింగ్ సెంటర్లలో కూడా ఏ స్కాన్‌కు ఎంత మొత్తం చార్జి చేస్తున్నారో బోర్డు ఏర్పాటు చేయాలి.
- ఆస్పత్రిలో బెడ్‌కు ఎంత చార్జి చేస్తున్నారు. వార్డుకు ఎంత, రూమ్ రెంట్ ఎంత అనేది ప్రదర్శన బోర్డులో నమోదు చేయాలి.
- ఏ ఆపరేషన్‌కు ఎంత చార్జి చేస్తున్నారేది కూడా బోర్డుపై తెలియజేయాల్సి ఉంది.
- ఆస్పత్రిలో ఎంత మంది వైద్యులు ఉన్నారు, ఏ వైద్యులు ఏ విభాగానికి చెందిన వారు అన్న వివరాలతో బోర్డు ఏర్పాటు చేయాలి.
- ఆస్పత్రికి అనుమతులు మంజూరు చేసేందుకు తనిఖీలకు వెళ్లిన సమయంలో అధికారులు అన్ని విషయాలను నిశితంగా పరిశీలించిన తర్వాతనే మంజూరు చేస్తారు.

ఫైర్ ఎన్‌ఓసీ తప్పనిసరి



బెడ్స్ ఉన్న ప్రతి ఆస్పత్రికి ఫైర్ ఎన్‌ఓసీ తప్పనిసరి. ఫైర్ ఎన్‌ఓసీ ఉంటేనే ఆస్పత్రులకు రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేస్తాం. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ క్లినికల్ యాక్ట్ నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా ఆదేశాలు జారీ చేస్తున్నాం. నిబంధనలు పాటించని వాటిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రతి ఒక్కరూ సంబంధిత ధ్రువీకరణ పత్రాలను ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమయంలో జత చేయాలి.

– డాక్టర్ మాచర్ల సుహాసిని, డీఎంహెచ్‌ఓ, ఎన్టీఆర్ జిల్లా

విజయోస్తు

- శ్రీ పంచమి సందర్భంగా సరస్వతీదేవిగా దుర్గమ్మ దర్శనం
- చదువుల తల్లికి ప్రణమిల్లిన విద్యార్థులు
- ఆలయ ప్రాంగణంలో సామూహిక అక్షరాభ్యాసాలు


ఇంద్రకీలాద్రిపై అక్షరాభ్యాసం చేస్తున్న చిన్నారి

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం శ్రీ పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన యాగశాలలో సరస్వతి హోమం జరిపించారు. అమ్మవారి మూలవిరాట్‌తో పాటు లక్ష్మీగణపతి విగ్రహం వద్ద ఉత్సవమూర్తిని సరస్వతీదేవిగా అలంకరించారు. లక్ష్మీ గణపతి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉత్సవ మూర్తికి అర్చకులు పూజలు చేశారు. సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం వరకు విద్యార్థులు ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. దుర్గమ్మను దర్శించుకున్న అనంతరం విద్యార్థులకు ఆలయ అర్చకులు విజయీభవ అంటూ ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం దేవస్థానం తరఫున విద్యార్థులకు పెన్ను, కంకణం, అమ్మవారి కుంకుమ ప్రసాదాలను ఈఓ భ్రమరాంబ అందజేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ పెన్ను పంపిణీ చేశారు. 30 వేల పైబడి విద్యార్థులు అమ్మవారి దర్శనానికి వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

సామూహిక అక్షరాభ్యాసాలు

అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గురువారం భారీగా సామూహిక అక్షరాభ్యాసాలు జరిగాయి. చిన్నారుల తల్లిదండ్రులు ఉదయం 7 గంటల నుంచే ఆలయానికి చేరుకోగా, నటరాజ స్వామి వారి ఆలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. మరో వైపున పలువురు చిన్నారులకు అమ్మవారి సన్నిధిలో అన్న ప్రసన్న కార్యక్రమాన్ని తల్లిదండ్రులు నిర్వహించుకున్నారు.

భారీగా తరలివచ్చిన భక్తులు

గురువారం రిపబ్లిక్ డే సెలవు రోజు కావడం, మరో వైపున శ్రీపంచమి పర్వదినం నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు, నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. ఉదయం 10 గంటలకే రూ.500, రూ.300, రూ.100 టికెట్లు క్యూలైన్లు భక్తులతో కిటకిటలాడాయి. మధ్యాహ్నం అమ్మవారికి మహా నివేదన సమర్పించేందుకు గాను అరగంట పాటు అన్ని దర్శనాలు నిలిపివేయడంతో రద్దీ మరింత పెరిగింది. దీంతో ఘాట్‌రోడ్డులో సమాచార కేంద్రం, మహా మండపంలో నాల్గో అంతస్తు వరకు క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. టికెట్లు ఉన్న వారికి మాత్రమే అంతరాలయ దర్శనం కల్పించారు.

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
శుక్రవారం ॥ 27-1-2023

సుమన్ కల్యాణ్‌పూర్, లత ఒక విధంగా
ఒకే మెట్టు మీద ఉండాలి.
లత అభిమానులు కూడా
సుమన్ కల్యాణ్‌పూర్ గొంతు లతాతో సమానం అంటారు.
కాని సుమన్‌కు చాలా కొద్ది పాటలు లభించాయి.
ఆమెను కొందరు ఎదగనివ్వలేదని అంటారు.
బిడియం, హుందాతనం ఉన్న సుమన్ కల్యాణ్‌పూర్
అవకాశాల కోసం కలబడకుండా తప్పకుని నిలబడింది.
కాని ఆమె పాటలు నిలబడే ఉన్నాయి.
బుధవారం తెల్లవారుజామున
ఆమె ఉండే అపార్ట్‌మెంట్ భవంతిలో
అగ్నిప్రమాదం. అదే రోజు పద్మభూషణ్ ప్రకటన.
జనవరి 28 ఆమె 87వ పుట్టినరోజు.
ఇన్ని సందర్భాలు ఆమెను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.
ఇన్నాళ్లకైనా తమ అభిమాన గాయనికి
గౌరవం దక్కినందుకు అభిమానులు
యూ ట్యూబ్‌లో ఆమె పాటల ప్లే బటన్ నొక్కుతున్నారు.
నా నా కర్‌తే ప్యార్ తుమ్హీసే కర్ బైఠే

పద్మభూషణ్

• సుమన్ కల్యాణ్‌పూర్‌కు పద్మభూషణం

ఇన్నాళ్టికి కాసింత వెలుతురు


సుమన్ కల్యాణ్‌పూర్

న తుమ్ హమే జానో – న హమ్ తుమే జానే
మగర్ లగ్‌తా హై కుచ్ ఐసా
మేరా హమ్‌దమ్ మిల్‌గయా...

1962. 'బాత్ ఏక్ రాత్ కీ' సినిమాలో దేవ్ ఆనంద్– వహీదా రెహమాన్ మీద చిత్రించిన ఈ పాట పెద్ద హిట్ అయ్యింది. ఆ తర్వాత రేడియోలో శ్రోతలు తెగ ఫర్మాయిష్ చేయసాగారు... ఈ పాట ప్లే చేయమని. గాయకుడు హేమంత్ కుమార్ అందరికీ తెలుసు. గాయని లతా మంగేష్కర్... అని అందరూ అనుకున్నారు. కాదు. ఆ గొంతు సుమన్ కల్యాణ్‌పూర్‌ది. చెప్తే తప్ప తెలియదు. అదే మాధుర్యం. అదే తీపి. అదే పూలరెక్క సొకుమార్యం. అదే అగరు పొగ ధూపం. అవునా... అని అందరూ నోరు తెరిచారు. లతాలా పాడుతున్న గాయని, లతా అంత బాగా పాడుతున్న గాయని సుమన్ కల్యాణ్‌పూర్ తెర మీదకు వచ్చిన సందర్భం అది.

దానికి కారణం లతానే.

అవును. 'బాత్ ఏక్ రాత్‌కీ'కి సంగీత దర్శకుడు ఎస్.డి.బర్మన్. ఆ సినిమా చేస్తున్నప్పుడు లతాకీ, బర్మన్‌కూ మాటలు లేవు. లతా లేకపోతే సినీ సంగీతమే లేదు అనుకుంటున్న రోజులు అవి. కాని బర్మన్‌కు పట్టుదల జాస్తి. సుమన్‌ను వెతికాడు. పాట చేశాడు. హిట్ కొట్టాడు. కాని లతా ఉండగా ఇతర గాయనులకు సంగీతమే ఉండదు అని మెల్లగా ఆ తర్వాత అర్థమైంది. సుమన్ పాట మీద ఎంత ప్రేమ ఉన్నా అది వినిపించక పోతే ఏమిటి చేయడం?

నా నా కర్తే ప్యార్ తుమ్హీసే కర్ బైఠే
కర్నా థా ఇన్‌కార్ మగర్ ఇక్‌రార్
తుమ్హీసే కర్ బైఠే (జబ్ జబ్ ఫూల్ ఖిలే)

సుమన్ కల్యాణ్‌పూర్‌ది బెంగాల్. వాళ్ల కుటుంబం ఆమె తండ్రి కాలంలో ఢాకా మీదుగా ముంబైకి చేరుకుంది. తండ్రి బ్యాంక్ ఉద్యోగి. ఐదుమంది అమ్మాయిల్లో సుమన్ పెద్దది. ఆ రోజుల్లో అమ్మాయిలను ఆ నాటి తల్లిదండ్రులు ఎలా పెంచారో అలానే సుమన్‌ను పెంచారు. దానికి సుమన్ స్వభావసిద్ధ సిగ్గు, బిడియం తోడైంది. అది ప్రవర్తనలోనే. కాని గొంతు విప్పితే పక్షి రెక్క విప్పినట్టు ఆమె పాట హాయిగా తరంగాలు సృష్టించేది.

తెహరియే హోష్‌మే ఆలూ
తొ చలే జాయియేగా...
ఆప్‌కో దిల్ మే బిఠావూ తో చలే జాయియేగా... (మొహబ్బత్ ఇస్‌కో కెహెతే హై)

ముంబైలో డిగ్రీ చదువుతున్నప్పుడు కాలేజీ వేదిక మీద ఒక పాట పాడితే ఆ వేడుకకు గెస్ట్‌గా హాజరైన తలత్ మెహమూద్ ఎంతో మెచ్చుకున్నాడు. అప్పుడు సుమన్ వయసు 16. అయినా సరే సుమన్‌ను హెచ్.ఎం.వి.కి రికమండ్ చేశాడు. ఆ తర్వాత సంగీత దర్శకుడు షఫీ ఆమెకు మొదటి అవకాశం ఇచ్చాడు. 1954లో వచ్చిన 'దర్వాజా' సుమన్ మొదటి సినిమా. కాని 1962లో 'న తుమ్ హమే జానో' పాటతో ఆమెకు గుర్తింపు వచ్చింది స్టార్ అయ్యింది.

కాని అప్పటికే లతా ఏకఛత్రాధిపత్యం సాధించింది. ఆశా భోంస్లే కూడా కుడదీసుకుంది. వీరిద్దరి కారణాన గీతా దత్, షంషాద్ బేగం... వంటి గాయనులే అవకాశాలు లేని స్థితికి చేరుకున్నారు. సుమన్ గొంతు లతా గొంతులా ఉండటంతో లతా దృష్టి ఈమె మీద ఎక్కువగా పడిందని అంటారు. సుమన్‌తో పాడిస్తే ఆ సంగీత దర్శకులకు లతా పాడటం కష్టం అయ్యేది. ఆ భయంతో సుమన్‌కు అవకాశాలు రాలేదు. కాని లతా మంగేష్కర్, రఫీలు రాయల్టీ విషయంలో భేదాభిప్రాయాలతో ఒకరికి మరొకరు పాడటం మానుకున్నారు. పాట ఒకసారి పాడి డబ్బు తీసుకున్నాక ఇక రాయల్టీ అవసరం లేదని రఫీ అభిప్రాయం. ఒక పాట తాలూకు రికార్డులు అమ్ముడయినంత కాలం గాయనీ గాయకులకు రాయల్టీ ఇవ్వాల్సిందేనని లతా అభిప్రాయం. ఈ తగాదా సుమన్‌కు కొద్దిగా లాభించింది. లతా పాడకపోవడం వల్ల రఫీ, సుమన్ కలిసి చాలా డ్యూయెట్లు పాడారు. షమ్మీ కపూర్ కోసం చేసిన ఈ పాటలు ఎంత పెద్ద హిట్టో అందరికీ తెలుసు.

ఆజ్ కల్ తేరె మేరె ప్యార్ కే చర్చే హర్ జబాన్ పర్
సబ్‌కో మాలూమ్ హై ఔర్ సబ్‌కో ఖబర్ హోగయి (బ్రహ్మచారి)
తుమ్ నే పుకారా ఔర్ హమ్ చలే ఆయే
దిల్ హతేలీ మే లే ఆయేరే (రాజ్ కుమార్)

అదొక్కటే కాదు... సుమన్‌కు చొరవ లేకపోవడం వల్ల తన సామర్థ్యానికి తగ్గ డిమాండ్ చేయలేకపోవడం వల్ల ఆమె 'పేదవాడి లత'గా మారింది. అంటే లతా మంగేష్కర్‌కు ఇచ్చేంత డబ్బు లేని వారు సుమన్ చేత పాడించేవారు. దాంతో చిన్న సినిమాలకు సుమన్ పాడాల్సి వచ్చేది. వాటిలో పాటలు ఎంత బాగా ఉన్నా ప్రచారం పొందేవి కావు. సుమన్‌కు 1958లో పెళ్లి అయ్యింది. ఆమె నేరుగా సంగీత దర్శకులతో, నిర్మాతలతో మాట్లాడేది కాదు. భర్త అవన్నీ చూసేవాడు. దాని వల్ల కూడా ఆమెకు సంగీత ప్రపంచంలో ఏమి జరుగుతున్నదో తెలియలేదు. కొన్నిసార్లు ఆమె బాగా పాడిన పాటలు సినిమాల్లో తొలగించబడేవి. లేదా అవే పాటలు మరొకరి గొంతులో వినిపించేవి. చాలా సున్నిత స్వభావం ఉన్న సుమన్ ఇదంతా నాకు అవసరమా అనుకుంది. కాని అభిమానులు మాత్రం ఆమె గొంతు అవసరమే అనుకున్నారు.

షరాబీ షరాబీ ఏ సావన్ కా మౌసమ్
ఖుదాకీ కసమ్ ఖూబ్‌సూరత్ న హోతా... (నూర్ జహాన్)

సుమన్‌కు ఒక కూతురు, ఒక కొడుకు. కొడుకు డాక్టరు. అందరూ ముంబై లోఖండ్ వాలాలోని ఒకే అపార్ట్‌మెంట్‌లో వేరు వేరు ఫ్లాట్‌లలో ఉంటారు. మొన్న బుధవారం ఆ బిల్డింగ్‌లో షార్ట్ సర్క్యూట్ అయితే అందరినీ తీసుకుని ఆమె రోడ్డు మీద గడపాల్సి వచ్చింది. కాని అదే రోజు ఆమెకు పద్మభూషణ్ ప్రకటన అందింది. జనవరి 28 ఆమె పుట్టినరోజు. ఇది ఒక అందమైన పుట్టినరోజు కానుక.

సుమన్ ఎంతో ప్రతిభావంతురాలు. ఎన్ని వందల పాటలో పాడి ఉండాలి. కాని ఆమె గొంతు మీద నీడ కదలాడుతూనే ఉండిపోయింది. ఇప్పుడు ఇది కొద్దిగా వెలుతురు. కాని తీరం చేరిపోయాక పడవకు దొరికిన ఓదార్పు. 'మమత' (1966)లో ఈ పాటను లతా పాడింది. చాలా ఫేమస్. కాని ఇదే పాటను రఫీతో (లతా పాడదు కనుక) సుమన్ కల్యాణ్‌పూర్ డ్యూయెట్‌గా పాడింది. లతా ఎంత మార్దవంగా పాడిందో సుమన్ కూడా. వినండి. ఈ పాట ఆ సిగ్గరి గొంతుకు బంగారు తొడుగు.

రహేనా రహే హమ్ మెహకా కరేంగే
బన్‌కే కలి బన్ కే సబా
బాగ్ ఏ వఫా మే....

పెళ్లి కూతురు అలంకరణలో
రకరకాల మోడల్స్‌లో ఉన్న బ్రేస్‌లెట్ రింగ్స్
మెహెందీ చేతులను మరింత ఆకర్షణీయంగా మార్చేస్తాయి.
ఇక గెట్ టు గెదర్ వంటి వెస్టర్న్ వేడుకల్లో స్టైలిష్ డ్రెస్‌లకు
మరింత స్టైలిష్ లుక్‌నిస్తున్నాయి ఈ బ్రేస్‌లెట్ రింగ్స్.

బ్రేస్‌లెట్ రింగ్

ఫ్యాషన్

అమ్మాయిల అలంకరణలో ప్రతిదీ ప్రత్యేకతను నింపుతుంది. అందమైన దుస్తులే కాదు ఆభరణాలూ అంతే ఘనంగా ఉండాలనుకుంటారు. ఏ వేడుక అయినా మెడలో హారాలు, కాళ్లకు పట్టీలు, చేతులకు గాజులు మ్యాచింగ్‌గా ఎంపిక చేసుకుంటుంటారు. బంగారు, వెండి లేదా ఫ్యాన్సీ ఆభరణాలను సందర్భానుసారం ఉపయోగిస్తుంటారు. వీటిలో బ్రేస్‌లెట్ రింగ్స్ ఇప్పుడు కీలకంగా మారాయి. ముంజేతిని చుట్టేసే బ్రేస్‌లెట్... దాని నుంచి వేలి ఉంగరానికి జత చేస్తూ ఉన్నట్టుగా ఉండే ఈ మోడల్స్ చేతులను మరింతగా హైలైట్ చేస్తున్నాయి.



పూసలు వరసలు... ఇవి సంప్రదాయ దుస్తుల మీదకు బాగా నప్పుతున్నాయి. అంటే, సంప్రదాయ వేడుకల సమయాల్లో వీటిని అలంకరించుకోవచ్చు. బ్లాక్‌బీడ్స్ వరసతో ఈ అల్లికను గమనించవచ్చు.

రత్నాల రాశులు... నవరత్నాలు, డైమండ్స్ పొదిగిన బ్రేస్‌లెట్ రింగ్స్ పెద్ద పెద్ద వేడుకల్లో మరింత గ్రాండ్‌గా వెలిగిపోతున్నాయి.

బంగారు హంగు... బంగారు తీగెలతో రూపుకట్టిన ఈ ఆభరణం ఇటు సంప్రదాయ, అటు స్టైలిష్ వేర్‌లా కూడా పార్టీకి తగిన హంగును తీసుకువస్తుంది.

వెండి జిలుగులు... వెండి జిలుగుకు పెద్ద పెద్ద స్టోన్స్ జత కలిసిన బ్రేస్‌లెట్ రింగ్స్ మోడర్న్ ఔట్‌ఫిట్స్‌కు స్టైలిష్ లుక్‌ని ఇస్తున్నాయి. ఇవి ఏ కాలమైనా యూత్‌ని మెప్పిస్తూనే ఉన్నాయి.

మార్కెట్‌లో టొమాటోలు నోరూరిస్తున్నాయి.
ఎప్పుడూ ఏదో ఒక కూరలో కలుపుకోవడమేనా?
టొమాటోల రుచిని అచ్చంగా ఆస్వాదించలేమా!
రెస్టారెంట్ మెనూని ఇంట్లోనే ట్రై చేద్దాం.
సూప్‌తో మొదలు పెట్టి పులావ్‌తో పూర్తి చేద్దాం.
ఈ వారం మన 'వంటిల్లు' టొమాటో కిచెన్.

టొమాటో కిచెన్



టొమాటో సాస్

కావలసినవి: టొమాటోలు – 2 కేజీలు ; వెల్లుల్లి– 15 రేకలు ; అల్లం – మూడు అంగుళాల ముక్క ; ఎండు మిర్చి – 5 ; కిస్‌మిస్ – అర కప్పు ; యాపిల్ సిడర్ వినెగర్ లేదా వైట్ వినెగర్– అర కప్పు ; ఉప్పు– టేబుల్ స్పూన్ ; ఆర్గానిక్ షుగర్ – 6 టేబుల్ స్పూన్‌లు (ఆర్గానిక్ లేకపోతే మామూలు చక్కెర) ; సోడియమ్ బెన్‌జోయేట్ – పావు టీ స్పూన్ (టీ స్పూన్ వేడి నీటిలో కరిగించాలి).

తయారీ: ● చుక్కలు లేని చక్కటి టొమాటోలను శుభ్రంగా కడగాలి. మొదలు తీసేసి పెద్ద ముక్కలుగా తరిగి తొక్క తీసేయాలి. అల్లం, వెల్లుల్లి పొట్టు వలిచి తరగాలి. మిర్చిని నిలువుగా చీరి గింజలు తీసేయాలి. కిస్‌మిస్ కడిగి పక్కన ఉంచాలి. సాస్‌ను నిల్వ చేసే సీసాను శుభ్రం చేసి తేమ పోయే వరకు వేడి చేసి పక్కన ఉంచాలి. ● ప్రెషర్ కుక్కర్‌లో టొమాటో ముక్కలు, అల్లం, వెల్లుల్లి, మిర్చి, కిస్‌మిస్, వినెగర్, ఉప్పు, చక్కెర వేసి కలిపి మూత పెట్టి మీడియం మంట మీద నాలుగు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి (కుక్కర్ వాడని వాళ్లు పెద్ద పాత్రలో వేసి నేరుగా స్టవ్ మీద పెట్టి అడుగు పట్టకుండా మధ్యలో కలుపుతూ ఉడికించవచ్చు). ● టొమాటో ముక్కలు చల్లారిన తర్వాత మిక్సీలో మెత్తగా గ్రైండ్ చేయాలి. మిశ్రమాన్ని పెద్ద చిల్లులున్న స్ట్రెయినర్‌లో వడపోయాలి. ఇందులో సోడియమ్ బెన్‌జోయేట్ కలిపిన నీటిని వేసి కలపాలి. ●ఈ టొమాటో సాస్ చల్లారిన తరవాత సీసాలో వేసి మూత పెట్టాలి. ఒకటి – రెండు రోజుల తర్వాత ఫ్రిజ్‌లో పెట్టాలి. ఇది ఆరు నెలల వరకు తాజాగా ఉంటుంది. దీనిని సైడ్ డిష్‌గా తీసుకోవచ్చు. ఆకలి వేయడానికి భోజనానికి ముందు ఒక స్పూన్ చప్పరించవచ్చు. అలాగే నాలుక చవి కోల్పోయినప్పుడు కూడా ఒక స్పూన్ చప్పరించవచ్చు.

టొమాటో సూప్

కావలసినవి: టొమాటోలు – అర కేజీ ; వెన్న – 2 టేబుల్ స్పూన్‌లు ; బిర్యానీ ఆకులు– 2 ; ఉల్లిపాయ ముక్కలు – ముప్పావు కప్పు ; వెల్లుల్లి తరుగు – అర టీ స్పూన్; మామూలు నీరు లేదా కూరగాయలు ఉడికించిన నీరు – 100 మి.లీ ; ఉప్పు– రుచికి తగినంత ; చక్కెర – టీ స్పూన్ ; మిరియాల పొడి– రుచికి తగినంత.

గార్నిష్ కోసం: బ్రెడ్ క్యూబ్‌లు– అర కప్పు ; ఆలివ్ ఆయిల్– టేబుల్ స్పూన్ ; ఉప్పు – తగినంత ; మిరియాల పొడి– చిటికెడు ; కొత్తిమీర తరుగు– టేబుల్ స్పూన్ ; మీగడ– 2 టేబుల్ స్పూన్‌లు.

తయారీ: ● టొమాటోలను కడిగి ముక్కలుగా తరగాలి. ● బాణలిలో వెన్న వేడి చేసి అందులో బిర్యానీ ఆకు, ఉల్లిపాయ ముక్కలు, ఉప్పు, వెల్లుల్లి తరుగు వేసి దోరగా వేయించాలి. ఇందులో టొమాటో ముక్కలు వేసి కలిపి, మంట తగ్గించి మూత పెట్టి ఏడెనిమిది నిమిషాల పాటు మగ్గనివ్వాలి. ముక్కలు మెత్తబడిన తరవాత దించేసి చల్లారనివ్వాలి. ● చల్లారిన తరవాత బిర్యానీ ఆకు తీసి వేసి మిగిలిన మిశ్రమాన్ని మెత్తగా గ్రైండ్ చేసి వడపోయాలి. ఇలా వడపోసిన ప్యూరీని ఒక పాత్రలో పోసి చక్కెర, కొద్దిగా నీరు పోసి వేడి చేయాలి. ఉడికే దశకు చేరేటప్పుడు మీగడ, మిరియాల పొడి వేసి దించేయాలి. బాగా కలిపి అవసరమైతే మరికొంత ఉప్పు, మిరియాల పొడి కలపాలి. ● బ్రెడ్ ముక్కల మీద ఆలివ్ నూనె, ఉప్పు, మిరియాల పొడి వేసి కలపాలి. నూనెను బ్రెడ్ ముక్కలు పీల్చుకున్న తర్వాత అవెన్‌లో 200 డిగ్రీల ఉష్ణోగ్రతలో నాలుగు నిమిషాల పాటు ఉంచితే కరకరలాడతాయి. ●కప్పులో టొమాటో సూప్ తీసుకుని పైన కొత్తిమీర తరుగు, మీగడ వేసి, పక్కన బ్రెడ్ ముక్కలు పెట్టి సర్వ్ చేయాలి. రెస్టారెంట్‌లో ఉన్నట్లే ఉంటుంది.

బ్యూటి టిప్స్

- చర్మం చిట్లి బిరుసెక్కినట్లుగా ఉంటే శరీరానికి పెరుగు రాసి, అరగంట ఆగి స్నానం చేయండి. ఆ బాధ నుంచి విముక్తి కలుగుతుంది.
- చర్మం మీది ముడతలు పోవాలంటే కొద్ది రోజులపాటు ప్రతిరోజూ ఉదయం చేమంతి పూలతో సున్నితంగా మర్దన చేయాలి.
- జుట్టు నిగనిగలాడుతూ మెరవాలంటే కోడిగుడ్డు సొనను, అరటి పండును బాగా కలిపి, ఆ పేస్టును తలకు పట్టించి పావు గంట తర్వాత మైల్డ్ షాంపూతో శుభ్రంగా తలస్నానం చేయాలి.
- పెదవులు తరచు ఎండి పోవడం లేదా పగలడం జరుగుతుంటే పాలమీగడను, కుంకుమ పువ్వును బాగా కలిపి రాత్రిపూట పడుకునేటప్పుడు పెదవులకు పూయాలి. ఈ విధంగా వారం పదిరోజులు చేస్తే మీ పెదవులు గులాబీ రంగులోకి మారి అందంగా ఉంటాయి.
- పిల్లలకి స్నానం చేయించడానికి సబ్బుకు బదులుగా సున్నిపిండి వాడితే చర్మవ్యాధులు రాకుండా వుండడమే కాకుండా, శరీరంమీద వుండే నూగు లాంటి వెంట్రుకలు కూడా పోతాయి.
- జుట్టు బిరుసుగా ఉండి వెనకకు దువ్వడానికి వీలులేకుండా ఉంటే నీళ్ళలో కొంచం నిమ్మ రసం కలిపి తలకి రాసి దువ్వండి.
- తేనె, నిమ్మరసం, గ్లిసరిన్‌లో కలిపి రాత్రిపూట పడుకోబోయే ముందు పెదాలకి రాసి మర్దన చేస్తే పెదాల నల్లదనం పోతుంది. గులాబీ రంగులోకి మారి అందంగా కనిపిస్తాయి.
- ఒక భాగం ఆపిల్ జ్యూస్, మూడు భాగాల నీరు కలిపి తలకి రాసి ఆరిన తరువాత తల స్నానం చేస్తే ఎరుపు రంగులోని జుట్టు నల్లగా మారడమే కాకుండా వెంట్రుకలు రాలడం తగ్గుతుంది.
- పెదాలపైన మచ్చలు పోవాలంటే గ్లిసరిన్ లో కొంచం రోజ్ వాటర్ కలిపి దానిని పెదాలకు మర్దన చేయాలి.
- ఎండబెట్టిన పుదీనా ఆకుల్ని పొడి చేసి, తగినంత నీరు కలిపి బాగా కాచి, చల్లార్చిన కషాయాన్ని ప్రతిరోజూ పుక్కిలి బడితే నోటి దుర్వాసన, చిగుళ్ళ నుండి రక్తం కారటాన్ని నివారించవచ్చు.



వంటిల్లు

టొమాటో పులావ్

కావలసినవి: బాసుమతి బియ్యం – పావు కేజీ ; (మామూలు బియ్యం కూడా తీసుకోవచ్చు) ; టొమాటో ముక్కలు – 250 గ్రాములు ; ఉల్లిపాయ ముక్కలు – అర కప్పు ; అల్లం – అంగుళం ముక్క ; వెల్లుల్లి రేకలు – పది ; పచ్చిమిర్చి – నాలుగు ; కూరగాయల ముక్కలు – కప్పు (క్యారట్, బీన్స్, బఠాణీ, పుట్టగొడుగులు, బంగాళ దుంప అన్నీ కలిపి); పసుపు – అర టీ స్పూన్ ; మిరప్పొడి– అర టీ స్పూన్ ; మిరియాల పొడి– అర టీ స్పూన్ ; తరిగిన కొత్తిమీర– ఒకటిన్నర కప్పు ; పుదీన ఆకులు – టేబుల్ స్పూన్ ; నూనె లేదా నెయ్యి – 2 టేబుల్ స్పూన్‌లు ; ఉప్పు – టీ స్పూన్ లేదా రుచిని బట్టి.

పోపు కోసం: దాల్చిన చెక్క – అంగుళం ముక్క ; లవంగాలు – 2 ; యాలకులు – 2 ; నక్షత్ర లవంగం – 1 ; బిర్యానీ ఆకు –1 ; షాజీర– టీ స్పూన్.

తయారీ: ● బియ్యాన్ని కడిగి ఇరవై నిమిషాల పాటు నానబెట్టి వడపోయాలి. అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చిలను కలిపి పేస్ట్ చేయాలి. ● ప్రెషర్ కుక్కర్ పాన్‌లో నెయ్యి వేడి చేసి పోపు కోసం తీసుకున్న దినుసులను వరుసగా వేయాలి. అవి వేగిన తరవాత ఉల్లిపాయ ముక్కలు వేసి దోరగా వేయించాలి. ఇప్పుడు అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చి పేస్టు, కొత్తిమీర (కప్పు), పుదీనా ఆకులు వేయాలి. అవి వేగిన తర్వాత కూరగాయల ముక్కలు, టొమాటో ముక్కలు వేసి కలిపి మీడియం మంట మీద మగ్గనివ్వాలి ● ఇప్పుడు పసుపు, మిరప్పొడి, మిరియాల పొడి బాగా కలిపి రెండు నిమిషాల పాటు మగ్గనివ్వాలి. తర్వాత నీటిని పోసి నానిన బియ్యం, ఉప్పు వేసి కలిపి మూత పెట్టాలి. మీడియం మంట మీద రెండు లేదా మూడు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి ● కుక్కర్ వేడి తగ్గిన తరువాత మూత తీసి తరిగిన కొత్తిమీర (అర కప్పు)తో గార్నిష్ చేసి ఒక నిమిషం పాటు మళ్లీ మూత పెట్టాలి. ఘుమఘుమలాడే టొమాటో పులావ్‌లోకి పెరుగు పచ్చడి, స్పైసీ చికెన్ కర్రీ లేదా పనీర్ బటర్ మసాలా, కాజు బటర్ మసాలాలు బాగుంటాయి.

టొమాటో ఆమ్లెట్

కావలసినవి: శనగపిండి– కప్పు ; టొమాటో ముక్కలు – కప్పు (సన్నగా తరగాలి) ; ఉల్లిపాయలు– పావు కప్పు (సన్నగా తరగాలి) ; తరిగిన అల్లం – టీ స్పూన్ ; తరిగిన పచ్చిమిర్చి – టీ స్పూన్ ; తరిగిన కొత్తిమీర – 3 టేబుల్ స్పూన్‌లు ; పసుపు – పావు టీ స్పూన్ ; మిరప్పొడి– పావు టీ స్పూన్ ; ఇంగువ– చిటికెడు ; గరం మసాలా – చిటికెడు ; బేకింగ్ పౌడర్– పావు టీ స్పూన్ (ఇష్టమైతేనే) ; ఉప్పు – పావు టీ స్పూన్ లేదా రుచిని తగినంత ; నీరు– కప్పు లేదా మిశ్రమం చిక్కదనాన్ని బట్టి ; నూనె లేదా నెయ్యి– 2 టేబుల్ స్పూన్‌లు.

తయారీ: ● ఒక పాత్రలో శనగపిండి వేసి అందులో టొమాటో, ఉల్లిపాయ, పచ్చిమిర్చి, అల్లం, కొత్తిమీర, ఉప్పు వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఇంగువ, పసుపు, మిరప్పొడి, బేకింగ్ పౌడర్, గరం మసాలా వేసి కలపాలి. ఇందులో నీటిని పోస్తూ బీటర్‌తో (ఉండలు లేకుండా) కలపాలి. ఈ మిశ్రమం దోసెల పిండిలాగ గరిటజారుడుగా ఉండాలి. ● ఆమ్లెట్‌ల పెనంలో రెండు టీ స్పూన్‌ల నెయ్యి వేడి చేసి ఒక గరిటెడు మిశ్రమాన్ని వేసి పెనం మీద సమంగా గరిటెతోనే సర్ది చుట్టూ కొద్దిగా నెయ్యి వేసి మూత పెట్టి మీడియం మంట మీద కాలనివ్వాలి. ఒకవైపు కాలిన తరవాత తిరగేసి మరొక టీ స్పూన్ నెయ్యి వేసి రెండో వైపు కూడా కాలిన తరవాత తీసేయాలి. ఇలాగే పిండినంతటినీ ఆమ్లెట్‌లు వేసుకోవడమే.

గమనిక: ఆమ్లెట్ మెత్తగా రావాలంటే మూత పెట్టి కాలనివ్వాలి. అంచులు కరకరలాడుతూ ఉండాలంటే మూత పెట్టకుండా కాల్చాలి. వెన్న రుచి ఇష్టపడే వాళ్లు వెన్నతో ఆమ్లెట్‌లు వేసుకోవచ్చు.

● టెక్..టాక్

ఇన్‌స్టాలో క్వైట్‌మోడ్



ఇన్‌స్టాగ్రామ్ 'క్వైట్‌మోడ్' పేరుతో కొత్త ఫీచర్‌ను తీసుకువచ్చింది. నోటిఫికేషన్స్ ఆపి, ప్రొఫైల్ యాక్టివిటీని క్వైట్ మోడ్‌లో పెట్టే ఫీచర్ ఇది. క్వైట్ మోడ్‌లో ఉన్నప్పుడు ఎవరైనా మెసేజ్ పంపితే 'క్వైట్ మోడ్' అంటూ ఆటోమెటిక్‌గా రిప్లై ఇస్తుంది. టీనేజర్‌లను దృష్టిలో పెట్టుకొని తీసుకు వచ్చిన ఫీచర్ ఇది. చదువుకునేటప్పుడు, డిస్టర్బెన్స్ లేకుండా ఉండడానికి, సోషల్ మీడియా నుంచి కాస్త బ్రేక్ తీసుకోవడానికి ఉపకరించే ఫీచర్ ఇది.

వాట్సాప్‌లో గ్రూప్ అడ్మిన్స్ కోసం...



ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్స్ కోసం న్యూ షార్ట్‌కట్స్ ఫీచర్(ఫర్ ఐవోఎస్) తీసుకువచ్చింది. టైమ్ వృథా కాకుండా గ్రూప్ సభ్యులతో సింపుల్‌గా ఇంటరాక్ట్ కావడానికి అడ్మిన్స్‌కు ఉపయోగపడే ఫీచర్ ఇది. దీని కోసం...

1. వాట్సాప్‌లో చాట్ సెలెక్ట్ చేసుకోవాలి 2. వ్యక్తి పేరు–క్లిక్
3. ఆడియో, వీడియో అండ్ పేమెంట్ ఆప్షన్‌లతో కొత్త 'సెర్చ్' ఆప్షన్ కనిపిస్తుంది.
4. సెర్చ్ ఆప్షన్–క్లిక్ 5. కీబోర్డ్‌కు పైన ఉన్న ఐకాన్‌ను క్లిక్ చేసి నిర్దిష్టమైన తేదీ, నెల, సంవత్సరం సెర్చ్ చేయండి.

నూబియ రెడ్ మ్యాజిక్ 8 ప్రో



డిస్‌ప్లే: 6.80 అంగుళాలు రిజల్యూషన్: 1116×2480 పిక్సెల్స్
మోమోరీ: 128జీబి 8జీబి
ర్యామ్: 256జీబి 8జీబి
256జీబి 12జీబి ర్యామ్
వోఎస్: ఆండ్రాయిడ్ 13
బ్యాటరీ: 6000 ఎంఏహెచ్
● ఫింగర్ ప్రింట్ రీడర్ ● స్టీరియో స్పీకర్స్

పవర్ బ్యాంక్



డ్యూయల్ యుఎస్‌బీ 20000 ఎంఏహెచ్‌తో కూడిన పవర్‌బ్యాంక్ ఇది.
బ్రాండ్: సిస్క మోడల్: సిస్క పి2066
● డిజిటల్ ఎల్ఈడి డిస్‌ప్లే
● ట్రాన్స్‌పరెంట్ డిజైన్
● కనెక్టర్: యుఎస్‌బీ కలర్: బ్లూ ధర: ₹ 2,799

● సక్సెస్ స్టోరీ



ప్రణీత్ షిలిమ్కర్

తెలిసో తెలియకో చెడు అలవాట్ల బారిన పడతారు కొందరు. పని ఒత్తిడిలాంటి కారణాలతో ఆరోగ్యకరమైన జీవనశైలికి దూరమై అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటారు మరికొందరు. అనారోగ్యకరమైన జీవనశైలి నుంచి బయటికి రావడానికి, చెడు అలవాట్ల కబంధ హస్తాల్లో బందీలుగా ఉన్నవారిని బయటికి తీసుకురావడానికి '37 డేస్ ఛాలెంజ్'తో నడుం కట్టి విజయం సాధించాడు ప్రణీత్ షిలిమ్కర్.

ట్రబుల్ షూటర్



మహారాష్ట్రలోని పుణెకు చెందిన ప్రణీత్ షిమిల్కర్ కాలేజీ రోజుల్లో బాగా బరువు పెరిగాడు. దీంతో రకరకాల వ్యాయామాలు చేసి బరువు తగ్గాడు. ఈ విజయం తనకు కిక్ ఇవ్వడమే కాదు ఫిట్‌నెస్ ప్రేమికుడిగా మార్చేసింది. ఫిట్‌నెస్ క్లాస్‌లకు హాజరు కావడం మొదలుపెట్టాడు. రకరకాల ఫిట్‌నెస్ కోర్సులు చేశాడు. పర్సనల్ ట్రైనర్, న్యూట్రీషనిస్ట్‌గా పట్టా పొందాడు.

24 సంవత్సరాల వయసులో పుణెలో సొంతంగా జిమ్ ఏర్పాటు చేయడంతో పాటు 'ఫిట్‌నెస్ టాక్స్' పేరుతో ఆన్‌లైన్–కన్సల్టెన్సీ సంస్థను ప్రారంభించాడు. '37 డేస్ ఛాలెంజ్'తో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు.

చెడు అలవాట్ల బారిన పడి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్న వారిని, అధిక బరువుతో బాధపడుతున్న వారిని 'ఒక్కసారి ట్రై చేసి చూడండి' అని పిలుపు ఇచ్చాడు.

పెద్దగా నమ్మకం లేకపోయినా 'ప్రయత్నించి చూద్దాం' అంటూ చాలామంది ఈ ఛాలెంజ్‌లో భాగం అయ్యారు. సక్సెస్ కూడా అయ్యారు. ఒక దీక్షలాగా 37 రోజులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, తగిన వ్యాయామాలు చేస్తూ, సరియైన పోషకాహారం తీసుకోవాల్సి ఉంటుంది.

'రకరకాల చెడు అలవాట్లకు దూరంగా ఉండడం లేదా అనారోగ్యకరమైన జీవనశైలిని రోజుల వ్యవధిలో మార్చుకోవడం అనేది అంత తేలికైన విషయం కాదు. సహనం, సంకల్పబలం ఉంటే అదేమీ అసాధ్యం కాదని 37 డేస్ ఛాలెంజ్ నిరూపించింది. బాడీట్రాన్స్‌ఫర్మేషన్ జరగాలంటే లైఫ్‌స్టైల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ముఖ్యం' అంటున్నాడు ప్రణీత్.

కోవిడ్ సంక్షోభసమయంలో ప్రణీత్ అతని బృందం ఎంతోమందిని ఆరోగ్యకరమైన జీవనశైలి వైపు నడిపించారు. రోగనిరోధకశక్తి పెరగడానికి ఏంచేయాలో 'ఫిట్‌నెస్ టాక్స్' ద్వారా ప్రచారం చేశాడు.

జిమ్‌లో పొరపాటున కూడా ఎప్పుడూ అడుగుపెట్టని వారిలో, జిమ్‌కు వెళ్లాలనుకొని వెళ్లకుండా బద్ధకించేవారిలో మార్పు తీసురావడంలో సక్సెస్ అయ్యాడు ప్రణీత్.

పుణె, ముంబైలతో సహా ఎన్నో నగరాలలో ఫిట్‌నెస్‌కు సంబంధించి స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసాలు ఇచ్చాడు. ప్రణీత్ ఇన్‌స్టాగ్రామ్ పేజీలో ఫిట్‌నెస్ ప్రాముఖ్యత గురించి చెప్పే ఎన్నో రీల్స్ కనిపిస్తాయి.

'నా కెరీర్ విషయంలో ఎలాంటి గందరగోళం లేకుండా స్పష్టంగా ఉన్నాను. ఫిట్‌నెస్ రంగానికి మంచి భవిష్యత్ ఉందనేది కాదనలేని వాస్తవం. చాలా మంది ఆరోగ్యకరమైన జీవనశైలికి దూరంగా ఉంటున్నారు. దీని వల్ల భవిష్యత్‌లో అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుంది. మన ఆరోగ్యంపై ఎంత టైమ్ వెచ్చిస్తున్నామనేదానిపైనే మంచి భవిష్యత్ ఆధారపడి ఉంటుంది' అంటున్న ప్రణీత్ హెల్త్ అండ్ ఫిట్‌నెస్ ఎంటర్‌ప్రెన్యూర్, డిజిటల్ కంటెంట్ క్రియేటర్, ఆన్‌లైన్ కన్సల్టెంట్ ప్లాట్‌ఫామ్ 'ఫిట్‌నెస్ టాక్స్' ఫౌండర్, సెలబ్రిటీ ఫిట్‌నెస్ కోచ్‌గా చిన్న వయసులోనే పెద్ద పేరు సొంతం చేసుకున్నాడు.

నిరంతర శక్తి కోసం...

ఫిట్‌నెస్ ప్రేమికులతో మాట్లాడడం, వారి నుంచి నేర్చుకోవడం, నాకు తెలిసింది వారితో పంచుకోవడం అంటే ఇష్టం. ఫిట్‌నెస్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి. ప్రతి ఒక్కరూ ఫిట్‌నెస్ ప్రేమికులుగా మారాలి. ఆరోగ్యం బాగుంటేనే, ఆలోచనలు బాగుంటాయి. జీవితం పట్ల సానుకూలత మనకు నిరంతర శక్తిని అందించి ఎన్నో విజయాలు సాధించడానికి కారణం అవుతుంది.
– ప్రణీత్ షిలిమ్కర్



● ఇంగ్లిష్ ఇడియమ్స్

అహో గ్రేట్ స్కాట్!




ఆశ్చర్యం, అద్భుతం, అమోఘం అనిపించే సందర్భాలలో ఉపయోగించే ఎక్స్‌ప్రెషన్ గ్రేట్‌స్కాట్.
ఉదా: సైంటిస్ట్స్ హ్యావ్ డిస్కవర్డ్ వాటర్ ఆన్ మార్స్. గ్రేట్ స్కాట్!
గ్రేట్ స్కాట్‌కు మూలం... 'గ్రేట్ గాడ్' అనే మాట.

స్కాట్ పేరుతో చాలామంది ప్రసిద్ధులు ఉన్నారు.
ఉదా: స్కాటిష్ రచయిత సర్‌వాల్టర్ స్కాట్, యూఎస్ ఆర్మీకి కమాండింగ్ జనరల్‌గా పనిచేసిన విన్‌ఫీల్డ్ స్కాట్... ఇలాంటి వారి పేర్లకు ముడిపెడుతూ 'గ్రేట్ స్కాట్' అనే వారు. అయితే ఆ తరువాత కాలంలో పేరుతో నిమిత్తం లేకుండా 'ఆహా' అనిపించే సందర్భంలో 'గ్రేట్ స్కాట్'ను ఉపయోగించడం మామూలైపోయింది.

● బ్రెయిన్ జిమ్

ఫటాఫట్ ధనాధన్



వృత్తాలలో 1–9 మధ్య అంకెలను మాత్రమే పూరించాలి. ఈ త్రిభుజంలో ఏ వైపు కూడిన '20' రావాలి.



● యంగ్ టాలెంట్

పూబాల 'వర్ణ'మాల

పశ్చిమబెంగాల్‌లోని చిన్న పట్టణానికి చెందిన శ్రేయసి రక దాస్ ఫ్యాషన్ డిజైనర్‌గా అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకుంటోంది.

శ్రేయసి ఫ్యాషన్ ఇనిస్టిట్యూట్‌లో చదువుకోలేదు. శాంతి నికేతన్‌లో పెరిగిన శ్రేయసి ప్రకృతి నుంచే పాఠాలు, 'వర్ణ'మాల నేర్చుకుంది. ఫ్యాషన్ బ్లాగర్‌గా తన ప్రయాణాన్ని మొదలుపెట్టిన శ్రేయసి ఆ ప్రయాణంలో ఎన్నో విషయాలను నేర్చుకుంది. తన ప్రతిభను మెరుగుపరుచుకుంది.

శ్రేయసి క్రియేటివ్ ఐడియాలు పెద్ద బ్రాండ్‌లకు నచ్చి అవకాశం ఇచ్చాయి. ఇక వెనక్కి తిరిగిచూసుకోలేదు.

'ఎస్ఆర్‌డీ' లేబుల్‌తో తానే ఒక బ్రాండ్‌గా ఎదిగింది. కొరియన్ యూట్యూబర్ లునా యోగినితో కలిసి చేసిన ప్రాజెక్ట్‌కు మంచి పేరు వచ్చింది. 'ఎస్ఆర్‌డీ' వింటర్ కలెక్షన్‌కు మార్కెట్‌లో మంచి ఆదరణ దక్కింది.





శ్రేయసి

ఇప్పుడు తన దగ్గర ప్రతిభావంతులైన యువబృందం ఉంది. అందరూ కలిసి కొత్తరకం డిజైన్‌ల గురించి ఎప్పటికప్పుడు చర్చిస్తారు. 'సమ్‌థింగ్ ఫర్ ఎవ్రీ వన్' అనేది ఎస్ఆర్‌డీ అందమైన నినాదం.

'మనల్ని మనం ప్రేమించుకోగలిగినప్పుడు, ఇతరులలోని ప్రతిభను అభినందించగలిగినప్పుడు అసలుసిసలైన అందం మన కంటికి కనిపిస్తుంది. అప్పుడే అందమైన ఐడియాలు వస్తాయి' అంటున్న శ్రేయసికి వ్యాపార ప్రయోజనాలు మాత్రమే ప్రాధాన్యత కాదు. 26 సంవత్సరాల శ్రేయసికి సామాజిక స్పృహతో పాటు పర్యావరణ స్పృహ కూడా ఉంది.

● గేమింగ్: నేడే విడుదల



26వ శతాబ్దంలో ఏం జరిగిందో తెలుసా!

ఈరోజు విడుదల అవుతున్న సర్వైవల్ హారర్ గేమ్...డెత్‌స్పేస్. డెత్‌స్పేస్ సిరీస్(2013)లో భాగంగా వస్తున్న రీమేక్ గేమ్ ఇది. కొత్త గేమ్‌లో కూడా బేసిక్ ప్లాట్ ఒకటే. 26వ శతాబ్దంలో జరిగే ఈ కథలో ఐజాక్ క్లార్కె కథానాయకుడు. గత ఆటలతో పోల్చితే ఈ ఆటలో 'అడిషనల్ బ్యూటీ' ఆకట్టుకుంటుంది అంటున్నారు మేకర్స్. ఈసారి విశేషం ఏమిటంటే ఐజాక్ క్లార్కెకు వాయిస్ ఉండడం. ఒరిజినల్ గేమ్‌లో వాయిస్ ఉండదు. లీడ్ క్యారెక్టర్ ఐజాక్ క్లార్కెతో జర్నీ రీస్టార్ట్ చేయాలంటే ఈ గేమ్‌ను ఎంచుకోవచ్చు.

జానర్: సర్వైవల్ హారర్
మోడ్స్: సింగిల్ మోడ్
ప్లేస్టేషన్ 5, విండోస్, ఎక్స్‌బాక్స్ సిరీస్ ఎక్స్/ఎస్

● సందర్భం

సాహస రాణి

సాహసగాథలు వింటే సాహసాలు చేయాలనిపిస్తుంది. సాహసం చేస్తే మరిన్ని సాహసాలు చేయాలనిపిస్తుంది. సాహసం ఏం ఇస్తుంది? 'అంతులేని ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇవ్వడమే కాదు మనమేమిటో మనకు తెలియజేస్తుంది' అంటుంది తులికారాణి. ఎన్నో ప్రసిద్ధ పర్వతాలు అధిరోహించిన ఈ సాహసి సామాజిక స్పృహకు సంబంధించిన కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటుంది.



తులికారాణి

జీ-20 బ్రాండ్ అంబాసిడర్‌గా నన్ను నియమించడం గర్వంగా ఉంది. నా బాధ్యతను మరింత పెంచింది. నిర్మాణాత్మక విషయాల గురించి యువతలో ఆసక్తి, అవగాహన కలిగించడానికి ప్రయత్నిస్తాను.
– తులికారాణి

ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం నుంచి మౌంట్ ఎవరెస్ట్ అధిరోహించిన తొలి మహిళగా, ఇరాన్‌లోని మౌంట్ డమవండ్‌ను అధిరోహించిన తొలి భారతీయ మహిళగా గుర్తింపు పొందింది తులికారాణి. మీరట్‌లో చదువుకున్న రాణికి చిన్నప్పటి నుంచి సాహసగాథలు అంటే ఇష్టం. ఆ ఇష్టమే తనకు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌పై ఆసక్తి కలిగేలా చేసింది.

2005లో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో చేరిన రాణి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలింగ్ విభాగంలో, ఔట్‌డోర్ ట్రెనింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా పదిసంవత్సరాల పాటు పనిచేసింది.

ఎయిర్‌ఫోర్స్ టీమ్‌లో భాగంగా పర్వతారోహణకు శ్రీకారం చుట్టింది. అప్పుడు మొదలైన ఆసక్తి ఆమెతో ఎన్నో సాహసాలు చేయించింది.

వృత్తం దాటి బయటికి రావాలి

ఎప్పుడూ గిరిగీసుకొని ఉండకూడదు. ఈ విశాల ప్రపంచంలో మనం చేయడానికి ఎంతో ఉంది. చుట్టూ గీసుకున్న వృత్తాన్ని దాటి బయటి వస్తే అద్భుతప్రపంచం మనకు కనిపిస్తుంది. మనం ఇప్పటి వరకు ఏం చేయలేదు? ఇకముందు ఏం చేయాలి? అనేది అవగాహనకు వస్తుంది. కొత్త శక్తి మనకు చేరువ అవుతుంది.
– తులికారాణి



భారతదేశం, నేపాల్, భూటాన్, ఇరాన్, రష్యా... మొదలైన దేశాల్లో ఇరవైనాలుగు ప్రసిద్ధ పర్వతాలను అధిరోహించింది.

ఝాన్సీ లక్ష్మీబాయి పురస్కారంతో పాటు పదిహేడు అవార్డ్‌లు అందుకుంది. వాటిలో 'గ్లోబల్ ఉమెన్' అవార్డ్ కూడా ఒకటి.

'సవాలును స్వీకరించడానికి ధైర్యం మాత్రమే కాదు అంకితభావం, కష్టపడే తత్వం ఉండాలి. ప్రయాణంలో అవహేళనలు ఎదురు కావచ్చు. అయితే ఒక్క విజయం చాలు వాటికి సమాధానం చెప్పడానికి' అంటుంది రాణి.

తొలిసారిగా పర్వతారోహణకు ఉపక్రమించినప్పుడు ప్రోత్సహించే వారి కంటే 'ఎందుకొచ్చిన రిస్క్' అన్నవాళ్లే ఎక్కువ.

కొందరైతే 'అమ్మాయిలు పర్వతారోహణ చేయడం కష్టం' అన్నారు.

విమర్శలకు, అనుమానాలకు, అవహేళనలకు తన విజయాలతోనే గట్టి సమాధానం చెప్పింది రాణి.

పుస్తకాలు చదవడం, తన సాహసయాత్రల గురించి ఆర్టికల్స్ రాయడం, ప్రకృతిని చూస్తూ పరవశిస్తూ భావుకతతో కవిత్వం రాయడం రాణికి ఇష్టం.

వివిధ ప్రాంతాలకు చెందిన, వివిధ సాంస్కృతిక నేపథ్యాలు ఉన్న వ్యక్తులతో మాట్లాడడం అంటే ఇష్టం.

తాజా విషయానికి వస్తే...

తులికారాణిని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం జీ–20 బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది. వారణాసిలో ఆరు, ఆగ్రాలో మూడు, లక్నోలో ఒకటి, గ్రేటర్ నోడియాలో ఒకటి...జీ–20కి సంబంధించిన రకరకాల సమావేశాలు జరుగుతాయి. వీటిలో నలభై దేశాలకు చెందిన సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు.

కాలేజీ, యూనివర్శిటీలలో జరిగే కార్యక్రమాల్లో అంబాసిడర్ హోదాలో పాల్గొననుంది రాణి.

'జీ–20 బ్రాండ్ అంబాసిడర్‌గా నన్ను నియమించడం గర్వంగా ఉంది. నా బాధ్యతను మరింత పెంచింది. నిర్మాణాత్మక విషయాల గురించి యువతలో ఆసక్తి, అవగాహన కలిగించడానికి ప్రయత్నిస్తాను' అంటుంది రాణి.

రాణిలో మంచి వక్త, లోతైన విశ్లేషకురాలు కూడా ఉన్నారు.

అడ్వెంచర్ స్పోర్ట్స్‌లో జెండర్ గ్యాప్, ఇన్ఫర్మేషన్ గ్యాప్ ఎందుకు ఉంది? ఔట్‌డోర్ అడ్వెంచర్ స్పోర్ట్స్‌లో స్త్రీలు అడుగు పెట్టడానికి ఎలాంటి అవరోధాలు ఎదురవుతున్నాయి? వాటికి పరిష్కారం ఏమిటి? పర్వతారోహణకు ఆర్థికబలం అనేది ఎంత ముఖ్యం... మొదలైన విషయాల గురించి రాణి అద్భుతంగా విశ్లేషిస్తుంది.

'సాహసాలే కాదు సమాజసేవ కూడా' అంటున్న తులికారాణికి అభినందనలు తెలియజేద్దాం.

● సైబర్ టాక్

డీప్ ఫేక్స్‌తో ఇమేజ్ డ్యామేజ్..

సుధ (పేరుమార్చడమైనది) నిద్రలేస్తూనే తన ఫోన్ డేటా ఆన్ చేసింది. వచ్చిన నోటిఫికేషన్స్‌లో ఓ వీడియో పోస్ట్ చేసి షాక్ అయ్యింది. అది తనకు సంబంధించిన వీడియోనే. తన క్లాస్‌మేట్ ఐడీ లో 'నా క్లాస్‌మేట్ సుధ నాకు ప్రపోజ్ చేసిందోచ్' అని ఉన్న ట్యాగ్ లైన్ ఉంది. ఆ వీడియో కింద ఎన్నో కామెంట్స్. తను చెప్పని విషయాన్ని ఇలా ఎలా సృష్టించారో తెలియక, అమ్మానాన్నలకు, ఇతరులకు సమాధానం చెప్పలేక తీవ్ర మానసిక క్షోభను అనుభవించింది సుధ. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో ఆమె కొన్నాళ్ల వరకు కోలుకోలేకపోయింది. నిజమేంటో తెలిసినా తన ఇమేజ్ దెబ్బతినడంతో చాలా బాధను అనుభవించింది.

డిజిటల్ మీడియాలో పోస్ట్ చేసిన మన ఫొటోని, వాయిస్ క్లిప్పింగ్‌ను దొంగిలించి వాటిని కన్వర్ట్ చేయడం, చిన్న చిన్న వీడియో క్లిప్పింగ్‌లను తయారు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడమనేది ఇటీవల జరుగుతోంది. 'ఇది నా వీడియో కాదు' అని ఎంత మొత్తుకున్నా ఎవరూ నమ్మరు. నమ్మలేని విధంగా ఉంటుంది అది. ఒకవేళ ఎలాగోలా తిప్పలుపడి అది తప్పుడుది అని రుజువు చేసుకున్నా, అప్పటికి జరగవలసిన డ్యామేజీ ఎలాగూ జరిగిపోతుంది. ఈ సమస్య రాజకీయ రంగంలో ఉన్నవారికి ఎక్కువగా ఎదురవుతుంటే, సెలబ్రిటీ స్థాయి వ్యక్తులనుంచి సామాన్యుల వరకు ఎదుర్కొంటున్నారు.


నకిలీలతో జాగ్రత్త..

డీప్ ఫేక్ అనేది ఒక రకమైన కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతికత. ఇది అత్యంత వాస్తవిక డిజిటల్ ఫోర్జరీలను రూపొందిస్తుంది. దీనిలో ఒక వ్యక్తి ముఖం లేదా వాయిస్ మరొకరితో భర్తీ చేయబడుతుంది. ఈ సాంకేతికత నిజమైన వ్యక్తులు చేస్తున్న లేదా వారు ఎప్పుడూ చేయని విషయాలను చెప్పే వీడియోలను రూపొందించడానికి ఉపయోగించవచ్చు. డీప్‌ఫేక్‌ల వల్ల ఆందోళన ఎందుకంటే అవి తప్పుడు సమాచారం, ప్రచారాన్ని వ్యాప్తి చేయడానికి, వ్యక్తులను వేధించడానికి లేదా బ్లాక్‌మెయిల్ చేయడానికి ఉపయోగించబడతాయి. ఆన్‌లైన్ మీమ్స్, సోషల్ మీడియాలోని ఇతర డీప్ ఫేక్ అప్లికేషన్‌లు మంచికీ, చెడుకు ఉపయోగించవచ్చు. మన డేటా అంతా తీసుకొని, తమ ఇష్టానుసారం వాడచ్చు.

మోసాలివి...

సోషల్ ఇంజినీరింగ్ నేరాలలో డీప్‌ఫేక్‌లను ఒక సాధనంగా ఉపయోగించవచ్చు. దీనిలో దాడి చేసేవారు వ్యక్తులను తారుమారు చేయడం, మోసం చేయడం ద్వారా సున్నితమైన సమాచారాన్ని బహిర్గతం చేస్తారు.

● సోషల్ ఇంజినీరింగ్‌లో డీప్‌ఫేక్‌లను ఎలా ఉపయోగించ వచ్చనేదానికి ఒక ఉదాహరణ .. ఓ ఉన్నత స్థాయి ఎగ్జిక్యూటివ్ లేదా అధికారి వీడియోని సృష్టించి, ఆఫీసుకు సంబంధించిన సమాచారం కోసం అడగడం లేదా నిధుల బదిలీని అభ్యర్థించడం వంటివి చేయచ్చు. అదే వీడియోని ఇతర వ్యక్తులకు పంపవచ్చు. దీంతో వారు ఆ వీడియో నకిలీదని కనుక్కోలేరు.
● మరొక ఉదాహరణ .. ఒక స్నేహితుడు లేదా కుటుంబ సభ్యుడు డబ్బు లేదా ఇతర ఆర్థిక సహాయం కోసం అడిగే నకిలీ వీడియోను సృష్టించవచ్చు.
● దాడులకు పాల్పడే వ్యక్తులు కూడా ఈ తరహా వీడియోలను సృష్టించవచ్చు. దాడి చేసే వ్యక్తి ఒక ప్రముఖ వ్యక్తి లేదా పబ్లిక్ ఫిగర్ నకిలీ వీడియో లేదా ఆడియోను సృష్టించి, ఆ వ్యక్తి వలె నటించి, సున్నితమైన సమాచారం పొందేందుకు ఉపయోగించవచ్చు.



ప్రతీకాత్మక చిత్రం

రక్షణ చర్యలివి..

ఈ సోషల్ ఇంజినీరింగ్ దాడుల నుంచి మిమ్మల్ని మీరు లేదా మీ సంస్థను రక్షించుకోవడానికి చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. సమాచారం లేదా డబ్బు కోసం అపరిచిత ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను అనుమానించడం, రిక్వెస్ట్ చేస్తున్న వ్యక్తి గుర్తింపును సంబంధిత అధికారులకు చేరవేయడం ముందస్తుగా తీసుకోదగిన జాగ్రత్తలు.

నకిలీని తనిఖీ చేసే విధానం..

డీప్‌ఫేక్‌లను తనిఖీ చేయడం సవాలుగా ఉంటుంది. ఎందుకంటే వాటిని రూపొందించడానికి ఉపయోగించే సాంకేతికత నిరంతరం అభివృద్ధి చెందుతోంది. అయితే, వీడియో ప్రామాణికతను ధ్రువీకరించడంలో సహాయపడటానికి అనేక దశలు ఉన్నాయి.

● మూలాన్ని తనిఖీ చేయడం
● అదే వీడియో లేదా కథనంపై చెప్పే ఇతర మూలాధారాల కోసం వెతికి, సమాచారాన్ని సరిపోల్చుకోండి.
● వీడియోలో అసహజ కదలికలు లేదా వ్యక్తీకరణలు, సరిపోలని ఆడియో లేదా లైటింగ్ లేదా షాడోలలో తేడాలు వంటి ఏవైనా లోపాలు ఉన్నాయా అని చెక్ చేయండి.
● డీప్‌ఫేక్‌లను గుర్తించగల ప్రత్యేక సాఫ్ట్‌వేర్ 'డీప్ ఫేక్ డిటెక్షన్ మోడల్' వంటి వీడియోలను విశ్లేషించే సంకేతాలను గుర్తించగల సాధనాలు అందుబాటులో ఉన్నాయి.
● వీడియో తీసిన సందర్భాన్ని, అది సృష్టించిన పరిస్థితులను పరిగణించండి. వీడియోలోని సంఘటనలు నమ్మదగినవేనా అనేది తెలుసుకోండి.
● వీలయితే వీడియోలో ఉన్న ఆ వ్యక్తిని సంప్రదించి, అది నిజమో కాదో ధ్రువీకరించడానికి ప్రయత్నించండి.

డీప్‌ఫేక్‌లను ఇటీవల గుర్తించడం కష్టమవుతోందని గమనించాలి. ఏదైనా వీడియో నిజమని అంగీకరించే ముందు సందేహాలను నివృత్తి చేసుకోవడం ఉత్తమం. ఈ డీప్‌ఫేక్ టెక్నాలజీ సామాన్యులకు అందుబాటులో ఉండకూడదు. చట్ట, న్యాయ పరిధిలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే, డిజిటల్ సిగ్నేచర్ ఉంటేనే నమ్మాలి.



ఇన్‌పుట్స్: **అనీల్ రాచమల్ల,**
డిజిటల్ వెల్‌బీయింగ్ ఎక్స్‌పర్ట్,
ఎండ్ నౌ ఫౌండేషన్



జాగ్రెబ్ ఓపెన్ బరిలో బజరంగ్

ఒకవైపు భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిపై లైంగిక వేధింపుల ఆరోపణలపై విచారణ కమిటీ ఏర్పాటు కాగా.. మరోవైపు ఈ ఏడాది తొలి అంతర్జాతీయ టోర్నీ జాగ్రెబ్ ఓపెన్ గ్రాండ్‌ప్రిలో బరిలోకి దిగేందుకు భారత అగ్రశ్రేణి రెజ్లర్లు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 1 నుంచి 5 వరకు క్రొయేషియాలో జరిగే ఈ టోర్నీలో టోక్యో ఒలింపిక్స్ పతక విజేతలు బజరంగ్, రవి కుమార్, దీపక్ పూనియాలతోపాటు మహిళా స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, అన్షు మలిక్ పోటీపడనున్నారు.



అండర్-19 ప్రపంచకప్ ఫైనల్లో చోటు కోసం...

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఆధ్వర్యంలో తొలిసారి నిర్వహిస్తున్న అండర్-19 మహిళల టి20 ప్రపంచకప్ టోర్నీలో నేడు రెండు సెమీఫైనల్స్ జరగనున్నాయి. దక్షిణాఫ్రికా వేదికగా ఈ మెగా ఈవెంట్ జరుగుతోంది. షఫాలీ వర్మ నాయకత్వంలోని టీమిండియా ఈరోజు భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం గం. 1:30 నుంచి న్యూజిలాండ్ జట్టుతో జరిగే తొలి సెమీఫైనల్లో తలపడుతుంది. ఈ టోర్నీలో న్యూజిలాండ్ ఒక్క మ్యాచ్‌లోనూ ఓడిపోలేదు.



భారత్ 8 జపాన్ 0

- వర్గీకరణ పోరులో ఘన విజయం
- ప్రపంచకప్ హాకీ టోర్నీ

రూర్కెలా: న్యూజిలాండ్ చేతిలో ఓడి క్వార్టర్ ఫైనల్ అవకాశాలు కోల్పోయిన భారత హాకీ జట్టు ప్రపంచకప్ తర్వాతి మ్యాచ్‌లో భారీ విజయాన్ని నమోదు చేసింది. 9–16 స్థానాల కోసం నిర్వహిస్తున్న వర్గీకరణ పోరులో భాగంగా గురువారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 8–0 గోల్స్ తేడాతో జపాన్‌ను చిత్తు చేసింది. తొలి రెండు క్వార్టర్‌లలో ఒక్క గోల్ కూడా నమోదు చేయలేకపోయిన భారత్... తర్వాతి రెండు క్వార్టర్‌లలో చెరో 4 గోల్స్‌తో చెలరేగింది. భారత్ తరఫున అభిషేక్ (35వ, 43వ ని.లో), హర్మన్‌ప్రీత్ సింగ్ (45వ, 58వ ని.లో)రెండు గోల్స్ చొప్పున చేయగా... మన్‌దీప్ సింగ్ (32వ ని.లో), వివేక్ సాగర్ (39వ ని.లో), మన్‌ప్రీత్ సింగ్ (58వ ని.లో), సుఖ్‌జీత్ సింగ్ (59వ ని.లో) ఒక్కో గోల్ సాధించారు. వీటిలో 3 ఫీల్డ్ గోల్స్ కాగా, 5 గోల్స్ పెనాల్టీ కార్నర్‌ల ద్వారా వచ్చాయి. తొలి నాలుగు పెనాల్టీ కార్నర్‌లను గోల్‌గా మలచలేకపోయిన భారత్ ఎట్టకేలకు మూడో క్వార్టర్‌లో పెనాల్టీ ద్వారా ఖాతా తెరిచింది. మరో మూడు నిమిషాల తర్వాత వివేక్ ఇచ్చిన పాస్‌ను అభిషేక్ గోల్‌గా మలిచాడు. హర్మన్‌ప్రీత్ సహకారంతో ప్రసాద్ ప్రపంచకప్‌లో తన తొలి గోల్ నమోదు చేయగా, రివర్స్ షాట్‌తో గోల్ సాధించి అభిషేక్ జట్టును 4–0తో ఆధిక్యంలో నిలిపాడు. చివరి క్వార్టర్ ఆరంభంలోనే హర్మన్‌ప్రీత్ గోల్ చేయగా... ఆఖర్లో రెండు నిమిషాల వ్యవధిలో భారత్ మరో మూడు గోల్స్ సాధించింది. 9–12 స్థానాల కోసం శనివారం జరిగే మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాతో భారత్ తలపడుతుంది.

100 హాకీ ప్రపంచకప్‌లో భారత్‌కు ఇది 100వ మ్యాచ్

1 వరల్డ్‌కప్‌లో భారత్‌కు ఇదే పెద్ద విజయం. 1975లో ఘనాపై 7–0తో గెలిచింది.


టి20ల్లో అమీతుమీకి ‘సై’!

సీనియర్లు లేకుండా మరో టి20 సిరీస్... రోహిత్ శర్మ, కోహ్లి, కేఎల్ రాహుల్ విశ్రాంతి తీసుకోగా, వరల్డ్‌కప్ తర్వాత హార్దిక్ పాండ్యా కెప్టెన్‌గా వరుసగా మూడో సిరీస్... వన్డేల్లో న్యూజిలాండ్‌పై సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించిన టీమిండియా ఇప్పుడు టి20ల్లో కూడా అదే జోరును కొనసాగించేందుకు సిద్ధమైంది. ఈ ఏడాది వన్డే వరల్డ్‌కప్ ఉండటంతో టి20 ఫార్మాట్‌కు ప్రాధాన్యత తగ్గిన నేపథ్యంలో సీజన్‌లో చివరి టి20 ద్వైపాక్షిక పోరులో సత్తా చాటేందుకు యువ ఆటగాళ్లకు మరో అవకాశం దక్కింది. గత ప్రత్యర్థి శ్రీలంక తరహాలో కివీస్ కూడా కనీసం ఈ ఫార్మాట్‌లో అయినా పోటీనిస్తుందా లేదా అనేది చూడాలి.

- నేడు భారత్, న్యూజిలాండ్ తొలి మ్యాచ్
- జోరు మీదున్న టీమిండియా
- యువ ఆటగాళ్ల సత్తాకు పరీక్ష
- టూర్‌లో తొలి విజయంపై కివీస్ దృష్టి
- రాత్రి 7 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్-1లో ప్రత్యక్ష ప్రసారం

రాంచీ: దాదాపు ఏకపక్షంగా సాగిన వన్డే సిరీస్ తర్వాత టి20ల్లో అమీతుమీ తేల్చుకునేందుకు భారత్, న్యూజిలాండ్ సన్నద్ధమయ్యాయి. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా నేడు ఇరు జట్ల మధ్య తొలి టి20 పోరు జరగనుంది. అనుభవం, గణాంకాల దృష్ట్యా ప్రత్యర్థికంటే టీమిండియా ఎంతో బలంగా కనిపిస్తుండగా... కివీస్ తమ యువ ఆటగాళ్లతో సంచలనాన్ని ఆశిస్తోంది. ఇలాంటి స్థితిలో ఈ సిరీస్ అయినా పోటాపోటీగా సాగుతుందా లేక ఇదీ ఏకపక్షమవుతుందా అనేది ఆసక్తికరం. 2021 నవంబర్‌లో భారత్‌లో ఆడిన టి20 సిరీస్‌లో న్యూజిలాండ్ 0–3తో చిత్తయింది.

గిల్‌తోనే ఓపెనింగ్...


గిల్

దాదాపు ఇరవై రోజుల క్రితం భారత జట్టు తమ చివరి టి20 మ్యాచ్‌ను శ్రీలంకతో ఆడింది. స్వల్ప మార్పుల మినహా అదే జట్టు ఈసారి కూడా బరిలోకి దిగే అవకాశం ఉంది. ఒక ఓపెనర్‌గా ఇషాన్ కిషన్ ఖాయం కాగా... రెండో ఓపెనర్‌గా శుబ్‌మన్ గిల్ ఆడతాడని కెప్టెన్ హార్దిక్ చెప్పేశాడు. రుతురాజ్ గైక్వాడ్ గాయంతో సిరీస్‌కు దూరం కాగా, పృథ్వీ షా రూపంలో మరో ఓపెనర్ అందుబాటులో ఉన్నాడు. శ్రీలంకతో సిరీస్‌లోనే అరంగేట్రం చేసిన గిల్ టి20 రికార్డు అంత గొప్పగా ఏమీ లేదు. అయితే వన్డేల్లో అతని తాజా ఫామ్‌ను చూస్తే జట్టులో స్థానం ఇవ్వక తప్పదని కూడా హార్దిక్ వెల్లడించాడు. రాహుల్ త్రిపాఠి తన సత్తాను గత మ్యాచ్‌లో చూపించగా... నాలుగో స్థానంలో ‘ఐసీసీ టి20 ప్లేయర్ ఆఫ్ ద ఇయర్’ రూపంలో సూర్యకుమార్ సిద్ధంగా ఉన్నాడు. ఆల్‌రౌండర్‌గా దీపక్ హుడా బరిలోకి దిగనుండగా, పెళ్లి కారణంగా అక్షర్ పటేల్ ఈ సిరీస్‌కు దూరంగా ఉండటంతో వాషింగ్టన్ సుందర్‌కు చోటు ఖాయమైంది. సీనియర్ పేసర్లు ఎవరూ లేకపోవడంతో మరోసారి ఉమ్రాన్ మాలిక్, అర్ష్‌దీప్ సింగ్, శివమ్ మావిలపైనే జట్టు భారం ఉంది. ముమ్మందు అగ్రశ్రేణి బౌలర్లు వచ్చినా... తమ స్థానం నిలబెట్టుకోవాలంటే ఈ సిరీస్‌లో వీరు సత్తా చాటాల్సి ఉంది. మణికట్టు స్పిన్నర్ స్థానానికి సహజంగానే కుల్దీప్, చహల్ మధ్య పోటీ నెలకొంది.


న్యూజిలాండ్ కెప్టెన్ సాన్‌ట్నర్

ఇష్ సోధికి చోటు...

వన్డేలలాగే టి20 సిరీస్ నుంచి కూడా న్యూజిలాండ్ సీనియర్లు విలియమ్సన్, సౌతీ విశ్రాంతి తీసుకున్నారు. దాంతో సాన్‌ట్నర్ నాయకత్వంలో జట్టు బరిలోకి దిగుతోంది. కెప్టెన్‌గా సాన్‌ట్నర్ బలహీన జట్లు ఐర్లాండ్, స్కాట్లాండ్, నెదర్లాండ్స్ జట్లపై విజయాలు అందించాడు. టి20 వరల్డ్‌కప్ తొలి మ్యాచ్‌లో మెరుపు సెంచరీతో చెలరేగిన తర్వాత ఓపెనర్ ఫిన్ అలెన్ ఆడిన ఆరు టి20ల్లోనూ విఫలమయ్యాడు. తాజా వన్డే సిరీస్‌లో కూడా రెండుసార్లు డకౌట్ అయిన అతను ఇప్పుడైనా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడాలని జట్టు కోరుకుంటోంది. ఆల్ ఫార్మాట్ బ్యాటర్‌గా తనకంటూ ఇప్పటికే గుర్తింపు తెచ్చుకొని చివరి వన్డేలో సెంచరీ బాదిన కాన్వే మరోసారి కీలకం కానుండగా... ముగ్గురు ఆల్‌రౌండర్లు మిచెల్, బ్రేస్‌వెల్, సాన్‌ట్నర్ రాణిస్తేనే జట్టుకు విజయావకాశాలు ఉంటాయి. పేస్ బౌలింగ్‌లో కివీస్ బాగా బలహీనంగా కనిపిస్తోంది. లిస్టర్, షిప్లీ ఇప్పటివరకు టి20లు ఆడకపోగా... టిక్నర్, డఫీ అనుభవం కూడా అంతంత మాత్రమే. దాంతో ఫెర్గూసన్‌పై అదనపు భారం పడింది. లిస్టర్ ఈ మ్యాచ్‌తో అరంగేట్రం చేసే అవకాశం ఉంది. అయితే గాయంతో వన్డేలు ఆడని ప్రధాన స్పిన్నర్ ఇష్ సోధి కోలుకోవడం జట్టుకు పెద్ద ఊరట. భారత గడ్డపై అతనికి మంచి రికార్డు ఉంది.

తుది జట్ల వివరాలు (అంచనా)

భారత్: హార్దిక్ (కెప్టెన్), గిల్, ఇషాన్ కిషన్, రాహుల్ త్రిపాఠి, సూర్యకుమార్, హుడా, సుందర్, మావి, ఉమ్రాన్, అర్ష్‌దీప్, కుల్దీప్/చహల్.

న్యూజిలాండ్: సాన్‌ట్నర్ (కెప్టెన్), అలెన్, కాన్వే, చాప్‌మన్, ఫిలిప్స్, మిచెల్, మైకేల్ బ్రేస్‌వెల్, టిక్నర్, సోధి, లిస్టర్, ఫెర్గూసన్.

పిచ్, వాతావరణం

బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే సాధారణ వికెట్. ఛేదనలోనే అన్ని జట్లకు మెరుగైన రికార్డు ఉంది. ఇక్కడ ఆడిన 3 అంతర్జాతీయ టి20ల్లోనూ భారత్ గెలిచింది. మ్యాచ్ రోజు వర్షసూచన లేదు. మంచు ప్రభావం ఎక్కువ కాబట్టి టాస్ గెలిచిన జట్టు ఫీల్డింగ్ ఎంచుకోవడం ఖాయం.

ధోని కబుర్లు...



రాంచీలో మ్యాచ్ అంటే ఆడినా, ఆడకపోయినా మహేంద్ర సింగ్ ధోని ఉండాల్సిందే! తన రిటైర్మెంట్ తర్వాతి నుంచి ఎప్పుడు నగరంలో టీమిండియా ఆడినా వారిని కలిసే ధోని ఈ్సారి కూడా దానిని కొనసాగించాడు. మ్యాచ్ జరిగే జేఎస్‌సీఏ స్టేడియానికి వచ్చి పాండ్యా బృందంతో అతను ముచ్చటించాడు. జార్ఖండ్ టీమ్ డ్రెస్‌లో అప్పటి వరకు ప్రాక్టీస్ సాగించిన మాజీ కెప్టెన్... డ్రెస్సింగ్ రూమ్‌కు వచ్చి ఆటగాళ్లతో విభిన్న అంశాలపై మాట్లాడాడు. అతనితో కలిసి ఆడిన, ఆడని కొత్త ఆటగాళ్లు, సహాయక సిబ్బంది కూడా ఉత్సాహంగా ధోనిని కలిసి తమ ఆనందాన్ని ప్రదర్శించారు.


భారత కెప్టెన్ హార్దిక్

22 భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య ఇప్పటివరకు 22 టి20 మ్యాచ్‌లు జరిగాయి. 10 మ్యాచ్‌ల్లో భారత్ గెలుపొందగా... 9 మ్యాచ్‌ల్లో న్యూజిలాండ్ విజయం సాధించింది. మూడు మ్యాచ్‌లు ‘టై’గా ముగిశాయి. స్వదేశంలో న్యూజిలాండ్‌తో ఎనిమిది మ్యాచ్‌లు ఆడిన భారత్ ఐదింటిలో గెలిచి, మూడింటిలో ఓడిపోయింది.

సైనా పరాజయం

ఇండోనేసియా మాస్టర్స్ టోర్నీ



జకార్తా: ఈ ఏడాది ఆడుతున్న మూడో టోర్నమెంట్‌లోనూ భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ ప్రిక్వార్టర్ ఫైనల్ దశను దాటలేకపోయింది. మలేసియా ఓపెన్‌లో తొలి రౌండ్‌లో, ఇండియా ఓపెన్‌లో ప్రిక్వార్టర్ ఫైనల్లో ఓడిన సైనా... తాజాగా ఇండోనేసియా మాస్టర్స్ సూపర్-500 టోర్నీలోనూ ప్రిక్వార్టర్ ఫైనల్లోనే నిష్క్రమించింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 28వ ర్యాంకర్ సైనా 15–21, 7–21తో ప్రపంచ 11వ ర్యాంకర్ హాన్ యు (చైనా) చేతిలో పరాజయం పాలైంది. కేవలం 29 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో సైనా ఏ దశలోనై చైనా ప్లేయర్‌కు పోటీనివ్వలేకపోయింది. తొలి గేమ్‌లోనైతే సైనా ఆరంభంలోనే వరుసగా 10 పాయింట్లు కోల్పోయి 0–10తో వెనుకబడిపోయింది. ఇక రెండో గేమ్‌లో సైనా తొలుత వరుసగా మూడు పాయింట్లు, అనంతరం వరుసగా ఎనిమిది పాయింట్లు సమర్పించుకొని కోలుకోలేకపోయింది. పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. ప్రిక్వార్టర్ ఫైనల్లో లక్ష్య సేన్ 19–21, 21–8, 21–17తో ఎన్జీ జె యోంగ్ (మలేసియా)పై గెలుపొందాడు.

కెరీర్ బెస్ట్ ర్యాంక్‌లో మనిక



న్యూఢిల్లీ: భారత టేబుల్ టెన్నిస్ (టీటీ) స్టార్ క్రీడాకారిణి మనిక బత్రా అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ సమాఖ్య (ఐటీటీఎఫ్) ర్యాంకింగ్స్‌లో కెరీర్ బెస్ట్ ర్యాంక్‌ను అందుకుంది. గురువారం విడుదల చేసిన మహిళల సింగిల్స్ తాజా ర్యాంకింగ్స్‌లో మనిక మూడు స్థానాలు ఎగబాకి 33వ ర్యాంక్‌లో నిలిచింది. ఢిల్లీకి చెందిన 27 ఏళ్ల మనిక గత నవంబర్‌లో ఆసియా కప్‌లో కాంస్యం నెగ్గిన తొలి భారతీయ క్రీడాకారిణిగా గుర్తింపు పొందింది. గత వారం దోహా డబ్ల్యూటీటీ కంటెండర్ టోర్నీలో కాంస్యం గెలిచి 140 ర్యాంకింగ్ పాయింట్లు సంపాదించింది. తెలంగాణకు చెందిన జాతీయ చాంపియన్ ఆకుల శ్రీజ ఆరు స్థానాలు పడిపోయి 79వ ర్యాంక్‌కు చేరుకుంది. పురుషుల సింగిల్స్ విభాగంలో సత్యన్ జ్ఞానశేఖరన్ 41వ ర్యాంక్‌లో, ఆచంట శరత్ కమల్ 46వ ర్యాంక్‌లో ఉన్నారు. తెలంగాణకు చెందిన సూరావజ్జుల స్నేహిత్ మూడు స్థానాలు పడిపోయి 125వ ర్యాంక్‌లో నిలిచాడు.

సబలెంకా X రిబాకినా


సబలెంకా


రిబాకినా

- తొలిసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సింగిల్స్ ఫైనల్లోకి
- సెమీఫైనల్స్‌లో వరుస సెట్‌లలో విజయం

మెల్‌బోర్న్: ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సింగిల్స్ విభాగంలో కొత్త చాంపియన్ అవతరించనుంది. గత ఏడాది వింబుల్డన్ టైటిల్ నెగ్గి వెలుగులోకి వచ్చిన కజకిస్తాన్ అమ్మాయి ఎలీనా రిబాకినా... కెరీర్‌లో తొలిసారి గ్రాండ్‌స్లామ్ ఫైనల్ చేరిన సబలెంకా (బెలారస్) మధ్య శనివారం ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ పోరు జరగనుంది. గురువారం జరిగిన రెండు సెమీఫైనల్స్‌లో 22వ సీడ్ రిబాకినా 7–6 (7/4), 6–3తో 2012, 2013 చాంపియన్, ప్రపంచ మాజీ నంబర్‌వన్ విక్టోరియా అజరెంకా (బెలారస్)ను ఓడించగా... ఐదో సీడ్ సబలెంకా 7–6 (7/1), 6–2తో అన్‌సీడెడ్ మగ్దా లీనెట్ (పోలాండ్)పై విజయం సాధించింది. కెరీర్‌లో 20వ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆడుతున్న సబలెంకాకిది తొలి గ్రాండ్‌స్లామ్ ఫైనల్ కానుండగా... రిబాకినా కెరీర్‌లో రెండో గ్రాండ్‌స్లామ్ టోర్నీలో తుది పోరుకు చేరింది.

అజరెంకాతో గంటా 41 నిమిషాలపాటు జరిగిన మ్యాచ్‌లో రిబాకినా తొమ్మిది ఏస్‌లు, 30 విన్నర్స్ కొట్టి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. మరోవైపు అజరెంకా మూడు ఏస్‌లు కొట్టి, ఆరు డబుల్ ఫాల్ట్‌లు, 27 అనవసర తప్పిదాలు చేసింది. అజరెంకా సర్వీస్‌ను ఐదుసార్లు బ్రేక్ చేసిన రిబాకినా తన సర్వీస్‌ను మూడుసార్లు కోల్పోయింది.

తన కెరీర్‌లో 30వ ప్రయత్నంలో తొలిసారి గ్రాండ్‌స్లామ్ టోర్నీలో సెమీఫైనల్ చేరిన లీనెట్ కీలకపోరులో సబలెంకాకు సరైన సమాధానమివ్వలేకపోయింది. గంటా 33 నిమిషాలపాటు జరిగిన మ్యాచ్‌లో లీనెట్ తొలి సెట్‌లో గట్టిపోటీనిచ్చినా రెండో సెట్‌లో డీలా పడింది. మ్యాచ్‌లో సబలెంకా ఆరు ఏస్‌లు సంధించడంతోపాటు ఏకంగా 33 విన్నర్స్ కొట్టింది. మూడుసార్లు లీనెట్ సర్వీస్‌ను బ్రేక్ చేసిన సబలెంకా తన సర్వీస్‌ను ఒకసారి మాత్రమే చేజార్చుకుంది. గతంలో మూడుసార్లు గ్రాండ్‌స్లామ్ టోర్నీలలో సెమీఫైనల్ చేరి ఓడిపోయిన సబలెంకా నాలుగో ప్రయత్నంలో సఫలమై ఫైనల్ బెర్త్ దక్కించుకుంది. రిబాకినాతో గతంలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన సబలెంకా ఈసారీ గెలిస్తే తన కెరీర్‌లో తొలిసారి గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిల్‌ను సొంతం చేసుకుంటుంది.

నేడు జరిగే పురుషుల సింగిల్స్ సెమీఫైనల్స్‌లో ఖచనోవ్ (రష్యా)తో సిట్సిపాస్ (గ్రీస్)... టామీ పాల్ (అమెరికా)తో జొకోవిచ్ (సెర్బియా) ఆడతారు.

బాబర్ ఆజమ్‌కు ఐసీసీ పట్టం

‘క్రికెటర్ ఆఫ్ ద ఇయర్’గా ఎంపిక



దుబాయ్: పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ నిలకడైన ప్రదర్శనకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) గుర్తింపు లభించింది. మూడు ఫార్మాట్‌లలో రాణించిన బాబర్‌ను ఐసీసీ ‘క్రికెటర్ ఆఫ్ ద ఇయర్’గా ఎంపిక చేసింది. 2022లో ఓవరాల్‌గా 44 మ్యాచ్‌లు ఆడిన బాబర్ 54.12 సగటుతో 2598 పరుగులు చేశాడు. ఇందులో 8 సెంచరీలు, 17 అర్ధ సెంచరీలు ఉన్నాయి. దిగ్గజ క్రికెటర్ పేరిట ఏడాది ఉత్తమ ఆటగాడికి ఇచ్చే ‘సర్ గార్‌ఫీల్డ్ సోబర్స్ ట్రోఫీ’ని బాబర్ అందుకుంటాడు. దీంతో పాటు బాబర్ ‘వన్డే క్రికెటర్ ఆఫ్ ద ఇయర్’గా కూడా ఎంపిక కావడం విశేషం. వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్‌గా కొనసాగుతున్న అతను... గత సంవత్సరం 9 వన్డేల్లో 84.87 సగటుతో 679 పరుగులు సాధించాడు.

2022 ‘టెస్టు క్రికెటర్ ఆఫ్ ద ఇయర్’ పురస్కారం ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్‌కు లభించింది. 15 టెస్టుల్లో స్టోక్స్ 870 పరుగులు చేసి 26 వికెట్లు కూడా పడగొట్టాడు. అతను సారథిగా వ్యవహరించిన 10 టెస్టుల్లో 9 మ్యాచ్‌లు ఇంగ్లండ్ గెలిచింది. ఇంగ్లండ్‌కే చెందిన మహిళా క్రికెటర్ నాట్ సివర్ ‘ఉమెన్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్’ అవార్డుతో పాటు ‘ఉమెన్ వన్డే క్రికెటర్ ఆఫ్ ద ఇయర్’ అవార్డుకు కూడా ఎంపికైంది. మూడు ఫార్మాట్‌లలో కలిపి ఆమె 1346 పరుగులు చేసి 22 వికెట్లు తీసింది.

జడేజాకు 7 వికెట్లు



చెన్నై: భారత జట్టులో పునరాగమనానికి సిద్ధమైన ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో తన సత్తాను ప్రదర్శించాడు. సౌరాష్ట్ర తరఫున ఆడుతున్న జడేజా బౌలింగ్ ధాటికి తమిళనాడు తమ రెండో ఇన్నింగ్స్‌లో 133 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో ఒకటే వికెట్ తీసిన జడేజా... రెండో ఇన్నింగ్స్‌లో 17.1 ఓవర్లు బౌలింగ్ చేసి 53 పరుగులకు 7 వికెట్లు పడగొట్టడం విశేషం. తొలి ఇన్నింగ్స్‌లో 132 పరుగుల ఆధిక్యం కోల్పోయిన సౌరాష్ట్ర ముందు 266 పరుగుల విజయలక్ష్యం నిలిచింది. మూడో రోజు ఆట ముగిసేసరికి వికెట్ నష్టానికి 4 పరుగులు చేసిన సౌరాష్ట్ర... గెలుపు కోసం శుక్రవారం మరో 262 పరుగులు చేయాల్సి ఉంది.

ఆంధ్ర అద్భుత విజయం

- చివరి మ్యాచ్‌లో అస్సాంపై ఇన్నింగ్స్ 95 పరుగులతో గెలుపు
- ముంబై, మహారాష్ట్ర మ్యాచ్ ‘డ్రా’ అయితే క్వార్టర్స్‌లో ఆంధ్ర


లలిత్ మోహన్

సాక్షి, విజయనగరం: రంజీ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆంధ్ర జట్టు తమ లీగ్ దశను ఘనవిజయంతో ముగించింది. అస్సాం జట్టుతో మూడు రోజుల్లోనే ముగిసిన గ్రూప్ ‘బి’ చివరి లీగ్ మ్యాచ్‌లో హనుమ విహారి సారథ్యంలోని ఆంధ్ర జట్టు ఇన్నింగ్స్ 95 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో ఆంధ్ర జట్టుకు బోనస్ పాయింట్‌తో కలిపి ఏడు పాయింట్లు లభించాయి. ఆట మూడో రోజు ఓవర్‌నైట్ స్కోరు 62/5తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన అస్సాం మరో 91 పరుగులు జోడించి మిగతా ఐదు వికెట్లు కోల్పోయి 153 పరుగులవద్ద ఆలౌటైంది. స్పిన్నర్ లలిత్ మోహన్ 40 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టి ఆంధ్ర విజయంలో కీలకపాత్ర పోషించాడు. షోయబ్ ఖాన్, మాధవ్ రాయుడు రెండు వికెట్ల చొప్పున తీశారు. ఈ సీజన్‌లో ఆంధ్ర జట్టు ఏడు మ్యాచ్‌లు ఆడి మూడింటిలో గెలిచింది. మూడింటిలో ఓడి, మరో మ్యాచ్‌ను ‘డ్రా’ చేసుకుంది.

ఆంధ్ర క్వార్టర్స్ చేరాలంటే...

గ్రూప్ ‘బి’లో తమ మ్యాచ్‌లను పూర్తి చేసుకున్న ఆంధ్ర జట్టు ప్రస్తుతం 26 పాయింట్లతో సౌరాష్ట్ర (26 పాయింట్లు)తో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో ఉంది. మహారాష్ట్ర 25 పాయింట్లతో రెండో స్థానంలో, ముంబై 23 పాయింట్లతో మూడో స్థానంలో ఉన్నాయి. సౌరాష్ట్ర ఇప్పటికే క్వార్టర్ ఫైనల్ బెర్త్ ఖరారు చేసుకోగా... రెండో బెర్త్ కోసం ఆంధ్ర, మహారాష్ట్ర, ముంబై జట్లు రేసులో ఉన్నాయి. మహారాష్ట్ర, ముంబై మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో రెండు జట్లు తొలి ఇన్నింగ్స్‌లో 384 పరుగుల వద్దే ఆలౌట్ కావడంతో రెండు జట్లకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం దక్కలేదు. ఒకవేళ ఈరోజు మహారాష్ట్ర, ముంబై మ్యాచ్ ఫలితం తేలకుండా ‘డ్రా’ అయితే రెండు జట్లకు ఒక్కో పాయింట్ దక్కుతుంది. దాంతో మహారాష్ట్ర 26 పాయింట్లతో ఆంధ్రతో సమంగా నిలుస్తుంది. ముంబై జట్టు 24 పాయింట్లతో క్వార్టర్ ఫైనల్ రేసు నుంచి నిష్క్రమిస్తుంది. మహారాష్ట్ర, ఆంధ్ర మొత్తం పాయింట్లు సమమైతే సాధించిన బోనస్ పాయింట్ల విషయంలో మహారాష్ట్ర (0)ను వెనక్కి నెట్టి ఆంధ్ర (1) జట్టు క్వార్టర్ ఫైనల్ చేరుకుంటుంది. ఒకవేళ ముంబై, మహారాష్ట్ర మ్యాచ్‌లో ఫలితం వస్తే మాత్రం గెలిచిన జట్టు క్వార్టర్ ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంటుంది.

ఓటమి దిశగా హైదరాబాద్

ఢిల్లీతో రంజీ ట్రోఫీ మ్యాచ్


ఆయుశ్

సాక్షి, హైదరాబాద్: ఏదైనా అద్భుతం జరిగితే తప్ప హైదరాబాద్ క్రికెట్ జట్టు వచ్చే ఏడాది రంజీ ట్రోఫీలో ప్లేట్ డివిజన్‌లో ఆడటం ఖాయమైంది. గ్రూప్ ‘బి’లో భాగంగా ఢిల్లీ జట్టుతో ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న చివరి లీగ్ మ్యాచ్‌లో హైదరాబాద్ ఓటమి దిశగా పయనిస్తోంది. ఆట మూడో రోజు ఓవర్‌నైట్ స్కోరు 223/5తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఢిల్లీ జట్టు 433 పరుగులకు ఆలౌటై 78 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సంపాదించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన హైదరాబాద్ ఆట ముగిసే సమయానికి 5 వికెట్లు కోల్పోయి 90 పరుగులు చేసి కేవలం 12 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. ప్రస్తుతం హైదరాబాద్ కేవలం ఒక్క పాయింట్‌తో గ్రూప్ ‘బి’లోనే కాకుండా ఎలైట్ లీగ్‌లోని నాలుగు గ్రూప్‌ల్లో కలిపి చివరి స్థానంలో ఉంది. నాగాలాండ్ జట్టు రెండు పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఎలైట్ గ్రూప్‌ల్లో ఓవరాల్‌గా చివరి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు వచ్చే సీజన్‌కు ‘ప్లేట్’ డివిజన్‌కు పడిపోతాయి.

ఆయుశ్ బదోని వీరోచిత సెంచరీ

మూడో రోజు ఆటలో ఒకదశలో ఢిల్లీ 277 పరుగులకు 8 వికెట్లు కోల్పోయి 300 పరుగుల్లోపే ఆలౌట్ అయ్యేలా కనిపించింది. అయితే ఆయుశ్ బదోని (191; 24 ఫోర్లు, 6 సిక్స్‌లు) అసాధారణరీతిలో ఆడి భారీ సెంచరీ సాధించాడు. పదో నంబర్ బ్యాటర్ హర్షిత్ రాణా (58; 8 ఫోర్లు, 1 సిక్స్)తో కలిసి ఆయుశ్ ఢిల్లీ జట్టుకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని అందించాడు. ఆయుశ్, హర్షిత్ తొమ్మిదో వికెట్‌కు 122 పరుగులు జోడించారు. ‘డబుల్ సెంచరీ’కి చేరువైన దశలో అనికేత్ రెడ్డి బౌలింగ్‌లో ఆయుశ్ బౌల్డయ్యాడు. ఆ తర్వాత దివిజ్ మెహ్రా (8 నాటౌట్)తో కలిసి హర్షిత్ చివరి వికెట్‌కు 34 పరుగులు జత చేశాడు. అజయ్‌దేవ్ గౌడ్ బౌలింగ్‌లో హర్షిత్ ఎల్బీగా వెనుదిరగడంతో ఢిల్లీ ఇన్నింగ్స్ ముగిసింది. హైదరాబాద్ బౌలర్లలో అనికేత్ రెడ్డి 143 పరుగులిచ్చి 5 వికెట్లు, అజయ్‌దేవ్ గౌడ్ 87 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టారు.

క్లుప్తంగా...

విశాఖ డెయిరీ చైర్మన్‌గా ఆడారి ఆనంద్‌కుమార్

ఏకగ్రీవంగా ఎన్నుకున్న పాలకవర్గం

అక్కిరెడ్డిపాలెం(గాజువాక): విశాఖ డెయిరీ చైర్మన్‌గా ఆడారి ఆనంద్‌కుమార్‌ను పాలక వర్గం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. గురువారం ఉదయం విశాఖ డెయిరీలో జరిగిన పాలకవర్గం సమావేశంలో సీనియర్ బోర్డు డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ డెయిరీ తదుపరి చైర్మన్‌గా ఆడారి ఆనంద్‌కుమార్ పేరును ప్రతిపాదించగా మరో సీనియర్ డైరెక్టర్ కోళ్ల కాటమయ్యతో పాటు ఇతర పాలక వర్గ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించారు. అనంతరం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆడారి ఆనంద్‌కుమార్ తన తండ్రి దివంగత తులసీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన మాట్లాడుతూ తన తండ్రి తులసీరావు విశాఖ డెయిరీ చైర్మన్‌గా గత 36 సంవత్సరాలుగా చేసిన సేవలను గుర్తు చేశారు. మేలైన పశుజాతిని, పశు దాణాను, పశు వైద్యాన్ని అందించి పాడి రైతుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పాడి రైతులకు ఆరోగ్య సంక్షేమ పథకాలు, సేవలు అందిస్తూ విశాఖ డెయిరీను మరింత అభివృద్ధి పథంలో తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. నూతన చైర్మన్ ఆనంద్ కుమార్‌కు విశాఖ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్వీ రమణ పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కదులుతోన్న రైలులో గర్భిణి ప్రసవం



తల్లీబిడ్డలను ప్రభుత్వాస్పత్రికి తరలించేందుకు సిద్ధమైన అధికారులు

విజయనగరం టౌన్: బిహార్ రాష్ట్రం ఆనందపూర్‌కి చెందిన బిందుకుమారి అనే గర్భిణి 'అలెప్పీ-ధనబాద్ రైలు (13352)లో కేరళ నుంచి ధనబాద్‌కు పుట్టింటికి వెళ్తోంది. విశాఖ దాటిన తర్వాత ఆమెకు పురిటి నొప్పులు వచ్చాయి. తోటి ప్రయాణికుల సాయంతో కదులుతోన్న రైలులోనే విజయనగరం సమీపంలో వాష్ రూంలో మగబిడ్డను ప్రసవించింది. విజయనగరం రైల్వే స్టేషన్‌లో మెడికల్, ఆర్‌పీఎఫ్, కమర్షియల్, ఆపరేటింగ్ ఉద్యోగులు, సిబ్బంది జనరల్ బోగీలో ప్రయాణిస్తున్న ఆమె వద్దకు చేరుకున్నారు. రైల్వే వైద్యురాలు జ్యోతిప్రియ ప్రాథమిక చికిత్స చేసి అనంతరం 108లో జిల్లా కేంద్రాస్పత్రికి తరలించారు. ఆర్‌పీఎఫ్ ఏఎస్‌ఐ కేవీఎస్ రత్నం, హెచ్‌సీ వి.అరుణ, కానిస్టేబుల్ ఎ.నాయుడు, సీటీఐ రెడ్డి, అప్పలరాజు, టీపీ బి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

డయాఫ్రమ్ వాల్ సామర్థ్యం తేల్చే పరీక్షలు ప్రారంభం



డయాఫ్రమ్ వాల్ పరీక్షలు చేపట్టిన అధికారులు

పోలవరం రూరల్: పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగమైన డయాఫ్రమ్ వాల్ సామర్థ్య పరీక్షలు ప్రారంభమయ్యాయి. దీనికి అవసరమైన పరికరాలను ప్రాజెక్టు వద్దకు చేర్చారు. పోలవరం ప్రాజెక్ట్ ఎర్త్ కం రాక్‌ఫిల్ డ్యామ్ (ఈసీఆర్‌ఎఫ్) డ్యామ్ గ్యాప్-2లో గోదావరి వరదలకు దెబ్బతిన్న పునాది డయాఫ్రమ్ వాల్ సామర్థ్యాన్ని తేల్చే పరీక్షలను నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పీసీ) నిపుణుల బృందం గురువారం ఈ పనులను చేపట్టింది. ఎన్‌హెచ్‌పీసీ ఈడీ ఎస్‌ఎల్ కపిల్, సీనియర్ మేనేజర్లు ఎ. బిపుల్ నాగర్, ఎన్‌కే పాండ్యా, ఎంపీ సింగ్ ఈ పరీక్షలు నిర్వహించారు. డయాఫ్రమ్ వాల్ సామర్థ్యాన్ని తేల్చేందుకు ఎలక్ట్రోడ్‌లను అమర్చి హైరిజల్యూషన్ జియో ఫిజికల్ రిజిక్టివిటీ ఇమేజింగ్ విధానంలో పరీక్షల నిర్వహణకు ఏర్పాటు చేశారు.

సామాజిక మాధ్యమాలపై సాహిత్య వెలుగులు

సామాజిక మాధ్యమాల ప్రభావంతో స్వరూపం మార్చుకుంటున్న సాహిత్య వేదికలు

- యూట్యూబ్, ట్విట్టర్, ఫేస్‌బుక్, షేర్ చాట్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, వాట్సాప్‌లతో పాటు ప్రత్యేక బ్లాగ్‌లపై సాహిత్య వేదికలు
- తెలుగు రచనలతో పేరు ప్రఖ్యాతులు పొందుతున్న కవులు, రచయితలు
- డిజిటల్, పోస్ట్ అవార్డులు, గుర్తింపు పత్రాల అందజేత



సామాజిక మాధ్యమాల ప్రవేశంతో..

సాహిత్యం పద్య ప్రక్రియ నుంచి చంపూ కావ్యాలుగా, ద్విపదలుగా, వచన గద్యాలుగా, గేయాలుగా, పాటలుగా అనుకూలతలను బట్టి ఆధునిక కాలానికి పయనం సాగించింది. వ్యాసాలు, కథానికలు, నవలలు, రుబాయిలు, గజల్స్ వంటివి సైతం ఇలా వచ్చినవే. ఆ తరువాత నానీలు, హైకూలు, నానోలు, మెరుపులు, త్రిపదలు అంటూ అనేక ప్రక్రియలతో రచయితలు జన బాహుళ్యంలోకి చొచ్చుకుపోయారు. సామాజిక మాధ్యమాల ప్రవేశంతో ఆధునిక సాహిత్య ప్రక్రియలు సైతం వాటి రూపాలను మార్చుకుని మరింతగా ప్రపంచంలో విస్తరించడం మొదలైంది. అలవోకగా, ఆటవిడుపుగా తమ భావాలకు అక్షర రూపం కల్పించే ఎందరో రచయిత(త్రు)లకు, అనేక సరికొత్త ప్రక్రియలకు సోషల్ మీడియా వేదికైంది. ఛందస్సు ఆధారంగా కొన్ని ప్రక్రియలు రూపొందగా, నిర్వాహకులు మరి కొన్ని ప్రక్రియలను పరిచయం చేస్తున్నారు. అలా సమ్మోహనాలు, పెన్ కౌంటర్లు, షాడోలు, సున్నితాలు, సూర్య వర్ణాలు, పంచపదులు, నవ రత్నాలు, సిసింద్రీలు, హరివిల్లు, కిటుకులు, దోహాలు వంటి ఎన్నో రకాల ప్రక్రియలు రూపొందాయి. సోషల్ మీడియా వేదికగా సాహితీ సంస్థలు కోకొల్లలుగా వెలిశాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి ప్రపంచ వ్యాప్తంగా సాహిత్యకారులను సోషల్ మీడియా వేదికలపై ఏకం చేస్తూ.. తెలుగు సాహిత్యానికి సేవ చేస్తున్నాయి. నిత్యం అనేక ప్రక్రియలపై పోటీలు సైతం నిర్వహిస్తూ సర్టిఫికెట్లను డిజిటల్‌గానూ, పోస్టులోనూ అందిస్తూ ప్రోత్సహిస్తున్నాయి. తెలుగు సాహిత్యం ప్రజ్వరిల్లేలా అంతర్జాల సమావేశాలను నిర్వహిస్తున్నాయి. కాగా, కొన్ని సంస్థలకు ఎటువంటి ప్రామాణికం లేకపోవడం, వారిచ్చే గుర్తింపు పత్రాలపై ఎలాంటి రిజిస్ట్రేషన్ నంబర్లు లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. అయితేనేం తెలుగు భాష ప్రాచుర్యానికి దోహదపడే ఏ పదమైనా, ఏ ప్రయత్నమైనా గొప్పదేననే వాదన కూడా ఉంది.

ఆత్మ పరిశీలనతో రచనలు చేయాలి



ఒకప్పుడు రచనలు ప్రచురితం కావాలంటే పత్రికలకు పంపించి రోజుల తరబడి ఎదురుచూడాల్సి వచ్చేది. అవి ప్రచురించిన తరువాత పాఠకుల్లోకి వెళ్లి వారు చదివి తమ స్పందనను తిరిగి లేఖల రూపంలో పత్రికకు పంపితేగానీ రచన ఎలా ఉందనేది తెలిసేది కాదు. ఇప్పుడలా కాదు. రాసిన వెంటనే సోషల్ మీడియాలో పోస్ట్ చేసేస్తున్నారు. క్షణాల్లో అందరికీ చేరిపోతోంది. స్పందన కూడా వెంటనే వచ్చేస్తోంది. కళాకారులైనా, రచయితలైనా తమ ప్రయత్నానికి వెంటనే ఫలితం రావాలని కోరుకుంటుంటారు. కా కపోతే పత్రికల్లో ఉన్నట్టు ఇక్కడ ఎడి టర్లు ఉండరు. అందుకని రచయితలు ఎవరికి వారు ఆత్మ పరిశీలన చేసుకుని, సమాజానికి పనికివచ్చే మంచి రచనలు చేయాలి.

– పొత్తూరి విజయలక్ష్మి, ప్రముఖ రచయిత్రి

అడ్మిన్లు బాధ్యతగా ఉండాలి



సోషల్ మీడియా ప్రభావం నేటి తరం రచయితలపై చాలా ఎక్కువగా ఉంది. సోషల్ మీడియా వేదికలపై ప్రదర్శనలకు వస్తున్న రచనలపై ఎలాంటి నియంత్రణ ఉండటం లేదు. దీనివల్ల కొందరికి ఇబ్బంది కలిగే అవకాశం ఉంది. వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి వాటిలో సాహిత్య సమూహాలను నడిపే నిర్వాహకులు (అడ్మిన్స్) ఈ విషయంలో బాధ్యత తీసుకోవాలి. ఇతరులకు ఇబ్బంది కలిగించే సాహిత్యాన్ని వారు వెంటనే తొలగించాలి. భాషకు సంబంధించి తప్పొప్పులను నిస్సంకోచంగా సభ్యులకు తెలియజేస్తుండాలి. ఇలా చేయగలిగితే సోషల్ మీడియా వల్ల తెలుగు సాహిత్యానికి మంచి జరుగుతుంది లేదంటే తాము రాసిందే గొప్పఅనుకుని, కొందరు బాగుందని చెప్పగానే ఇక భాషపై పట్టు సాధించేశామనుకుంటున్నారు. అది సాహిత్యానికి మంచిది కాదు.

– నారంశెట్టి ఉమామహేశ్వరరావు, ప్రముఖ రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ(బాల) పురస్కార గ్రహీత

సంఘర్షణ పెరుగుతోంది



సోషల్ మీడియాలో సాహిత్య వేదికల వల్ల అనేక రకాల రచనలు, కవితలు, కథలు వెలుగులోకి వస్తున్నాయి. భిన్న భావజాలాలు వ్యక్తమవుతున్నాయి. దీని వల్ల కొంత సంఘర్షణ పెరుగుతోంది. అది మంచా.. చెడా అనేది చెప్పడం సాధ్యం కాదు. భాషతో పనిలేకుండా తమకు వచ్చింది రాస్తున్నారు. గతంలో తమ భావాలను చెప్పలేకపోయిన వారు ఇప్పుడు స్వేచ్ఛగా చెప్పగలుగుతున్నారు. ఇలా భిన్నాభిప్రాయాలు రావడం అనేది గొప్ప పరిణామం. సోషల్ మీడియాలో వస్తున్న ఈ మొత్తం భావజాలం అంతా సమాజానికి ప్రతిబింబం వంటిది. ఇది కొందరికి కష్టం కలిగించవచ్చు. కానీ దీనిని పాలకులు, ప్రభుత్వాలు గమనిస్తుంటే సమాజంలో ఏం జరుగుతుందో, జనం ఏమనుకుంటున్నారో కూడా తెలుస్తుంది.

– కొలకలూరి ఇనాక్, ప్రముఖ రచయిత, పద్మశ్రీ అవార్డు గ్రహీత

ఎవరిష్టం వారిది



ఎవరికి వారు రచనలు చేసేందుకు సోషల్ మీడియా దోహదపడుతోంది. సంఘంలో జరిగే పరిణామాలు, సమాజంలో ఎదురయ్యే అనుభవాలనే తమ రచనలుగా మలుస్తున్నవారు చాలా మంది ఉన్నారు. వాటిలో ఎలాంటి కట్టుబాట్లు లేవు. ఉండకూడదు. భాషకంటే ఇక్కడ భావమే ముఖ్యం. అన్ని రచనలకూ స్టాండర్డ్స్ ఉండాలని గిరిగీస్తే మంచి రచనలు కూడా రాకపోవచ్చు. ఒక్కొక్కరూ తమ జీవితంలో జరుగుతున్న ఘటనలనే కథలుగా, కవితలుగా రాస్తున్నారు. అవి ఎంతోమందిని కదిలిస్తున్నాయి. స్ఫూర్తి నింపుతున్నాయి.

– కొచ్చెర్లకోట జగదీష్, డిజిటల్ క్రియేటర్, రచయిత

ఈ సీఎం మనిషే కాదు..

- నవరత్నాలు కాదు.. రంగు రత్నాలు
- పాలన చేతకాక మూడు రాజధానులంటున్నారు
- సినీ హీరో, బాలకృష్ణ మండిపాటు



హిందూపురం : 'ఈ సీఎం మనిషే కాదు.. పరమచెత్త ప్రభుత్వం ఇది. ఇలాంటి ప్రభుత్వం దేశంలో ఎక్కడైనా ఉందా? నవరత్నాలు రంగు రత్నాలయ్యాయి. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారు. ఇక్కడ బెదిరింపులకు భయపడే వారు ఎవరూ లేరు' అని సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ మండిపడ్డారు. ఆస్తిపన్ను, ఇంటిపన్ను, చెత్తపన్ను అంటూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ధ్వజమెత్తారు. గురువారం ఆయన హిందూపురంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఊర్లకు ఊర్లు వలసపోతుంటే ఈ సీఎం ఏం పీకుతున్నాడని ప్రశ్నించారు. చీము, నెత్తురు లేదని నోటికొచ్చినట్లు మాట్లాడారు. టీడీపీ హయాంలో ఉన్న పథకాలన్నీ రద్దు చేశారని, మనిషి నోటికాడి కూడు దూరం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతిలో స్క్రిప్టు చూసుకుంటూ.. పదం.. పదం.. కూడదీసుకుంటూ మాట్లాడారు. 'రివర్స్ సెంట్రింగ్'తో పోలవరం ప్రాజెక్టును మూలన పడేశారని, హంద్రీ-నీవా, గాలేరు నగరి పథకాలను పట్టించుకోలేదని చెప్పారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ అన్నింటిలోనూ దోపిడీయేనన్నారు. అభివృద్ధి గురించి, రాష్ట్రం గురించి సీఎంకు ఆలోచనే లేదన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక గంజాయికి బానిసలవుతున్నారని చెప్పారు. పరిపాలన ఎలా చేయాలో చేతగాక మూడు రాజధానులంటూ మూడేళ్లు గడిపేశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలను అమలు చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి అంధకారంలో పడేశారని అన్నారు. తనకు సైకాలజీ తెలుసని, మనిషిని చూడగానే పట్టేస్తానని.. అందుకే తానంటే అందరికీ భయం అని చెప్పారు. ఇదిలా ఉండగా, తొలుత బాలకృష్ణ.. ప్రజలకు అభివాదం చేసే సమయంలో వాహనం ఉన్నట్లుండి ముందుకు పోవడంతో ఒక్కసారిగా తుళ్లి వెనక్కు పడిపోయారు. పక్కనున్న వారు వెంటనే పట్టుకోవడంతో ప్రమాదం తప్పింది.

ఆ రోజు టంగ్ స్లిప్పయింది..

అక్కినేని నాగేశ్వరరావు అంటే తనకు గౌరవమని, ఆయన్ను అవమానించలేదని.. ఆ రోజు ఏదో మాటల్లో టంగ్ స్లిప్ అయిందని సినీ నటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ తెలిపారు. రోడ్‌షోకు ముందు లేపాక్షి వద్ద మీడియాతో మాట్లాడుతూ.. నాగేశ్వరరావును సొంత బాబాయిలా చూశానని, ఆయన కూడా తన పిల్లలకంటే తనతోనే ఇష్టంగా మాట్లాడేవారని చెప్పారు. 'రామారావును ఎంటీవోడు అంటారా లేదా? నాగేశ్వరరావును నాగిగాడు.. అంటారా లేదా..? అభిమానులు ఒక్కో ప్రాంతంలో ఒక్కోలా అంటుంటారు. అవన్నీ పట్టించుకోకూడదు' అన్నారు. తనకు 60 ఏళ్ల వయసు ఉందని కామెంట్ చేస్తే దబిడి దిబిడే అంటూ కామెడీ చేశారు.

ఎక్కడికక్కడ గొడవలకు దిగండి

▶ మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు చిత్తూరు జిల్లా టీడీపీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం ప్రారంభం కానున్న లోకేశ్ పాదయాత్ర సందర్భంగా చంద్రబాబు గురువారం జిల్లాకు చెందిన ముఖ్యమైన టీడీపీ నాయకులతో టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు ఆదేశాలు జారీ చేశారు. 'కవరేజ్ పేరుతో సాక్షి విలేకరులు వస్తే తరిమి కొట్టండి. మన వ్యూహాలు, వ్యవహారాలు కనిపెట్టి బట్టబయలు చేస్తారు. వారి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. బెదిరించండి.. కొట్టినా పర్వాలేదు.. విలేకరి అని తెలియదు.. అనుమానాస్పదంగా తిరుగుతుంటే పట్టుకొన్నాం.. అని తర్వాత చెప్పుకోవచ్చు' అని నాయకులకు సూచించినట్లు తెలిసింది.

నాయకులపై నమ్మకం లేకే..

లోకేశ్ పాదయాత్ర కోసమని కీలకంగా వ్యవహరించే ప్రత్యేక టీమ్ ఒకటి మూడు రోజుల క్రితమే చిత్తూరు జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో పర్యటించింది. దాదాపు 500 మంది సభ్యులున్న వీరు గురువారం కుప్పం చేరుకున్నారు. లోకేశ్ కీలక బాధ్యతలన్నీ చంద్రబాబు వారికే అప్పగిస్తుండటంతో స్థానిక నేతలు చిన్నబుచ్చుకున్నారు. తాము గొడ్డు చాకిరీ చేసి, గొడవలకు దిగి కేసుల్లో ఇరుక్కుంటుంటే.. బయట వాళ్లకు పెత్తనం ఇవ్వడమేమిటని అంతర్గతంగా వాపోతున్నారు. లోకేశ్ పాదయాత్ర రూట్‌మ్యాప్ ప్రకారం ముందస్తు ఏర్పాట్లు చేయటంతో పాటు ఎక్కడికక్కడ టీడీపీకి అనుకూలురను సమీకరించి.. నాటకీయ పరిణామాలను సృష్టించేందుకు ఈ టీమ్ ప్లాన్ చేస్తోంది. అయితే, ఆ వ్యవహారాలు ఏమిటనేది పార్టీ ముఖ్య నాయకులకు తప్ప ఇతరులకు తెలియకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు పార్టీ శ్రేణులు చెబుతున్నాయి.

నేటి నుంచి లోకేశ్ పాదయాత్ర



సాక్షి, అమరావతి/కుప్పం: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తలపెట్టిన యువగళం పాదయాత్ర శుక్రవారం ప్రారంభం కానుంది. చిత్తూరు జిల్లా కుప్పం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుంచి ఉదయం 10.15 గంటలకు వరదరాజుల స్వామి దేవాలయంలోప్రత్యేక పూజలు చేస్తారు. తన పాదయాత్రను ప్రారంభిస్తూ 11.03 గంటలకు తొలి అడుగు వేయనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు కుప్పంలో జరిగే యువగళం సభలో పాల్గొంటారు. సభ అనంతరం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి, శెట్టిపల్లె క్రాస్, బెగ్గిలిపల్లె క్రాస్ మీదుగా పీఈఎస్ కళాశాల ఎదుట ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షెడ్‌కు చేరుకుంటారు. అక్కడ రాత్రి బస చేస్తారు. తొలి రోజు పాదయాత్ర 8.5 కిలోమీటర్ల మేరక జరగనుంది. కాగా, లోకేశ్ గురువారం సాయంత్రం కుప్పం చేరుకున్నారు.

ఇక స్మార్ట్ హైవేలు!

జాతీయ రహదారుల వెంబడి ఆప్టికల్ ఫైబర్ కేబుల్ లైన్లు

- రూ.6వేల కోట్లతో 25వేల కి.మీ. ఏర్పాటుకు నిర్ణయం
- బహుళ ప్రయోజనకరంగా ఎన్‌హెచ్‌ఏఐ ప్రణాళిక



సాక్షి, అమరావతి: మన జాతీయ రహదారులు త్వరలో స్మార్ట్ హైవేలుగా రూపాంతరం చెందనున్నాయి. దేశంలో జాతీయ రహదారుల వెంబడి ఆప్టికల్ ఫైబర్ కేబుల్(ఓఎఫ్‌సీ) లైన్లు వేయాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ నిర్ణయించింది. రూ.6వేల కోట్లతో 25వేల కి.మీ. మేర ఓఎఫ్‌సీ లైన్ల ఏర్పాటుకు భారీ ప్రణాళికను ఆమోదించింది. కేంద్ర ప్రభుత్వం 'గతి శక్తి ప్రాజెక్టు' కింద ఈ ప్రణాళిక రూపొందించింది. కేంద్ర టెలికాం రెగ్యులేటరీ అథారిటీ(ట్రాయ్)తో కలసి జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) స్మార్ట్ హైవేలు/డిజిటల్ హైవే ప్రాజెక్ట్ కార్యాచరణకు ఉపక్రమించింది. మొదటగా పైలట్ ప్రాజెక్ట్ కింద ముంబై-ఢిల్లీ, హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారులలో 2వేల కి.మీ.మేర ఓఎఫ్‌సీ లైన్ల పనులు చేపట్టనుంది. ఇందుకోసం రూ.500కోట్ల అంచనా వ్యయంతో ఇటీవల టెండర్లు పిలిచింది. అనంతరం చెన్నై-విజయవాడ, ముంబై-అహ్మదాబాద్ జాతీయ రహదారుల్లో 5వేల కి.మీ. మేర పనులు ప్రారంభించాలని నిర్ణయించింది. బహుళ ప్రయోజనకరంగా చేపట్టనున్న ఈ ప్రాజెక్టును మూడేళ్లలో పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యాలు ఇవీ...

- ▲ బహుళ ప్రయోజనకరంగా స్మార్ట్ హైవేల ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. 2050నాటికి విస్తృతం కానున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టును రూపొందించారు.
- ▲ దేశవ్యాప్తంగా 5జీ నెట్‌వర్క్‌ను విస్తరించడం ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా జాతీయ రహదారుల వెంబడి నిరంతరాయంగా 5జీ సేవలను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రయాణికులకు సౌలభ్యంగా ఉండటంతోపాటు దేశ వ్యాప్తంగా లాజిస్టిక్ రంగాన్ని విస్తృతం చేసేందుకు ఇది దోహదపడుతుంది.
- ▲ 5జీ సేవల కోసం ప్రైవేట్ టెలికాం ఆపరేటర్లు ఓఎఫ్‌సీ లైన్లు వేసేందుకు వివిధ అనుమతులు పొందేందుకు సుదీర్ఘ సమయం పడుతుంది. అందుకే జాతీయ రహదారుల వెంబడి కేంద్ర ప్రభుత్వమే డార్క్ ఫైబర్ కనెక్టివిటీని ఏర్పరచడానికి ఓఎఫ్‌సీ లైన్లు వేయాలని నిర్ణయించింది.
- ▲ హైవేల వెంబడి అవసరమైన చోట్ల ఓఎఫ్‌సీ లైన్లను నిర్ణీత ఫీజు చెల్లించి ప్రైవేటు టెలికాం ఆపరేటర్లు వాడుకునేందుకు ట్రాయ్ సమ్మతిస్తుంది. 'ప్లగ్ అండ్ ప్లే' విధానంలో ఓఎఫ్‌సీ లైన్లను ఉపయోగించేందుకు వీలుగా ఏర్పాటుచేస్తారు.
- ▲ దేశవ్యాప్తంగా త్వరలో టోల్ గేట్లను ఎత్తి వేయాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. టోల్ గేట్లు లేకుండా 5జీ నెట్‌వర్క్ సహకారంతో ఫాస్ట్ ట్యాగ్ ద్వారా టోల్ ఫీజు వసూలు చేస్తారు. అంటే ఓ వాహనం జాతీయ రహదారిపై ఎంత దూరం ప్రయాణిస్తే అంత దూరానికి మాత్రమే శాటిలైట్ ఆధారిత పరిజ్ఞానంతో ఆటోమేటిగ్గా టోల్ ఫీజు వసూలు చేసే వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం జాతీయ రహదారుల వెంబడి 5జీ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంది. దానికి కూడా ఓఎఫ్‌సీ లైన్లు ఉపయోగపడతాయి.
- ▲ జాతీయ రహదారులపై భద్రత, నిఘా వ్యవస్థను పటిష్టం చేసేందుకు సీసీ కెమెరాలను విస్తృతంగా ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం కూడా ఈ ఓఎఫ్‌సీ లైన్లు ఉపకరిస్తాయి.
- ▲ రహదారి భద్రతా చర్యల్లో భాగంగా జాతీయ రహదారులపై వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ రాడార్లు ఏర్పాటు చేయనున్నారు. ఓఎఫ్‌సీ లైన్లు ద్వారానే స్పీడ్ రాడార్లు పనిచేస్తాయి.
- ▲ జాతీయ రహదారుల వెంబడి దశలవారీగా స్మార్ట్ హైవే లైటింగ్ వ్యవస్థ ఏర్పాటుకు ఓఎఫ్‌సీ లైన్లు దోహదపడతాయి.

వేషం మార్చి.. పేరు మార్చి.. జనాన్ని ఏమార్చి!

అధిక వడ్డీలతో జనాన్ని మోసం చేస్తోంది ఒక్కడే

- ఒక్కో చోట ఒక్కోపేరుతో చెలామణి
- వేషాలు మార్చి మోసాలు
- ఇప్పటి వరకు రూ.10 కోట్ల వరకూ మోసం
- తాజాగా 1.7 కోట్లతో పరారీ
- అనంత జిల్లాకు చెందిన ఓబులేసుపై బాధితుల ఫిర్యాదు

సాక్షి, పుట్టపర్తి: మహా మాయగాడి బండారం బయట పడింది. ఊరికో పేరు మార్చుకుంటూ చెలామణి అవుతూ అమాయకులను మోసం చేస్తోంది.. ఒక్కడే అని పోలీసుల విచారణలో తేలినట్టు సమాచారం. అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కొప్పలకొండకు చెందిన బెస్త చిన్న ఓబులేసు అధిక వడ్డీ ఆశ చూపి ఇప్పటికే పలు చోట్ల జనాలను నిలువునా మోసం చేసిన ఘటనలు వెలుగు చూశాయి. ఒక్కో చోట ఒక్కో పేరుతో చెలామణి అవుతుండటంతో ప్రజలు పసిగట్టలేకపోయారు.



రోజుల వ్యవధిలోనే రూ.లక్షకు రూ.వెయ్యి నుంచి రూ.5 వేల వరకు వడ్డీ చెల్లిస్తానని నమ్మబలికి కొన్ని రోజుల పాటు ఠంఛన్‌గా సొమ్ము చెల్లించేవాడు. ఆ తర్వాత ఉడాయిస్తాడు. ఇప్పటికే నంద్యాల జిల్లా అవుకు, అనంతపురం జిల్లా కణేకల్లు, ఆత్మకూరు పోలీస్ స్టేషన్లలో బాధితులు ఫిర్యాదు చేయగా.. పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు పంపించారు. ఆ తర్వాత బెయిల్‌పై వచ్చి ఊరు మార్చి.. కొత్త పేరుతో దందా కొనసాగిస్తున్నాడు. గత రెండేళ్లలో ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల్లో సుమారు రూ.10 కోట్ల వరకు మోసానికి పాల్పడ్డట్టు తేలింది. తాజాగా శ్రీ సత్యసాయి జిల్లా సోమందేపల్లిలో మనోహర్‌రెడ్డి పేరుతో రూ.1.7 కోట్లతో పరారయినట్లు బాధితులు ఈ నెల 25న పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అక్కడ భాస్కర్‌రెడ్డిగా.. ఇక్కడ మనోహర్‌రెడ్డిగా..

గతేడాది మేలో నంద్యాల జిల్లా అవుకులో భాస్కర్ రెడ్డిగా పరిచయమయ్యాడు. అక్కడే ఓ షాపు అద్దెకు తీసుకుని వంటనూనె, చక్కెర, సిగరెట్ల వ్యాపారం చేస్తానని నమ్మబలికాడు. స్టాక్ కోసం పెట్టుబడి పెట్టేందుకు డబ్బులు కావాలని, రూ.లక్ష తనకిస్తే రోజుకు రూ.5 వేల చొప్పున వడ్డీ ఇస్తానని నమ్మబలికాడు. దీంతో అధిక వడ్డీకి ఆశపడి చాలామంది అతనికి డబ్బులిచ్చారు. అక్కడ సుమారు రూ.3 కోట్ల వరకూ వసూలు చేసుకుని పరారయ్యాడు. అవుకు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు గాలించి గాలివీడులో పట్టుకుని జైలుకు పంపారు. అవుకు కేసు నుంచి బయటికొచ్చాక శ్రీ సత్యసాయి జిల్లా సోమందేపల్లికి మకాం మార్చాడు. అక్కడ షేర్ మార్కెట్ వ్యాపారం చేస్తున్నానని నమ్మబలికాడు. అధిక వడ్డీ ఇస్తానని కొన్ని రోజుల పాటు నమ్మించాడు. రూ.లక్షకు రోజుకు రూ.వెయ్యి ఇస్తానని చెప్పాడు. సుమారు రూ.1.7 కోట్లు వసూలయ్యాక పరార్ అవడంతో బాధితులు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కారు. అంతకుముందు అనంతపురం జిల్లా కణేకల్లు.. ఆత్మకూరులో కూడా అధిక వడ్డీ ఆశ చూపి కొందరితో డబ్బులు వసూలు చేసి పరారైనట్టు పోలీసులకు ఫిర్యాదులందాయి.

మొదట్లో జులపాలు.. ఆ తర్వాత గుండు

రైల్వే కమ్మీలు చోరీ చేసిన కేసులో కూడా బెస్త చిన్న ఓబులేసే నిందితుడిగా ఉన్నాడు. పోలీసులు గాలించి అరెస్టు చేసి జైలుకు పంపినా.. ఆ తర్వాత అనంతపురంలోని నాయక్ అనే ఓ లాయర్‌ను అడ్డు పెట్టుకుని సులువుగా బయటికొచ్చేస్తున్నాడు. చిన్న ఓబులేసు పేర్లు మార్చుకున్నట్లే వేషం కూడా మార్చేస్తాడు. మొదట్లో జులపాల జుట్టుతో ఖద్దర్ చొక్కా వేసి.. చేతికి ఉంగరాలు, మెడలో బంగారు చైన్లు వేసుకుని దర్జాగా తిరుగుతాడు. డబ్బులున్న వారితో టచ్‌లోకి వెళ్లి అధిక వడ్డీ ఆశ చూపి లూటీ చేసి పరారవుతాడు. ఆ తర్వాత విహార యాత్రలకు వెళ్లి అమ్మాయిలతో ఎంజాయ్ చేస్తాడు. పోలీసులకు పట్టుబడే సమయానికి గుండుతో ఉంటాడు. నిత్యం డ్రెస్ కోడ్, బాడీ లాంగ్వేజ్ మార్చి విందు, వినోదాల్లో మునిగితేలుతుండాడు. విహార యాత్రల్లో ఉండగానే లాయర్లతో టచ్‌లోకి వెళ్లి.. కేసులకు సంబంధించి లాబీయింగ్ చేస్తాడని సమాచారం.

నేడు బంగాళాఖాతంలో అల్పపీడనం

- సముద్రంలో అధిక తేమ ఉండడమే కారణం
- 29, 30 తేదీల్లో దక్షిణ కోస్తాలో తేలికపాటి వర్షాలు
- ఉత్తర కోస్తా, రాయలసీమలో మరో రెండు రోజులు కనిష్ట ఉష్ణోగ్రతలు

సాక్షి, విశాఖపట్నం: ఆగ్నేయ బంగాళాఖాతంలో తూర్పు భూమధ్య రేఖా ప్రాంతానికి ఆనుకుని ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో శుక్రవారం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడనుంది. అనంతరం ఈ అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా మూడు రోజులపాటు నెమ్మదిగా పయనిస్తుందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) గురువారం రాత్రి నివేదికలో తెలిపింది. ఫలితంగా ఈ నెల 29, 30 తేదీల్లో దక్షిణ కోస్తాంధ్రలో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా జనవరి మొదటి వారం తర్వాత బంగాళాఖాతంలో అల్పపీడనాలు అరుదుగా ఏర్పడుతుంటాయి. అంతకుముందే ఈశాన్య రుతుపవనాలు కూడా నిష్క్రమిస్తాయి. దీంతో వర్షాలకు ఆస్కారం ఉండదు. కానీ, ప్రస్తుతం సముద్రంపై తేమ అధికంగా ఉండడం వల్ల ఉపరితల ఆవర్తనం, అల్పపీడనం ఏర్పడడానికి దోహదపడుతోందని విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రం అధికారులు 'సాక్షి'కి తెలిపారు.

క్షీణిస్తున్న కనిష్ట ఉష్ణోగ్రతలు..

మరోవైపు రాష్ట్రంలో కనిష్ట ఉష్ణోగ్రతల క్షీణత కొనసాగుతూనే ఉంది. కొద్దిరోజుల నుంచి ఏజెన్సీ ఏరియాతోపాటు రాయలసీమలో రాత్రి ఉష్ణోగ్రతలు అత్యల్పంగా నమోదవుతున్నాయి. అల్లూరి సీతారామరాజు (ఏఎస్సార్), శ్రీకాకుళం, అనకాపల్లి, చిత్తూరు, కాకినాడ, అన్నమయ్య, పార్వతీపురం మన్యం, విజయనగరం, ప్రకాశం జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా క్షీణిస్తున్నాయి. అక్కడ 4 నుంచి 12 డిగ్రీల వరకు రాత్రి ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. రాష్ట్రంలో గురువారం వేకువజామున అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులలో 4.3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. కాగా, ఉత్తర కోస్తాంధ్ర, రాయలసీమల్లో రానున్న రెండు రోజులు కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని ఐఎండీ తెలిపింది.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.